41-810

ఆంధ్రపత్రిక

81 – 82 శ్రీ దుర్మతినామ సంవత్సరాది సంచిక వెల రు. 3–50






మార్గదర్శి దానికొక మార్గం చూపిస్తుంది.

భవిష్యత్తులో భద్రత కోసం వర్తమాన కాలంలోనే అన్ని ఏర్పాట్లూ చేసుకోవాలి. అత్యంత తేలికగా లాభసాటిగా పొదుపు చేసే విధానం మార్గదర్శి చూపిస్తుంది. మార్గదర్శి అందించే రకరకాల చిట్ పథకాల్లో మీరు నచ్చినదాన్ని ఎన్నుకోండి. మీరు పొదుపు చేసే డబ్బు దిన దినం పెరుగుతూ ఉండటం గమనించండి. ఊహించని అవసరం ఏదైనా హఠాత్తుగా వచ్చినా ఆ మొత్తం మీ అందుబాటులోనే ఉంటుంది. దీనితో పాటు మీరు నెలసరి వాయిదాల్లో మొత్తం చెల్లించే అవకాశం ఉండనే ఉన్నది.

మార్గదర్శి
చిట్ ఫండ్ ప్రైవేటు లిమిటెడ్
హైదరాబాద్ - 500 001.

శాఖలు:


KIRON MCF/8102



ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు: మహావీర్ ఎంటర్‌ప్రైజెస్, 4-1-938, తిలక్ రోడ్, హైదరాబాద్-500001, ఫోన్:34819

తమిళనాడుకు డిస్ట్రిబ్యూటర్లు : నాయక్ ఇంటర్‌నేషనల్, 56, పురశవాకమ్ హైరోడ్, మొదటి అంతస్తు, మద్రాసు-600007, ఫోన్: 32234.

కర్నాటకకు డిస్ట్రిబ్యూటర్లు : హీరా ఏజెన్సీస్, 35 కుంభార్‌పేట్, బెంగుళూరు-560002, ఫోన్ : 24310.


నవత సినీ ఆర్ట్స్
త్యాగయ్య
కలర్
రచన:
ముళ్లపూడి వెంకటరమణ
సంగీత పర్యవేక్షణ:
కె.వి.మహదేవన్
దర్శకత్వం:
బాపు
నిర్మాత:
ఎస్.కృష్ణంరాజు
అన్నపూర్ణ

ఆంధ్రపత్రిక

దుర్మతినామ
సంవత్సరాది సంచిక

[డెబ్బది ఒకటవ సంచిక]
[1981–'82]

వ్యవస్థాపకులు : శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
[1938–'72]

సంపాదకుడు : శివలెంక రాధాకృష్ణ

వెల రూ. 3-50

ఆంధ్రపత్రికా కార్యాలయమున ముద్రితము

Supplement to Andhra Patrika Issue Dated 5-4-'81
Regd. No. H/VJ No. 49.

దుర్మతి నామ సంవత్సరాది సంచిక

విషయానుక్రమణిక

సంచిక 71 సంవత్సరము 1981-'82

ముఖచిత్రం: కోలాటము

శ్రీ వై. బాలయ్య

స్వవిషయం

కొత్త సంవత్సరం: పాత సమస్యలు

దుర్మతినామ సంవత్సరం మొదలయ్యే సరికి భారత ఉపఖండంలో ప్రచ్ఛన్న యుద్ధం తీవ్రత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో కలిగిన కొత్త చైతన్యాల ఫలితంగా శ్రీ రోనాల్డ్ రీగన్ అధ్యక్షుడుగా ఎన్నిక అయినట్లు రాజకీయ వ్యాఖ్యాతలు చెబుతున్నారు. శ్రీ రీగన్ అవలంబిస్తున్న వైఖరి ప్రచ్ఛన్న యుద్ధ తీవ్రతని అధికం చెయ్యగలవనిపిస్తుంది. కీ. శే. జాన్‌ఫాస్టర్ డల్లెస్ కాలంలో అమెరికా, ఆసియాలు చేసుకున్న సైనిక ఒప్పందాలు ఇంచుమించు అన్నీ విఫలం అయ్యాయి. శ్రీ రీగన్ మళ్లీ పాకిస్తాన్‌ని ఆదరించి ఆ దేశానికి ఆయుధ సహాయాన్ని అందజేస్తున్నారు. సోవియట్ యూనియన్ సేనలు ఆఫ్గనిస్తాన్‌ని ప్రవేశించిన తరువాత ఈ ప్రాంతంలో రష్యా ప్రభావాన్ని ప్రతిఘటించాలన్న కోరిక అమెరికా వారికి కలగటంలో ఆశ్చర్యం లేదు. కాని, పాకిస్తాన్‌లో అధికారంలో ఉన్నవారు తమకి అందిన ఆయుధ సహాయాన్ని దుర్వినియోగం చెయ్యటానికి వెనుదియ్యరని గుర్తు చేసుకొనాలి. తటస్థ విధానం సయితం నేటి పరిస్థితులలో అంతగా ఉపయోగపడేట్లు కనిపించదు. మిగిలిన ఆర్థిక సమస్యలతో బాటు చమురు కొరత కూడా భారతదేశాన్ని పీడిస్తోంది. సైనిక వ్యయం మితిమీరితే ఇబ్బందులు ఇంకా అధికం అవుతాయి. భారతదేశంలో అధికారంలో ఉన్నవారు తమ విధానాలలో ఐహౌలికమయిన మార్పులు తీసుకురావాలి. ఎప్పుడూ ఒకేరకం నినాదాలని పల్లిస్తూ ప్రయోజనం లేని పద్ధతులని అవలంబించటం మంచిదికాదు. పోలాండు, చీనా వంటి దేశాలలోనే ఏర్పడుతున్న పరిణామాలు ఆలోచనలని రేకెత్తించేట్లుగా ఉన్నాయి. వ్యక్తి స్వాతంత్ర్యాలని అణచివేసే విధానాలు విఫలం అయి తీరుతాయి. ప్రజాస్వామ్య వ్యవస్థ కల ఆసియా ఖండపు దేశం జపాన్ పారిశ్రామికోత్పత్తి విషయంలో ప్రపంచంలోనే ప్రథమస్థానాన్ని ఆక్రమించేట్లు ఉంది. తలసరి ఆదాయం, జీవన ప్రమాణాలని తీసుకుంటే ప్రజాస్వామ్య పద్ధతులని అవలంబించే దేశాలదే పయిచెయ్యిగా ఉంటోంది. జనసామాన్యం యొక్క మెదలు వంచటానికి ప్రయత్నించటంకన్నా వారి సహకారంతోనే అభివృద్ధి సాధించటం మంచిదనటంలో సందేహంలేదు. దుర్మతినామ సంవత్సరంలో భారతదేశాన్ని పీడిస్తున్న సమస్యలు ఎన్నో పరిష్కారం కాగలవని ఆశించాలి.

ఉగాది

శ్రీ వఝ్ఝల కాళిదాసు

కవోష్ణ ప్రభాత కిరణానుషంగంలా,
నవోఢా మధుర గాథ పరిష్వంగంలా,

నింబ కుసుమ విర్గత తిక్తంబుల్
ఇక్షుకాండాంతర్గత మాధుర్యంబుల్
తింత్రిణీ ఫల సంభరిత శుక్తంబుల్
రసాల శలాటు స్ఫురిత కషాయంబుల్,

చతుస్సంప్రదాయ సంపదలూ
చతురంగాతిరంగా సంతరించుకొని,

పలకరిస్తూంది ఉగాది
నవ్వులు
చిలకరిస్తున్నది ప్రోది!

ఆద్యంత రహిత
కాల వలయ సంక్రమణానికి
చోద్యంగా
కల్పితమైన ఆది ఉగాది
గతాన్ని పూర్తిగా మరుద్దాం
ఆ గతానికి రాచబాట పరుద్దాం!

శిశిరంలో మోడైన భూమిని
చిగురింప జేస్తూంది ఆమని
చిరునవ్వులు చిందిస్తూ
సింగారం అందిస్తూ!

ఆరోగ్యం ఆనందం
ఆత్మీయత అనుబంధం
అందరికీ తేవాలి ఉగాది
హాయికి కావాలి ఆది!

తెలుగువారి గృహాల్లో
వెలుగులు విరియిస్తూ
తెలుగువారి పలుకుల్లో
తేనెలు కురిపిస్తూ

వయారంగా సుతారంగా
మయూర పింఛ వర్ణాలతో
వినూత్న హరిత పర్ణాలతో
అఖిలాంధ్రాంత రంగాలలో
ఆవిర్భవిస్తుంది ఉగాది!

మానవతకి ఆలంబంగా
దానవతకి ఉరికంబంగా,
సౌదర్యానికి సోపానంగా
వైరుధ్యాలకి శ్మశానంగా,

సర్వంసహనే మార్చాలి ఉగాది
సర్వ సమతకి వేయాలి పునాది!

ఈ ఉగాది శుభోదయ హేలా
లీలా సంరంభోత్సాహ వేళ
విశ్చలమైన బుద్ధితో
నిర్మల మనశ్శుద్ధితో
దీక్షా కంకణం ధరిద్దాం
దృఢ సంకల్పంతో ఆచరిద్దాం

'మానవ సౌభాగ్యం మన ధ్యేయ'మని
'మానవతా ధర్మం మన దైవ'మని!

డాక్టర్ ఘంటా జవహర్‌లాల్

విలక్షణమైన మహావీరశిల్పం

మనదేశంలో బహు వ్యాప్తిగాంచిన అతి ప్రాచీన మతములలో జైన మతం ఒక్కటి. అట్లే జైనమత శిల్పకళకు కూడ మనరాష్ట్రం కాణాచియే. కాని బౌద్ధమతంకు కలిగిన పరిశోధనా ప్రచారములు జైనమతముకు జరుగలేదు. కావున నేడు మనం ఆంధ్రదేశంలో జైన మతం సాగించిన జైత్రయాత్ర తెలుసుకోలేకున్నాం. చారిత్రకాంశము లను పరీక్షించి చూడగా ఆంధ్రదేశంలో బౌద్ధమతం కన్నా జైన మతమే ఎక్కువ ప్రజాదరణ, రాజాదరణ పొందినదని రూఢియగు చున్నది. ప్రజలకోరికపై నాటి రాజులు జైనాలయములకిచ్చిన దాన ముల వివరణతెలుపు జైన శాసనములు మన రాష్ట్రంలో పెక్కు బయల్పడినవి. జైనమతంపై ప్రజల ప్రగాఢ విశ్వాసము తెల్పు కొనుటకీ శిలాశాసనాలు గీటురాళ్ళు.

ప్రస్తుత శిల్పం ఆంధ్ర రాష్ట్రంలోని అనంతపురం జిల్లా పెనుగొండనందుగల అజితనాథజినాలయం 'అంతరాలం'లో నుండగా నాదృష్టి నాకర్షించినది. ఈ విగ్రహంలోని తీర్పు, పనితనం అసా ధారణమైంది గాను, ఉత్సుకతను కలిగించేదిగాను ఉంది. ఇప్పటి యీ పెనుగొండ ఒకప్పుడు ప్రసిద్ధిగాంచిన జినక్షేత్రం. నాటి స్థితికి చిహ్నంగా అజితనాథ, పార్శ్వనాథ జినాలయాలు రెండు నేటికీ పెనుగొండలో నిల్చివున్నవి. ఆంధ్రదేశంలో జైనమత ప్రాచీనత అవిస్పష్టరేఖగా ఉన్నప్పటికీ క్రీ. శ. 12వ శతాబ్దాంతానికి, ఇది ఈ రాష్ట్రంలోని మారుమూల గ్రామాలకు కూడా వ్యాపించినట్లు చారిత్రకులచే గుర్తింపబడింది. ఆంధ్ర పాలకులు ఇతర మతాల కళలతో సమానంగా నిష్పాక్షికంగా జైనకళనూ పోషించినట్లు తెలు స్తూంది. దీనికి తార్కాణం దేశం నలువైపులా బయల్పడిన జినావ శేషములు, జినాలయములే !! భారతదేశంలో ఆంధ్రదేశం కూడా జైన శిల్పకళకు ప్రసిద్ధిగాంచిన రాష్ట్రాలలో ఒక్కటి.

జైనమతం ఋషభనాథుడు—మహావీరుడు ఆద్యంత తీర్థం కరులుగా గల ఇరవైనాలుగు మంది తీర్థంకరులలో విలసిల్లినట్లు జైనుల దృఢమైన నమ్మకం. ఈ తీర్థంకరులు [1] కామక్రోధాది అరిషడ్వర్గములను జయించిన జితేంద్రియులుగా పరిగణింపబడి 'జినులు'గా గుర్తింపబడినారు. ఈ 'జినుల'చే బోధింపబడిన మతం గాన జైనమతంగా పేరుపొందింది. హిందూమతంలో దశావతారముల కున్న ప్రాముఖ్యం జైనమతంలో ఈ ఇరవైనాలుగు తీర్థంకరులకూ ఉన్నది. అనగా జైనమతంలో ఈ తీర్థంకరులే 'మహాపురుషులు'.

ఇక ఈ తీర్థంకరుల ప్రత్యేక లక్షణాలను పరిశీలిద్దాం. తీర్థం కరుడు సాధారణంగా దైవాంశ సంభూతుడు. కాని జైనసాహిత్యంలో తీర్థంకరునికి అనేకంగా నిర్వచనాలున్నాయి. సామంతభద్రుని బృహత్స్వయంభు స్తోత్రం [2] ప్రకారం మానవులందరూ చేరుకొనే, దుఃఖోపశమ క్షేమమైన శబ్దానికి 'ధర్మ' అని అర్థం. దానిని విశదీకరించే (లేక వ్యాఖ్యానించే) వాడు తీర్థంకరుడు. దీన్ని బట్టి జైనమతంలో వారు ఉత్తమోత్తమ దేవతలని, సర్వసంగపరిత్యాగులని (వాంఛా విదూరులని) జినాభిమానులు నమ్మినట్లు తెలుస్తూంది. హేమచంద్రుని అభిధాన చింతామణి [3] ప్రకారం జైనదేవగణం దేవాదిదేవులు (లేక విశిష్టదేవతలు), దేవులు (లేక సామాన్యదేవతలు) అని రెండు వర్గాలుగా విభజింపబడింది. జైన తీర్థంకరులు 'దేవాదిదేవ' వర్గంలో ఉంటారని వేరే చెప్పవలసిన అవసరం లేదు. తక్కిన వాళ్ళు రెండవ వర్గంలో ఉంటారు. రెండవ వర్గంలోని దేవతలు అర్వాచీన కాలంలో జైనదేవ గణంలో స్థానం సంపాదించిన



మహావీరశిల్పం, అజితనాథదేవాలయం, పెనుగొండ (అనంతపురంజిల్లా.)

హిందూ దేవుళ్ళే. జైనుల ప్రకారం, హిందూ దేవతలు స్వర్గవాసులైనందువల్ల, సంగరహితులు కారు కాబట్టి వారు సామాన్య దేవతలే.[4] జైన శిల్పకళ చరిత్రను పరీక్షించిన, అతి ప్రాచీనకాలంలో జైన విగ్రహాలు రాతిమీద సంపూర్ణంగా, ఎత్తుగా చెక్కబడేవని తెలుస్తున్నది. తర్వాత జైనమతంలో చాలా మార్పులు చోటుచేసుకొన్నది. కాఠిన్యత కొంత సడలింపబడినట్లు తెలుస్తుంది. అందుక్కారణం, ఒక్క మాటలో చెప్పాలంటే, ఇతర మతాల పోటీకి తట్టుకోవలసి రావడమే. ఈ సడలింపు అన్నికళల్లోను ప్రతిబింబిస్తున్నది. తర్వాత జైనులు తమ కాలానికి అనుగుణంగా మలచుకోవడం నేర్చుకొన్నారు. హిందూ శిల్పాల్లోలాగే వీరు మూల నాయకుని శిల్పాలు చెక్కించుకున్నారు. ఆ మూల నాయకుడుగా ఋషభనాథుడు గాని, పార్శ్వనాథుడు గాని, మహావీరుడు గాని వుంచి ఇతర జైనులచేత పరివేష్టింపబడి ఉంటారు. పెనుగొండలో నేటి శిల్పం ఈ రకానికి చెందినది. ఇక్కడ ఒక జినుడు దిగంబరంగా, కాయోత్సర్గ భంగిమలో చెక్కబడ్డాడు. తక్కిన ఇరవై ముగ్గురు జైనులు ఇతని చుట్టూ వున్నారు. ఆ జైనుని పాదాల వద్ద ఇద్దరు చామరాలు ధరించి ఉన్నారు. జైనుల సంప్రదాయ చిహ్నమయిన 'త్రిఛత్రము' జైనుని తలపైన చెక్కబడింది. అడుగున సింహం మలచబడింది.

తీర్థంకరుల చిత్రాలు శుద్ధంగా మానవుల్లాగే ఉండటం ఇక్కడ గమనించదగ్గ విషయం. అసాధారణమైన అనేకంగా కండ్లు, తలలు, చేతులు హిందూ దేవుళ్ళా వీరు ప్రదర్శించరు. ప్రాచీన, మాధ్యమిక పరిశోధన గ్రంథాలు జైన విగ్రహాల లక్షణాలను పేర్కొన్నవి. వరాహమిహిరుని 'బృహత్సంహిత' ప్రకారం అర్హతుల (జైనుల) దేవతలు దిగంబరంగా ఉండాలి. యుక్తవయస్సు కలిగి సౌందర్యవంతులుగా కనబడాలి. ముఖం ప్రసన్నంగా ఉండాలి. ఆజానుబాహువై ఉండాలి. వక్షస్థలం శ్రీవత్స గుర్తు కలిగి ఉండాలి.[5] 'మానసార' ప్రకారం దిగంబరత్వం, శ్రీవత్స చిహ్నం, ఆజానుబాహువులు, ధ్యానభంగిమ మొదలైనవి జైనలక్షణాలు.[6] 'ప్రతిష్ఠాసార'[7] లో తీర్థంకరుడు ముసలివాడుగా గాని, పసిపిల్లవాడుగా గాని కాక యువకుడుగా చిత్రింపబడాలని కూడా పేర్కొనబడినది. శ్రీవత్స చిహ్నం వక్షస్థలం మీద ఉండాలి. కాని డా. సి. శివరామమూర్తి[8] గారు దక్షిణ భారతదేశంలోని తీర్థంకరుల ప్రతిమల్లో ఈ చిహ్నం లేనట్లు పేర్కొన్నారు. కాని హైదరాబాదులోని రాష్ట్ర పురావస్తు ప్రదర్శనశాలలోని లోహ నిర్మితమైన జైన ప్రతిమల్లో ఈ ప్రత్యేకమైన శ్రీవత్స చిహ్నం కనబడుట గమనార్హం. ఈ జైన లోహ ప్రతిమలు బాపట్లలో లభ్యమైనవి.

కొన్ని తీర్థంకర శిల్పాలు ముఖ్యంగా కూర్చున్నట్లు చెక్కబడినవి, జాగ్రత్తగా చూడకపోతే వానిని బౌద్ధ శిల్పాలుగా భ్రమించే ప్రమాదం ఉంది. జైన శిల్పాలు బౌద్ధ శిల్పాల నుండి, జైన తీర్థంకరులలోనే ఒకరి నుండి ఇంకొకరిని విడదీసి కనుగొనడం చాలా కష్టం. ఈ క్రింది కనబరచిన విషయాలను గుర్తుంచుకొన్న, ఈ పొరపాట్లను కొంతవరకధిగమించవచ్చు. పైన పేర్కొన్న లక్షణాలే కాక, జైన శిల్పాలు దిగంబరంగా ఉంటూ పద్మాసనంలోను (కూర్చున్న భంగిమ) కాయోత్సర్గలోను (నిశ్చలంగా నిలబడిన భంగిమ) ఉంటాయని తెలుసుకోవాలి. జైన బౌద్ధ శిల్పాల మధ్య ఒక సమాన లక్షణం ఉండటం నిజమే. జైనశిల్పం వక్షస్థలం మీద శ్రీవత్స చిహ్నంతో పాటు, తలమీద "త్రిఛత్రం" విధిగా ఉంటుంది. బౌద్ధ శిల్పంలో ఈ "త్రిఛత్రం" గుర్తు ఉండదు. తర్వాత ఇరవై నలుగురు తీర్థంకరులకు ఇరవై నాలుగు గుర్తులుంటాయి. ఇంకా ఇరవై నలుగురు యక్షులుగాని, యక్షిణులు గాని ఉంటారు. సామాన్యంగా ఈ గుర్తులు జైనశిల్పాల పాదాలదగ్గర చెక్కబడి ఉంటాయి. ఇరవై నలుగురు తీర్థంకరుల (చిహ్నాలు) గుర్తులు, యక్షులు, యక్షిణుల వివరాల పట్టిక [రూపమండనం[9] ఆధారంగా] క్రింద ఇవ్వబడింది.

క్రమ సంఖ్య	తీర్థంకరుడు	చిహ్నం	యక్షుడు	యక్షిణి
1	ఋషభ	వృష	గోముఖుడు	చక్రేశ్వరి
2	అజిత	గజ	మహాయక్ష	అజితబాల
3	సంభవ	అశ్వ	త్రిముఖ	దురితారి
4	అభినందన	కపి	యక్షేశ్వర	కాళికా
5	సుమతి	క్రౌంచ	తుంబురు	మహాకాళి
6	పద్మప్రభ	రక్తబీజ	కుసుమ	శ్యామా
7	సుపార్శ్వ	స్వస్తిక	మాతంగ	శాంత లేక శాంతి
8	చంద్రప్రభ	శశి	విజయ	భృకుటి
9	సువిధ	మకర	జయ	సుతారికా
10	శీతల	శ్రీవత్స	బ్రహ్మ	అశోకా
11	శ్రేయాంశ	గండక	యక్షేట్	మానవీ
12	వాసుపూజ్య	మహిష	కుమార	చండీ
13	విమల	సూకర	షణ్ముఖ	విదితా
14	అనంత	శ్యేన	పాతాళ	అంకుశీ
15	ధర్మ	వజ్ర	కిన్నర	కందర్పీ
16	శాంతి	మృగ	గరుడ	నిర్వాణీ
17	కుంత	చాగ	గంధర్వ	బలా
18	అర	నంద్యావర్త	యక్షేట్	ధారిణీ
19	మల్లి	ఘట	కుబేర	ధర్మప్రియా
20	ముని	కూర్మ	వరుణ	నాదరత్తా లేక నారదత్తా
21	సువ్రత	నీలోత్పల	భృకుటి	గంధర్వ
22	నేమి	శంఖ	గోమేధ	అంబికా
23	పార్శ్వ	ఫణి	పార్శ్వ	పద్మావతీ
24	మహావీర*	సింహ	మాతంగ	సిద్ధాయికా

ప్రస్తుత శిల్పం సింహ చిహ్నాన్ని కలిగి ఉన్నందువల్ల ఆ శిల్పం సింహ చిహ్నితుడైన మహావీరునిదని నిర్భయంగా చెప్పవచ్చును. మన వాదానికి బలాన్నిచ్చే చిన్న శాసనం కూడా శిల్పానికి అడుగు భాగంలో ఉంది. శాసనం రెండు పంక్తులలో కన్నడ లిపి కల్గివున్నది.

ఇక ఈ శిల్పంను విలక్షణమైన జైన శిల్పముగా చెప్పడం ఎందుకు ? జైనులు, ఇరవైనలుగురు తీర్థంకరులు పద్మాసన, కాయోత్సర్గ భంగిమలలో ముక్తి పొందినట్లు నమ్మలారు. కాబట్టి జైన శిల్పాలన్నీ ఆ రెండు భంగిమల్లోనే చెక్కబడినవి. అంతేకాక, ఇరవైనలుగురు తీర్థంకరులలో ఋషభ, నేమినాథ, మహావీరులు మాత్రమే తామర పుష్పం మీద కూర్చొని ముక్తిపొందినట్లు, ఇతరులు కాయోత్సర్గ భంగిమలో ముక్తిపొందినట్లు కూడా జైనుల నమ్మకం. ఆ నమ్మకం ప్రకారం ఆయా శిల్పాలు—ఋషభ, నేమి, మహావీరులు కూర్చున్నట్లు, తక్కిన వారు నిల్చున్నట్లు చెక్కబడినాయి. దీనికి వ్యతిరేకంగా ప్రస్తుత శిల్పంలో మహావీరుడు నిలబడి ఉన్నాడు. ఈ అసాధారణ చిత్రణయే ఇదొక విలక్షణమైన శిల్పముగా నేను పేర్కొనుటకు నాంది. పైగా జైన శిల్పాల్లో ఋషభ, నేమి, మహావీరులు మాత్రమే పద్మాసనంలోనూ, తక్కిన వాళ్ళు నిశ్చలంగా నిలబడినట్లు చెక్కాలి అనే నియమం జైన శిల్పకళలో ఖచ్చితంగా అనుసరింపబడినట్లు గన్పడదు. ఉదాహరణకు, పార్శ్వ, సుపార్శ్వుల విగ్రహాలు రెండు భంగిమల్లోనూ మన రాష్ట్రంలో లభ్యమైనవి.

ఏది ఏమైనప్పటికీ, మహావీరుని ప్రతిమల్లో మాత్రం పై నియమం తప్పక పాటించినట్లు తెలుస్తూంది. కావున మహావీరుని ప్రతిమలు కూర్చున్నవే ఎక్కువ లభ్యమైనవి. పెనుగొండ దగ్గర దొరికిన ప్రస్తుత శిల్పం మినహా, మరెక్కడా నాకు పై నియమానికి భిన్నంగా మహావీరుని శిల్పం మనరాష్ట్రంలో కనబడలేదు. కాబట్టి దీన్ని ఒక విలక్షణ శిల్పంగా నేను నిర్మొహమాటంగా గుర్తిస్తున్నాను. శిల్పం విలక్షణమైనా అపురూపంగా మలచటం గమనించదగినది.[10]

ఆధారాలు

1 డి.యన్. శుక్లా : వాస్తుశాస్త్ర ,II, అధ్యా VIII పు. 7.

2 సామంత భద్ర, బృహత్స్వయంభు స్తోత్ర, 9 : ఏనప్రణీతమ్, పృథు ధర్మతీర్థమ్ జ్యేష్ఠమ్ జనాః ప్రాప్యజయంతి దుఃఖమ్।

3 బి.సి. భట్టాచార్య, ది జైనా ఐకోనగ్రఫీ, పు. 27.

4 పైదే

5 బృహత్సంహిత, అధ్యా. 58, శ్లో. 45.

6 జె.యన్. బెనర్జీ, డెవెలప్‌మెంట్ ఆఫ్ హిందూ ఐకోనగ్రఫీ; పు. 588.


7 ప్రతిష్ఠాపాద, శ్లో. 151, 152.

8 ఏన్షియన్ట్ ఇండియా, సం. 6 (జనవరి, 1954) పు. 44-46.

9 రూపమండన, పు. 98, 99.

10 ఇటువంటి అపురూపమైన జైన శిల్పాల ఉనికి ఎక్కడున్నా భారతి ముఖంగా తెలుపవలసిందిగా కోరుచున్నాను.

[1980, డిశంబరు, గుంటూరులో జరిగిన ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెసుకు సమర్పించిన నా ఆంగ్ల వ్యాసమునకు ఆంధ్రానువాదం.]



Travel safe with State Bank travellers cheques. The money that simply cannot be lost or stolen.
- Available in denominations of Rs. 50, Rs. 100, Rs. 500 and now even Rs. 1,000, at over 7,500 offices of State Bank and its Associate Banks.
- Issued and encashed free of charge.
- Valid for as long as you like.
- Simply sign and encash.
- Even if you lose your travellers cheques, you can get your money back from the office of issue.
- Pay your rail fares, hotel bills and shopping bills in our travellers cheques.
- These travellers cheques from India's largest bank are most widely acceptable and are cashable at over 25,000 outlets all over India.



SB.5351

State Bank
Let's come closer

State Bank
Travellers Cheques
The money nobody can rob

Rajaji Centenary celebration coupons are available at all our metropolitan and urban branches.

శ్రీ వంతరాం రామకృష్ణారావు

ప్రయోగమూలం వ్యాకరణమ్

పై అభియుక్తోక్తి అందరికు సమ్మతమేగాని, ఎవరి ప్రయోగములు వ్యాకరణమునకు మూలమన్నది ప్రశ్న. ఈ విషయములో లాక్షణికుల అభిప్రాయములను మొదట పరిశీలించవలసియున్నది.

అహోబల పండితీయ మతము

అహోబల పండితీయ మతమున, నన్నయ ప్రయోగములు స్వతః ప్రమాణములు. తిక్కనవారివి, అనగా తిక్కనాదుల ప్రయోగములు స్వతః ప్రమాణములు కావు. నన్నయ ప్రయోగ ప్రామాణ్యముగాని, చింతామణి వికృతి వివేకముల ప్రామాణ్యముగాని ఉన్నంతలోనే తిక్కనాదుల ప్రయోగములు సాధువులగును.

నన్నయ ప్రయోగములు స్వతఃప్రమాణములనుటకు —

1. వస్తుతస్తు అచార్యప్రయుక్తస్యైవలా దృశ వాక్యస్య నిపాత న్యాయేన ప్రామాణ్యమన్యేషాంతు నైవ సాధుత్వమిత్యను సంధేయమ్. (అహో 259 పు)

2. తత్రత్కతు శతంబున కంటె సుతుండుమేలు... యది బహుపుస్తక స్థితత్వేన తత్పాఠ ఏవాగ్రః తర్హితద్రూపే తదేవ వచనం ప్రమాణమస్తు (అహో 431 పు)

నన్నయేతర కవి ప్రయోగములు స్వతః ప్రమాణములు కావనుటకు —

1. ఇత్యాద్యా స్సూరనాది కవిప్రయోగాః కథం సంగచ్ఛంతే ఇతి చేత్ అథర్వణోక్త్యై తత్సాధుత్వమవేహి. (అహో 251 పు)

2. రూప సాధుత్వంత్వా థర్వణమితిజ్ఞేయమ్. ఏవంచ వృథా శపింతురే (మను 4–425) సదానానన్, సర్వత్రనిలింప కామినుల (ఆముక్త 1–37) కర్తుమకర్తు మన్యథా కర్తుముదార శక్తివి. (రామా 3–62) – అహో 327 పు

3. తథాప్యథర్వణ వచనాను సరణేన, చంద్రుపొడుపున్నిరాకరంబున్ బవెన్ (పాండు 3–33) ఇత్యాది ప్రయోగస్సంగచ్ఛత ఏవ. (అహో 334 పు)

4. ఇత్యాదీనాం తిక్కయజ్వాది కవి ప్రయోగాహానాం కా గతి రితిచేత్...అథర్వణ వచన గత ప్రాయోగ్రహణ మహిమ్నా తత్సాధుత్వ మస్తీత్యవధేయమ్. (అహో 337 పు)

5. ద్వితీయాచార్యేణతు అమహదుంతేభ్యోపి వువర్ణా విహితః తేన...ఇత్యాద్యాస్తిక్కయజ్వాది కవి ప్రయోగాః (అహో 341 పు)

6. తేన, తేటపడం గాంచెదం బంపుమన్నను నఖండ ప్రేమ సామగ్రితోన్ (వసు 2–76) ఇత్యాది ప్రయోగస్సాధుః. (అహో 344 పు)

7. ధరా పరాగపటలాక్రాంతంబు మిన్నేలు (రాఘవ 1–9) రూపంతూ భయేతి సూత్రేణ సమంజసమితి జ్ఞేయమ్. (అహో 369 పు)

8. నిగమశర్మేత్యాదుజంత రూపస్యతు... అథర్వణోక్తిశ్శరణమ్. (అహో 453 పు. నిగమశర్మ–పాండు 3-110)

9. ఇత్యాదీని తిక్కయజ్వాది కవి వచనానితు... ఆచార్య వచన మహిమ్నా సౌష్ఠవం లభంత ఇత్యవగంతవ్యమ్. (అహో 489 పు)

10. అపి శబ్దేన... అనువేం మణిత యాచ్నార్థ గిల్లచ పేటును (మను 3–116) ఇత్యాది కవి వచసాం ప్రామాణ్యమవ్యాహతమ్ (అహో 492 పు)

11. సూత్రారంభేణతు... తిక్కయజ్వాది కవి ప్రయోగాస్సాధవః. (అహో 517 పు)

12. వినాల వర్ణమిత్యనేన, తామరస నేత్రలిండ్ల బందాలు గారె (మను 2–73) ఇత్యాది ప్రయోగోపి సాధురితిజ్ఞేయమ్. (అహో 540 పు)

13. అథర్వణ వచనాత్... తిక్కయజ్వాది కవి వచనాని సాధూని. (అహో 542 పు)

14. అథర్వణ వచనాత్ క్వచిత్ పాటేలు, వర్తిలు – ఇత్యాదికం రూప మపి సాధు. తేన... అవతరిలితి (శృ. నై. 8–129) ఇత్యాద్యాని కవి వచనాని వ్యాఖ్యాతాని. (అహో 603 పు)

నన్నయాథర్వణ సమ్మతి లేదని తోచినప్పుడు, తిక్కనాదుల ప్రయోగముల సాధువులనుటకు—

1. ఇత్యాది పద్యేషు పోతన్న సూరన్న ప్రముఖైః కైశ్చిదుభయోర్మైత్రీ ప్రోక్తా సానా కరత్వాద ప్రామాణికేతి సుధీపురోగైరనుసంధేయమ్ (అహో 196 పు)

2. ఇత్యాదిము జైమిని భారతాద్యుక్తేషు పమాప్తి స్వత్వమసంగతమేవ. (అహో 255 పు)

3. త్రిమూర్తి విలాస వర్తివిన్ (రామా 3–62) ఇతి రూపం త్వసంగతమేవ. (అహో 273 పు)

4. ప్రాచేతసుకున్—ఇతి భాస్కరోక్తిర సంగతైవ... వంతుకు వచ్చు (పారిజా 1--80) ఇత్యత్రవంతునకెక్కు...ఇత్యేవ పాఠః సాధుః (అహో 308 పు)

5. తల్లిం దండ్రియు నన్నుఁగానక (మను 3–98) ఇత్యాది ప్రయోగస్త్వనాకరత్వాదుపేక్ష్య ఏవ. (అహో 334 పు)

6. ఇత్యాది కవితా పితామహోద్యుక్తిస్తు నిర్మూలైవ. (అహో 364 పు)

7. నన్నుఁజూడఁ జనుదేలెన్నాళ్లనోయుండి (పాండు 3–33) ఇతి రూపంత్వ సంగతమేవ. (అహో 426 పు)

8. పదార్వన్నియ పట్టు పుట్టము (శృ. నై. 6--53) ఇత్యాది వచన మసంగతమేవేత్యవధేయమ్. (అహో 432 పు)

9. కృష్ణవర్త్మకు (వసు 4–36) ఇత్యాది కవి వచన మనాకరమేవ. (అహో 453 పు)

10. అప్పు పాలైన [నరస 1–67] అప్పునను [వసు 1–36] ఇత్యాదయః కవిప్రయోగాస్తు న సాధవః
[అహో 457 పు]

11. ఆయాలాపంబయివేళఁ బల్కెడు [మను3–57] నిత్యాది కవిప్రయోగస్యాపీవ దుష్టతేతి బోధ్యమ్.
[అహో 474 పు]

12. పాండుభూవరునకుఁ గోడలైతి [ఉద్యో 3–108] నిత్యాది వచనం త్వనాకరమేవ. [అహో 500 పు]

13. నన్నపార్యునిని [రాఘవ 1–4] ఇతి సూరకని పద్యే నన్నపండితుని నిత్యేవపాఠః సాధుః [అహో 543 పు]

14. ఏతేన,...పనిగొంట...[శృ. నై. 3–126] ఇత్యాది వచనస్య ప్రామాదికత్వమేవేత్యవధేయమ్. [అహో 613 పు]

15. ఇత్యాదీనాం భాస్కర తిక్కయజ్వాది కవి వచనానాం కిం మూలమితి నయం నవిద్మః. [అహో 613 పు]

కవిరాక్షస మతము

నన్నయ భారత భాగములోని ప్రయోగములే సర్వధా గ్రాహ్యము లనియు, తద్విరుద్ధ ప్రయోగములు గ్రాహ్యములు కావనియు దక్షవాటి కవి రాక్షసుడు నియమించినట్లు క్రింది అప్ప కవీయమువల్ల తెలియు చున్నది.

"ఆదిని శబ్దశాసన మహాకవి చెప్పిన భారతంబులో
నేది వచింపఁగాఁబడియె నెందును దానినె కాని సూత్రి సం
పాదన లేమిచేఁ దెనుఁగు పల్కు మఱొక్కటిఁ గూర్చి చెప్పఁగా
రాదని దక్షవాటికవి రాక్షసుఁడీ నియమంబుఁ జేసినన్.


"ఆ మూఁడు పర్వములలో
నా మాన్యుఁడు నుడువు తెనుఁగుసొలరపికొని కృతుల్
దాము రచించిరి తిక్కన
ధీమణి మొదలైన తొంటి తెనుఁగు కవీంద్రుల్.
[అప్పక. పీఠిక 46, 47 ప.]

అప్పకవీయ మతము

నన్నయ భారత భాగమునకు, ఆంధ్రశబ్ద చింతామణికి, విరుద్ధము కానంతలోనే నన్నయేతర కవుల ప్రయోగములు సాధువులని అప్పకవి తలచినట్లు కనబడును. "నిత్యమ మత్తమ పురుష క్రియా స్వరః" అను చింతామణి సూత్రముచే ప్రథమ మధ్యమ పురుషక్రియే కార సంధి నిత్యము. ప్రథమ పురుషక్రియేకారమునకు తిక్కనాదులు వైకల్పికసంధి ప్రయోగించియున్నారు. ప్రథమపురుష క్రియేకారము నకు సంధి మానినందుకు శ్రీనాథుని అప్పకవి యిట్లాక్షేపించినాడు.

"విరచించెను శ్రీనాథుఁడు
ధరణిని శృంగార నైషధంబునఁ గూర్చుం
డిరి యొండొరుసని కానక
పరపురుష క్రియలఁ బ్రకృతి భావముఁగలదే. [అప్పక 5–64]

ప్రథమ పురుష క్రియేకారమునకు సంధి వికల్పమన్న అథర్వణ కారికనుబట్టి అప్పకవి ఆక్షేపణ సరికాదని అహోబల పండితుడిట్లు వ్రాసినాడు.



"ప్రథమే చోత్తమే చైవ, క్రియేతో వాభవేచ్ఛ్యతిః...
ఇతి ప్రథమ పురుషే సంధేర్వికల్పమాహ. అత ఏవ...శ్రీనాథాది ప్రయోగాస్సంగచ్ఛంతే కాకుసూర్యప్పకవిస్తు ఏతద్గ్రంథ సంపాదన వైధుర్యేణ శ్రీనాథస్య భ్రాంతత్వమాహ"
[అహో 231 పు]

బాలవ్యాకరణ మతము

సాధారణ లక్షణ పరిజ్ఞానమును బాలురకు కలిగించవలెనన్న ప్రణాళికతో, చింతామణిభారత ప్రయోగములను ముఖ్యముగాదృష్టిలో పెట్టుకొని రచించిన గ్రంధము బాలవ్యాకరణము. కనుకనే వికృతి వివేకము [అథర్వణ కారికావళి]లోని పెక్కు లక్షణ విశేషములు, భారత భారతేతర ప్రయోగములు పెక్కులుపేక్షితములయినవి. టీవ గణ్ణి, గంగనుకానె, ఏమియేమి, నమ్మకిట, పేరుటరము, సరస పుందనము, దాసోహమనె, గతాను గతికో లోకోయటంచున్, బుత్విక్కు, మరుత్తు, జగత్తు, కృష్ణవర్త్మ, యువ, యజ్వ, ఇంద్రజి పెప్పళ్లు, కలంకు, అకర్ణింపుదురు, వండుకొనిమె, వినకురె, వంటి భారత ప్రయోగ ప్రామాణ్యములేని భారతేతర కావ్యప్రయోగములు బాల వ్యాకరణమున సమ్మతించబడినవి. లాక్షణిక వచనములను ప్రమాణీకరించి, యాళుడు, దాత్రుఁడు, హనుమానుఁడు, భగవానుఁడు, పురోధసుఁడు, లోనగురూపము లంగీకరించబడినవి. వీటికి కవి ప్రయోగములు కన బడవు. ప్రాచీన భాషావృష్టితో కొన్ని భారతేతర కావ్యప్రయోగములు బాలవ్యాకరణములో ఇట్లు నిరసించబడినవి.

1. "కూఁతురులు, కూఁతుళ్లు, కూఁతురి నిత్యాది రూపం బులు గ్రామ్యంబులని యెఱుంగునది". [బా. ఆచ్ఛిక 9]

2. "వనమునుంచి, ధనమునుంచి యనియుంచి శబ్దాను ప్రయోగంబుతోఁ గొందఱు వ్యవహరించెదరు గాని యది సాధుకవి ప్రయోగా రూఢంబు గాదని యెఱుంగునది"
[బా. కారక 11]

3. "చేతురు కోతురిత్యాదుల సాధువులని యెఱుఁగునది."
[బా. క్రియా 108]

ప్రౌఢ వ్యాకరణ మతము

బాలవ్యాకరణమున లెక్కని అసాధారణ లక్షణ విశేషములను పూరించవలెనన్న ఉద్దేశముతో, భారతాది గ్రంథ పరిశోధనమువలన లభించిన విశేష లక్షణ ప్రయోగములను క్రోడీకరించి, బాలవ్యాకర ణమునకు వార్త్తిక స్థానీయముగా, రచించిన గ్రంథము, ప్రౌఢ వ్యాక రణము. ఇందు భారత భారతేతర కావ్యప్రయోగములు పెక్కు సాధించబడినవి. కాని, కొన్ని భారతేతర కావ్యప్రయోగములు ప్రౌఢ వ్యాకరణమున ఇట్లు నిరసించబడినవి.

[1] "అన్నరో, యేమంగురో అవి ప్రయోగములు కానం బడుచున్నవి గాని వానికిఁ బ్రామాణిక ప్రయోగములు కానంబడవు." (ప్రౌఢ. శబ్ద 14) ఇవి కూచిమంచి తిమ్మకవి ప్రయోగములు.

[2] "ఈ కవి పాపజాతి కాన, అని ప్రయోగించినాడు .అది విచార్యము" (ప్రౌఢ. శబ్ద) ఇది చేమకూర వేంకటకవి ప్రయోగము.

[3] "ఒకానొకకవి యిందుఁ గొన్నిటి నేకవచనాంతములుగఁ బఠించియున్నాఁడు. అది విచార్యము." (ప్రౌఢ. శబ్ద 38) ఇది ధూర్జటి ప్రయోగము నుద్దేశించి చేసిన ఆక్షేపణ.

వ్యాకరణ సంహితా సర్వస్వమతము

భారత ప్రయోగములును, సోమనాథ శ్రీనాథాది కవిత్రయేతర మహాకవుల ప్రయోగములును సాకల్యముగ ప్రమాణములన్నది వ్యాకరణ సంహితా సర్వస్వమతము. చింతామణి వికృతి వివేకములకు విరుద్ధము లగు సామాన్య కవిప్రయోగములు సాధువులుకావు. పూర్వోక్త మహాకవి ప్రయోగములు మాత్రమే యిట్టిచోట్ల లక్షణ నిర్ణయమున కుపక రించును.

ముక్తలక్షణ కౌముదీమతము

ప్రౌఢవ్యాకరణముతోపాటు, బాలవ్యాకరణమునకు వార్త్తిక స్థానీ యముగా రచితమయిన గ్రంథము, ముక్తలక్షణకౌముది. ఇందు భార తేతర కావ్యప్రయోగముల కితోధిక ప్రామాణ్యము సమ్మతించబడినది. పూర్వలాక్షణిక వచనములకు ఇతోధిక గౌరవమీయబడినది. బాల ప్రౌఢలు తిరస్కరించిన రూపములు కూడ దీనిలో సాధించబడినవి. "మహాకవి ప్రయోగంబులు సర్వథా సాధువులనియుఁ, దదన్యంబుల విరుద్ధంబులు సాధువులనియు గ్రహించుట శ్రేయంబు" అని ముక్త లక్షణకౌముది ప్రతిపాదన. అవిరుద్ధములనుటచే అజ్ఞాతా మూలక ములు, విశృంఖలములు అగు, అపభ్రష్టరూపములు సాధువులుకావు.

పై లాక్షణిక మతములను పరిశీలించినచో క్రిందివిషయములు స్పష్టపడును.

[1] నన్నయ ప్రయోగములు, నన్నయేతర కవిప్రయోగములు అన్న భేదము కొందర దృష్టిలో కలదు. అహోబలపండితుడు, కవి రాక్షసుడు, అప్పకవి, ఈ కోవకు చెందినవారు.

[2] భారత ప్రయోగములు, భారతేతర కావ్యప్రయోగ ములు అన్న భేదము కొందరలో కలదు. చిన్నయసూరిగారు, సీతా రామాచార్యులుగారు, ఈ కోవకు చెందినవారు.

[3] మహాకవి ప్రయోగములు, సామాన్యకవి ప్రయోగములు అన్నభేదము కొందరలో కలదు. శ్రీ వజ్ఝలవారు, ముక్తలక్షణ కౌముదీకర్త ఈ కోవకు చెందినవారు.

ఈ సందర్భములో శ్రీ తిరుపతి వేంకటకవులు వెల్లడించిన అభిప్రాయమును గమనించుట యుక్తము.

"కేవల సంస్కృత మర్యా
దావేదులుఁ గేవలాంధ్ర తత్పరులునుగా
కేవార లుభయభాషా
కోవిదులవ్వారు దీని గురువులు జగతిన్." (దేవి)

ఈ పద్యమునుబట్టి ఉభయభాషా కోవిదుల ప్రయోగములు వ్యాకరణమునకు మూలమని చెప్పవచ్చును. కాని, ఉభయభాషా కోవిదు లయినంతమాత్రాన వారి ప్రయోగములు వ్యాకరణమునకు మూలము కావు. శ్రీ తిరుపతి వేంకటకవులు రచించిన, "కథలు—గాథలు" కేవల వ్యావహారిక రచన. కనుక, అందలి ప్రయోగములు వ్యాకరణమునకు మూలము కానేరవు. కాగా, ఉభయభాషా కోవిదుల, గ్రాంథిక కావ్య ప్రయోగములు వ్యాకరణమునకు మూలమని ఈ పక్షమున గ్రహించ వలసియుండును.

మొత్తము పై వ్యాకరణము విజ్ఞకవి ప్రయోగ మూలకమే కాని, అజ్ఞకవి ప్రయోగ మూలకముకాదు. ప్రయోగ సాధుత్వా సాధుత్వములు క్రిందివిషయములపై ఆధారపడి యుండునని నిర్ణయించ వచ్చును.

1] కవియొక్క ప్రామాణికత.

2] రచన గ్రాంథికమా? గ్రామ్యమా ?

3] లాక్షణిక దృక్పథము.

4] లక్షణగ్రంథ ప్రణాళిక.

సంకేతాక్షర వివరణము

అప్పక	అప్పకవీయము
అహో	అహోబల పండితీయము (ఆంధ్ర రచయితల సంఘమువారి ప్రచురణ)
ఆం. చిం.	ఆంధ్రశబ్ద చింతామణి
ఆముక్త	ఆముక్తమాల్యద
ఉద్యో	ఉద్యోగపర్వము
దేవీ	**దేవీభాగవతము**
పాండు	పాండురంగమాహాత్మ్యము
ప్రౌఢ	ప్రౌఢవ్యాకరణము
బా	బాలవ్యాకరణము
మను	మనుచరిత్ర
రాఘవ	రాఘవ పాండవీయము
రామా	రామాభ్యుదయము
వసు	వసుచరిత్ర
శృ. నై.	శృంగారనైషధము

దుర్మతి గీతి

శ్రీ కొంగే సుధాకరరావు

దుర్మతివత్సరంబు శభదోహదమై యరుదెంచె నద్దిగో !
ధర్మము మూర్తిదాల్చినటు తామస తాప విషాదభావముల్
మర్మముగా తొలంగి నవమానవతా సుమముల్ హసింపగా
నర్మసఖుండువోలె మననందర హర్షములోన నుంచుమున్ !

మావిచిగుళ్ళుమేసి మధుమాసమునన్ కలకంఠ మింపుగా
గ్రావములే ద్రవింపకలగాన సుధా ఝరి జాలువార్చగా
పూవులు మందహాసముల పుప్పొడికాంతుల నీనుచుండగా
మావిడితోరణాలు జనమంగళ కారణముల్ రహించగా !

మత్సరములే నశింపగ
నుత్సాహము యెడదలందు నువ్విళ్ళులూరన్
సత్సంగతితో జనులీ
వత్సరము సుఖింత్రుగాత ఫలితాశయులై !

దుర్మతులు దుష్టులెల్లరు దుఃఖమంద
సన్మతులు యనుదినమును సంతసింప
సకల మానవలోకమ్ము శాంతినొంద
దుర్మతీవత్సరము మాకు తృప్తినిడుత !

శ్రీ బులుసు వేంకటరమణయ్య

సత్యభామ యుద్ధం చేసినదా?

దీపావళి పండుగ జ్ఞప్తికి వస్తే వెంటనే నరకాసురుడు మనస్సులో తాండవమాడుతాడు. మహాబలశాలియైన ఆ క్రూర రాక్షసుడు ఇంద్రుని తల్లి అదితి కుండలాలనూ, వరుణదేవుని జలచ్ఛత్రాన్నీ, రత్నపర్వతమనే దేవపర్వత శిఖరాన్నీ అపహరించి, ప్రాగ్జ్యోతిష పట్టణంలో ఏకచ్ఛత్రాధిపత్యంగా రాజ్యంచేస్తూ ఉన్నాడు. దేవత లందరికీ అతడంటే విపరీతమైన భయం. ఈ విషయాలన్నీ శ్రీకృష్ణునికి చెప్పడానికి ఇంద్రుడు ద్వారకకు వచ్చి, వివరంగా అన్నీ చెప్పి, అతణ్ణి శరణువేడాడు. శ్రీకృష్ణుడు సత్యభామా సహితుడై గరుడునిపై ఎక్కి, యుద్ధంలో రాక్షసులను చంపి, చివరకు చక్రాయుధంతో నరకుని శిరస్సును ఖండించాడు. ఆ యుద్ధంలో సత్యభామ కొంతసేపు యుద్ధంచేసి శ్రీకృష్ణుడు కొంతసేపు విశ్రాంతి తీసుకొనుటకు అవకాశం కలిగించింది.

ఇది ప్రచారంలో ఉన్న కథ. చిన్నలూ, పెద్దలూ — అందరూ చెప్పుకొంటున్న కథ. బమ్మెర పోతరాజుగారి భాగవతంలో ఈ కథే కానవస్తున్నది. దీనినిబట్టి సత్యభామ కూడా శ్రీకృష్ణునితోపాటు యుద్ధం చేసినట్లు తెలుస్తున్నది.

పోతరాజుగారి భాగవతానికి మూలమైన సంస్కృత భాగవతంలో శ్రీకృష్ణుడు సత్యభామతో కూడా వెళ్ళి నరకుణ్ణి సంహరించినటు ఉన్నదేకాని, సత్యభామ యుద్ధం చేసినట్లు చెప్పబడలేదు.

సంస్కృత భాగవతంలో ఇలా వున్నది —

"ఇంద్రేణ హృత ఛత్రేణ
 హృత కుండల బంధునా,
హృతామ రాద్రి స్థానేన
 జ్ఞాపితో భౌమ చేష్టితమ్.
సభార్యో గరుడారూఢః
 ప్రాగ్జ్యోతిషపురం యయౌ.

[దశమస్కంధం—ఉత్తరార్ధం. 59—వ అధ్యాయం]

ఇంద్రుడు వచ్చి కుండలాలు, ఛత్రం, రత్నపర్వతం భూమి పుత్రుడైన నరకుడు అపహరించినాడని చెప్పగా విని శ్రీకృష్ణుడు భార్యాసహితంగా గరుడవాహనారూఢుడై నరకుని రాజధాని అయిన ప్రాగ్జ్యోతిషనగరానికి వెళ్ళాడని పై దానిలో ఉన్నది. అతనితో కూడా ఉన్న భార్య సత్యభామయే కాని వేరొక భార్య కాదని తర్వాత వచ్చిన సందర్భాన్నిబట్టి తెలుస్తుంది. సత్యభామ అతనితో కూడా వెళ్ళినట్లు మాత్రం తెలుస్తున్నదేకాని, ఆమె యుద్ధం చేసినట్లు చెప్పబడలేదు. పారిజాతాపహరణ సందర్భంలోకాని ఆమె ప్రసక్తి రాలేదు.

ఈ విధంగానే విష్ణుపురాణంలో కూడా ఉన్నది. సత్యభామ కృష్ణునితో కూడా వెళ్ళినట్లు మాత్రమే అందులో ఉన్నది. ఆమె యుద్ధంచేసినట్లు లేదు.

"భౌమోఽయం నరకో నామ
 ప్రాగ్జ్యోతిషపురేశ్వరః,
కరోతి సర్వభూతానా
 ముపతాప మరిందమ.
దేవ సిద్ధాసురా దీనాం
 నృపాణాం చ జనార్దన.
హృత్వా తు సోఽసురః కన్యా
 రురుధే నిజమందిరే,
ఛత్రం యత్సలిల స్రావి
 తజ్జహార ప్రచేతసః,
మందరస్య తథాశృంగం
 హృతవాన్ మణిపర్వతమ్,
అమృత స్రావిణీ దివ్యే
 మన్మాతుః కృష్ణ! కుండలే,
జహార సోఽసురోఽదిత్యా
 వాంఛత్యైరావతం గజమ్.
దుర్నీత మేతద్గోవింద!
 మయా తస్య నివేదితమ్,
య దత్ర ప్రతికర్తవ్యం
 తత్ స్వయం పరిమృశ్యతామ్.
ఇతి శ్రుత్వా స్మితం కృత్వా
 భగవాన్ దేవకీ సుతః,
గృహీత్వా వాసనం హస్తే
 సముత్తస్థౌ వరాసనాత్,
సంచింత్యాగత మారుహ్య
 గరుడం గగనేచరమ్,
సత్యభామాం సమా రోప్య
 యయౌ ప్రాగ్జ్యోతిషం పురమ్"

[విష్ణుపురాణం. పంచమాంశం. 29వ అధ్యాయం]

ప్రాగ్జ్యోతిష పురాధిపతి నరకుడు దేవ మనుష్యాసురుల కన్యలను అపహరించి చెరలోఉంచెననీ, వరుణుని జలచ్ఛత్రాన్నీ, అదితి కుండలాలను, మణిపర్వతమనే మందర శిఖరాన్నీ అపహరించాడనీ, ఏమిచెయ్యాలో ఆలోచించాలనీ ఇంద్రుడు చెప్పగా శ్రీకృష్ణుడు గరుడునిపై సత్యభామను కూర్చుండపెట్టుకొని ప్రాగ్జ్యోతిషానికి

వెళ్లాడని మాత్రం పైదానివల్ల తెలుస్తున్నది. సత్యభామ యుద్ధం చేసినట్లు చెప్పలేదు.

14 వ శతాబ్దంలో ఉండిన అగస్త్య పండితుడు శ్రీకృష్ణ చరితమనే సంస్కృత గద్య కృతిలో కూడా ఈ విషయాన్నే చెప్పినట్లు 'భారతి'*లోని వ్యాసంలో తెలుపబడింది.

ఈ విధంగా అందరూ సత్యభామ యుద్ధం చెయ్యలేనట్లు చెప్తూ ఉండగా పోతనామాత్యుడు మాత్రం, ఆమె యుద్ధం చేసినట్లు చెప్పడమే కాకుండా ఆ యుద్ధాన్ని ఎంతో చక్కగా వర్ణించడంలో కారణం ఏమిటూ? అని ఆలోచన కలగకమానదు.

సత్యభామ శ్రీకృష్ణునితో కూడా వెళ్లి, అతనితో తిరిగి వచ్చినట్లు మాత్రం పురాణాలలో ఉన్నది. ఆమె ఎందుకు వెళ్లినట్లు? కృష్ణుడామెను తీసికొని వెళ్లడంలో ప్రయోజనం ఏమిటి? అని ఆలోచించవలసినదే! "నేనూ వస్తాను. నన్ను తీసుకుని వెళ్లండి" అని ఆమె కోరినట్లయినా వాటిలో చెప్పబడలేదు. శ్రీకృష్ణునికి అందరు రాణులు ఉండగా—మరెవ్వరినీ కాకుండా సత్యభామనే ఎందుకు తీసుకువెళ్లాలి?

ఇట్టి సందేహాలకు చోటు ఉండకూడదనే అభిప్రాయంతోనే—ఆ ఘట్టాన్ని రసవంతంగ చిత్రించడం కోసమే పోతరాజుగారు మూల కథలో కొంది మార్పులను తీసుకువచ్చారని చెప్పవలసి ఉన్నది.

ఇతర రాణుల కంటె సత్యభామకు ధైర్య సాహసాలు ఎక్కువ. భర్త దగ్గర స్వాతంత్ర్యమున్నూ అధికమే! ఈ భావాలనే పోతనగారు సత్యభామ పాత్రలో బాగుగా చిత్రించారు. శ్రీకృష్ణుడు గరుడ వాహనారూఢుడై నరకాసురుడి మీదికి వెళ్లబోయేటప్పుడే ఆమె తన్ను కూడా తీసుకుని వెళ్లాలని ఇలా ప్రార్థించింది.

> "దేవా! నీవు నిశాట సంఘముల ను
> ద్దీపించి చెండాడ, నీ
> ప్రావీణ్యంబులు చూడఁ గోరుదుఁ గదా!
> ప్రాణేశ! మన్నించి న
> న్నీవెంటం గొనిపొమ్ము నేడు కరుణన్
> నేఁజూచి యేతెంచి నీ
> దేవీ సంహతి కెల్లఁ జెప్పుదు భవ
> ద్దీప్త ప్రతాపోన్నతుల్."
>
> [దశమస్కంధము — ఉత్తర భాగము—151]

తన భర్త ప్రతాపాన్ని స్వయంగా చూడాలని ఆమె కోరిక. చూచి వచ్చిన తర్వాత సవతులందరికీ దానిని వివరించి చెప్తుందట! దీని వల్లనే ఆమె ప్రాభవం తెలుస్తున్నది.

ఆమె తనతో రావడం శ్రీకృష్ణునికి అంతగా ఇష్టం లేదు. తాను యుద్ధానికి వెళ్లుతున్నాడుగాని విహారయాత్రకు వెళ్లలేదు. సుకుమార గాత్రలగు సుందరీమణులు యుద్ధరంగానికి రావడం అతనికి సమ్మతం కాదు. ఈ విషయాన్నే అతడు ఆమెకు చెప్పాడు. కాని, ఆమె వినలేదు. నీప్రక్కను ఉన్నప్పుడు నాకెలాంటి భయమూ లేదని అంటుంది. తన భర్త అవతారమూర్తి అనీ, లోకోత్తర ప్రభావం, ప్రతాపం కలవాడనీ ఆమెకు తెలుసును. అందువల్లనే తన భర్త రాక్షసుల మీది యుద్ధానికి వెళ్లడం బాగా ఎరిగినా, ఆ రాక్షసులకు తానెంతమాత్రం భయపడననీ, ఆయన ప్రక్కనున్నప్పుడు తన కెట్టి అపాయమూ ఉండదనీ ఇలా చెప్పింది —

> "దానవులైన నేమి? మఱి
> దైత్యసమూహము లైననేమి? నీ
> మానిత బాహు దుర్గముల
> మాటున నుండఁగ నేమి శంక? నీ
> తో నరుదెంతు నంచుఁ గర
> తోయజముల్ ముకుళించి మ్రొక్కె న
> మ్మానిని దన్ను భర్త బహు
> మాన పురస్సర దృష్టిఁ జూడఁగన్."

సత్యభామ ధైర్యసాహసాలకు శ్రీకృష్ణునికెన్నీ ఆనందం కలిగింది. అతడు ఆమెను తనతో తీసికొని వెళ్లాడు. రణరంగాన్ని ప్రవేశించి అతడు రాక్షసులనందరినీ చాలా సులభంగానే సంహరింపసాగినాడు. దానిని చూడగా సత్యభామకున్నూ ఉత్సాహం ఉప్పొంగినది. తానూ యుద్ధానికి సిద్ధపడినది.

> "వేణిం జొల్లెముపెట్టి సంఘటిత నీ
> వీబంధయై, భూషణ
> శ్రేణిం దాల్చి, ముఖేందుమండల వరీ
> చీ జాలముల్ పర్వఁగాఁ
> బాణిం బయ్యెదఁ జక్కఁగాఁ దుఱిమి శుం
> భ ద్వీర సంరంభయై"

ప్రాణనాథుని యెదుట నిలిచింది. ఆమె ఉత్సాహాన్ని భంగపరచక శ్రీకృష్ణుడు "సరే" అన్నాడు. ఆమె ధాటికి ఆగలేక రాక్షసులందరూ వెనుకకు పారిపోయారు.

పోతనగారి భాగవతంలో సత్యభామ యుద్ధ ప్రయత్నంతో యుద్ధపు తీరు చాలా విపులంగాను, రసవంతంగాను వర్ణించబడినవి. పురాణాల్లోను, ఇతర సంస్కృత కృతుల్లోనూ సత్యభామ తన భర్తతోపాటు రణరంగానికి వెళ్లినదే కాని యుద్ధం చెయ్యలేదు. పోతరాజుగారి సత్యభామ మాత్రం యుద్ధం చేసినట్లు వర్ణించబడింది. ఆంధ్రభాగవత కర్త చేసిన యీ మార్పు రసపరిపోషణను **ఉద్దేశించి జరిగినదే!**

---

* చూడుడు. అగస్త్య పండితుని గురించిన వ్యాసం, 1977 ఏప్రిల్ భారతి సంచిక.

సుందర శతపత్రం

శ్రీ చల్లా రాధాకృష్ణ శర్మ

ఎవరిదో ఆ కబంధ హస్తం
కుదిపి వెయ్యాలని ప్రయత్నిస్తోంది
ఎవరిదో ఆ దివాంధపు చూపు
నలిపి వెయ్యాలని ఆరాట పడుతోంది.

ఎన్నెన్ని కుప్పిగంతులు
ఎవరు వేసినా
ఎన్నెన్ని చిలిపి చేష్టలు
ఎవరు చేసినా
అది వాడదు, అది రాలదు.

ఆ సుందర శతపత్రం ఈనాటిదా ?
ఆ సనాతన సుమరాజం ఏనాటిదో !

ఎన్నో చండ వాతాతపాఘాతాలకు
ఎదురొడ్డి నిలిచింది, వీర కిశోరంలా.
రక్కసుల యేత్రాసి చేతలకు
చెక్కు చెదరక నిలిచింది, తాపసోత్తమునిలా.

ఎన్నో యుగాలుగా ఎందరెందరినో
ఎంతగానో అలరించిన అమోఘపుష్పం
ఆ శతపత్రం.
అది యే ఒక్కరిదీ కాదు
అందరికీ అది సొంతం.

ప్రతి పత్రమూ ప్రముఖమే
శతపత్ర మంత;
మాటలోని అర్థంలా
పాటలోని పల్లవిలా.

వివిధ పత్రాలూ విడదీయరాని మిత్రములై
కలిసి మెలిసి వున్నప్పుడే కనిపిస్తుందది
శతపత్రంగా మధుర మనోజ్ఞంగా
స్నిగ్ధ సౌందర్య సౌభాగ్యాలకు నిలయంగా
సుస్థిర శాంతి సౌఖ్యాలకు సదనంగా.

ప్రతి పత్రం
సౌందర్యానికి మారుపేరు
సౌభాగ్యానికి గీటురాయి
త్యాగ నిరతికి సంకేతం
జ్ఞాన గరిమకు ప్రతిరూపం.

ఏ పత్రానికి ఆ పత్రం
విడివిడిగా కనిపించినా
సన్నిహిత సంబంధం కలవి
సమాన ఆధారం కలవి
సమధర్మం సంతరించుకున్నవి.

దాని అతిలోక సౌరభం
గుబాళిస్తోంది దిశాష్టకం
ఆ పరిమళానికి ఉత్తేజితులై
ఆలపించారు కవితలు
వెలయించారు గీతాలు
వేశారు చిత్రాలు
మలిచారు శిల్పాలు.

దాని అపురూప సౌందర్యం
ప్రభావితుల్ని చేసింది పలువురిని
యుద్ధ మేరువులుగా
దాన వీరులుగా
దయా శూరులుగా.

చర్మ చక్షువుకి కనిపించే
సామాన్య పుష్పం కాదది
జడ పదార్థం అంతకన్నా కాదు
నిజానికది చైతన్యోత్పాదక కేంద్రం.
అందుండి గ్రహిస్తారు అందరూ
అచంచల ధైర్య స్థైర్యాలు
అపురూప శక్తి సామర్థ్యాలు
దాని సంరక్షణకోసం
త్యాగం చేశారు తమ అసువులు
దేశ భక్తులూ వీర యోధులూ.

ఇకపోతే శ్రీ కాశీనాథునివారిప్పై ఆ విధంగా అనుమానపడ డంలో అర్థం ఏమాత్రం కనబడదు సరికదా! ఆ విధంగా అనుమాన పడడంలో ఆ విమర్శకుడు మాలపల్లి నవలను పరిశీలనాదృష్టితో సమగ్రంగా చదివాడా అని అనుమానం వేస్తుంది. ఆనాటి రాజకీయ పరిస్థితులలో మాలపల్లివంటి నవల వ్రాయడం సామాన్యమైన పని కాదు. అదీగాక అంతటి నవల వ్రాయడానికి రచయితకో నిర్దిష్ట మైన పథకం ఉంటుంది. రచయిత తాను ప్రతిపాదించదలచుకున్న సిద్ధాంతాన్ని మొదటినుంచి ప్రోది చేసుకుంటూ వచ్చి కడకు ఆసిద్ధాం తానికి పట్టాభిషేకం చేస్తాడు. మాలపల్లి నవలా నిర్మాణంలో ఆ విషయం స్పష్టంగా కనబడుతుంది. నవలను 'లెఫ్ట్' పంథాలో నడిపిఉంటే, నవలా నిర్మాణ స్వరూపమే వేరుగా ఉండేది. కథ రామ దాసుతోను, బ్రహ్మయజ్ఞంతోనూ ప్రారంభమయ్యేది కాదు. బుచ్చయ్య నిష్కామ కర్మయోగాన్ని వివరించి ఆధ్యాత్మికశక్తిని జాగృతం చేయవలసిన అవసరమూలేదు. జ్యోతి, అప్పాదాసులప్రణయం ద్వారా భాగవతంలోని భక్తి తత్వాన్ని వివరించవలసిన అవసరమూ లేదు. బెజవాడలో జరిగిన మహాసభలలో సభాపతి ఉద్యమస్వరూపాన్ని గూర్చి చెబుతూ 'మన ఉద్యమం పవిత్రమైంది. దాని యందు ద్వేష భావాలకు చోటులేదు. ద్వేషపూరితమైన ఉద్యమమేమీ నిలువజాలదు ...మావిద్విషావహై' అని భగవంతుణ్ణి మనమందరం ప్రార్థన చెయ్యాలె [23] —అని స్పష్టంగా ఉద్యమ స్వరూపాన్ని వివరించవలసిన అవసరమూ లేదు. నవల మొదటి నుంచి రైట్ పంథాలోనే నడి చింది, రైట్ పంథాలోనే పూర్తయింది. కేవలం ఒక్క వెంకటదాసు ద్వారా రచయిత సామ్యవాద భావాలను వ్యక్తపరచి, దాని వైఫల్యాన్ని చూపించినంత మాత్రంచేత నవలను లెఫ్ట్ పంథాలో నడిపినట్లా?

ఇక వెంకటదాసు కమ్యూనిష్టు అని (ఎవరో అన్నారని, అంటారని కాదు, కేవలం పరిశీలనా దృష్టితో) వెంకటదాసు ఉద్య మం నడిపిన పద్ధతి చూస్తే, అది సామ్యవాదుల ఉద్యమం కాదు. అది సంతానుల ఉద్యమం. సంతానులంటే మాతృదేశము యొక్క సంతానులు. మాతృదేశ దాస్యవిముక్తికై తమ సర్వస్వాన్ని అర్పించి ఉద్యమం నడిపిన సన్యాసులు. పంతొమ్మిదో శతాబ్దపు ద్వితీయార్ధ భాగంలో బంగాళదేశంలో ప్రారంభమైన సంతానుల ఉద్యమం క్రమంగా దేశమంతా వ్యాపించింది. ఆంధ్రదేశంలో అల్లూరి సీతారామ రాజు వంటి దేశభక్తులు ఆ సంతానుల పద్ధతిలో ఉద్యమం నడిపారు. వెంకటదాసు పాత్ర నిర్మాణానికి అల్లూరి సీతారామరాజు నడిపిన ఉద్య మం యొక్క స్ఫూర్తికూడ కొంత యుండవచ్చు. వెంకటదాసు సంతానుడు. వెంకటదాసు తన ఉద్యమాన్ని సంతానుల ఉద్యమమని పేర్కొన్నాడు. వెంకటదాసు ఉపన్యాసాలకు అతను ఉద్యమం నడిపిన పద్ధతికి ఎక్కడా పొందిక లేదు. భగవంతుని ప్రాశావత్యాన్ని కాదన్న వాడు 'హనుమద్ధ్వజాన్ని' ధరించాడు. ఆవేశంతో 'వీరహనుమాన్' సింహనాదాలు చేశాడు. తక్కెళ్ళ జగ్గని పేరుతో పాడిన బుర్రకథ లలో రామనామాన్ని జపించాడు. కృతయుగ ధర్మాన్ని కలియుగంలో స్థాపిస్తానని చెపుతూ "మా సంతానుల చర్యల వల్ల ధనికుల భారం తగ్గుతుంది. దేశమాత ప్రసాదించగల సౌఖ్యాలు ఆమె సంతానమంతా సమానంగా అనుభవించడాని కవకాశం కలిగి యిహమే స్వర్గమవు తుంది. దేవరాజ్యం భూమి మీద తిరిగి పునస్థాపితం కావడమే నా పరమావధి. నా పరమావధే నా దేవుడు.........ఈ ధర్మం నెరవేర డానికి మా సత్యశౌచాలు సాధనంగా చేసుకుంటాం. నా హయాంలో జరిగిన ఒక్క బందిపోటులో గూడ హత్యలు జరుగలేదు. నా అను చరులు మద్యపానం, వ్యభిచారం విడిచిపెట్టినారు. వాది హృదయ రాజ్యం. నా రాజ్యం నశించదు." [25] అంటూ సంతానుల గుణాలను, ఉద్యమ స్వరూపాన్ని వివరించాడు. మొదట వెంకటదాసు తన భావా లను, ఉద్యమ స్వరూపాన్ని వ్యక్తపరచినపుడు "అన్నా నీ ధర్మనిష్ఠ ప్రశంసనీయం. రాజుకంటే బలమైన సాత్త్వీక ధర్మ మార్గాన్ని సంగన్న చూపించాడు. నీ మార్గం అధర్మం, అసత్యం, లోక కంటకం" [26] అని జ్యోతి అన్నా "యీ కాలపు వాళ్ళ బుద్ధులు మంచివే కాని లోక విరుద్ధంగా ఉన్నని. ఆచరణలో పెట్టడంలో సాధ్యమవుతుందా? ఒక పర్యాయం భాగ్యవంతులాస్తి పంచిపెట్టినా స్వల్పకాలంలో పరిస్థితులు మళ్ళీ యథాస్థితికి రావా? బీదలు సోమ రులై పనిపాటలు విడిచి ఊరుకోరా? స్వశక్తిని బట్టి భాగ్యవంతులు గావడానికి ప్రతివాడికి ఉండడం న్యాయం గాని, యీదోపిడీ పద్ధ తులు సర్వసామాన్యం అయితే కష్టపడి జీవించే వైరివాళ్ళెవ రుంటారు? రానురాను స్వయం కృషి కంటే చౌర్యమే మేలని భావించే దుస్థితి దేశానికి పట్టబోతుందేమో" [27] అని రామదాసు భావించినా, కడకు వెంకటదాసులోని దేశభక్తిని, ధర్మనిష్ఠను, మానవకారుణ్యాన్నిచూచి రామదాసు "నీవా జగ్గడివి, ఆశ్చర్యం...ధర్మ దేవతవనిపించుకున్నావు." [28]

"చాలా కొత్త నాటకం. నీ నాటక నియమాలు వేరే. కొత్త పంథాతో కానవు. నేను మామూలు దారిన పోయేవాణ్ణి. నీదిమార్గం కాదని చెప్పలేను కాని, అంతా అవలంబిస్తే ఎట్లా ఉంటుందో చూడాలె. నీ మార్గం నియమబద్ధం మటుకు అవును. ఆ నియ మాలు చాలా ఉత్కృష్టమైనవి. అమలులో పెట్టడం కష్టమేమో నని, చాలా మందికి అనుమానం" [29] అని అన్నాడు. వెంకటదాసులో కూడ ఉద్యమం ప్రారంభించక పూర్వమున్నంత తీవ్ర ప్రకృతి రాను రాను క్రమంగా తగ్గి కడకు పరమ ఆర్ద్రతామూర్తి అవుతాడు. సంతానులు జైలును ముట్టడించి యుద్ధం చేస్తే "వృథా జీవహింస మనకెందుకు" [30] అని యుద్ధాన్ని ఆపివేయించాడు. వెంకటదాసు లక్ష్యం మహోన్నతమైనదైనా అతడవలంబించిన మార్గానికి ఆధ్యా త్మికపు పునాది సంపూర్ణంగా లేకపోవడం చేత అది మధ్యలోనే విఫల మైంది. కాని వెంకటదాసు తను నమ్మిన సిద్ధాంతాలు మంచివైనా చెడువైనా, దృఢ సంకల్పంతో, చిత్తశుద్ధితో పోరాడిన మహావ్యక్తి. వెంకటదాసుది ఒక విధంగా వైరభక్తి మార్గం. అందుకే రామదాసు కాతని జీవితం 'విచిత్ర నాటకం' అనిపించింది. నవలలో వెంకటదాసును మహోన్నత వ్యక్తిగా చిత్రించుకుంటూ వచ్చారు ఉన్నవ. అందుకే వెంకటదాసు ప్రాణోత్క్రమణ సమయాన్ని "ఈ శరీరములో నుండి లోకమంతా వెలిగిన నీలకాంతి గల మహాతేజం గుప్పున ఆకాశానికి లేచింది" [31] అని మహాద్భుతంగా వర్ణించారు. నవలలో వెంకటదాసు కమ్యూనిష్టు కాదు, నడిపిన ఉద్యమం సామ్యవాదుల ఉద్యమమూ కాదు.

కూలంగా కీలకమైన మార్పులేమైనా చేయించాడా? యేమైనా కాశీనాథునివారు మాలపల్లి రెండో యెడిషన్ తీసుకురావడంలో ఆ నవలను అట్లా 'లెఫ్ట్' పంథాలో పడిపోకుండా 'రైట్' వైపుకు మళ్ళించుకోవాలనే ప్రయత్నం ఉన్నదా అనిపిస్తున్నది''[18] – అంటూ తమ అక్కసును కొంత వెళ్ళబుచ్చుకున్నారు మరొకరు. కారల్ మార్క్స్ పిలుపుకు ప్రప్రథమంగ శ్రుతి కలిపినవాడు ఉన్నవ – అన్న వాదానికి చారిత్రక దృష్టితో సరియయిన జవాబిచ్చారు రమణారెడ్డి గారు. ఆ వాదాని కా జవాబు చాలు. ఇకపోతే నిజానికి మాలపల్లిని గాని, ఉన్నవవారి ఇతర రచనలనుగాని పరిశీలిస్తే, ఎక్కడా వారు లెఫ్ట్ పంథాలో రచనను పొగించినట్లుగానీ, సామ్యవాదాన్ని సమర్థించినట్లుగానీ లేదు. ఉన్నవ వారు వీర హైందవ మతాభిమాని. వారి బుడబుక్కల జోస్యంలో

> 'వేదశాస్త్రములు వెలయించినదేశం,
> యజ్ఞయాగములు చేసినదేశం
> ... ...
> నాస్తికమతములు ప్రబలములయితే
> నాశనమైపోతుంది బాబు '[19]

అంటూ దేశభక్తిని హైందవ మతాభిమానాన్ని ప్రకటిస్తే "ఈ అన్యమత నిరసనం ఉన్నవ వ్యక్తిత్వానికే మచ్చ. ఇది హిందూమతాభిమాన తీవ్రత''[20] అంటూ వ్యాఖ్యానించారు రమణారెడ్డి గారు. ఇంతటి తీవ్ర హైందవమతాభిమానిపైన విమర్శకులు పేర్కొన్నట్లు సామ్యవాదాన్ని ప్రచారం చేస్తారా? ఉన్నవవారు అహింసా సిద్ధాంతపు పునాదులమీద ఉద్యమం నడిపినవారు. వారే స్వయంగా ఒకచోట "గాంధీగారి ఉద్యమం అహింసాత్మకం గనుకనూ... మహాత్ముడు తన ఉద్యమమును స్వరాజోద్యమమునకు వర్తింపజేయుటకు మార్గం వెదక ప్రారంభించారు. నేను వారి ఉద్యమంలో చేరాను''[21] అని చెప్పుకున్నారు. ఉన్నవవారు పాశ్చాత్యదేశాలు తిరిగి అక్కడిఉద్యమాలను పరిశీలించడంచేతనూ,ఆనాటికే దేశంలోకిచొచ్చుకొచ్చిన సామ్యవాదభావాలను వెంకటదాసుద్వారా వ్యక్తపరచి కడకు "అహింసా పరమోధర్మః" అనే సూత్రాన్ని అనాది సిద్ధంగా ఆచరిస్తున్న భారతదేశమే ఈ ధర్మాన్ని ప్రతిష్ఠించి లోకానికి చూపవలసి ఉంటుంది. ఈ విషయం మీరంతా బాగా గమనించండి. కేవలం స్వాతంత్ర్యము సంపాదించడమే మన ప్రయత్నంగాదు. స్వరాజ్యం నిజంగా స్వర్గరాజ్యమే కావలె. మన మార్గం రక్తసిక్తమయితే స్వర్గరాజ్యం రాదు. నెత్తురుకూడు మనకు బంటదు.[22] అంటూ అహింసా సిద్ధాంతమే పరిష్కార మార్గంగా దర్శించిన క్రాంతదర్శి ఉన్నవ. అంతేకాని సామ్యవాద భావాలకు తనేనాడు శ్రుతి కలపలేదు.



మందిర్''లో, ఆధ్యాత్మికతను వదలి భారతదేశంలో ఏ ఉద్యమం సఫలం కాదని స్పష్టంచేశారు.[10]

నవలలో బుచ్చయ్య, రామదాసు ఆదర్శవ్యక్తులు. కోటమ్మకూడ ఆదర్శశక్తే. మార్గం తెలియక తిరుగుతున్న సంగదాసుకు, మెఱుపులాగ మెఱసి నిష్కామ కర్మయోగమార్గాన్ని చూపి మాయమైనాడు బుచ్చయ్య. భావిలో సంగదాసు నడపబోవు మహోద్యమానికి ఆధ్యాత్మిక శక్తిని జాగృతం చేశాడు. నవలలో బుచ్చయ్య ఒకచోటే కనబడు తాడు. బుచ్చయ్య ఒక అతిలోక సృష్టి. కడకు విజయ కళాశాల స్థాపనకు ఆధ్యాత్మిక శక్తిని జాగృతం చేసి బుచ్చయ్య స్థానాన్ని ఆక్రమించాడు రామదాసు. రామదాసు బుచ్చయ్య అయినాడు. పుల్లప్ప కామానాయుడు మరికొందరు ఖైదీలు రామదాసుద్వారా కారణం పొందారు. రామదాసు గురురాజైనాడు. నవలలో బుచ్చయ్య మాయమైనాడు. రామదాసు మాయమైనాడు. ఆధ్యాత్మికతను వదలి భారతదేశం లేదు, భారతీయుడు లేడు, భారతదేశంలో ఏ ఉద్యమం సఫలం కాదన్న శ్రీ అరవిందుల దార్శనికతే మాలపల్లికి ప్రాణభూతమైన మహావిషయమైంది. రామదాసు, బుచ్చయ్య పాత్రల నిర్మాణం వెనుక ఆ మహా రహస్యాన్ని నిక్షిప్తం చేశారు రచయిత.

బుచ్చయ్య ఉపదేశం ఒక సంధి ఘట్టంలో జరుగుతుంది. మహాభారత యుద్ధంలో, అస్త్రసన్యాసంచేసిన అర్జునునకు శ్రీకృష్ణ భగవానుడు బోధించిన నిష్కామ కర్మయోగాన్నే బుచ్చయ్య సంగదాసుకు బోధించాడు. ప్రప్రథమంగా చర్చ సంగదాసు బుచ్చయ్యల మధ్యనే నడుస్తుంది. నిష్కామ, సకామ చర్చానంతరం సుకృత దుష్కృతాలను గూర్చిన చర్చలో ''దుష్కృతము కూడ ఫలాపేక్ష లేకుండ చేస్తే ఫలము మన కంటదు గనుక, నరకమూరాదు, బంధహేతువూకాదు''[11] అని సంగదాసంటే దానికి బుచ్చయ్య...''సత్కార్యములు ఎప్పుడూ లోకోపకారకములుగా ఉంటవి. కర్త ఫలమపేక్షించినా లేకపోయినా దుష్కార్యములు లోకకంటకములు''[12] ... ఇంతే కాకుండా ఫలాపేక్షలేని సత్కార్యములయందు ఆదరము హెచ్చు. ఫలాపేక్ష లేనపుడు కర్తృత్వము భగవంతుడిదే అవుతుంది. కార్యస్వామ్యం ప్రత్యేక వ్యక్తినుండి మారి ప్రభువు దవుతుంది. నౌకరు తన స్వంత కార్యమును నెరవేర్చుకొనేటప్పటికంటే ప్రభువు కార్యమును నెరవేర్చేటప్పుడు యెక్కువ అధికారం చెలాయించగలడు. ఫలాపేక్ష లేక అధికార వశమున చేసిన పనులకు నౌకరు జవాబుదారీ లేదు. ఇతరులకు వర్తించే ధర్మములు అతనికి వర్తించవు—

''సర్వ ధర్మాన్ పరిత్యజ్యమామేకం శరణం వ్రజ
అహం త్వాం సర్వపాపేభ్యో మోక్ష యిష్యామి మాశుచ''

అని కృష్ణభగవానుడన్నాడు[13] అని గీతలోని కర్మయోగాన్ని, శరణాగతిని వివరించి ''అదిగో గుర్తు అక్కడ నిలవండి'' అన్నాడు. దానికి వెంటనే సంగదాసు ''నా చిత్తం! గోచరమయింది''[14] అన్నాడు. ఇక ఇక్కడినుంచి ధర్మాధర్మముల మధ్య మహాయుద్ధం ప్రారంభమయింది. అంతవరకు నిర్దిష్టమార్గం తెలియని సంగదాసుకు మార్గం గోచరమయింది. నిష్కామ కర్మయోగపు పునాదులమీద కర్తృత్వాన్ని భగవంతున కంటగట్టి ఉద్యమం నడిపి, ఆ మహోద్యమానికి తన్ను తాను సమర్పించుకున్నాడు. వెంకటదాసు నడిపిన ఉద్యమానికి కర్తృత్వం వ్యక్తి నిష్ఠమయింది. అది సంపూర్ణ ఉద్యమంకాదు. అందుకే అది మధ్యలోనే విఫలమయింది.

IV

సుఖ దుఃఖాత్మకమైన మానవజీవితం సంఘర్షణాత్మకం' ఇది లోకస్వభావం. ఇతిహాసం లోకానికి వ్యాఖ్యానం కావడంచేత సంఘర్షణ అనివార్యవిషయం. దీన్నే విమర్శకులు 'వార్' ఉంటుందన్నారు. ఈ సంఘర్షణ రామాయణ భారతాదుల్లోలాగా ప్రత్యక్ష యుద్ధమే కానక్కరలేదు. వ్యక్తిలోని మంచి చెడులకు, పాపపుణ్యములకు మధ్య సంఘర్షణ మొదలు, విశ్వంలోని దేవాసుర సంఘర్షణవరకు చోటుచేసుకొని ఉండవచ్చు. మాలపల్లిలో రామదాసు, సంగదాసు, రామానాయుడు, జ్యోతి, అప్పాదాసులు దైవీవర్గం. చౌదరీ,పంతులు, మునసబు,పోలీసు మొదలగువారు అసురవర్గం.ఇది స్థూలంగాచూస్తే. కానీ ప్రధానమైంది స్వాతంత్ర సంగ్రామం. భావదాస్యంమీద, విజాతీయ శక్తులమీద, ఆ విజాతీయ శక్తులకు కొమ్ము కాస్తున్న దేశీయ శక్తులమీద ఒక పోరాటం. నవలలో జాతీయత దైవీ శక్తిగా, ధర్మమార్గంగా పేర్కొనబడింది. ఒకచోట నారాయణరావు రామానాయుడుతో అంటాడు ''స్వరాజ్యం వస్తుందిగా, అన్నీతేలుతవి''.[15] దానికి రామానాయుడు—''అది పొరబాటు. ధర్మమెప్పుడూ అధర్మాన్ని ప్రతిఘటించవలసిందే. అధర్మం ఒకప్పుడు గెలిచినట్టు కనబడ్డా, ఆ గెలుపు ధర్మోద్యమానికి ఊపు నిస్తుంది. ధర్మం గెలవక తప్పదు. స్వాతంత్రాభిలాషచచ్చి దాస్యం రుచిస్తే జాతికిగాని, వ్యక్తికిగాని మోక్షంలేదు. బానిస ఎప్పుడూ తన మోక్షానికై కలహిస్తూ ఉండవలసిందే. ఎవడైనా భావదాస్యానికి వశుడైన తరువాత, జాతీయ దాస్యం అనహ్యించుకొని, జాతీయ మోక్షానికి పోరాడగలడని నేను నమ్మను. కాబట్టి ప్రతివాడు దాస్యానికి లొంగబడకూడదు. వ్యక్తి మోక్షానికి పోరాడడం దాస్యానికై చేసే పోరాటానికి అడ్డంవస్తే స్వార్థత్యాగం చేయవచ్చు. అంతకుతప్ప దాస్యవిమోచనానికై పాటుబడకుండా ఉండడం ధర్మంకాదు''[16] — అని అంటాడు. ఇవి కేవలం రామానాయుడు మాటలుకావు. ఉన్నవవారు జాతి జాగృతికై భావదాస్యాన్ని నిరసిస్తూ జాతీయశిఖరాల నధిరోహించి పూరించిన శంఖారావం. రామదాసు నడిపిన మహోద్యమానికి పునాదిసూత్రాలు. ఇదే నవలలో సంఘర్షణ. కడకు ధర్మమే జయిస్తుంది. జాతీయతకు దైవీశక్తులకు పట్టాభిషేకం జరగడంచేత రచయిత ధర్మవ్యవస్థను, జాతీయతను, ఆధ్యాత్మికతనూ జాతి పునర్నిర్మాణానికి పునాది సూత్రాలుగా నొక్కిచెప్పారు. ఇంతస్పష్టంగా మొదటినుంచి నవలలో జాతీయతను, ఆధ్యాత్మికతనూ స్థాపించుకుంటూ వస్తే ''కారల్ మార్క్స్ పిలుపుకు ప్రప్రథమంగా తన సాహిత్య కళాత్మక కంఠాన్ని శ్రుతికలిపినవాడు. తద్వారా వర్గచైతన్యానికీ విప్లవ కార్యక్రమానికి ఆద్యుడైనాడు''[17] అని ఒకరంటే, ఉన్నవవారేదో మూడు భాగాల నవలను 'లెఫ్ట్' పంథాలో నడిపినట్లు ''మూడుభాగాల నిషేధానంతరం, అచ్చుగాకుండా మిగిలున్న నవల ముగింపు భాగమైన నాలుగోభాగం యిప్పుడు తొలిసారిగా ముద్రణకు నోచుకుంటున్నది గనుక, ఈ నాలుగోభాగంలో అహింసా సత్యాగ్రహోద్యమానికి అమ

ఇతిహాస మిట్లుండకుండవలెననగా నది మానవుని యౌన్నత్యమును నిరూపించుటకును, కర్తవ్యమిదియని బోధించుటకును, నిర్ణేతరములైన సర్వశక్తులు సాధ్యములని ప్రత్యక్షముగా చూపుట కుద్దేశించినది కనుక, మానవుని ప్రయోజకత్వ మంతయును విధికి లోబడి యుండవలసినదేగాని తద్వ్యతిరిక్తముగా నేమియు సాధింపలేదు. ఈ నిరూపణము ఇతిహాసమునందు ముఖ్యము. ఈ విధముగా దైవశక్తితో నితిహాసమునకు సంబంధమున్నందున నా దైవమును నేయేవిధములుగా భావించినవో ఆయావిధము లాయాజాతుల ఇతిహాసములందుండును. ౪ తాత్త్వికవిషయము :— దైవమునననుసరించితాత్త్వికచింతనము, ఆ యాదర్శములును, దృక్పథములును ఇతిహాసములందుండును. ౫ అమానుష లక్షణము :— మనుషులతోపాటు దేవ దానవులును ఇతిహాసమున పాత్రలగుటవలన వారి వారి క్రియాకలాపములందలి మానుష లక్షణములు కనబడుచుండును. ౬ ధర్మము :—నానా ప్రకారమైన ధర్మప్రపంచము బహుముఖములుగా మధ్య మధ్య ప్రవేశించుచుండును. సాంఘిక రాజకీయములును, ఇహపరములును, పుణ్య పాపములును, మంచి చెడ్డలును — ఈ మొదలగు బహువిధ ద్వంద్వములను చుట్టుకొని ధర్మము ప్రపంచితమైయుండును.''[5]

III

బ్రహ్మ యజ్ఞంతో ప్రారంభమైన మాలపల్లి బ్రహ్మ యజ్ఞంతో పూర్తవుతుంది (అసలు కథ బుచ్చయ్యవద్ద సంగదాసు, రామానాయుడు ఉపదేశం, కారణం పొందినప్పటినుంచి ప్రారంభమై, విజయ కళాశాల స్థాపనతో పూర్తవుతుంది). యజ్ఞ ముఖంగా నవల ప్రారంభమై యజ్ఞముఖంగా అంతమవుతుంది. మాలపల్లి స్థూలంగా ఒక్క జీవితకాలం కథ. వేయివడగలు మూడు తరాలమీద పరచుకొని ఉంది. మాలపల్లిలో రామదాసు పూర్ణ మానవుడు. భగవంతునకు తనకు మధ్య ఒక మహావారధిని నిర్మించుకున్నవాడు, నైతిక, ఆధ్యాత్మికపు పునాదులమీద జీవితాన్ని నిర్మించుకొని, తాను పొందిన సర్వానుభూతులను, ఏకసూత్రముఖంగా మలచుకొని కడకు మహర్షియైన ఆదర్శమానవుడు రామదాసు. మట్టినుంచి మానవుడు పెరిగి పెరిగి మహర్షియైనాడు. మాలపల్లె మున్యాశ్రమమైంది. పూర్ణ మానవునకు రామదాసు ప్రతీక. ఇహపరాదుల కొక లంకెవేసుకొని ఐహికాన్ని ఆముష్మికానికి మెట్టుగ వాడుకొని జీవిత యానంలో ఒక్కొక్క బంధాన్ని త్రెంచుకుంటూ పోయి లోకాతీతుడైనాడు. రామదాసు ఇహపరాలను గూర్చి ఆలోచిస్తూ ''క్రోధం కూడ మోక్షానికి సాధనమన్నారు. మొత్తంమీద చూస్తే ఐహికం ఆముష్మికానికి మెట్టులాగ అనిపిస్తుంది. ఈ మెట్టును ఉపయోగించుకోవడంలో ఉంది. నిచ్చెన స్వర్గానికి వేయవచ్చు, నరకానికి వేయవచ్చు''[6] అని అనుకుంటాడు. జీవితంలో ఏ అనుభవాన్ని కాదనలేదు. అన్నింటిని భగవల్లీలగా, నిర్వాణ సోపానాలుగా భావించిన నిష్కామ కర్మయోగి.

''మానవుడి చరిత్ర అంటే దేవుని చరిత్ర. గడ్డిపోచ చరిత్ర కూడ అటువంటిదే. సృష్టిలో ప్రతివస్తువూ గమనిస్తే చాలు, భగవంతుని చరిత్రను వెల్లడిస్తుంది. కవులు వ్రాసిన కృత్రిమ చరిత్రలు భగవల్లీలలని చదువుతారుగాని, మహాకవి రచించిన ఈ సృష్టికావ్యం చదువగలవాడికి ప్రతిఅణువూ భగవల్లీలలనేబోధిస్తుంది. చదువగలవాడికేగాదు, ఆ కవి ప్రతివాండ్లచేత తాను రచించిన మహాకావ్యం పారాయణం చేయిస్తూనే ఉంటాడు. ప్రతి క్షణానికి ఒక్కొక్క మెట్టెక్కిస్తు గడ్డిపోచను, పిపీలికాన్ని, మానవుని, దేవతనూ తన దగ్గరకు చేదుకుంటూనే ఉంటాడు. ప్రతి అణువూ చేదుకోకోటయ్యా అని అరుస్తూనే ఉంటుంది—''[7] అంటూ పిపీలికాది బ్రహ్మపర్యంతమూ పరివ్యాప్తమైన జీవచైతన్య లక్షణమైన 'జీవుని వేదన'ను దర్శించిన క్రాంతదర్శి రామదాసు. తనయందే ప్రాణశక్తినైతే దర్శించాడు, అణువు మొదలు బ్రహ్మాండపర్యంతమూ ఆ ప్రాణశక్తినే దర్శించాడు. అందుకే కట్టకడపట రామదాసును గూర్చి చెపుతూ ''ఆయన జీవితకాలముయొక్క సాయం సమయములో అస్తమయ సూర్యునివలె బ్రహ్మతేజముతో వెలుగొందుతుండేవాడు''[8] అని అన్నారు.

రామదాసుకు ప్రాగ్రూపాలు రెండుచోట్ల కనిపిస్తాయి. మహాభారతంలో ధర్మరాజు, ఆముక్తమాల్యదలో మాలదాసరి. మాలదాసరి ఒక్క రామదాసుకే ప్రాగ్రూపంకాదు. సంగదాసు, వెంకటదాసులను కూడ మాలదాసరిలోనే చూడవచ్చు. జీవితంలో ఎటువంటి కష్టం వచ్చినా చలించక, అన్నింటిని అపరిహార్యమైన విధియొక్క లీలగా భావించి, కడకు స్వర్గారోహణ పర్వంలో పాండవులు ఒక్కొక్కరూ రాలిపోతూంటే చలించక ధీరమనస్కుడై నిలిచాడు ధర్మరాజు. రామదాసుకూడ అంతే. సంగదాసు, జ్యోతి, అప్పాదాసు, మహలక్ష్మి, వెంకటదాసు— అందరూ ఒకరితరువాత ఒకరు వెళ్ళిపోతే తనకేమి పట్టనట్టు యోగిలాగ కూర్చున్నాడు. జైల్లో లెక్కలేనన్ని కష్టాలనుభవించినా చలించలేదు. ఆముక్తమాల్యదలో మహాభక్తుడైన మాలదాసరే మాలపల్లిలో రామదాసు. ఒకనాడు మాలదాసరి భగవంతుని మార్గంనుంచి వేరైన కారణంగా బ్రహ్మరాక్షసునితో యుద్ధం చేయవలసివచ్చింది. ఆ యుద్ధంచేసిన మాలదాసరే మాలపల్లిలో వెంకటదాసైనాడు. కడకు రాక్షసునికి శపథంచేసి స్వామిని సేవించి తిరిగివచ్చి తన్ను తాను బ్రహ్మరాక్షసునికి ఆహారంగా విలిచిన త్యాగమూర్తియైన దాసరి సంగదాసు. ఈ విధంగా రచయిత ఒక్క రూపంనుంచి మూడు రూపాలను నిర్మాణం చేశారు.

రామదాసు, సంగదాసు, రామానాయుడు, ముగ్గురూ బుచ్చయ్యద్వారా కారణంపొందినవాళ్ళు. బుచ్చయ్య ఉపదేశంనుంచే ప్రధాన కథ ప్రారంభమవుతుంది. భారతీయ ఆధ్యాత్మిక శక్తికి బుచ్చయ్య ప్రతీక. సంగదాసు నడిపిన సాత్త్వికోద్యమానికి ఆధ్యాత్మికపు పునాది బుచ్చయ్య. విద్యా నగర మహాసామ్రాజ్య నిర్మాణం వెనుక విద్యారణ్యస్వామి, మహమ్మదీయ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన చక్రవర్తి ఛత్రపతి శివాజీ వెనుక సమర్థ రామదాసు, గాంధీజీ నడిపిన జాతీయోద్యమం వెనుక దయానంద సరస్వతి, రామకృష్ణులు, వివేకానందులు, అరవిందులు, శ్రీమాత మొదలగు వారి ఆధ్యాత్మికశక్తులు పనిచేశాయి. మాలపల్లిలో సంగదాసు, రామదాసు నడిపిన మహోద్యమాల వెనుకనున్న ఆధ్యాత్మికశక్తి బుచ్చయ్య. మాలపల్లి రచనకు దాదాపు పదమూడేళ్ళకు పూర్వమే శ్రీ అరవిందులు తన ''భవానీ

శ్రీ కె. వి. ఎన్. రాఘవన్

మాలపల్లి - ఐతిహాసికత

I

ఈ శతాబ్దపు పూర్వార్ధ భాగంలో జాతీయతా పునరుజ్జీవనోద్యమంలో భాగంగా రెండు మహానవలలు ఆవిర్భవించాయి. మొదటిది ఉన్నవ వారి "మాలపల్లి", రెండవది విశ్వనాథవారి "వేయి పడగలు". రెండూ జాతీయతనూ, ఆధ్యాత్మికతనూ ప్రధాన భూమికలుగా చేసుకొని జాతిలోని చైతన్యశక్తిని జాగృతం చేయడానికి ఆవిర్భవించిన నవలలు. స్వాతంత్ర్యోద్యమంలో అంతర్భాగాలైన హరిజనోద్ధరణ, కార్మికోద్యమము, అహింసా సిద్ధాంతాది విషయాలను ప్రధానంగా చేసుకొని వెలసిన నవల మాలపల్లి. మాలపల్లిలో విభిన్నముఖాలుగా విస్తరిల్లిన ఐతిహాసిక, సంప్రదాయ, జాతీయతా విలువలను గుర్తించిన విమర్శలు ఇంతవరకూ రాకపోగా, ఈమధ్యకాలంలో కొందరు విమర్శకులు మాలపల్లిని కేవలం ఒక సామ్యవాద సిద్ధాంతాలను ప్రచారం చేసిన నవలగా చిత్రించుకుంటూ రావడం జరుగుతూంది. మరీ వీరి విమర్శ "కమ్యూనిజమే ఒక పరిష్కారమార్గంగా శ్లాఘించి, నేర్పుతో పాఠకులను ఒప్పించి పాత్రగతంగా చిత్రించగల ప్రప్రథమ ధైర్యశాలి నవలా ప్రవక్త ఉన్నవ వారే"[1] అనేటంత దూరంపోయింది. నిజానికి ఉన్నవవారు కమ్యూనిజాన్ని పరిష్కారమార్గంగా శ్లాఘించారా అని ? మాలపల్లి రచనాకాలం నాటికే వెంకటపార్వతీశ్వరకవులు మొదలైన వారు జాతీయోద్యమ స్ఫూర్తితో వెలసిన బెంగాలీ నవలలను కుప్పలు కుప్పలుగా తెలుగులోకి అనువదించారు. ఆనాటికే శ్రీ అరవిందుల "భవానీమందిర్" జాతి జగతినంతా కదిలించి, ఒక మహోత్సాహాన్ని, కార్యదీక్షా సంకల్పాన్ని కలుగజేసింది. మాలపల్లిని పరిశీలించే ముందు ఈ విషయాలను గుర్తుంచుకోవలసి ఉంటుంది.

వర్తమాన చైతన్యంతో భూతభవిష్యత్కాలాలను సమన్వయించుకొని భౌతిక, సౌందర్య, ఆధ్యాత్మిక శిఖరాల నధిరోహించిన నవల వేయిపడగలు. ఆ మహాప్రయత్నాభిముఖంగా సాగి, సార్వకాలికత నాపాదించుకున్న నవల మాలపల్లి. ఈనాడు కొందరు విమర్శకులు మాలపల్లిని, వేయిపడగలను ఆధునిక నవలా జగత్తులో ఇతిహాసాలుగా నొక్కి చెప్పడం జరుగుతున్నా[2] 1958 నాటికే రంగాగారు మాలపల్లిని టాల్స్టాయ్ 'వార్ అండ్ పీస్'తోనూ, 'రిసర్రెక్షన్స్'తోనూ పోల్చి "విరివిలో ఎపిక్ ప్రమాణం కల్గిస్తున్నాయని"[3] పేర్కొన్నారు. శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు మాలపల్లికి వ్రాసిన తొలిపలుకులలో మాలపల్లిని రామాయణ, భారత, భాగవతాదులతో పోల్చడంచేతనూ "ఈ గ్రంథము ధర్మపరిణామ నిర్ణయము లందొక మహాభారతము"[4] అని చెప్పడంలో వారు మాలపల్లిని స్పష్టంగా ఇతిహాసంగానే భావించారు. ఇతిహాసమన్నది ఒక్కొక్క కాలంలో ఒక్కొవిధంగా దర్శనమిస్తుంది. అన్ని కాలాల్లోనూ ఒకే విధంగా (వస్తు, నిర్మాణ) ఉండాలని సిద్ధాంతమేమిలేదు. రామకథా స్వరూపంవేరు, భారత కథాస్వరూపంవేరు. రెండూ మానవ జీవితంలోని రెండు ముఖ్యాంశాలకు కథారూప వ్యాఖ్యానాలు. రెండూ విభిన్న కథలైనా రెంటియందూ సమానమైన ఐతిహాసిక గుణాలను చూడవచ్చు. ఆధునిక కాలంలో శిల్పవిమర్శకులు కొందరు మధుర మీనాక్షి దేవాలయాన్ని, మహాబలిపురంలోని గంగావతరణ శిల్పసమూహాన్ని ఇతిహాసాలన్నారు. మాలపల్లి, వేయిపడగలు రెండూ తెలుగు నవలా ప్రపంచంలో ఇతిహాసాలే.

II

ఇతిహాసానికి ప్రధానేతివృత్తము అనంత ముఖాలుగా విస్తరించిన మానవుని జీవితం. ఆ వస్తువు పౌరాణికం కావచ్చు, చారిత్రకం కావచ్చు, సాంఘికం కావచ్చు. కాని ప్రధానాంశం మానవుని జీవితాన్ని దర్శింపజేయడం. ఒక బిందువునుంచి బయలుదేరిన మానవుడు, ఆ బిందువు నన్వేషిస్తూ సాగించే మహాప్రయాణంలో జీవితాన్ని అనంత పార్శ్వాలుగా సౌందర్య, ఆధ్యాత్మిక భూముల నధిరోహింపజేస్తూ, విశ్వాంతర్గత మహాశక్తులతో సమన్వయం సాధించుకుంటాడు. తాను పొందిన మహానుభూతుల పరంపరకు విశ్వచైతన్యశక్తితో సమన్వయం చెప్పుకొని ప్రయాణం సాగిస్తాడు. ఆ మానవుని జీవితమొక సుందర వృత్తం. పూర్ణమానవుని జీవితానికి సుందర కథారూప వ్యాఖ్యానం ఇతిహాసం. సమన్వయ సూత్రానికొక భాష్యం. భూమ్యాకాశములమధ్య మహావారధిని నిర్మించి చూపిస్తుంది. అందుకే ఇతిహాసంలో విస్తృతమైన కథ అనంతకాలములమీద పరచుకొని ఉంటుంది. దేశకాలములు రెండూ విస్తృతినిపొంది ఉంటుంది. ప్రధాన కథ విభిన్న కథలతో లంకె వేసుకొని, గంభీరపాత్ర నిర్మాణంతో ధర్మాధర్మ సంఘర్షణాత్మకంగా మంత్ర తంత్రాది అతిలోక విషయాలతో కర్మ ప్రాధాన్యాన్ని చిత్రిస్తూ, మానవునికొక మహాకర్తవ్యాన్ని నిర్దేశిస్తుంది.

ఇతిహాసాన్ని గూర్చి ఆలంకారికులు, లాక్షణికులు అక్కడక్కడ చెప్పిన విషయాలను సమీక్షించి విమర్శకులు ఇతిహాస స్వరూపాన్ని ఈ విధంగా భావించారు.

"౧ సుదీర్ఘమైనకథ :— ధీరోదాత్త ధీరోద్ధత ప్రకృతులైన పురుషుల వీరకృత్యములతో సంబంధించి యుండవలెను ౨ ఉపాఖ్యానములు :— ప్రధానకథ దీర్ఘమైయుండుటవలన నేర్పడు విసుగుదలను తొలగించుటకు, ప్రధాన కథకు బలము చేకూర్చుటకును అనేకములైన ఉపాఖ్యానములు మధ్యమధ్యన చేరియుండును. ౩ దైవశక్తి :— ఇతిహాస కథాపురుషులను వారి కృత్యములను దైవశక్తి పాలించుట యనివార్యముగా నిరూపించవలెను. కొంతవరకు దైవశక్తి ప్రత్యక్షముగా ప్రాధాన్యము వహించియుండుట చూపవలెను.

నాధార మితిమీరితే మాత్రం కవితా భావుకత వీగిపోయే ప్రమాదం ఏర్పడుతుంది. చిన్నతనం నుంచే ఆలోచనా పరులై తాత్త్విక సమస్యలపై సదమదమయ్యే వారూ ఉంటారు. అలాంటి వారు కవులు కాలేరు. మేధావులో, శాస్త్రవేత్తలో కాగలరు. ఎన్నేళ్లు పైబడ్డా—అంతరిక సమస్యల జోలికే పోనివారూ ఉండవచ్చు.

యోచనాశీలి మనస్సు విపరీత పరిస్థితులకు లోనై అల్లకల్లోలమైనపుడే అమృతం పుట్టినా, హాలాహలం పుట్టినా సహజంగా ఉంటుంది. ప్రశాంతంగా ఒడిదుడుకులు లేకుండా తారురోడ్డులాగు బతుకు సాఫీగా గడిచిపోతే ఏముంది? చుట్టకుదురుమీది పాల కడవలో ఏ తొందరా త్రొటుపాటూ పుట్టదు; నవనీతమూ పుట్టదు. సామాన్య లాశించే ప్రశాంతతలో కవితా హృదయం పొంగదు. ఒక దారీ వెదుక్కోదు. జడత్వానికి మారుపేరు నిలకడ; కదలికకు మరోపేరు సంచలనం!

నిజమైన సుఫలాలందుకుందుకు సాహసం వినా మార్గాంతరం లేదు. ప్రతిభ ఆవిష్కరింపబడటానికి ప్రయోగశాలిత వినా మార్గాంతరం లేదు. ఐతే సాహసోపేత ప్రయోగం నవ్యతను మాత్రమే నిర్దేశంగా పెట్టుకుంటే సరిపోదు; భవ్యతను అధిష్ఠానంగా అమర్చుకోవడం మరువ కూడదు. సాహసం దుస్సాహసంగా మారితే — ప్రయోగం ప్రమాదకరంగా వికటిస్తుంది. భాషా సంపద, భావనా శాలితలు ఏ కవి ప్రయోగానికైనా పునాదులే! వారసత్వాన్ని విస్మరించే ఏ ప్రయోగమైనా ఆ మట్టినుంచి పుట్టిన మొక్కలా పెరగదు. మానుకట్టి ఆకాశ శూన్యతలాన్ని ఆలింగనం చేసుకోజాలదు.

ఆలా పెంపొందే రచన కేవలం కవిత్వమే కానక్కరలేదు. నవల అయినా, కథ అయినా కావచ్చు. నిజంగా గొప్ప నవల సర్వాంగ సుందరంగా అమరిన సాహితీ స్వరూపమే! అలాంటి దానిని గొప్ప గద్య కావ్యం కాదని ఎవ్వడూ అనుకోడు. నవలకు పరిపక్వమైన పరాత్మక దృష్టి అవసరమవుతుంది. వస్త్వాశ్రయ పరిశీలన ముఖ్యం. మనస్తత్వ గవేషణ ప్రాధాన్యత వహిస్తుంది. అప్పుడే కథన శిల్ప కౌశలం రాణకెక్కుతుంది.

కవిత్వానికి కావలసిన భూతలం వేరు. విశేష భావుకత దానికి పుష్టినిస్తుంది. కల్పనా వైదుష్యం పరిపోషిస్తుంది. శిల్ప సంవిధాన మర్మజ్ఞత దాని శరీర సౌందర్యాన్ని ఆరోగ్యవంతం చేస్తుంది. సందయోచిత స్ఫురణ పిచ్చిరెమ్మలు తొలగిస్తుంది. కవితోపకరణాలుగా ఉపమారూపకాదులు, పదచిత్రాలు, ఇమేజరీవంటివన్నీ రసధాతువు నందిస్తాయి.

సాధనతోనే ప్రతిభ

ఇలాంటి సర్వలక్షణ లక్షితంగా కవిత సహజోన్మీలనం పొందడానికి కవికి నిరంతర సాధన అత్యవసరం. భౌతిక అంతరిక లక్షణాలు కవితకు ఎంత సమృద్ధిగా సమకూరినా కవి ప్రతిభా విశేషం మీదనే ఉత్తమ కావ్యం ఆధారపడుతుంది. కనకనే కవిత ఆత్మాశ్రయ పరిధి నుంచి ఎన్నడూ పూర్తిగా దాటిపోదు. ఉపకరణాలు సమకూరినపుడు కవితకు ఒక స్వయంచాలనశక్తి లభిస్తుంది. ఒక క్లైయిర్ వోయన్సును దోహదం చేస్తుంది. మానసిక నేత్రంతో స్థితినీ గతినీ సమగ్రంగా వీక్షించగల శక్తిని కలిగిస్తుందన్నమాట. అదే కవికి దివ్య దృష్టి వంటిది. ఇది కవితకు ప్రధాన విజయమే!

నవలా రచనకు అంత మాత్రం చాలదు. తన్ను ప్రతినిత్యం నిలిపి ప్రశ్నించే వాస్తవ పరిస్థితుల నుంచి ఎంతో కొంత దూరం జరిగి, ఏకాంత గుహాలయ ప్రవేశం చేసేవాడు కవి కాగలడు కాని నవలాకారు డెన్నడూ కాలేడు. నవలా రచయిత వాస్తవికతను ఉన్నదున్నట్లు పరిగ్రహించాలి; దాని గతిని పోల్చుకోగల సాహసమతి నవలా రచయిత కాగలడు. గద్య రచనకు స్వచ్ఛత ప్రధానమైతే కవితకు గుప్తత జీవలక్షణం. అలా అన్నంత మాత్రంలో అన్నిటినీ వాచ్యం చేయాలని అర్థం కాదు. అదే ప్రధాన లక్షణమైతే ఆడంగి పోసికోలు కబుర్లుగా మారిపోతుంది. ప్రతి సన్నివేశ కథనమూ పాఠకుని విశ్వాసాన్ని చూరగొనాలి. సంశయాలకు తావు కల్పించేవాడు పాఠకుల నాకట్టుకోలేడు. అసంగతాలు, అసందర్భాలు, అబద్ధాలు చెప్పకుంటూ పోయే రచయిత నుంచి సాధ్యమైనంత దూరం వైదొలగి పోతాడు.

కవిత్వానికెన్నో వెసులుబాటులున్నాయి. సదుపాయాలూ ఉన్నాయి. ఉపమా రూపకాదుల మరుగున, అన్యాపదేశాల మాటున ఎంతగానో వాచ్యతను దాచుకోవచ్చు. ప్రతీకలూ సంకేతాలూ వంటి వాటితో ఆడుకోవచ్చు. శబ్దాలతో ఇంద్రజాలం చేయవచ్చు. పదాల పొహళింపు ద్వారా కొత్తరూపు తొడగవచ్చు. కవికి కావలసినదల్లా బ్రహ్మోపాయత్వం. అట్టి సారస్వత సృజనోత్సవం కవికి నిరంతర సాధన వల్ల సమకూరుతుంది. ప్రతిభ పెంపొందుతుంది!

దీనినే ఒక ప్రఖ్యాత ఆధునిక విమర్శకుడు చక్కగా వివరించాడు; "కవి వాస్తవానికీ స్వప్నానికీ నడుమ యథేచ్ఛగా మధ్యే మార్గం ఎన్నుకోగలడు!" అని.

శ్రీ సోమసుందర్

కవిత్వం - అనుభవ స్మృతి తరంగం

వంగదేశ విభజనకు ప్రతిఘటనోద్యమ దీప్తితో; బంకిం చంద్రుని ప్రఖ్యాత గీతం—వందేమాతరం ప్రాదుర్భవించింది. బెంగాల్‌లోనే గాక, యావద్దేశంలోనూ మహోద్యమాన్ని ఉత్తేజించింది.

ఏ ఒక్క గీతమో, కావ్యమో జాతిని శాశ్వతంగా మేలుకొల్ప గలుగుతుందా ? అదే దాని శాశ్వత శక్తి అయితే, ఆ వంగదేశాన్ని రెండు ముక్కలు చేస్తే తప్ప భారత స్వాతంత్ర్యం సిద్ధించకపోయే దురవస్థ కలిగేదేనా ?

అంటే జాతి కూడా వ్యక్తిలాగే నిద్రా జాగృతి చైతన్యాల మధ్య నిరంతరం ఊగిసలాడుతూనే వుంటుందని తేలుతుంది. పునః పునఃజాతికి జాగృతీ పవనం సోకుతూనే ఉండాలనీ మనకర్థమవు తుంది.

అలాగే ఏ మత్తుమందు సిద్ధాంతమైనా జాతిని శాశ్వతంగా నిద్రపుచ్చనూ లేదు. అది ఎంత శక్తివంతమైనదైనా సరే; ఎంత శక్తిమంతుడు ప్రచలితం చేసిందైనాసరే! ఆధునిక ప్రపంచం హిట్లర్ కన్న ప్రచండ శక్తిమంతుడ్ని చూడబోదు; అలాంటి వాడి దుర్మార్గ స్వరూపాలన్నీ ఒక దశాబ్దం పూర్తికాకముందే మట్టికరిచాయి! కన కనే నిద్రా, మెలకువా, స్తబ్ధలా చైతన్యం వంటి ద్వంద్వాలు వ్యక్తికి లాగే జాతికి సైతం ఉల్లాసీదాలు మాత్రమే!

లోకానికి వలెనే సాహిత్యానికి కూడా అటు మెలకువా కాక, ఇటు నిద్రా కాక—ఏదో సందిగ్ధావస్థ వంటిదీ తప్పదు. వేరొకప్రక్క, నిర్దిష్ట మార్గం ఏర్పరచుకున్న సాహిత్య దర్శనకూ స్థానం ఉండక పోదు. ఇలాంటిది కేవలం వైయక్తికమే కానక్కరలేదు; సామూహి కమూ కావచ్చు. వికీర్ణతే కానక్కరలేదు, సంకీర్ణత కూడా కావచ్చు. సాహిత్య పరమైన ఈ దర్శన, ఆంతరిక పారదర్శకత్వం ద్వారా స్పష్టపడనూవచ్చు!

వ్యక్తీ సమాజమూ అవిభాజ్యప్రమాణాలైనట్లే, కవీప్రమాతా సైతం అవిభాజ్య ప్రమాణాలే! కవిత్వంలో ఆత్మాశ్రయ వస్త్వా శ్రయ విధానాల మధ్య విభాజ్య రేఖను నిర్ణయించడమూ అసాధ్యమే! స్వీకృత వస్తువు కవి హృదయంలో మరిగి, ఆవిరి రూపంగానే అభి వ్యక్తమవుతుంది కనక!

యవనవ్యసనం

ఆధునిక ఆంగ్ల కవిత్వానికి వైతాళికుడనదగిన మహాకవి విలియం బట్లర్ ఏట్సు. అతని ఆరంభ యౌవనోద్వేగ కవితా హృదయం గురించి మార్టిన్ గిల్కెస్ అనే విమర్శకుడు చక్కని వ్యాస మొకటి రచించాడు. అందులో అన్ని దేశాలకీ అన్ని కాలాలకీ సరిపడే మాట ఒకటి అన్నాడు. "అతని ప్రారంభ కవితా కృషి యావత్తూ స్వాప్నిక లోకం ద్వారా వాస్తవికతను చేరుకుందుకే కేంద్రీకృతమైంది" అని. ఇది స్థూల దృష్టికి ఉత్త బుకాయింపుగా తోచవచ్చు. లేదా అస్తవ్యస్తంగా ఉన్నట్లు కనిపించవచ్చు!


వివరించుకుంటే పై సూక్తిలోని సత్యం తేటతెల్లం కాక పోదు. కారణమేమంటే, మనిషి దర్శించే స్వప్నలోక మంతా వాస్త వానుభవం మీద ఆధారపడేదే కదా! అంటే వాస్తవానుభవాలతో దూర సంబంధమో, సన్నిహిత సంబంధమో ఉంటే తప్ప స్వప్నాలు కలుగవని మనస్తత్వ శాస్త్రవేత్తలు నిర్ణయిస్తున్నారు. అలాగే— కవిత్వ మంతా జాగృతానుభవ స్వాప్నిక సమాహారమేనని కవిత్వవేత్తలు ధ్రువపరుస్తున్నారు. ఆ జాగృత, స్వప్న మార్గాలలో సంచరిస్తూ వాస్తవిక లోకాన్ని చేరుకుందుకే యేట్సు కవి కృషి సలిపాడని గిల్కెస్ ఉద్ఘాటిస్తున్నాడన్న మాట.

ఈ సత్యాన్ని సక్రమంగా అవగాహన చేసుకోలేని ఆధునికులు కొందరు అరాచకత్వానికి దిగుతున్నారు. గొంతువరకూ మాదక ద్రవ్యాలు నింపి · అప్పుడు కలిగిన అపస్మారక స్థితిలో చేతికివచ్చిన అక్షరాలను రాసుకుంటూ పోతున్నారు. దీనికి ఆటోమేటిక్ రైటింగు అనో, చైతన్య స్రవంతి అనో, అధి వాస్తవికతా స్వప్నచాలనమనో ఏదో ఒక వింతపేరు పెడుతున్నారు. వెర్రి పోరులుగా ఊగిపోతు న్నారు. ఇలాంటి వికార శకారత్వం వల్ల పాఠకులకు ఫలప్రాప్తి చేకూరదు. సాధకులకా నిష్కృతి లభించదు.

ఏట్సు కవి యవనవ్యసనం గురించి గిల్కెస్ చెప్పిన స్వాప్నిక లోకం ఇలాంటిది కాదు. ఆరంభ యౌవనుని హృదయం దివాస్వప్న సమాహారంగా క్రక్కదలి పోతుంది. ఆ స్వప్నలోక సంచారం ద్వారా సిద్ధించిన కవితా గమ్యం వాస్తవికతా రూపం దాలుస్తుంది. దీనినే మరొక రీతిగా వివరించుకోవాలంటే—ముడి పదార్థం ఎంటి వాస్తవి కత, కవితాసాధకుని హృదయంలో స్వప్న తలంలో వస్త్రప్రక్షాళిత చేయబడుతుంది.

యోచన - భావుకత

ఐతే యవనవ్యసనం అనేది స్థూల దృష్టికి ఒక దశా విశేషంగా కనిపిస్తుంది. కాని కవితా పథంలో నిర్దిష్ట వయోపరిమితిలోనే సంభ విస్తుందని చెప్పలేము. తార్కిక బుద్ధీ, హేతువాద ప్రధానదర్శనా నైశిత్యమూ, తాత్త్విక చింతనా—వ్యక్తి మనసులో అభివృద్ధి పొందే కొద్దీ—ఈ తొలకరి మబ్బుల ఆర్భాటం తొలగిపోవచ్చు. కాని యోచ


బ్యాంక్ ఆఫ్ బరోడా వారి కొత్త లెక్క
చిన్న = పెద్ద
సామాన్యులైనా,
భాగ్యవంతులైనా సరే.
ఎవరికైనా సమాన
ప్రాముఖ్యత, సమాన
శ్రద్ధ నిస్తుంది
బ్యాంక్ ఆఫ్ బరోడా.
డిపాజిట్లు, అప్పులే కాక
ఏ రకం బ్యాంకింగ్
సదుపాయమైనా బ్యాంక్
ఆఫ్ బరోడా వద్ద
లభిస్తుంది.
స్వయంగా వచ్చి చూడండి.
సిరిసంపదలకు అక్షయపాత్ర
బ్యాంక్ ఆఫ్ బరోడా
జాతీయం చేయబడిన ఒక ఘనమైన బ్యాంక్

23 ఇదే ఉదంతాన్ని ఇచ్ఛాపురం జగన్నాథరావుగారు 'ఖరీదైన ఉత్తరం' అనే పేరుతో కథగా రాశారు. అది కూడా కథగా రాణించలేదు.

24 రైటర్స్ నోట్‌బుక్, పు–255.

25 రసెల్ కూడా తన భావాలను ప్రచారంచేస్తూ కొన్ని కథలు రాశాడు. అయితే, ఆ ప్రయత్నం అంతగా రాణించలేదు. తన వ్యాసాలను ప్రచురించడానికి పోటీపడి ముందుకువచ్చే ప్రచురణ సంస్థలు కూడా తన కథలను ముద్రించడానికి ఉత్సాహం చూపించలేదని రసెల్ తన 'ఆత్మకథ'లో రాసుకున్నాడు.

26 బుచ్చిబాబు వ్యాసాలు, పే–297.

27 బుచ్చిబాబు వ్యాసాలు, పే–295.

కచ్ఛపి

శ్రీ వేముగంటి నరసింహాచార్యులు

శా॥ వాణీ పాణికి పాలాయాంగుళులు సంభావించి పల్కింపని
ద్రాణమ్మైన జనాంతరంగముల జాగ్రద్దీప్తిగా కచ్ఛపీ
వీణారావఝురీ తరంగ వికరావిష్కార సారమ్ముగా
ప్రాణస్పందన క్రందుకో మదిని అక్రాంతమ్ము కాంక్షించెదన్ !

సీ॥ పలుకుతొయ్యలి ముద్దులొలుకు మాటలతేనె
చినుకు తీయదనంపు తొణకరింపు
వాగ్దేవి కెమ్మోవిపై తళుకొత్తెడు
వెలవవ్వు వెన్నెల చిలుకరింపు
శారదకర సరోజద్వయీ ధృతమణి
కంకణక్వణముల కందళింపు
నలువచెలువ మేలిమొల మాలిబంగరు
మువ్వలసవ్వడి ముచ్చటింపు

గీ॥ మెలపి కలబోసుకొని కళావిలసనముగ
మూగగొంతులలో రాగములు రసింప
చేదుగుండెలలో స్వాదునాదమెసగ
పేర్మి రవళించునూ కచ్ఛపీ విపంచి !

ఉ॥ చేతనావికాసము రచించు విశిష్ట సుధాధురీణతా
గీతిక రాతిగుండె కరగింప మనోహర భవ్యభావనా
రీతిని మేళవించి, సవరించి వికస్వర సుస్వరావళీ
నూతనగాన వైభవము నూల్కొన పల్కుము దివ్య కచ్ఛపీ !

గీ॥ పలుకుపూవుదోట చిలుకు కమ్మనతేట
క్రమబావవౌక్తికముల మూట
జాను తెమగుపాట వీనులవిందు గా
వింప మ్రోయు కచ్ఛపీ విపంచి !

గీ॥ మసృణ మందార మకరంద మధురిమలను
సవదరించు తంత్రీరణత్ సరిగమలను
గిలకరించి చైతన్య సంగీతమును ధ్వ
నింపవలె కచ్ఛపీ ! విశ్వనిర్వృతముగ !

పరపీడనా కృత్యాలను మనం ద్వేషించవచ్చు. అయితే, అంతమాత్రాన వ్యాపార నిర్వహణలో రవిప్రకాశం అసమర్థతను మనం సమర్థించలేం. వ్యాపారస్తులకు కావలసింది చిత్రకారులు కారు. వాళ్లకు కావలసింది మరమేకులే! చీరమడతలెందుకు? అదిస్సీగాక, రవిప్రకాశం చిత్రం ఆర్ట్ ఎగ్జిబిషన్‌లో ఉత్తమంగా ఎన్నికచేయబడి—అటు తర్వాత గంగాధరం పార్టీవాళ్ల 'అవినీతి మార్కు' ప్రచారం ద్వారా బహుమానార్హతను కోల్పోయిందనడం సమంజసంగా వుండదు.

ఇక, 'కొత్తవంతెన — పాతనీరు' కథలో రచయిత అలిమేలు జీవితానికి యిచ్చిన ముగింపు, కథను గందరగోళంలో పడేసింది. నిజాయితీపరుడయిన ఇంజనీరు ప్రభాకరాన్ని, అలిమేలుతో సంబంధం పెట్టుకున్నాడన్న కారణంగా ప్రజలు కించపరుస్తున్నందుకు—అతడిపై పాఠకులకు కలిగే 'సింపతీ', కథ చివరికొచ్చేసరికి అలిమేలు చావు ఫలితంగా కరిగిపోతుంది. బుచ్చిబాబే అన్నట్టు ఈ కథలోని ఇంజనీరు ఉదంతం వెనుక భావం, మెదడు వుంటే — అతని ప్రేయసి అలిమేలు కథ వెనుక హృదయం, ఉద్రేకం వున్నాయి. బుచ్చిబాబుని మొదటి నుండీ ఆకట్టుకునేది ఈ రెండో విషయమే! అందుచేతనే ఒక దోవలో బయలుదేరి మరొక దోవలో బయటకు వచ్చాడు బుచ్చిబాబు.

నిజానికి — ఏ కథకున్నయినా ముందుగా కదిలించేది, హృదయానికి సంబంధించిన ఉద్రేకాలే! దీనికున్న శక్తి మెదడుకు సంబంధించిన భావానికి లేదు. అందుచేత ఒక మంచికథ మేధాపరంగా లోతయిన భావాల నెన్నింటినో వ్యక్తీకరించవచ్చు. కాని — ఒక గొప్ప భావం మంచికథకు ప్రాతిపదిక కాగలదని చెప్పలేము.

ఏదిఏమైనా — ఈ వివరణలన్నీ కథ రాద్దామని కూర్చున్న కథకుడికి అవసరం లేదు. ఏదో ఒక భావం, లేదా ఏదో ఒక సంఘటన తనని కదిలించి నప్పుడల్లా అతడు కథ చెప్పడానికి ప్రయత్నిస్తాడు. అతనిది నిరంతర కృషి. ఈ విషయాన్ని గురించి చెబుతూ అంటాడు బుచ్చిబాబు —

''పక్షి గూడుకట్టుకుంటుంది. దానికోసం కావాల్సిన ఆకుతలము, గడ్డి, పుల్ల — ఎన్నెన్నో పోగుచేసుకొచ్చి గూడు కడుతుంది. అందులో గుడ్డు పెడుతుంది. అనుక్షణమూ ఏదో సేకరిస్తూ వుంటాడు కథకుడు. పెద్దగాలికి గూడు పడి గ్రుడ్డు పగులుతుంది. మళ్ళా మరో కథ రాస్తాడు. తుఫానుకి ఆ చెట్టు కూలుతుంది. మరోచోటికి పోతాడు. మనుషులను కూలని చెట్లుగా భ్రమించి, వారి హృదయంలో జొరబడి వారి ఆనందానికి కృషిచేసే జీవి కథకుడు.''[26] తన అల్పజీవితంలో బుచ్చిబాబు చేసిన అనల్ప కృషి యిదే! కథా రచయితగా బుచ్చిబాబు దృక్పథం ఈనాటి పాఠకులు కొందరికి నచ్చకపోవచ్చును. సామాజిక ప్రయోజనం కానరాదని పెదిమ విరవవచ్చును. కాని, తను చేపట్టిన కృషిలో బుచ్చిబాబుకు గల నిజాయితీని మాత్రం శంకించ నవసరం లేదు. మార్కెట్‌లో ఏ సరుకుకు గిరాకీవుందో పరిశీలించి — దానికనుగుణంగా సోషలిస్ట్ మార్కు కథల్నో, రొమాంటిక్ ధోరణి కథలనో, అతను రాయలేదు. ఇతరుల అభిప్రాయం ఏదన్నాగానీ— తన హృదయాన్ని కదిలించి, ఉద్వేగం కలిగించిన విషయాల గురించే అతను రాశాడు. బుచ్చిబాబు అంటాడు— ''నిజాయితీ, ఉద్వేగము ఈ రెండూ కథకుడి ఆయువు పట్లు. ఒకటి — గుండె, రెండవది — నాడి.'' అని.[27] కథకుడిగా బుచ్చిబాబు మేనిఫెస్టో యిది. అతని కథలు యిప్పటికీ, బహుశా ఎప్పటికీ తమ స్థానాన్ని నిలబెట్టుకోడానికి గల కారణం యిదేననుకుంటాను!

అధోజ్ఞాపికలు

1. మాడర్న్ షార్ట్ స్టోరీ—హెచ్. ఇ. బేట్స్, పు—26.
2. బుచ్చిబాబు వ్యాసాలు, పే—20.
3. సెలెక్టెడ్ ప్రిఫేసెస్ ఎండ్ ఇంట్రడక్షన్స్—డబుల్యు. సోమర్ సెట్ మామ్, పు—55.
4. బుచ్చిబాబు వ్యాసాలు, పే—293, 294
5. అదే—పే—39
6. ''ఎల్లోరాలో ఏకాంతసేవ'' కథలో.
7. ''ఎన్నుగురించి కథరాయవూ?'' కథలో.
8. ''అనురాగి ప్రస్థారం'' కథలో.
9. అంతరంగకథనం''—పేజీలు 121, 122.
10. బుచ్చిబాబు వ్యాసాలు, పే—38.
11. సెలెక్టెడ్ ప్రిఫేసెస్ ఎండ్ ఇంట్రడక్షన్స్ ఆఫ్ డబుల్యు. సోమర్‌సెట్ మామ్, పు—55.
12. అదే పు—43.
13. 'స్రవంతి' —ఆగస్టు 1956.
14. బుచ్చిబాబు వ్యాసాలు, పే—15.
15. అదే పే—16.
16. ''నావలిస్ట్స్ ఆన్ ది నావెల్'' నుంచి మిరియమ్ అల్లాట్ (సం) పు—272.
17. మాడర్న్ షార్ట్ స్టోరీ, హెచ్. ఇ. బేట్స్, పు—23.
18. అదే పు—11.
19. 'అంతరంగకథనం'—బుచ్చిబాబు, పే—83.
20. అంతరంగకథనం, బుచ్చిబాబు, పే—82.
21. బుచ్చిబాబు వ్యాసాలు, పే—10.
22. సెలెక్టెడ్ ప్రిఫేసెస్ ఎండ్ ఇంట్రడక్షన్స్, డబుల్యు. సోమర్సెట్ మామ్, పు—51.

రాయకుండా వదిలేసిన ఉదంతాన్ని ప్రాతిపదికగా చేసుకుని 'మాష్ రాయని కథ' అంటూ రాసి దాన్నొక కాశీమజిలీ కథలాగా తయారు చేశాడు.[23] "బీ" అనే కథ విషయంలో కూడా పరిస్థితి యింతే!

మాంసం సాహేబు కూతురు 'హషీమాబీ'కి వేగంగా తిరిగే ఏ చక్రాన్నయినా ఆపడం యిష్టం. తిరుగుతున్న ఫేన్‌లోనూ, సైకిల్ చక్రంలోనూ, కుట్టుమిషను చక్రంలోనూ, వేళ్లు పెట్టి దెబ్బలు తగిలించుకుంటూ వుంటుంది. ఈ అలవాటును మనస్తత్వ శాస్త్రరీత్యా ఒక అబ్‌సెషన్ అని చెప్పవచ్చు. ఇట్లాంటివి ఏర్పడ్డానికి చిన్నతనంలో పెరిగిన వాతావరణం దగ్గిర నుంచి, చాలా కారణాలుంటాయి. 'బీ' విషయంలో ఈ అలవాటు ఒక శాపంగా మారి ఆమె బ్రతుకును విషాదపు అగాధాల్లోకి తోసేస్తుంది. చివరకు ఆమె జీవితాన్నే బలితీసుకుంటుంది. హషీమాబీలోని ఈ అబ్‌సెషన్ వెనుక ఏదో ఒక 'మసోఖిక్' ప్రవృత్తి కారణభూతంగా వుండి వుంటుంది. కాని, బుచ్చిబాబు దీనికొక తాత్త్వికార్థం యియ్యడానికి ప్రయత్నించాడు. నిత్యకర్మ అనే చక్రంలో తిరిగిపోతున్న మనిషిని అందులోంచి తప్పించడానికిగాను, చక్రం ఆపేందుకు జరిగే ప్రయత్నానికి ప్రతీకగా 'బీ'ని నిలుపుదామనుకొని, దానిని సక్రమంగా నిర్వహించలేక అభాసుపాలయ్యాడు. ఈ కథను బుచ్చిబాబు ఒక 'సైకలాజికల్ స్టోరీ'గా ప్రారంభించి, మధ్యలో ఆ భావనను వదిలి తాత్త్వికార్థాలవైపు, భగవద్గీత వైపు పరిగెట్టాడు. అందువల్లనే 'బీ' కథ అసమగ్రంగా వున్నట్టు కనబడుతుంది.

యిక, "నేను" అనబడే కథకుడికి 'బీ' పట్ల అంతటి కుతూహలం వుండడానికి మాత్రం సమర్థన చెప్పకోవచ్చు. అతడి అంతరంగంలో 'బీ'కి వున్న 'మసోఖిక్' ప్రవృత్తిలాంటిదే ఉన్నది. తాను చేయదలచి చేయలేని పనుల్ని 'బీ' అవలీలగా చేస్తూండడంతో, అతడు 'బీ'కి ఓ రకంగా మానసికంగా సన్నిహితుడయ్యాడు. యిక, మరెన్నకు 'బీ' పై గల అభిప్రాయాన్ని ప్రమాదం జరిగిన ప్రదేశంలో దొరికిన 'బీ' తల వెంట్రుకను అతడు దాచుకోడాన్ని బట్టే అవగతం చేసుకోవచ్చు. యిట్లాంటి స్టఫ్ ఫెటిషిసమ్ "ముగింపు మీకు తెలుసు" కథలోని అటవీశాఖ ఉద్యోగి విషయంలో కూడా కనబడుతుంది. తను ప్రేమించిన అమ్మాయి తల వెంట్రుకను అతడు తన చేతి పిడికిలిలో దాచుకుంటాడు. "ఆ రాలిన ఆకులు" కథలోని కాంతం తన మరిది పంపిన గులాబీ మొక్కను ఆప్యాయంగా పెంచడం, అది ఎప్పుడు పువ్వు పూస్తుందా, దాన్నెప్పుడు తల్లో పెట్టుకుందామా అని కలవరించడం, కూడా ఈ బాపతు అంతరంగ సంక్షోభానికి గుర్తుగా చెప్పకోవచ్చు. 'చివరకు మిగిలేది' నవలలో దయానిధి అమృతం తల వెంట్రుకను దాచుకోవడాన్ని కూడా పాఠకులు ఈ సందర్భంలో గుర్తుకు తెచ్చుకోవచ్చు. మనస్తత్త్వ శాస్త్రంలో తనకు గల పరిజ్ఞానాన్ని యిలా పలు సందర్భాలలో బుచ్చిబాబు పాత్రల స్వరూపాన్ని తీర్చిదిద్దేందుకు ఉపయోగించుకున్నాడు. "వీరేశలింగం ఏం చెయ్యాలి?" కథలోని మైథిలి, "యువపాశం" కథలోని మాయల విషయంలో జరిగిన సబ్లిమేషన్ యాక్టివిటీకి కూడా మనస్తత్త్వ శాస్త్రపరమైన వ్యాఖ్యానం చెయ్యవచ్చు.

ఇదంతా బాగానేవుందిగాని, "బీ" జీవిత కథను బుచ్చిబాబు మనకు చూపించిన తీరు అతని తాత్త్విక పరిజ్ఞానానికి గానీ, మనస్తత్త్వశాస్త్ర పరిజ్ఞానానికి గానీ సూచికగా లేదు. "బీ" వింత ప్రవర్తన వెనుకగల విచిత్ర మనస్తత్త్వాన్ని గానీ, ఆ విచిత్ర ప్రవర్తన ప్రేరేపించే తాత్త్విక జిజ్ఞాసను గానీ, ఆవిష్కరించడంలో రచయిత దాదాపుగా విఫలీకృతుడయ్యాడు. మనం చెయ్యగలిగిందల్లా దేన్ని గురించీ పట్టించుకోకుండా వుండడమేనన్న మరెన్న సూక్తి కథకు 'నీతి' కావడం 'బీ' కథను మరింత గందరగోళంలో పడేసింది. కథలో ఆలోచించవలసిన విషయం వుండాలి నిజమే! కాని, దానికీ ఒక పరిమితి వుంది. సోమర్‌సెట్‌మామ్ అన్నట్టు — పాఠకుణ్ణి గాలిలో వదిలెయ్యడం మంచిదేగాని, పాఠకుడితోబాటు రచయిత కూడా గాలిలో వుండిపోకూడదు![24]

ముందే చెప్పినట్టు, బుచ్చిబాబుకి మనిషి మనసులో జరిగే అలజడి వివరించడం చాలా అభిమాన పాత్రమైన విషయం. ఇందుకుగాను అతను 'చైతన్యస్రవంతి' విధానాన్ని కూడా ఉపయోగించుకున్నాడు. పాశ్చాత్య సాహితీసీమలో జేమ్స్‌జాయిస్, వర్జీనియా వుల్ఫ్, మార్సెల్ ప్రౌస్ట్ యిత్యాదులచే రచనలు చేయించిన స్ట్రీమ్ ఆఫ్ కాన్‌షస్‌నెస్ రచనా శిల్పానికి 'చైతన్య స్రవంతి' అని నామకరణం చేసింది బుచ్చిబాబే అనుకుంటాను. అయితే — ఈ ధోరణిలో అతడు రాసిన 'చైతన్య స్రవంతి' అనే పేరు గల కథ కథగా రాణించలేదు. ఈ కథ చదివితే చైతన్య స్రవంతి విధానానికి వున్న కొద్దిపాటి ప్రయోజనం కూడా లేదనే భ్రాంతి కలుగుతుంది.

కథకుడుగా బుచ్చిబాబును గురించి తెలిపే ఏ పరిశీలనలో నయినా అతని 'రసెల్‌కి అంకితమైన రెండు కథలు' గురించి చెప్పక పోతే — అది అసమగ్ర పరిశీలనే అవుతుందని నా అభిప్రాయం. పాశ్చాత్య తత్త్వశాస్త్రవేత్తలలో తీవ్రంగా వివాదానికి గురి అయిన వారిలో బెర్‌ట్రాండ్ రసెల్ ఒకడు. 'నీతి' అనే పేరుతో, 'సంప్రదాయం' అనే పేరుతో, సంఘంలో పేరుకుపోయివున్న కుళ్లును ఎదుర్కోడానికి రసెల్ చేసినంతటి పోరాటం సమకాలీన ప్రపంచంలో మరే తత్త్వశాస్త్రవేత్తా చేసివుండడు. ఆ మహనీయుడు రాసిన "What I believe" అనే గ్రంథంలోని కొన్ని భావాలను ప్రాతిపదికగా చేసుకుని బుచ్చిబాబు 'మరమేకులు - చీరమడతలు', 'కొత్త నీరు — పాతవంతెన' అనే రెండు కథల్ని రాశాడు. రసెల్ భావాల ప్రభావం తెలుగు సాహిత్యంపై ప్రత్యక్షంగా పడడం యిదే మొదలు అని చెప్పవచ్చు.[25] రసెల్ సిద్ధాంతాలలోని 'స్వేచ్ఛా ఆరాధన' సోమర్‌సెట్‌మామ్‌ని ఆకట్టుకున్నట్టుగానే, బుచ్చిబాబుని కూడా ఆకట్టుకుంది.

'మరమేకులు — చీరమడతలు' కథలో బుచ్చిబాబు చెప్పదలుచుకున్నవి రెండు విషయాలు. ఒకటి — నీతికీ, అవినీతికీ, మధ్యవున్న దూరం. రెండోది — మరమేకులకు, చీర మడతలకు గల వ్యత్యాసం. ఈ కథలోని రవిప్రకాశం సౌందర్యాన్వేషణను వ్యభిచారం క్రిందా — వ్యభిచారాన్ని ఘోరమైన నేరం క్రిందా పరిగణించి లోకం అతనిని యిబ్బందిపాలు చేయడంపట్ల మనం సానుభూతి చూపించవచ్చు. దైవభక్తుడుగా, నీతిమంతుడుగా చలామణీ అవుతూ గంగాధరం చేసే

కథలోని శోభాసుందరి, "నౌసటన వ్రాసిన వ్రాత" కథలోని రాజమ్మ, యిత్యాదుల గడుసుదనం, తమ ప్రయోజనాలకు మొగవారిని ఉపయోగించుకునే ధోరణి, మనల్ని ఆశ్చర్యపరిస్తే—"మీరూ—నేనూ—మామ" కథలోని పద్మావతి, "నిరంతరత్రయం" కథలోని సుగుణ, "వనకన్య" కథలోని వనకన్యల ప్రవర్తన మనకు బాధను కూడా కలిగిస్తుంది. అయితే, వీళ్లెవరూ సోమర్‌సెట్‌మామ్ నవల "ఆఫ్ హ్యూమన్ బాండేజి" లోని 'మాల్‌డ్రిడ్' మాదిరిగా క్రూరులు కారు. కొన్ని సందర్భాలలో బుచ్చిబాబు స్త్రీ పాత్రల అశక్తతను, బ్రతుకనేర్చిన తనాన్ని, క్షమించగలుగుతాం కూడా. బుచ్చిబాబుకు తన పాత్రలపట్ల సానుభూతి వుండడమే యిందుకు కారణం. బుచ్చిబాబు మామ్‌లో లేదని భావించిన "జీవితం పట్ల వుండాల్సిన గౌరవభావం" యిదే ననుకుంటాను.

బుచ్చిబాబు కథల్లో కనబడే స్త్రీ పాత్రల్లో "తెరచాప దించిన పడవ" కథలోని విమర్శకు ఒక ప్రత్యేకమైన స్థానం వుందని నా అభిప్రాయం. రచయితగా అతడు పాత్ర చిత్రణలో ఆకాంక్షించిన 'అర్థం కాని గొడవ' విదురమ్మ కథలో పుష్కలంగా వుంటుంది. నా దృష్టిలో బుచ్చిబాబు కథల్లో ఆణిముత్యం అనదగ్గ కథ యిది. యుద్ధానికి పోయి తిరిగిరాని తన భర్త జ్ఞాపకాలలో సతమతమవుతూ, మృత్యువును ఆహ్వానిస్తూ బ్రతుకుతున్న పతివ్రతగా కథ మొదటిలో మనకు విదురమ్మ పరిచయం అవుతుంది. అయితే, కథ చివరికొచ్చేసరికి పరిస్థితి వేరు. శరీరం చేసే అలజడికి తట్టుకోలేక, లొంగిపోయిన ఒక సామాన్యురాలిగా ఆమె మనకు కనిపిస్తుంది. అయినా, ఆమెమీద మనకు కోపం రాదు. దీనికి కారణం రెండింటిలోనూ వున్నది విదురమ్మ సిసలైన వ్యక్తిత్వమే! ఆమె తన భర్తని ఎంతగానో ప్రేమించింది. అతడి ఎడబాటును భరించలేక పోయింది. యుద్ధానికి వెళ్ళిన భర్త తిరిగి వస్తాడేమోనన్న ఆశతో అతడి గదిని ఆమె ప్రతీరోజూ శుభ్రంచేసి, అతడు వాడే వస్తువులన్నీ ఎక్కడివక్కడే వుంచేది. భర్తమీద వున్న ప్రేమను అతడు వాడిన వస్తువులపైన కూడా చూపించేది. అందుచేతనే, ప్రభుత్వం వారు ఆమెకున్న కొద్దిపాటి భూమిలో కొన్ని గజాల స్థలాన్ని కమ్యూనిటీహాలు నిర్మాణం కోసం కలుపుకోవాలని అడిగినా—తనూ, తనభర్త, కూర్చుని కబుర్లు చెప్పుకున్న బండరాయిని కదల్చడానికి వీల్లేదంటూ అభ్యంతరం చెప్పింది. అతి బలవంతంమీద ఆ బండరాయిని కాస్త ప్రక్కకి తొలగించడానికి ఒప్పుకుంది గానీ, కమ్యూనిటీహాలు నిర్మాణానికి అడ్డంగా వున్న చెట్టును మాత్రం కొట్టడానికి ఒప్పుకోలేదు. ఎందుకంటే, ఆ బండరాయి మీద వున్నవి తను గడిపిన తీయటిరోజుల జ్ఞాపకాలు. తను పోయినప్పుడు, ఆ జ్ఞాపకాల చిహ్నం ఏమయినా ఫరవాలేదు. కాని, తాను చెట్టు మొదటిలో కప్పెట్టింది తన చేదు జ్ఞాపకాలను. అవి మాత్రం—తనలోనే పోవాలి. అందుకే ఆ జ్ఞాపక చిహ్నాన్ని చేజిక్కించుకోవడం కోసం ప్రాణాల్ని కూడా పణంగా పెట్టుకొంది. మనిషిలో వుండే బొమ్మా, బొరుసుల కథను హృదయానికి హత్తుకునే రీతిలో చెబుతాడు బుచ్చిబాబు ఈ కథలో. విదురమ్మ మనస్తత్వంలోని వైచిత్రిని ఆవిష్కరించడం మాత్రమే గాక, బుచ్చిబాబు ఈ కథలో మరొక ప్రయోజనాన్ని కూడా సాధించగలిగాడు. అది, వ్యక్తి ప్రయోజనానికీ, సామాజిక ప్రయోజనానికీ మధ్య గల తేడాను చూపించడం. సంఘానికి కమ్యూనిటీ హాలు ముఖ్యం. ఒక ముదుసలి విధవరాలు బండరాళ్లపై పెట్టుకున్న సెంటిమెంటు ముఖ్యం కాదు. సామూహిక ప్రయోజనాన్ని సాధించదలుచుకున్నప్పుడు వ్యక్తి చేసే ఆర్తనాదం పట్టించుకునే తీరిక ఎవరికీ వుండదనే సత్యాన్ని ఈ కథ మనకు మరోమారు జ్ఞాపకం చేస్తుంది. చాలాకాలం జ్ఞాపకం వుండే కథ యిది. కథకు కావలసిన మొదలు, మధ్య, తుది, భాగాలు మూడూ యిందులో చక్కగా అమిరాయి.

కథకి తుదీ,మొదలూ, లేకుండా వుండి—మధ్యలో ప్రారంభమై మధ్యలో అంతమయ్యే ధోరణిని, అంటే, చెహోవ్ రీతిలో కథ చెప్పే ధోరణిని, సోమర్‌సెట్ మామ్ హర్షించనట్టే బుచ్చిబాబు కూడా హర్షించడు. "చెహోవ్ పద్ధతి కథ యిసుక మీద కెరటం దిగవిడిచిన చార లాంటిది. నాకది తృప్తి నివ్వదు. ఆ కథ కెరటంగా కనబడాలి. కెరటం వెనుక సముద్రం హోరు వినబడాలి" [21] అంటాడతను. సోమర్‌సెట్‌మామ్ కూడా యిదే అభిప్రాయాన్ని తన 'ఈస్ట్ అండ్ వెస్ట్' కథల సంపుటి మొదటి మాటలో వ్యక్తీకరించడాన్ని గమనించవలసి వుంది. "కథకు తుదీ మొదలూ వుండగూడదని అనడం తలాతోకాలేని చేప కావాలనుకోవడం లాంటిది. ఆ రెండూ లేకపోతే అది చేప కానేకాదు" [22] అన్న మామ్, సరిఅయిన తుదీ, మొదలూ దొరకక తన దృష్టిలోకి వచ్చిన మంచి యితివృత్తాలను వదులుకున్నవైనాన్ని కూడా తన 'రైటర్స్ నోట్‌బుక్'లో రాసుకున్నాడు.

బుచ్చిబాబు కూడా యిట్లాంటి వాటిని వదిలిపెట్టాలనుకున్నాడు గనీ, కొన్ని సందర్భాలలో నిగ్రహించుకోలేక పోయాడనుకుంటాను. 'రైటర్స్ నోట్‌బుక్'లో మామ్ ప్రస్తావించి, కథగా

భారతి
చందా వివరములు
ఏజంటుద్వారా పోస్టులో
విడి ప్రతి రు. 2-00 -
సంవత్సరచందా రు. 24-00 25-80
ఒకేసారి ఆంధ్రపత్రిక ఆఫీసుకు
నేరుగా చెల్లిస్తే సంవత్సరచందా 18-00
మేనేజరు
భారతి

వేస్తాడు. ఈ తరహా ధోరణి నవలకు కొంతవరకూ ఉపయోగపడ వచ్చుగానీ, కథకు అనవసరం. "నవలకు పనికివచ్చే సుదీర్ఘమైన వర్ణనలను కథలో వుంచడం అన్నది—ఆరునెలల పాపకు పెద్ద టోపీ, ఫర్‌కోటులు వేసి అలంకరించడంలాంటిది"[17] అంటూ హెచ్. ఇ. బేట్స్ రాసిన వాక్యాలు ఈ సందర్భంలో గుర్తుకు తెచ్చుకోవాలి. కథా రచన కత్తిమీద సాములాంటిది. హెచ్. ఇ. బేట్స్ అన్నట్టుగానే కథ రాయడం అన్నది అగ్గిపుల్లలతో మేడకట్టడం లాంటిది. ఒక్కపుల్ల ఎక్కువయినా మొత్తం కూలిపోతుంది.[18] అయితే—అక్కడక్కడ మోతాదు మించినా మొత్తంమీద బేలెన్స్ నిలబెట్టుకుంటూ, తన అగ్గిపుల్లల మేడను భద్రంగా కాపాడుకుంటూ వచ్చాడు బుచ్చిబాబు.

బుచ్చిబాబు కథల్ని మొత్తంమీద చూచినప్పుడు ఒక విషయం మనకు సులువుగా అవగాహనకు వస్తుంది. అతని కథల్లో సాధారణంగా కనబడేది అంతరంగంలో అణచివేయబడిన శృంగర భావనలు. "ప్రేమించి దూరంగావుండి, శరీరసుఖం కోరక, మనస్సుని ఆనందంతో నింపుకునే ఉదంతం సాహిత్యంలో రాణిస్తుంది"[19] అంటాడతను. కుముదంతోబాటుగా, "మేడమెట్లు" కథలోని అరుణ, "ఆశాప్రియ" కథలోని ఆశాప్రియ, "పొగలేని నిప్పు" కథలోని సీతారత్నం, "వీరేశలింగం ఏం చెయ్యాలి?" కథలోని మైథిలి, "తెరచాపదించిన పడవ"లోని విదురమ్మ, "ఆ రాలిన ఆకులు"కథలోని కాంతం-- యిత్యాదులందరూ మనసులోనికోరికకూ,శరీరపుఅనుభవానికీ, పొందిక కుదరక వేర్వేరు విధాలుగా ఆవేదనలో అలమటించినవారే!

"పొగలేని నిప్పు" కథలోని సీతారత్నం కథ చాలా చిత్రంగా వుంటుంది. ఈ కథలో యిరుగు పొరుగునవున్న, భాస్కరం, సీతారత్నంలమధ్య నిప్పువుంది. అది రోజురోజుకూ రాజుకుని మహాగ్ని అవుతున్నది. అయినప్పటికీ, యిద్దరూ తప్పు చెయ్యలేకపోయారు. పవిత్రతకూ, అపవిత్రతతకూ మధ్యనవున్న అద్దుగీతను దాటిపోయేందుకు పరిగెడుతూ, తమకు తామే కళ్ళాలు వేసుకుని వాళ్ళు ఎలా ఆగిపోయేవారో కుతూహలాన్ని కలిగించే రీతిలో చెబుతాడు బుచ్చిబాబు ఈ కథలో. తను రాసిన కథల్లో యిది తనకు యిష్టమైన కథ అని చెప్పుకున్నాడు బుచ్చిబాబు.[20]

"మేడమెట్లు" కథలోని అరుణ కథకూడా యింతే. అయితే, సీతారత్నం మాదిరిగా అరుణకు నిత్యసంఘర్షణలేదు. సంస్కారపు ముసుగును పదిలంగా పరుచుకోగల నైపుణ్యము, బ్రతుకు, నేర్పినతనం, ఆమెలో అధికంగా వుండడమే యిందుకు కారణం. అరుణకాక, ఈ కథలోని మరిరెండు ప్రధాన పాత్రలు 'అధికారి', 'దౌర్భాగ్యుడు'. వీళ్లిద్దరూ మిత్రులు. అధికారి అరుణ భర్త. దౌర్భాగ్యుడు ఆమె చిననాటి ప్రియుడు. మనిషిలోవుండే రెండు తరహాల ప్రవృత్తులకూ వీరు సంకేతాలు. ఐశ్వర్యంపట్ల, అధికారంపట్ల, మనిషికివుండే ఆకాంక్షకు సంకేతం 'అధికారి' అయితే సౌందర్య పిపాసకు. అలౌకికమైన శాశ్వత విలువలకు సంకేతం 'దౌర్భాగ్యుడు'— పరస్పర విరుద్ధమైన ఈ రెండు ప్రవృత్తులలో దేనినీ వరించలేక వీటిమధ్య జరిగే సంఘర్షణలో ఎటూ తేల్చుకోలేక సతమతమయ్యే సగటు మనిషికి 'అరుణ' సంకేతం. ఈ ప్రతీకల నేపథ్యంలో ఫ్రాయిడియన్ సైకాలజీని దృష్టిలో వుంచుకుని అంతరంగంలో చెలరేగే తపనల కథ చెబుతాడు బుచ్చిబాబు "మేడమెట్లు" కథలో.

ఫ్రాయిడ్ మనస్తత్వశాస్త్రం ప్రకారం (సైకో ఎనాలిసిస్) మేడమెట్లు ఎక్కడం, దిగడం అనేవి కలలోకి వస్తే, అది అంతరంగంలో చెలరేగే మైథున వాంఛకు ప్రతీకగా చెప్పడం జరుగుతుంది. నిజానికి దౌర్భాగ్యుడి ప్రేమకథ కూడా ఒక కలలాంటిదే! దౌర్భాగ్యుడు తన చిననాటి ప్రియురాలితో ఆడుకున్నది మేడమెట్లమీద. ఆమెకోసం కలవరించింది మేడమెట్లమీద. కథ చివర్లో అధికారి కూతురు కళ్యాణిని చూచి, తన చిననాటి స్నేహితురాలిగా భావించి, ఆవేశంతో మేడమీదనించి దిగుతూ కాలుజారి పడి చనిపోయింది మేడమెట్లమీద. అతని జీవితకథలో మేడమెట్లకుగల స్థానం అత్యంతముఖ్యమైంది.

దౌర్భాగ్యుడి ప్రేమకథను పెనవేసుకున్న మరొక విషయం అరుణ ఉంగరం. ఆ ఉంగిరాన్ని అతడు విడిచిపెట్టలేకపోవడానికి కారణం మనస్తత్వశాస్త్రవేత్తలు చెప్పే "స్టఫ్ ఫెటిషిసమ్"గ అభివర్ణించుకోవచ్చు. అరుణకు ఆ ఉంగరం దౌర్భాగ్యుడిదగ్గిర వుండడమే యిష్టం. ప్రతీసారీ అది తనకు తిరిగి యిచ్చెయ్యమని అడగడం, దాని కోసం దౌర్భాగ్యుడితో పోట్లాడడం—అతనిపట్లగల మమకారాన్ని దానికి విరుద్ధమైన భావంగా వ్యక్తీకరించడమే! అయితే, ఆమె బ్రతుక నేర్చింది. దౌర్భాగ్యుడు కోరుకున్నట్టుగా ఆమె నగలన్నీ విడిచేసి, పువ్వుల్ని ప్రేమించలేదు. అందుకే అధికారానికి అర్ధాంగి అయింది. అయినప్పటికీ ఆమె దౌర్భాగ్యుణ్ణి మరచిపోలేదనడానికి కారణం భర్తకు నచ్చకపోయినా, పట్టుపట్టి యిదివరకు తాను చిన్నతనంలో దౌర్భాగ్యుణ్ణి (అతని పేరు ఒదే అనుకుంటే!) కలుసుకున్న యింటికి వున్నట్టుగానే సరిగ్గా అదే యిరవై మూడు మెట్లున్న మేడను అద్దెకు తీసుకునేలా చెయ్యడం. కాని, ఆమె ఎప్పుడూ మేడదిగి వచ్చేదికాదు. ఆ మెట్లుదిగి రాగలిగితే ఆరోజే ఆమె దౌర్భాగ్యుడికి అంకితమైపోయి వుండేది. యింక యిప్పుడెందుకూ దిగడం? కథ చివర్లో చనిపోయిన దౌర్భాగ్యుడి చేతికివున్న ఉంగరాన్ని అరుణ తీయించడం, మధురమైన జ్ఞాపకాలను గుండెల్లో భద్రపరుచుకోడానికి ఆమె చేసిన మరో ప్రయత్నంగా భావించవచ్చు.

ఇల్లాంటి ఆవేదనే మరోరూపంలో 'ఆశాప్రియ' కథలోని ఆశాప్రియలో కనబడుతుంది. ఈ కథలో బుచ్చిబాబు ఒక సినిమా తార, ఒక సినిమాపత్రిక సంపాదకుడు—ఒకరినొకరు ద్వేషించుకుంటూ అంతరంగంలో ఆత్మీయతతో, ఆరాధనా భావంతో, ఎలా సతమతమైపోయారో చక్కగా చిత్రిస్తాడు. అంతరంగంపై తనకు తామగా పెట్టుకున్న మూతను తొలగించే అవకాశం రాకుండానే ఆశాప్రియ తారాపథంనుండి రాలిపోతుంది. కథ కంచికి వెళ్లిపోతుంది.

కుముదం, సీతారత్నం, అరుణ, ఆశాప్రియ, వీళ్లందరూ ఒకే భావానికి విభిన్నరూపాలు. సంప్రదాయంకోసమో, ఆర్థిక సామాజిక స్థాయికోసమో, మనసుని చంపుకోడానికి వీళ్ళందరూ వ్యర్థ ప్రయత్నం చేశారు. బుచ్చిబాబు స్త్రీ పాత్రల విషయంలో సాధారణంగా కనబడే ధోరణి యిది. కొన్ని సందర్భాలలో అతని స్త్రీ పాత్రలుమానవత్వాన్ని గూడా మరచిపోయినట్టుగా కనబడతాయి. "జ్యోతి" కథలోని జ్యోతి, "అనురాగ ప్రస్థారం"

"నా కథలన్నీ నే ఎరిగున్న మనుషులు, స్థలాలు, అనుభవాలు, వీటి గురించి రాసినవే" [10] అని చెప్పుకున్న బుచ్చిబాబు, మామ్‌లాగానే 'నోట్‌బుక్'లో తనను కదిలించిన విషయాలన్నిటినీ 'నోట్' చేసుకొనేవాడు. నిజానికి, వాస్తవపు ఆధారంలేని కల్పన సాహిత్యంలో రాణించలేదనుకుంటాను. సాహిత్యంలో ప్రసిద్ధి చెందిన ప్రతీ పాత్ర వెనుకా నిజ జీవితంలో నమూనాలు దొరుకుతాయి. తనను ఆకర్షించిన వ్యక్తులను సాహిత్యంలో యిరికించడంలో ప్రసిద్ధుడయిన మామ్, ఏ రచయిత అయినా సజీవమైన 'మోడల్' లేకుండా ఒక పాత్రను సృష్టించానని చెప్పుకుంటే అతను చాలా పొరబడుతున్నాడని అర్థం అన్నాడు.[11] ప్రపంచ ప్రఖ్యాతి చెందిన అతని 'రెయిన్' (వర్షం) కథలోని మిస్ తామ్సన్, డేవిడ్‌సన్ (మతాధికారి) పాత్రలకు గల నమూనాల గురించి, వాళ్ల గురించి తన 'నోట్‌బుక్'లో రాసుకున్న విశేషాల గురించి, మామ్ వ్యాసాల్లో తెలుసుకుంటున్నప్పుడు అతని అభిమానులకు ఎంతో ఆనందం కలుగుతుంది.[12] మామ్ లాగానే బుచ్చిబాబు కూడా దాపరికం లేకుండా తన కథల వెనుక గల కథల గురించి అనేక సందర్భాలలో చెబుతాడు.

బుచ్చిబాబు కథల్లో "నన్ను గురించి కథ రాయవూ" ప్రసిద్ధి చెందింది. విశ్వసాహిత్యంలో యిది ఎన్నదగిన కథ అన్న డి. రామలింగంగారి అభిప్రాయంతో [13] నేను ఏకీభవించలేను గానీ, మంచికథ అని మాత్రం ఒప్పుకుంటాను. బుచ్చిబాబు చిన్నవాడుగా వున్నప్పుడు ఒక అమ్మాయి అతణ్ణి నన్ను గురించి కథరాయవూ అని అడిగిందట.[14] తర్వాత పదిహేనేళ్లకి బుచ్చిబాబు అదే మకుటంతో ఒక కథ రాయగలిగారు. అయితే, యిందుకు మరికొన్ని ప్రేరణలు గూడా వున్నాయి. బుచ్చిబాబు స్నేహితుడు ఒకాయన కొన్ని షరతులు పెట్టి ఒక కథ రాయమన్నాడట. 'ప్రేమ' అనే పదంరాని ప్రేమకథ అయివుండాలి -ఆ కథలోని వ్యక్తులు సాధారణమైన మనుషులయి వుండాలి. కథలో ఏమీ జరక్కూడదు అనేవి ఆ షరతులు.[15] ఆ షరతుల పరిధిలో కథ మలుచుకొనేందుకు అతని చిననాటి జ్ఞాపకాలు కూడా తోడయ్యాయి. "నన్ను గురించి కథరాయవూ?"లో కుముదానికీ, కథచెప్పే "నేను" అనే వ్యక్తికీ మధ్యనవుండే శారీరకమైన సంబంధం లేని "ప్రేమ" ('ప్లేటోనిక్‌లవ్' వంటిది) బుచ్చిబాబు తండ్రికీ, 'కోమలి' అనే అమ్మాయికీ (ఆ 'కోమలి' అనే పేరునే బుచ్చిబాబు 'చివరకు మిగిలేది' నవలలో వాడుకున్నారు.) మధ్యన వుండేదని బుచ్చిబాబు తన "అంతరంగకథనం" (స్వీయచరిత్ర)లో రాసుకున్నాడు. ఈ భావాలన్నీ జమిలిగా జతచేరిన ఫలితమే "నన్నుగురించి కథ రాయవూ" అనే కథ.

'కుముదం' అనబడే ఓ మధ్యతరగతి కుటుంబీకురాలి పాతికేళ్ల జీవిత కథను సుమారు పాతిక పేజీల ఈ కథలో యిముడుస్తాడు బుచ్చిబాబు. కథ ప్రారంభం అయ్యేటప్పటికి చిన్నపిల్లగావుండే కుముదం కథ చివరి కొచ్చేసరికి నలుగురు పిల్లలతల్లి అవుతుంది. అయితే—ఈమార్పు శారీరకమైంది మాత్రమే! మనసులోని భావనలో మాత్రం మార్పులేదు.

కథకుణ్ణి కుముదం "నన్ను గురించిన కథరాయవూ" అని అడగడానికి కారణం ఒక మామూలు కథకు కథానాయిక అవుదామన్న కోరికకాదు. కుముదానికి చిననాటినుండీ కథకుడంటే విపరీతమైన అభిమానం. ఆ అభిమానాన్ని శారీరక అనుభవంగా మార్చగల తెగువ అతనికీలేదు—ఆమెకీలేదు. అందుచేత, తనకున్న మానసికబంధం మరింత పటిష్టం కావడానికి ఆమె అతగాడి కథకు కథానాయిక కాదలచింది. ఒక కథలో తాను యిమిడిపోయి శాశ్వతంగా అతడి దగ్గర ఉండిపోదలచింది. కాని, యిది జరగాలంటే ఆమెలో ఏదో 'అసాధారణత' వుండాలంటాడు కథకుడు. తనలోలేని 'అసాధారణత' ఏమిటో కుముదానికి తెలుసు. అందుచేతనే—తనలో అట్టి అసాధారణతను కలిగించేందుకు ప్రోదిని కల్పించే స్వేచ్ఛపై ఆమె నానాటికీ మమకారాన్ని పెంచుకోసాగింది. ఉద్యోగం దొరకలేదని బాధపడే కథకుడిలో కుముదం ఉద్యోగం చెయ్యడం బానిసత్వమని చెప్పడం, దాస్యాన్ని తాను సహించలేననడం, వ్యవస్థ గీసిన గిరిపట్లు నానాటికీ ఆమెలో పెరిగిపోతున్న రోతకు పరోక్ష వ్యక్తీకరణగా చెప్పుకోవచ్చు. అయితే, ఆమె తన మనసులోని మాటను ప్రత్యక్షంగా వ్యక్తీకరించగల తెగువను పెంపొందించుకొనేటప్పటికి జీవితపు తుది ఘడియలు సమీపించాయి. చావు బ్రతుకుల మధ్యవున్న కుముదాన్ని చూడ్డానికి కథకుడు ఆస్పత్రికి వస్తే—"నువ్వెందుకు పెళ్లిచేసుకోలేదో నాకు తెలుసు...నాకోసం..." అని అనడంతో ఆమె స్వేచ్ఛకోసం పడిన తపన పరాకాష్ఠకు చేరుకొంది. ఈ ఒక్కమాటతో కుముదం కథకుడి కథకు నాయికకాగల అర్హతను సంపాదించుకొంటుంది.

ఈ కథను బుచ్చిబాబు నడిపినతీరు ప్రశంసనీయంగానేవున్నా—కథచివర్లో మానవుడి బుర్రలోవుండే అధోలోకం గురించిన ఫ్రాయిడియన్ సైకాలజీని—(కథకుడి ఆలోచనల రూపంలోనే అనుకోండి). వివరించబోవడం కథాశిల్పాన్ని పాడుచేసినట్లుగా అనిపిస్తుంది. కథ మధ్యలో శాస్త్రీయమైన విషయాలను వివరించడం, వ్యాఖ్యానించడం, దోషాలని తెలిసినా బుచ్చిబాబు కొన్ని సందర్భాలలో నిగ్రహించుకోలేక పోయాడనుకుంటాను. "అనురాగ ప్రస్తారం" అనే కథలో బుచ్చిబాబు "నేను" అనే పాత్రతో కూడా సంబంధం లేకుండా కూడా కథకు అడ్డంవచ్చి మాట్లాడ్డం ప్రారంభిస్తాడు. కథగాని, నవలగాని, ఏ సాహిత్య ప్రక్రియ విషయం తీసుకున్నా యిది మంచి సంప్రదాయం కాదనుకుంటాను. రచయితగా ఫ్లాబర్ట్ గొప్పదనాన్నిగురించి చెబుతూ గై డీమొపాసా అంటాడు[16] "పుస్తకం మధ్యలో మాట్లాడే అలవాటుగానీ, చివరన సెలవు తీసుకోవడంగానీ, యిట్లాంటి అలవాట్లు ఫ్లాబర్ట్‌కి లేవు. మనుష్యరూపాలలోవున్న తోలుబొమ్మలను ఆడించే ఆటగాడతడు. వాళ్ల ఆలోచనలు ఆలోచించే హక్కు అతను వదులుకున్నప్పటికీ,—అతని నోటిద్వారా మాత్రమే అవి పలకవలసి వుంది. దారాలు పసిగట్టేందుకుగానీ,—గొంతు గుర్తుపట్టేందుకుగానీ, అవకాశంలేదు " అని! కాల్పనిక సాహిత్య స్రష్టలందరూ గుర్తుంచుకోదగ్గ సత్యమిది.

బుచ్చిబాబు కథల్లో కనబడే మరోవిషయం — సుదీర్ఘమైన వర్ణనలు. కథ చదువుతున్న పాఠకుడి కళ్లకు పాత్రలు కనబడాలి నిజమే?—దానికోసం పాత్రస్వరూపాన్ని సుదీర్ఘంగా వర్ణించి పారెయ్యడం (కవితాత్మకంగానే అనుకోండి) కొన్ని సందర్భాలలో కథాగమనానికి ఆటంకంగా కూడా వుండవచ్చు. కుముదం సాధారణంగా వుందని చెప్పడానికి బుచ్చిబాబు అసాధారణమైన ఉపమానాలు

శ్రీ కోడూరి శ్రీరామమూర్తి

కథకుడుగా బుచ్చిబాబు

తెలుగు సాహిత్యంలో కథకుల సంఖ్యకు కొదవలేదుగానీ, మంచి కథకుల గురించి చెప్పాలంటే, యిప్పటికీ వేళ్ళమీద లెక్కపెట్ట వలసిన పరిస్థితే కనబడుతోంది. ఆ కొద్దిమంది కథకుల్లో ఎన్నదగిన వాడు బుచ్చిబాబు. జీవితాన్నీ, జీవితంలో తనకెదురయిన వ్యక్తులనీ, ఆ వ్యక్తుల జ్ఞాపకాలు అందిచ్చే అనుభూతుల్నీ, నిశితంగా పరిశీలించి గుండెల్లో పదిలపరుచుకొని, ఒక్కొక్క పాత్రగా తీర్చిదిద్దాడు బుచ్చిబాబు. అయితే, ఆ పాత్రలను సృష్టించిన కథకుడు అటు విశ్వసాహిత్యంలోని ఆధునిక పోకడలను, యిటు మనస్తత్త్వ శాస్త్ర, తత్త్వ శాస్త్ర, సిద్ధాంతాల సారాంశాన్నీ ఆకళింపు చేసుకున్న మేధావి కావడంతో-అతని కథలు కాలక్షేపపు కథల పరిధిని దాటి చాలా దూరం ముందుకు వెళ్ళగలిగాయి.

''మనమందరమూ గోగోల్ 'ఓవర్‌కోట్' లోంచి పుట్టుకొచ్చిన వాళ్ళమే !'' అంటాడు గోర్కీ.[1] ఆధునిక కథానికకు ఒకప్పటి గోగోల్, ఆ తర్వాతి మొపాసా, చెహోవ్, అటు తర్వాతి కాలపు సోమర్సెట్‌మామ్, ఓ.హెన్రీ, యిత్యాదులందరూ సరికొత్త సోయగాలు సమకూర్చినవాళ్ళే! బుచ్చిబాబు వీళ్ళందరి సాహితీ పరిచయాన్నీ కావలసిన మేరకు సముపార్జించుకొన్నాడు. కథా శిల్పానికి సంబంధించి సోమర్‌సెట్‌మామ్‌కు ఏకలవ్య శిష్యుడయ్యాడు. ''ఊహాబలం, కవితాశక్తి, జీవితం పట్ల వుండాల్సిన గౌరవభావం, మామ్ కథలలో లోపించినందువల్లనే అవి అంత సంతృప్తికరంగా వుండవు...''[2] అని అన్నప్పటికీ ''రచనా విధానంలో గొప్ప శిల్పం వుంద''ని అంగీకరిస్తూ, కథను నడపడంలో గల మెళకువలను మామ్ దగ్గిర నుండే గ్రహించానని ఒప్పుకున్నాడు బుచ్చిబాబు.

సోమర్‌సెట్‌మామ్ ప్రత్యేకతలలో ఒకటి—''నేను'' అంటూ ప్రథమ పురుషలో కథ చెప్పడం. యిలా కథ చెప్పడంలో కొన్ని ప్రయోజనాలున్నాయంటాడు మామ్.[3] కథ చెప్పే వ్యక్తి ఒకే విషయంపై దృష్టి కేంద్రీకరించి — తను కన్నవీ, విన్నవీ, చేసినవీ, చెప్పవచ్చు. ఇలా చెప్పడం వల్ల పాఠకులకు అతనిపై ఒకవిధమైన సాన్నిహిత్యం ఏర్పడుతుంది. అతను చెప్పేదాన్నీ, చేసేదాన్నీ, అంగీకరించినా, అంగీకరించకపోయినా, అతనిపై సానుభూతి చూపే స్థితికి పాఠకులు వచ్చేస్తారంటాడు మామ్. యిది గాక, మరొక ప్రయోజనం కూడా వుంది. ఈ తరహా కథనంలో రచయిత సర్వజ్ఞుడిలాగా అన్నీ చెప్పనక్కరలేదు. కొన్ని విషయాలు చెప్పి, మిగతావి నాకు తెలియదని తప్పుకోవచ్చు. దీనివల్ల కథలో అవాంఛనీయమైన రీతిలో సమగ్రత ఏర్పడకుండా—పాఠకుడు పాత్రల గురించి కొంత ఆలోచించేందుకు వీలుపడుతుంది. తమకు తోచిన రీతిలో సమాధానపడడానికి అవకాశం వుంటుంది. కథకుడుగా బుచ్చిబాబు ఆశించిన ఫలితాలలో యిది కూడా ఒకటి. పాత్ర చిత్రణలో కొంత 'మిస్టరీ', అర్థంకాని, బహిర్గతం గాని 'గొడవ' వుండాలని బుచ్చిబాబు కోరుకోవడంలో వున్న ఉద్దేశం యిదే![4]

కథా శిల్పం విషయంలో మాత్రమే గాక, కథా రచనకీ, సామాజిక ప్రయోజనానికీ మధ్యగల సన్నిహిత సంబంధాన్ని గూర్చి అధికంగా ఆలోచించకపోవడంలో కూడా బుచ్చిబాబు మామ్‌కి సన్నిహితంగా కనబడతాడు. ఆర్థిక, సామాజిక, శక్తుల ప్రేరణతో వ్యక్తి లోనయ్యే సంఘర్షణల గురించి గాక, తనలోని విరుద్ధ ప్రవృత్తుల ఫలితంగా వ్యక్తిలో చెలరేగే సంఘర్షణలపట్ల రచయితగా బుచ్చిబాబు ఆసక్తిని చూపించాడు. ఈ సంఘర్షణలకు ప్రేరణ రచయితలోంచే పుట్టుకొస్తుందంటాడతను. ''నిత్య జీవితంలో రచయిత సంఘర్షణకు గురి అవుతాడు. తాను కోరుకున్న ఉద్యోగం దొరకదు. ప్రేయసి దొరకదు. స్నేహితులుండరు ... ఒక సంఘర్షణ ప్రబలి ద్వంద్వ వ్యక్తిత్వం ఏర్పడి ఈ బాధను యితరులతో చెప్పుకుని విముక్తుడవుతాడు''[5] అంటాడు, బుచ్చిబాబు కథల వెనుక కథ గురించి చెబుతూ. ఈ సంఘర్షణ స్వరూపాన్నే మరికాస్త పొడిగిస్తే, వ్యక్తికీ, వ్యవస్థకూ, జరిగే పోరాటంలో ఆర్థిక, సామాజిక శక్తులకు గల స్థానం అవగితం అవుతుంది. అయితే, అది బుచ్చిబాబు పని కాదు. ''ఋష్యసత్యం'', ''వాడిన చక్రం—వాడిన పువ్వులు'' వంటి కథల్లో అట్టడుగు సమాజానికి చెందిన ముష్టివాడు, రిక్షావాడు, పాత్రలయినప్పటికీ, తను గీసుకున్న గిరిదాటకుండా, ఆర్థికపరమైన శక్తులను గురించి గాక, హృదయానికి సంబంధించిన ఆర్ద్రతల గురించే ఆలోచించాడు బుచ్చిబాబు.

అయితే, యిది ప్రయత్న పూర్వకంగా ఏదో కావాలని చేసిన విషయం కాదు. స్వతహాగా బుచ్చిబాబు హృదయవాది. ప్రకృతి పలకరింపుతో పులకరించిపోయే కవితాత్మక హృదయం అతనిది. కథకుల్లో భావకవి అతను. ఆకుల మధ్య ప్రసరించే కిరణాలు వనదేవత కుట్టు పనిలో ముందుకీ వెనక్కీ కదలడాలు,[6] చాంచల్యంగా కదిలే బలహీనమైన కనురెప్పల క్రింద మంచులో కదిలిపోయిన కుందేలులా మెరిసిపోయే నేత్రాల అందాలు,[7] వెన్నెల పిలుపుకి పొంగిపొయ్యే సముద్ర కెరటంపై నురుగులో వెలుగుల సొగసులు,[8] యివన్నీ బుచ్చిబాబు కథల్లో పుష్కలంగా దొరుకుతూ, అతని వ్యక్తిత్వంలోని 'రొమాంటిసిజమ్'ను వ్యక్తీకరిస్తాయి. ఈ విషయాన్ని గురించి చెబుతూ ''నాగరికతలో నుండి ప్రకృతిలోకి పారిపోయే వ్యక్తులన్నా, అట్టివారిని గురించిన కథలన్నా, నాకెంతో యిష్టం...సోమర్‌సెట్‌మామ్ రచనలంటే నాకిష్టం ఏర్పడ్డానికి ఆయన యిట్లాంటి వ్యక్తుల గురించి ఎక్కువగా రాయడమే కారణం అనుకుంటాను'' అంటాడు తన 'స్వీయ చరిత్ర'లో.[9]

ఏ ఒక పత్రమైనా
వాడినా విచ్చుకున్నా
గాలికి రెపరెపలాడినా
వానకి వెలవెల పోయినా
కంపించిపోతుంది శతపత్రమంతా.

ఏ పత్రం కొసనైనా
మలిన బుద్ధితో ముష్కర భావంతో
దుష్టకీటకం తిష్ఠ వెయ్యాలనుకుంటే
శతపత్రం కనిపిస్తుందప్పుడు
అతి భీకర లోహ విహంగంగా.

భిన్న రాగాలు ఆలకిస్తుంది
భిన్న సంస్కృతులు ఆదరిస్తుంది
అన్నిటా సమభావం వహిస్తుంది
అన్నీ తానే అని చెబుతుంది.
తానే అన్నీ అని భావిస్తుంది.

ఆ సుందర శతపత్రం
యుగ యుగాలుగా వర్ధిల్లిన
భారత మహనీయ శతపత్రం!

అర్ధరాత్రి

నిఖిలేశ్వర్

అర్ధరాత్రి అకస్మాత్తుగా తెరచుకునే కళ్లు
అర్థాంతరంగా అన్నీ అయోమయాలను దాటి
అలజడిలేని అలసటలేని మౌనాన్ని
ఆత్మపరిశీలనా గీతాన్ని
వినపడని సంగీతాన్ని
తనలోంచి వింటున్నది బయటి ప్రపంచాన్ని
రోజూ లోపలికి పయనించే వెలుపలి దృశ్యాల్ని!

నడిరోడ్డుపై బోర్లాపడుకున్నమనిషి ఒక బిచ్చగాడు
మహానగరాల పేవ్‌మెంట్లపై
శవాలై పోతున్న నాగరికులు.
వేసుకున్న గుడిసె
ఎవరు గుడ్లు ఉరిమితే కూలుతుందో తెలియదు
జేబులోని రూపాయి బజారుపాలై
ఏనాడో నవ్వులపాలై పోయింది!
తిండీ బట్టా ఇల్లూకే పరిమితం మధ్యతరగతి మనుగడ
ఎంత ఎక్కువ సంపాదించగలిగితే
అదే అంత పెద్ద చదువు!!
ఈ పరుగువేటలో వెనకబడినవాడు
వెటకారంగా వికలమై పోతున్న జీవి!

ఎదురుగా వెక్కిరిస్తూ టి. వి. అంటెనా
ప్రవహించే విద్యుత్తు ఒకవంతైతే ఆ అంతానికి
అది టక్కున తెగుతుంది —
అప్పుడప్పుడు శూన్యంలోకి విసిరేస్తూ
జ్ఞానాన్ని అనుభవాన్ని సవాలుచేస్తూ!
నిరంతరం మేల్కొనలేని చైతన్యాన్ని నిద్రపుచ్చుతున్నా
ఈ అర్ధరాత్రి
రానున్న రేపటి ఉదయానికి ఆలంబనం.

V

ఇతిహాసం మానవ జీవితంలోని అనంత విషయాలను విభిన్న ముఖాలుగా వివరిస్తూ రావడంచేత, విభిన్న కథల సమాహారభూతమై ఉంటుంది. వీటినే ఆఖ్యానోపాఖ్యానాలన్నారు. ఈ కథలు ప్రధాన కథతో ప్రత్యక్షా ప్రత్యక్షంగా సంబంధాన్ని కలిగిఉంటాయి.కొన్నిచోట్ల కొన్నికథలు ప్రధానకథతో ఏమాత్రం సంబంధం కలిగిఉండవు. కాని అవి మానవజీవితంలోని ఒక మహాసత్యాన్ని వ్యాఖ్యానిస్తూ ఉంటాయి. మాలపల్లిలో ప్రధాన కథయైన సంగవిజయంతోపాటు, జ్యోతి అప్పాదాసుల కథ, కమలా మోహన్‌ల కథ, ఖైదీల కథలు, వెంకటదాసు కథలు చోటుచేసుకున్నాయి. నవలలో చాలా విషయాలు ప్రధానకథ నుండి తొలగి కేవలం విషయ వివరణకొరకే రచింపబడినట్లున్నాయి. కమలామోహన్‌ల కథకు, ప్రధానకథకు ప్రత్యక్ష సంబంధమేమీలేదు. కాని అనంతకాలములమీద బ్రతుకుతున్న మానవుడు అల్పవిషయ ప్రలోభుడై విశ్వనియామక సూత్రమైన ధర్మమును కాలరాచితే, ప్రకృతి ఎలా ప్రకోపించి వాణ్ణి సర్వనాశనం చేస్తుందో, ఆ కథద్వారా రచయిత స్పష్టంచేశారు. లోకంలోని స్త్రీ పురుషుల సంబంధంలోని అధర్మప్రవృత్తిని వ్యాఖ్యానించి దానికి ఫలితాన్ని ఆ విధంగా చూపెట్టడం జరిగింది. వేయిపడగలలో ధర్మానికి అవమానం జరిగితే గుండేరుపొంగి, అగ్ని ప్రజ్వరిల్లి ఊరినంతా నాశనంచేస్తాయి. ఇది సృష్టిలో ఒకమహాఅనివార్యమైన సత్యంగా రచయితలు వ్యాఖ్యానించుకుంటూ వచ్చారు. చెలియలికట్టలో రత్నావళి, వేయిపడగలలో మంగమ్మ, మైదానంలో రాజేశ్వరి–వీళ్ళంతా కమలలాగే విచిత్రపుచావు చచ్చినవాళ్ళు.

జ్యోతి అప్పాదాసుల కథకు ప్రధానకథకు కొంతవరకు సంబంధంఉన్నా, కొంతదూరం నడిచాక అది ప్రధానకథతో లంకె త్రెంచుకుంది. ఆనాడు భావకవితోద్యమ ప్రభావంచేత వ్యాప్తికొచ్చిన 'అమలిన శృంగారా'న్ని వారిద్దరిద్వారా వ్యక్తపరచి, అదికూడ సంఘానికి పనికిరాని కారణంచేత, మధ్యలోనే పరిహరింపబడింది.జ్యోతి అప్పాదాసుల ప్రణయం భూమి నంటిపెట్టుకున్నది కాదు. గాలిలో కట్టిన మేడ. రామదాసు లక్ష్మిల దాంపత్యం భూమ్యాకాశములకు వేసినలంకె. అనాది దాంపత్యం. ఈ విషయాన్నే శ్రీ సంపత్కుమార గారు మరింత వివరంగా చెపుతూ "కమలా ప్రణయప్రవృత్తి, జ్యోతి ప్రణయప్రవృత్తియొక్క రెండవ పార్శ్వం. ప్రణయ విషయకంగా శారీరక సంబంధాన్ని జ్యోతి-అప్పాదాసులు నిరాకరిస్తే ఆ శారీరక సంబంధమే పరమార్థంగా భావించింది కమలామోహన్‌ల జంట. ఉభయత్రాఉన్న ఈ 'అతి' సమాజానికి ఉపయోగపడని లక్షణాన్ని ఒక వైపూ, సమాజ సుస్థితికి భంగం కలిగించే లక్షణం మరోవేపూ ప్రదర్శించి, ఆ ఉభయరీతుల నిరర్థకత మాలపల్లి సువ్యక్తం చేసింది. ఉపయోగపడకపోవటంకన్న సుస్థితికి భంగం కలిగించే ప్రవృత్తి తీవ్ర శిక్షకు అర్హమయింది. కమల తనకుతానే శిక్ష విధించుకోవడం అందుకే. అపరాధానికి శిక్ష బయటనుంచి కాదు లోపలనుంచే రావడం గమనించదగిన అంశం. ఈ ఉభయ ప్రవృత్తులకు సమాంతరంగా రామదాసు దంపతులలోని సామరస్యానికి మరో పార్శ్వంగా చౌదరి దంపతులలోని అసామరస్యం ప్రస్తుతీకరించబడింది.[32]

ఇతిహాసం కర్మ ప్రాధాన్యాన్ని కలిగి ఉంటుందని అభినవ గుప్త పాదులు. మాలపల్లిలో చౌదరయ్య రామదాసు కుటుంబానికి చేసిన అన్యాయానికి ఫలితంగా కోడలు లేచిపోవడం, సాహు మరణించడంగా కర్మఫలాన్ని వ్యాఖ్యానించడం జరిగింది. కమలా మోహన్‌లు చేసిన పాపానికి ఫలితాన్ని తీవ్రంగా అనుభవించారు.కాని కడకు పశ్చాత్తాపంతో కుమిలి కుమిలి రామశాస్త్రిలో భగవంతుణ్ణి, సాహులో శ్రీకృష్ణుని దర్శించి, మోహన్‌కు నిష్కామ కర్మయోగాన్ని మార్గంగాచూపి వెళ్ళిపోయింది కమల. మోహన్ జీవితంలో కష్టాలననుభవించి కడకు తన సర్వస్వాన్ని దేశానికి అంకితం చేస్తాడు. నవలలో కర్మఫలాన్ని గూర్చిన చర్చ చాలాచోట్ల జరుగుతుంది. రామదాసు జీవితంలో విధియొక్క ప్రాధాన్యాన్ని గుర్తించినవాడు. నవలలో పురుష ప్రయత్నానికన్న అపౌరుషేయానికి అధిక ప్రాధాన్యం కనబడుతుంది."సంగదాసు హత్య, కమలయొక్క చిత్రచర్య, సాహు చౌదరయ్యల మరణం, జగ్గడి బందిపోట్లు, వెంకటయ్య ఉద్యమంలో చేరడం, రామదాసు వగైరాల కారాగార ప్రవేశం, జ్యోతీ అప్పాదాసుల విచిత్ర ప్రయాణం. శ్రీకృష్ణ జన్మస్థానానికి తన యాత్ర–మొదలైనవన్నీ; యేదో సర్వజ్ఞత్వంకల వ్యక్తి మహోద్దేశంతో నడుపుతున్నట్లు కనబడ్డది. ధర్మాధర్మాలు ఒకదానినొకటి జయించడానికి చేస్తున్న మహారణరంగంలో యివన్నీ అంతర్భాగాలైన స్వల్పకథలుగా తోచినవి. లోకచరిత్ర పారజూస్తే, సత్పథం పొడుగునా సత్పురుషుల రక్తసిక్తమయ్యే కనబడ్డది. ఇది మహాయాగం. యజ్ఞపురుషుడు ఈ మహాయాగంలో తన్నొక యింధనంగా స్వీకరించినందుకు ఆనందపడ్డాడు"[33] అంటూ మహోద్యమాన్ని, నవలానిర్మాణాన్ని మహాయజ్ఞంగా పవిత్రభావంతో పరమేశ్వరునకు కర్తృత్వాన్ని ఆపాదించడంలో మానవ జీవితంలోని విధియొక్క ప్రాధాన్యాన్ని స్పష్టంగా చిత్రించారు ఉన్నవ.

VI

వేయిపడగలలో గణాచారి, పసిరికవంటి పాత్రలు అతి మానుష సృష్టి. మాలపల్లిలో బుచ్చయ్య, రామశాస్త్రి, రామానాయుణ్ణి అమ్మవారు ఆవేశించడం మొదలైనవన్నీ అతిమానుష సృష్టి. ఇవి ఒకవిధంగా మానవ జీవితంలోని అద్భుత భావవ్యంజకాలు. వేయిపడగలలో మంత్రతంత్రాది అనంతవిషయాలు చోటు చేసుకున్నాయి. కాని మాలపల్లిలో ఆ విషయాలు లేవు. రామదాసు అచలయోగి. అచలతత్త్వాన్ని, భక్తితత్త్వాన్ని, కర్మయోగాన్ని వివరించుకుంటు రావడం జరిగింది. వేయిపడగలు, మాలపల్లి రెంటిని పరిశీలిస్తే వేయిపడగలలోని శిల్పదృష్టి గాని, సుశ్లిష్ట నిర్మాణ బంధంగాని, మహాసౌందర్య దృష్టిగాని మాలపల్లిలో కనబడదు. మాలపల్లి రచనకు వెనుక ప్రధానంగా ఆనంద మఠం, భవానీ మందిర్, మాతృమందిరం మొదలగు రచనలు బలంగా పనిచేశాయి. ఒక విధంగా చూస్తే మాలపల్లి మాతృ మందిరానికి విస్తృత రూపము. ఈ విషయంగా విమర్శకు లొకరు "వెంకట పార్వతీశ్వర కవులు మాతృ మందిరం అనే సృజనాత్మక నవలలో యిదే మౌలికాశయానికి కేంద్రీకరణ జరిగింది.కనుక అస్పృశ్యతా నివారణ అనేది మాలపల్లి నవలకు గౌణమే కాని ప్రధానం కాదు" [34] అని అన్నారే కాని మాతృ మందిరంలోని అహింసా సిద్ధాంతాన్ని గూర్చి పట్టించుకోలే దెందుకో ?

మాలపల్లిలో అస్పృశ్యత ఒక్కటే గౌణం కాదు, అహింసా సిద్ధాంతం కూడ గౌణమే. మాతృ మందిరంలోని రంగదాసు, కల్యాణానందస్వాము (కొంతవరకు)ల సమష్టి విస్తృత రూపమే మాలపల్లిలో వెంకటదాసు. మాతృమందిరంలో రంగదాసు తన మార్గాన్ని వెంకట దాసు లాగె ధర్మమార్గమంటే దానికి అనసూయ "మమ్మె బ్రతికించు పుణ్యమునకై నీవు మరియొకని హృదయమును నొప్పించు పాపమును చేసితివి. నాయనా అమృతమును విషకుంభముతో నెత్తుకొన్నందు వలన లాభమేమున్నది" [35] అని అంటుంది. కల్యాణానందస్వామి కలియుగంలో కృతయుగ ధర్మములు నెలకొల్పిన వాడుగా పేర్కొన్నారు. ఈ విధంగా పరిశీలిస్తు వెళితే మాతృమందిరంలోని వెంకటేశ్వరుడు అనసూయ కథను తిరగవేస్తే (ధర్మా ధర్మముల దృష్టితో)కమలా మోహన్‌ల కథవుతుంది. వెంకటేశ్వరుడు పతివ్రత యైన భార్యను త్యజించి, వేశ్య చెంతచేరి, కడకు ఆ పాపఫలాన్నను భవించి, కల్యాణానంద స్వామి ప్రభావం చేత దేశసేవకు అంకితమవు తాడు. మాతృ మందిరంలో లాగనే మాలపల్లిలో కూడా ముఖ్యమైన పాత్రలన్నీ పశ్చాత్తాపంతో పరివర్తన చెంది, అటు కొందరు దేవసేవ కంకితమైతే, మరి కొందరు భగవానునిలో ఐక్యం చెందారు. మాతృ మందిరానికి విస్తృతరూపమే మాలపల్లి. మాతృమందిరానికి స్ఫూర్తి శ్రీ అరవిందుల "భవానీ మందిర్" బంకింబాబు "ఆనంద మఠం" నవలలు. వీటన్నిటి కాంతి పుంజాలను తనలో యిముడ్చుకున్న నవల మాలపల్లి.

అధస్సూచికలు

1 మాలపల్లి నవలపై ప్రభుత్వ నిషేధాలు – ఒక అద్భుత పరిశోధనా వృత్తం, సోమసుందర్, స్రవంతి–సెప్టెంబరు, 80, పుట–13.

2 తెలుగులో ఇటీవలి కాలంలో మాలపల్లి వేయిపడగలు రెండూ ఇతిహాసాలే. ఒక విధంగా రెంటి నిర్మాణమూ అన్యోన్య విలక్షణమైంది. మాలపల్లి ఒక మహాభారతం లాంటి రచన ....జాతీయోద్యమ వేళలో భారత జాతిలోని మానసిక ఆధ్యాత్మిక భూమికలలోని అఘాత ప్రతిఘాతాలను అతి శక్తిమంతంగా చిత్రించిన మహాగ్రంథమిది. అందుచేతనే ఈ గ్రంథంలో సామ్యవాదం నుంచి శరణాగతి పారమ్యమై శ్రీవష్య భూషణం దాకా వివేచనాంశం అయింది. ... ... మహాగ్రంథాలు–సహృదయ చక్రం, డా. కోవెల సుప్రసన్నాచార్యులు, జాగృతి, కాళయుక్తి దీపావళి ప్రత్యేక సంచిక, పుట–83.

3 ఉన్నవ రచనలు కొన్ని–కె.వి.రమణారెడ్డి, పుట XXVI

4 మాలపల్లి–చతుర్థ ప్రచురణ. తొలి పలుకులు – శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు, పుట VIII

5 ఆంధ్ర మహాభారతము–సంశోధిత ముద్రణము, ఉస్మానియా ప్రచురణ 1970, పుట–32 & 33.

6 మాలపల్లి పుట 26 & 27.

7 మా. ప. పుట–568.

8 మా. ప. పుట- 666.

9 భవానీమందిర్.

10 శ్రీ అరవింద బర్త్ సెంటినరీ లైబ్రరీ, వాల్యూమ్ I, పే. 67, 68.

11 మా. ప. పుట–47.

12 మా. ప. పుట–47.

13 మా. ప. పుట–47.

14 మా. ప. పుట–48.

15 మా. ప. పుట-505.

16 మా. ప. పుట-506.

17 స్రవంతి–సెప్టెంబరు 80, పుట–9.

18 మాలపల్లి నవలపై ప్రభుత్వనిషేధాలు,బంగోరె, పుట–75.

19 ఉన్నవ రచనలు కొన్ని–పుట–82.

20 అదే పుట–89.

21 అదే పుట–185.

22 మా. ప. పుట–612.

23 మా. ప. పుట–156.

24 మా. ప. పుట–534.

25 మా. ప. పుట–535.

26 మా. ప. పుట–311.

27 మా. ప. పుట–353.

28 మా. ప. పుట–587.

29 మా. ప. పుట–598.

30 మా. ప. పుట–525.


31 మా. ప. పుట–601.

32 మన నవల పరిశీలన–స్వరూపం – పరిణామము, డా॥ సంపత్కుమార, పుట–24.

33 మా. ప. పుట–502.

34 స్రవంతి, సెప్టెంబరు–80, పుట–9.

35 మాతృ మందిరం, వెంకట పార్వతీశ్వర కవులు, ఎమెస్కో ప్రచురణ, పుట-192.


కొత్త రుచులు
చేనేత వస్త్రాలకు
పెట్టిందిపేరు
'ఆప్కో'
ఆప్కో
చేనేతలు
విచిత్రమైన రూపకల్పనల్లో వాణ్య
మైన చేతి అద్దకపు అద్భుతాలు;
ఈ ఉగాదికి మీ అభిరుచులకి అను
గుణంగా–ఎన్నెన్నో రకాలు అధునా
తనమైన నేతల్లో, సాంప్రదాయపు
రాంపుల్లో కళ్లు జిగేలుమనిపిస్తాయి.
అన్ని సందర్భాలకి సరిగ్గా సరిపోయే
సరికొత్త రకాల్లో–
ఆప్కో చేనేతలు
APSHWCSL
ఆంధ్రప్రదేశ్
స్టేట్ హేండ్లూం వీవర్సు
కోపరేటివ్ సొసైటి
లిమిటెడ్
హైదరాబాద్-500 029.
KIRON/APCO/816

శ్రీ టి. ఎల్. కాంతారావు

కవిత్వం - సిద్ధాంత దృక్పథం

ప్రాచీన అలంకారికుల మతం ప్రకారం కవిత్వానికి రెండు ప్రయోజనాలున్నాయి. ఒకటి ఆనందం, రెండు ఉపదేశం. కావ్యప్రయోజన విషయంలో ఉపదేశం ప్రథమస్థానమాక్రమిస్తున్నది. కనుకనే 'విశ్వశ్రేయః కావ్యం' అన్నారు. విశ్వశ్రేయస్సును కవి కాంక్షించడంలో కవికి ఒక స్పష్టమైన దృక్పథం ఉంటుంది. ఆ దృక్పథం ఒక సిద్ధాంతం భూమికగా అతని కావ్యంలో విస్తరిస్తుంది. అంచేత కవిత్వానికి సిద్ధాంతం వెన్నెముకలాంటిది. శిల్పానికి సంబంధించిన విశేషాలన్నీ అంగనిర్మాణం వంటివి. కావ్యానికి అంగి సిద్ధాంత దృక్పథంకాగా అంగం శిల్పం అవుతున్నది. సిద్ధాంతానికి, శిల్పానికి అంగాంగ సంబంధం ఇట్లా ఉంటుంది.

సమాజం అనేక వర్ణాలుగా, అనేక వర్గాలుగా ఏర్పడినపుడు ఆ సమాజంలోని ప్రతి కవికీ ఒకే సిద్ధాంత దృక్పథం ఉండదు. మార్క్సియన్ పరిభాషలో అయితే వర్గాలు రెండే రెండు. శ్రామిక వర్గం ఒకటి, దాన్ని దోపిడీచేసే వర్గం మరొకటి. శ్రామికవర్గ కవిత్వంలోకూడా సిద్ధాంతదృక్పథ భేదం ఉంటుంది. ఈభేదం ఆయా కవులకుగల రాజకీయ అవగాహనమీద ఆధారపడి ఉంటుంది. కొంతమంది కవులు సమాజంలో పరివ్యాప్తమై ఉన్న దోపిడీ విధానాన్ని తమ కవిత్వంలో ప్రతిబింబిస్తూ తద్వారా పీడితులను సమాజంపై తిరుగుబాటు చేయడానికి సమాయత్తం చెయ్యవచ్చు. మరికొంతమందికవులు సాయుధపోరాట మొక్కటే పీడితజనులకు విముక్తిమార్గమనివిశ్వసించి పీడిత జనానీకాన్ని సాయుధ పోరాటంవైపు ఆయత్తం చెయ్యవచ్చు. ఇంకొంతమంది కవులు సాయుధ పోరాటాన్ని దోపిడీ సమాజానికి పరిష్కారంగా అంగీకరిస్తూనే సమాజంలో ఇంకా దానికి అనుకూలమైన పరిస్థితులు నెలకొనలేదుగనుక అంతదాకా ప్రజలను ఎడ్యుకేట్ చెయ్యడమే ఈనాటి మార్క్సిస్టు కవితా దృక్పథంగా భావిస్తున్నారు. మార్క్సిస్టేతర కవులలో కూడా ఇట్లాగే భిన్నదృక్పథాలున్నాయి. ఆర్ష దృక్పథాన్ని, వైదికమతాన్ని సమాజ సంక్షోభానికి ప్రత్యామ్నాయ మార్గంగా కొంతమంది కవులు కావ్యాలు రాస్తున్నారు. దానికి వ్యతిరేకంగా వర్ణాధిక్యతను నిరశిస్తూ, ఆర్షధర్మాలను, వైదికమతం యొక్క ఆంతర్యాన్ని ఖండిస్తూ కొంతమంది కవులు కవిత్వాన్ని రాస్తున్నారు. ఇవేవీ పట్టకుండా వ్యక్తివాదం ప్రధానాశయంగా ప్రతీకవాద కవిత్వం, మార్మికవాద కవిత్వం, అధిభౌతిక కవిత్వం ఇట్లా అనేక రకాల కవితాధోరణులు తలెత్తాయి.

ఆంధ్ర కవితారంగంలో వర్తమానకాలం చాలా కల్లోలితమైన కాలం. ఈ కాలంలో పైచెప్పిన భిన్నభావ ధోరణులు కవిత్వంలో తలెత్తటంవలన కవితావిమర్శకూడా కల్లోలమైందనటం ఆశ్చర్యమైన విషయం కానేకాదు. విమర్శకుడు ఈ దృక్పథాలన్నింటికీ అతీతంగా అచ్చమైన, స్వచ్ఛమైన కవితావిమర్శ చెయ్యాలని చాలామంది చెప్పటం పరిపాటి అయింది. అయితే ఈ విధంగా ఆలోచించేవారు ఒక్క విషయాన్ని విస్మరిస్తున్నారు. కవికి వలెనే విమర్శకుడు కూడా సమాజంలో జీవిస్తున్న వ్యక్తి. ఈ సమాజ ప్రభావం కవిమీద ఎట్లా ఉంటుందో విమర్శకుడిమీదకూడా అట్లాగే ఉంటుంది. సమాజంపట్ల కవికి ఎంత బాధ్యతఉందో విమర్శకుడికీ అంతే బాధ్యత ఉంటుంది. అంచేత విమర్శకుడు కవిత్వంలో చెబుతున్న సిద్ధాంత భావనకు అతీతంగా కవిత్వాన్ని అంచనా వెయ్యాలనేవాదం సమర్థనీయమైనదికాదు. ఒక ప్రక్రియ కవిత్వం అవునా?కాదా? అని నిర్ణయించడానికి, అది సమకాలీన సమాజానికి ఉపకరిస్తుందా? లేదా? అని విశ్లేషించడానికి అంతరం చాలాఉంది. ఏది కవిత్వం? ఏది కవిత్వం కాదు? నిర్ణయించడానికి సిద్ధాంత దృక్పథం ముఖ్యసాధనం కాదు. కవిత్వానికి సంబంధించిన శిల్ప రహస్యాలు, వీటికిమించిన పాఠక హృదయం ఏది కవిత్వమో? ఏది కాదో నిర్ణయిస్తాయి. అంతేకాని మనకు నచ్చనిభావాన్ని చెప్పినంతమాత్రంలో అది కవిత్వం కాకుండా పోవలసిన అవసరంలేదు. సాధారణంగా కవులు సమాజాన్ని ముందుకు నడిపించే ఇతివృత్తాన్ని, సిద్ధాంత దృక్పథాన్ని కలిగిఉంటారు. వారు గ్రహించే ఇతివృత్తాన్నిబట్టి, వారి సైద్ధాంతిక దృక్పథాన్నిబట్టి వారు పురోగామికవులో తిరోగామికవులో నిర్ణయింపబడుతుంది. పోగా ఒక్కొక్కకాలంలో ఒక్కొక్క ప్రక్రియ కవితా సంప్రదాయంగా స్థిరపడుతుంది. ఒక్కొక్క భావానికి ఒక్కొక్క ప్రక్రియ పరిపడి ఉంటుంది. ఈ సత్యాన్ని మన విమర్శకులలో కొంతమంది అంగీకరించడంలేదు. ఏ భావాన్ని చెప్పినా అది కవితాత్మకంగా ఉంటేచాలని తృప్తిపడేవారు కొంతమంది. ఆధునిక భావాన్ని కూడా సంప్రదాయక ఛందస్సులలో చెప్పి మెప్పించవచ్చునని వాదించేవారు కొంతమంది. ఈ వాదంలో ఒక లోపంఉంది. సమాజపరంగా వీరు సంస్కరణను మనసా వాంఛిస్తారు. భాషపరంగాను, ప్రక్రియాపరంగాను జరుగుతున్న సంస్కరణను వీరు అంగీకరించరు. "ఇంత సంప్రదాయ విరుద్ధంగా వాదించిన రామలింగారెడ్డిగారు భాషవిషయంలో సంప్రదాయాన్ని వదలకపోవడం ఆశ్చర్యకరమే. అంతటి హేతువాది త్రిపురనేని రామస్వామిచౌదరి కూడా భాష విషయంలో హేతువాది కాలేకపోయారు. తెలుగుదేశపు మేధావుల్లో ఇదొకవిచిత్రమైన వైరుధ్యం"! అంటారు చేకూరి రామారావుగారు. రామలింగారెడ్డిగారు కవితా విమర్శక విధానంలో మూతనపోకడలు ప్రవేశపెట్టినవారు. త్రిపురనేని రామస్వామి చౌదరిగారు పురాణగ్రంథాల్లో ఉన్న అసత్యాలను వెలికి తీసినవారు. మొదటివారికి తెలుగుసాహిత్య విమర్శను సంస్కరించడం ధ్యేయమైతే రెండోవారికి సమాజంలోని మూఢవిశ్వాసాలను రూపుమాపటం ధ్యేయమైంది. భాషపరంగా ఎవరి వ్యక్తిత్వాన్ని వారు

నిలబెట్టుకోవడమే వారి దృక్పథం. కాగా సమాజంలో కనిపించే అనేక అవకతవకలకు ఆర్థికశక్తి మూలమన్నది వీరి దృష్టిపథంలోకి రాకపోవడంకూడా పై వైరుధ్యానికి ఒకకారణం కావచ్చు. శ్రీమతి డా. నాయని కృష్ణకుమారిగారు రామస్వామి చౌదరిగారిని గురించి ఇట్లా రాశారు. 'కులవ్యవస్థను సమూలచ్ఛేదం చెయ్యాలనే విప్లవవాది కాడాయన. బ్రాహ్మణాధిక్యం తగ్గించాలని మాత్రమే కంకణంకట్టి కమ్మకులంలో ఉత్సాహవంతులైన యువకులకు సంస్కృత మంత్రాలకు తెలుగుచేతలు నేర్పి వారిని కమ్మ బ్రాహ్మణులుగా తీర్చిదిద్దారు. తెనాలిలో ఈయన ఇల్లు సూతాశ్రమం. అక్కడనుండే సూతాశ్రమ గీతాలు వెలువడ్డాయి. అంతేకాక, కమ్మకుల చరిత్రను వ్రాయించిన కుప్పస్వామి చౌదరి అనే ధనవంతుడైన దాతమీద కుప్పస్వామిశతకాన్ని రచించి, కమ్మ మహాసభల్ని జరిపించి, అధ్యక్షస్థానాన్నలంకరించి ఉపన్యాసాలిచ్చేవారీయన. ఇవన్నీ సంప్రదాయాన్ని ఆమోదించే చర్యలే. అయినా ఈయనకు ప్రాచీన మతగ్రంథాలలో స్థిరపడిపోయి, రాటుదేలిన విప్రత్వంమీద ద్వేషమేకాని విప్రులమీద కోపంలేదు. ఈయనకెందరో బ్రాహ్మణ స్నేహితులు. వ్యక్తిగతమైన కక్షలకు ఈయన హృదయంలో స్థానంలేదు.' [2] రామస్వామి చౌదరిగారు భాషా సంప్రదాయంమీద తిరుగుబాటు తీసుకురాకపోవడానికి కారణం పై అభిప్రాయం స్పష్టంచేస్తున్నది. ఆర్య, ద్రావిడ సంస్కృతుల వైరుధ్యం ఆయన కవితా దృక్పథమైనది. ఇంతగా ఎందుకు చెప్పవలసివస్తున్నదంటే—ప్రసిద్ధమైన, ప్రఖ్యాతమైన కవిత్వంరాసే ప్రతికవికి ఒక సైద్ధాంతిక దృక్పథం ఉంటుందని చెప్పడానికి మాత్రమే.

ఆదికవుఁదగ్గరనుండి ఆధునిక కవులదాకా పేరెన్నికగన్న గొప్ప కవులంతా ఒకసిద్ధాంత దృక్పథానికి కట్టుబడినవారే. ఆ దృక్పథంవెనుక రాజకీయంఉండవచ్చు;మతంఉండవచ్చు,మరేదైనాఉండవచ్చు. పురాణ, శైవ కవులను మతకవులని, ప్రబంధ, దక్షిణాంధ్ర కవులను శృంగార కవులని భావిస్తున్నట్లే అభ్యుదయ, విప్లవకవులను రాజకీయకవులుగా భావించడం అలవాటయింది. కవుల కావ్యాలలోని ఇతివృత్తం కాలధర్మమని ఆయాకవులను, వారి కావ్యాలను ఆ కాలధర్మంతోనే అంచనావేస్తూ వర్తమానకాలంలో వారి అస్తిత్వపరిధిని నిర్ణయించాలని ఇప్పటికీ ఇంకా చాలామంది గుర్తించకపోవడంవలన తెలుగు కవితా విమర్శ సాగవలసిన మార్గంలో సాగకపోవటానికిగల మూలకారణం.

> "ఇవి యేమస్ సతతంబు నా యెదఁ గరంబిష్టంబులై
> యుండుఁ బా
> యవు భూదేవ కులాభి తర్పణ మహీయః ప్రీతియున్ భారత
> శ్రవణాసక్తియుఁ బార్వతీపతి పదాబ్జ ధ్యాన పూజా మహో
> త్సవమున్ సంతత దానశీలతయు శశ్వత్సాధు సాంగత్యమున్"[3]

ఈ పద్యంలో నన్నయ రాజరాజనరేంద్రుని అభీష్టము లేవో చెప్పడం తత్కాల ధర్మమది. ఈ అభీష్టంలవెనుక నిక్షిప్తంగా దాగి ఉన్న కారణం రాజకీయమే. అక్కడ రాజకీయం ఏమీ లేదని వాదించడం వైదికమతంపట్ల ఉన్న గాఢాభిమానమేగాని అన్యంకాదు.

> "వైదికమార్గ నిష్ఠమగు వర్తనముందగి నిర్వహించుచున్
> భేదములేక భక్తి మతి నిర్మలవృత్తిగఁ జేయుచుండు మ
> త్పాద నిరంతర స్మరణ తత్పరభావము కల్మి నాత్మ స
> మ్మోదముఁ బొందఁ గావ్యరసముం గొనియాడుచు నుండు
> దేవ్వఁడున్"[4]

అని తిక్కనగారు దైవం నోటివెంబడి పలికించడంకూడ తిక్కన జీవించిననాటి కాలధర్మమే. ఆనాటి మతదృక్పథానికి ఆలంబనమైన వ్యవస్థ రాజకీయమని వేరే చెప్పనక్కరలేదు. మతాన్ని అంగీకరిస్తూనే, భక్తిని వారి కవితాదృక్పథంగా ఎంచుకొని తమకాలంనాటి రాజకీయాన్ని ఎదిరించిన పూర్వాంధ్రకవులూ ఉన్నారు.

> "ఇమ్మనుజేశ్వరాధములకిచ్చి పురంబులు వాహనంబులున్
> సొమ్ములుఁగొన్ని పుచ్చికొని సొక్కి శరీరము వాసి కాలుచే
> సమ్మెట వ్రేటులంబడక సమ్మతి శ్రీహరికిచ్చి చెప్పి నీ
> బమ్మెర పోతరాజొకఁడు భాగవతమ్ము జగద్ధితమ్ముగన్"[5]

> "రాజుల్మత్తులు, వారిసేవ నరకప్రాయంబు, వారిచ్చు నం
> భోజాక్షీ చతురంతయాన తురగ భూషాదు లాత్మవ్యథా
> బీజంబున్, తదపేక్షచాలుఁ బరి తృప్తింబొందితిన్ జ్ఞాన ల
> క్ష్మీ జాగ్రత్పరిణామమిమ్ము దయతో శ్రీకాళహస్తీశ్వరా!"[6]

మొదలైన పద్యాలు పై భావనకు ఉపస్కారకములు. ఇట్లా ప్రాచీనాంధ్ర కవులంతా మతం, రాజకీయం, భక్తి మొదలైన సిద్ధాంత దృక్పథాలతో కవిత్వం రాసినవారే. వారి కవిత్వంలో సిద్ధాంత దృక్పథరాహిత్యమే ఉన్నట్లయితే వారుకూడా కవిత్వం, కవిత్వంకోసమే

With Best Compliments :

SRI ANANDA TYPE FOUNDARY

(on Govt. Approved List)

Printers, Providers, Die-Sinkers and Engravers.

ఇంగ్లీషు, హిందీ, తెలుగు, కన్నడం.మరాఠీలలో నాణ్యమైన ప్రింటింగ్ టైపులు, డిస్ప్లే మరియు బుక్ టైప్ తయారుచేసి ఇవ్వగలరు. స్పేసింగ్, ముద్రణ సామగ్రి కూడా రెడీస్టాకులో లభించును.

శ్రీ ఆనంద టైప్ ఫౌండ్రీ

3-5-167, శాంతి టాకీస్ ఎదుట, నారాయణ గూడ,

హైదరాబాద్-500029. ఫోన్ : 52625.

H.O. : హాల్స్-20, బ్రాంచి : 1098, పూనమల్లి, హైరోడ్,

ఫోన్ : 2124. మద్రాసు – 600003.

వని రాసిఉన్నట్లయితే మనం ఈనాడు వారిపేర్లు చెప్పుకొనవలసిన అవసరంకూడా ఉండేదికాదు.

అభ్యుదయ కవిత్వం ఆదిగా ఇప్పటివరకూ వచ్చిన సామాజిక స్పృహ, చైతన్యవాద కవులకు మార్క్సీయ దృక్పథం కవితాసిద్ధాంత దృక్పథమైనది. వేమనచూపిన సంస్కరణవాదం, త్రిపురనేనివారి హేతువాదం, గురజాడ వాస్తవికతావాదం ఈనాటి మార్క్సీయ సిద్ధాంత భావనలో అంతర్భాగాలయ్యాయి.

'కనబడలేదా మరో ప్రపంచపు
అగ్నికిరీటపు ధగధగలు
ఎర్రబావుటా నిగనిగలు
హోమజ్వాలల భుగభుగలు'[7]

అనడంలో తొలిసారిగా మార్క్సీయ సిద్ధాంత దృక్పథం ఆధునిక కవిత్వంలో ధ్వన్యమానమైనది. పై ప్రతీకలన్నీ ఏర్పడబోయే సామ్యవాదవ్యవస్థను సూచిస్తున్నాయి. పాత సంప్రదాయాలస్థానే కొత్త సంప్రదాయాలను నెలకొల్పడం, పాతవ్యవస్థను త్రోసిరాజని కొత్తవ్యవస్థను నిర్మించడం వర్ణ, వర్గాలతో కూడిన పాతప్రపంచాన్ని తొలగించి వర్ణరహిత, వర్గరహిత మరో ప్రపంచాన్ని వ్యవస్థీకృతం చెయ్యడం ఆధునిక కవిత ప్రధాన లక్ష్యం.

'కనకదుర్గా చండసింహం
జూలు దులిపి ఆవులించింది
ఇంద్రదేవుని మదపుటేనుగు
ఘీంకరిస్తూ సవాల్ చేసింది'[8]

అనే పాదాలు సంప్రదాయకంగా సాగుతున్న జీవనవిధానంమీద రాబోతున్న తిరుగుబాటుకి నిదర్శనాలు.

'పుడమితల్లికి
పురుటి నొప్పులు
కొత్తసృష్టిని స్ఫురింపించాయి'[9]

తిరుగుబాటు అనంతరం ఏర్పడే నూతన వ్యవస్థావిర్భావానికి ఈ పాదాలు ప్రతీకలు. కవితా వస్తువులో వచ్చిన మార్పు గమనార్హమైనది. పూర్వ కావ్యేతి వృత్తాలకు, ఆధునిక కావ్యేతి వృత్తానికిగల వ్యత్యాసం పూర్వసామాజిక వ్యవస్థకు, ఆధునిక సామాజిక వ్యవస్థకు గల వ్యత్యాసమే. పూర్వ కవిత్వమంతా కవిత్వంగా కనబడి ఇప్పటి కవిత్వమంతా రాజకీయాలమయంగా కొంతమందికి దృశ్యమాన మవడం ఒక వ్యవస్థపట్లగల అభిమానానికి, మరో వ్యవస్థపట్లగల ద్వేషానికి నిదర్శనమే కాని వాస్తవంమాత్రంకాదు. మార్క్సీయసిద్ధాంత దృక్పథాన్ని కవితా సిద్ధాంత దృక్పథంగా అంగీకరించినప్పుడు కవితా విలువలు మారక తప్పదు. అందుకే కావ్యేతివృత్తం—

''కమ్మరి కొలిమీ, కుమ్మరి చక్రం
జాలరి పగ్గం,
సాలెల మగ్గం,
శరీరకష్టం స్ఫురింపజేసే
గొడ్డలి, రంపం, కొడవలి, నాగలి,
సహస్ర వృత్తుల సమస్త చిహ్నాలు—
నా వినుతించే,
నా విరుతించే,
నా వినిపించే నవీన గీతికి
నా విరచించే నవీన రీతికి
భావం !
భాగ్యం !
ప్రాణం !
ప్రణవం!''[10]

అయింది. ఇతివృత్తం తాత్కాలికమైనా, తత్కాలికమైనా కవిత్వం కవిత్వం కాకుండా పోదుగదా! కావ్యవస్తు నిర్ణయంలో ఆలంకారికులే కవికి స్వేచ్ఛను ప్రసాదించారు.

''రమ్యం జుగుప్సిత ముదార మథాఽపి నీచం
ఉగ్రం ప్రసాది గహనం వికృతంచ వస్తు
యద్వాఽప్యవస్తు కవిభావక భవ్యమానం
తన్నాస్తియన్న రసభావముపై తిలోకే''[11]

పై శ్లోకంలో కావ్యపరంగా వస్తు నిషేధం ఏమీలేదని చెప్పటం ఆలంకారికుని మతం. అయితే నాయకా, నాయికల విభాగం, వస్తువిభాగం ప్రాచీనాలంకారికులు ఎందుకు చేసారు అంటే—ఏ ఆలంకారికుడుగాని తన లక్షణ గ్రంథానికి అంతకుముందున్న కావ్యాలను లక్ష్యంగా తీసుకుంటాడు. భవిష్యత్కవిత్వపరిణామాలను ఆలంకారికుడు ముందే ఊహించలేడు. అందువలననే ఆ నియమం అట్లా సాగింది. ఈనాటి కవిత్వానికి ప్రాచీన ఆలంకారిక శాస్త్రాలు సర్వత్రా ప్రమాణాలు కావన్నది సర్వులూ ఎరిగిన సత్యమే. అయితే ఏ మేరకు పనికివస్తాయి అనే అంశంపై కృషి జరుగవలసి ఉన్నది. కావ్య వస్తుగతమైన విలువ శాశ్వతమా ? తాత్కాలికమా ? అన్నది చర్చ కానే కాదు. వస్తువును కవిత్వంగా రూపొందించడంలో కవి జయంపొందాడా? అపజయంపొందాడా? అన్నదిచర్చ. కవివస్తునిర్వహణతో సఫలీకృతుడైతే అతనేవస్తువును గ్రహించినప్పటికీఅది కవిత్వంగా ఆస్వాదయోగ్యమేకదా! అని ఆలోచించే విధానం ఒకటున్నది. కవిగా గుర్తించడంవరకూ ఎవరికీ భేదాభిప్రాయం ఉండవలసిన అవసరంలేదు. ఆ కవిత్వం సమాజ సంక్షేమానికి ఉపకరిస్తుందా ? లేదా ? అన్న చర్చలోనే కవిస్థానం నిర్ణీతమవుతుంది. పూర్వాలంకారికులు కవిత్వ ప్రయోజనాన్ని పెద్దగా పట్టించుకొన్నవాళ్ళు కారు. అంచేతనే వాళ్ళ లక్షణ గ్రంథాల్లో కావ్యాత్మ కావ్యశరీరంమీద చర్చ ఎక్కువగా సాగింది. కావ్యాత్మధ్వనియై ఛందోలంకార తదితర లక్షణాలన్నీ కావ్యశరీరమయ్యాయి. ఈనాడు విమర్శలో కావ్యప్రయోజనం ప్రథమస్థానం ఆక్రమించడంవల్ల కవిత్వానికి ఆత్మవస్తువై శిల్పాంగాలన్నీ శరీరమవుతున్నాయి. అనాడు

శిల్పంముందు, వస్తువు తరువాత; ఈనాడు వస్తువుముందు, శిల్పం తరువాత.అయితే నాడు నేడు కూడా కవిత్వం జీవించడానికి శిల్పం ప్రధానమే అయింది. ఏ కవిత్వం సమాజాని కుపకరిస్తుంది ? ఏది ఉపకరించదు ? అని ఆలోచించడంలో భిన్నాభిప్రాయాలుంటాయి. మానవ మనస్తత్వం అందరిదీ ఒకటిగా ఉండదు కనుక కవిత్వంలో కూడా ఈ రుచిభేదం తప్పదు. ఆధునిక కాలధర్మం ఏమిటంటే— ఈ సమాజ సంపదను సృష్టించడానికి ఎవ్వరు మూలమో వారి క్షేమానికి అంకితమైన కవిత్వమే ఆమోదయోగ్యమైన కవిత్వం. మిగిలినవాళ్ళది కవిత్వంకాదా? అంటే కవిత్వమే. కాని సమిష్టి చైతన్యానికి, వ్యష్టిచైతన్యానికిగల భేదమే ఈ రెండు కవిత్వాలకుగల భేదమని విజ్ఞులు గ్రహిస్తారు. విశ్వనాథ సత్యనారాయణగారిని, టి. ఎస్. ఎలియట్‌ని కవులు కారని ఎవ్వరూ అనరు. వారు ఎట్టి కవులో శ్రీ శ్రీ చక్కగా చెప్పాడు. "పరిణామం ఎంత వేగంగా సాగింది అనే కాకుండా ఏ దిక్కుగా సాగింది అని కూడా ఆలోచించాలి. పురోగమనమా, పశ్చాద్గమనమా అనే విషయం ఆలోచించాలి. ఇంగ్లండులో టి. ఎస్. ఎలియట్‌ని ఈనాటి మహాకవులలో ఒకడని అందరూ అంగీకరిస్తారు. కాని అతని దృక్పథంమాత్రం అభ్యుదయ నిరోధకం. మన విశ్వనాథ సత్యనారాయణగారున్నారు, ఆయనా అంతే. గ్రీకు రోమన్ కాలాల సంస్కృతి ఎలియట్‌ను ఆకర్షించినట్లే రామాయణ భారత కాలాల వైభవం విశ్వనాథవారిని ముగ్ధుల్ని చేస్తుంది. ఆవేళకీ ఈవేళకీ మానవజాతి చాలా ముందంజ వేసిందంటే ఇద్దరూ ఒప్పుకోరనుకుంటాను."[12] ఈ అంచనాలో ఎలియట్, విశ్వనాథలు అభ్యుదయానికి వ్యతిరేకులు అన్నభావన స్పష్టమైంది. విశ్వనాథను అభ్యుదయవాదిగా, విప్లవవాదిగా భావించేవాళ్ళూ ఉన్నారు. ఇంతకుముందు చెప్పిన రుచిభేదం అంటే ఇదే. విశ్వనాథ తన కవిత్వంలో ప్రదర్శించిన సిద్ధాంత దృక్పథంలో మమైక్యంచెందే వాళ్ళు అలా అవడంలో ఆశ్చర్యపడవలసిన అవసరం ఉండదు. సిద్ధాంత దృక్పథమనేది కవిత్వానికి, అందులోనూ గొప్ప కవిత్వానికి, మహాకవిత్వానికి అపరిహార్యమైన లక్షణం అని, వివాదం కవిత్వం ఏనాడు కాలేదని ఇకముందు కాదని నా అభిప్రాయం. మనకు నచ్చని భావనకి రాజకీయమనో, వివాదమనో విశేషణాల్ని పులమడం సంకుచితదృష్టికి నిదర్శనం. కవిత్వం రాజకీయాలనుంచి దూరంగా ఏనాడులేదు. కవిత్వంలో రాజకీయానికి, కవిత్వానికీ రాజకీయాలకుగల భేదాన్ని గ్రహించవలసిన ఆవశ్యకత ఉన్నది. "కవికూడా మనిషే కనుక, అతనికి కొన్ని అభిప్రాయాలు— రాజకీయమైనవి, సాంఘికమైనవి, తాత్త్వికమైనవి విధిగా ఉండాలని చెప్పనుగాని సాధారణంగా ఉంటాయి. వాటికతడు కమిట్ కావచ్చు. అప్పుడు వాటి ప్రభావం అతని కవిత్వంలో విధిగా కనిపిస్తుంది. కవి ఏ రాజకీయ తదితర సిద్ధాంతాలకూ కమిట్ కారాదని, నిర్లిప్తంగా ఉండాలని, కవిత్వం అన్ని రాజకీయ, తదితర విశ్వాసాలకు అతీతంగా ఉండాలనే వారి వాదంతో నేను ఏకీభవించలేను"[13] అంటారు నండూరి రామమోహనరావుగారు. సిద్ధాంత దృక్పథం కవిత్వానికి లోపంకాదు. సిద్ధాంత రాహిత్యం కవిత్వానికి పెద్దలోపం. కవిత్వం కవిత్వంకోసం కాదు కనుకనే కవిత్వంలో సిద్ధాంత భావన ప్రవేశిస్తున్నది. అందుకు ప్రాచీన కవుల దగ్గరనుంచి ఆధునిక కవుల వరకు గొప్ప కవులందరూ ఉదాహరణగనే నిలుస్తారు.

ఆధార గ్రంథాలు

1 1900—1947 మధ్య తెలుగు సాహిత్యవికాసం — తెలుగు సాహిత్య విమర్శలో ఆధునిక ధోరణులు: చేకూరి రామారావు, పేజి—114.

2 1900—1947 మధ్య తెలుగు సాహిత్య వికాసం — సంప్రదాయ కవిత: శ్రీమతి నాయని కృష్ణకుమారి, పేజీ 21.

3 భారతము: ఆదిపర్వము, ప్రథమాశ్వాసము; నన్నయ, పద్యం—12.

4 భారతము: విరాటపర్వము, ప్రథమాశ్వాసము; తిక్కన, పద్యం—15.

5 సారస్వత వ్యాసములు, రెండవ సంపుటము; సారస్వత జీవనలు, చిలుకూరి వీరభద్రరావు, పేజి 49.

6 శతక సంపుటము, కాళహస్తీశ్వర శతకము: ధూర్జటి, పేజి 98, పద్యం—18.

7 8, 9, 10, మహాప్రస్థానం: శ్రీ శ్రీ; మరో ప్రపంచం, అవతారం, ప్రతిజ్ఞ.

11 దశరూపక శ్లోకము—కావ్యాలంకార సంగ్రహము: సన్నిధానం సూర్యనారాయణశాస్త్రి, పేజి —126.

12 గురజాడ: శ్రీ శ్రీ, పేజి —46.

13 మహాసంకల్పం, కవితా సంకలనం, స్వవిషయం — నండూరి రామమోహనరావు.



భారమితి

శ్రీ కె. శివారెడ్డి

కవిత్వానికి కాలం చెల్లిందంటున్నారు
కవిత్వానికి కాలంగాదంటున్నారు
అంతటా స్తబ్దత ఆవరించిందంటున్నారు
అందరూ చేతులెత్తేశారంటున్నారు!

రక్తమాగిపోయినవాడు స్పందనని కొలవలేడు
కళ్ళల్లో సూర్యుడు కదలాడనివాడు ప్రపంచాన్ని స్పృశించలేడు
నాకంతటా కవిత్వం కదలాడుతుందేమిటి!
నాలో ప్రతీదీ కవిత్వంగా పరివర్తన చెందుతుందేమిట !

చేయిచాచి వేళ్ళకేసి చూచుకుంటే కవిత్వం
కళ్ళుమూసి నుదటినదిని చేతొత్తిపట్టుకుంటే కవిత్వం

అడుగుదీసి అడుగేయటంలో కవిత్వం
చేత్తో తలుపుమీద గుద్దటంలో కవిత్వం
పాలోచనగా చూపు ముక్కుమీంచిజారి
కిందపడి మొలిస్తే కవిత్వం
బోర్లాపడుకుని భూమిని వాటేసుకుంటే కవిత్వం
రెండుచేతుల్నిండా దుమ్ముతీసుకుని నెత్తిమీద పోసుకుని
జలకాలాడ్డం కవిత్వం
చదువుతూ చదువుతూ పుస్తకం తెరచి గుండెలమీద
పెట్టుకుంటే కవిత్వం.
చేత్తో నీటి ఆరోగ్యాన్ని మీటటం కవిత్వం
ముక్కుతో గాలిని వలేసి పట్టటం కవిత్వం
అప్రయత్నంగా చేయి మీసంమీదికి పోయి అలా
గడ్డాన్ని సవరించటం కవిత్వం
సాయంకాలమో పొద్దుటిపూటో రెక్కలు దీసి
కిటికీవద్ద నిలబడితే కవిత్వం—
అగ్గిపుల్ల గీయటం కవిత్వం — ఎదురుబద్దవంచి
విల్లంబు చేయటం కవిత్వం

బజాట్లో ఈతేయటం కవిత్వం
కూడలిలో కరెంటు స్తంభమవ్వటం కవిత్వం

తీగల్లో పరుగెత్తే నిరాకార చైతన్యం
దూరదూర తీరాలకు సాగిపోయే శబ్దవిహంగమూ కవిత్వమే—
నా శిరసు శిఖరాగ్రంపైకి వేనెక్కి తలకిందులుగా
జనం జలధిలోకి దూకటమూ కవిత్వమే

ఇటుతిరిగి చేయిచాస్తే శ్రీకాకుళ కవిత్వం
అటుతిరిగి కనుతెరిస్తే జగిత్యాల కవిత్వం
వెనుదిరిగి శిరసెత్తితే ధర్మపురి కవిత్వం
ఆర్కాటుజిల్లాలు కవిత్వం.

నేనో వాహకం
నా రక్తంలోంచి దూసుకొచ్చిన ప్రపంచమంతా కవిత్వం.
తెల్లకాయితం ఆహ్వానిస్తుంది కవిత్వ కదనానికి
తెల్లారబోయే ఆకాశమూ ఆహ్వానిస్తుంది కవితోద్యమానికి
గంటగంటకీ కాలాన్ని మోయించి చూయించే
గడియారం గుండెకాయాపిలుస్తుంది కవిత్వంలోకి—
గుడ్డివాడి కళ్ళలో దారివెతుక్కుంటున్న లోచూపు
చేతికర్రా పిలుస్తుంది కవిత్వంలోకి—
నా చూపుతో ముట్టుకున్నదీ, నా చేత్తో ముట్టుకున్నదీ
నా దేహంతో ముట్టుకున్నదీ కవిత్వమే —
కంటిచూరునుంచి రాలే కన్నీటిచినుకూ
శీతాకాలం రాత్రంతా ఊరికి కాపలాకాస్తున్న
యానాది వాడిజుట్టు చివరనుంచో, బుగ్గలమీంచో
జారే మంచుతుంపరా కవిత్వమే
ఎల్లప్పుడూ మేల్కొని వుండేవాడి చేతికర్రా కవిత్వమే—
నిత్యజాగరణలో జాగృతిభూత పాదయాత్రా
పదయాత్రా కవిత్వమే
'ముడియినుము నల్లనిరేయిని' ఎర్రగాకాల్చి సాగ్గొట్టి
రేపటి ఆయుధం చేస్తున్న అరణ్యమూ కవిత్వమే —
ఏ మహాకవో చదువుతూ చదువుతూ

అట్లా వదిలేసిపోతే పేజీలు గాలికి రెపరెపా
కొట్టుకుంటున్న, ఆహ్వానిస్తున్న పుస్తక సముద్రమూ
కవిత్వమే-
వాడు దున్నుతుంటే కవిత్వం—వీడు మట్టి పెళ్ళవిరుస్తుంటే
కవిత్వం
వాడు చేయెత్తితే కవిత్వం - వీడు పెళపెళార్భటులో
ఉరిమితే కవిత్వం
చేతులన్నీ ఒక్కసారి లేచి 'ఇక్విలాబ్' అంటే
ఆకాశమంతా కవిత్వమే
గాలిగాలంతా కవిత్వమే — భూమి తనువంతా కవిత్వమే !

వసంత రాగోదయం

సాంధ్యశ్రీ

ఝాను మివులంగ మా తెలుగు తోటలలోకి
చిత్ర ప్రాబలుకు తళుకు మిలమిలలతో ఇంపు
చొప్పుల పరచి ఏగుదెంచె! తొలిసారు క్రొందావి
తేనెత్రావి తెలుగు ఇల్లాదిరాకొట్టు పాటపాడ.

తూరుపు వెల్గురేక గమి తోచెను-పైడి వారంగు పొంగులున్
పొరువ పట్టె రాగ మెగ్రబాకె జనమ్ము జగామొగాలపై
పేరిమి కూరుముల్ పికిలి పిట్టల కూతలు మంపిలంగ—చే
కూరె ఉగాది బావ సరిక్రొత్తయొయారపు రాకతెల్గునన్.

నావిగాలికి నెరి కురు లల్లనలాడి మొగమున
వింతడాలు మెరయ సిగను మోదుగలు విరియ
తెలుగు పొలతి ముడికట్టులో సరికొత్త జోకదోప
ఆమని పులుకు తెలుగు నేలపైన నవఘళించి.

తొలిజాము సవురుతో వలినాలి తెమ్మెరల్
గిలిగింత కలిగించె చెలువుమేన
వేప పూవును మావిపూప, చింతపులుపు
చిల్కె క్రొత్తరుచులు నాల్కపైన
ఆమని తలపూవు గోముమల్లియకూర్చె
మురువు పొలపములు ముకువుటాన
జిలుగు పాటలను కోయిల సాములు చిలికె
సవురు మివులు చవుల్ చెవులలోన

ప్రకృతి యంతయు కన్నుల పండువగుచు
పొడుములు కుప్పలై తెల్గునాడునందు
అంద చందము లింపొంది పొందుకొనియె
జగ్గు విగ్గులను ఉగాది చావరాక.

కొమ్మ సిగల పూలకొర్కె విరియ రెమ్మ రెమ్మకు
మల్లె గుత్తు లలరి పూచె తెలుగు పెదతోటలో
తలిరాకు తెలిరేకు; విగ్గు నెలకొన్న తొలినాటి
నెలలోన తెలుగ్గు లోగిళ్ల తొలి కలలు పండ.

ఆమె లత సమకూర్చెను ఆమె తలను
పసిడి మామిడి పండుల పనస తొనల
పెరటి కొబ్బరి నీళ్ల క్రొవ్విరుల తేనె
జనుల తలపుల తీపియు జడికొనంగ.

నును చివురాకులో వగరునుం జవిచూచిన నోట తేనె చిం
ద ననుపుగీతి పాడెదు కతమ్మదియేమి యెలుంగు తేడ ? ఆ
నన విలుకాని నేస్తము కనంబడి యుబ్బుటగాక తెల్గు వా
టను మరి ఈ యుగాదిని నెటం కనుగొందువు వానితోరుతన్.

ఈ నవ వసంత శుభ విభాతాననరుచి
అరుణమై—తరుణమై—వితరణమై—మ
దీయ హృదయమూల తిమిరచ్ఛాయలను—గ్ర
సించి వేలసించి వెలుగు చిన్నెలొలుక.

తలిపము పూవునాకు వసుధన్ తవు నీలితనంబు దేహమౌ
కలగొను భావమే బలిమి. కాలమె నెచ్చెలి. శ్వాసతావియౌ
వలిపము పూలపుప్పొడి. నివాసము ఎల్లెడ వీచుగాలియౌ
మలయిక నాకగున్ సరసమార్గ వసంత రస ప్రవంతిలో.

నవ వసంత శుభోదయ పవన మాలి
కామ హృదయము మధురారామ దివ్య
సౌరభమ్ముల దెచ్చి నాసాపుటమ్ము
లందు గ్రుమ్మరించి వలపు బిందులొలికె.

ఈ ప్రభాతకాలాన "విదే వసంత
మని సుషిప్తి వదరివీడుమ"ని పికమ్మ
మంజుగానలహరి శ్రావ్య మధురసరణి
శ్రవణ యుగ్మమ్మున జిలికిచవులనొలికె.

చిత్తనెలయందున మింటి నీలిగోలము మంటి
పైవింత తళుకొత్త పుడమి చిత్తసొరుల — బా
సల టెక్కెమెత్తె. ఎలనాగమది వలపుటెడ
నీటి పటుతజాలున పలుకదత్తడి పడవలాడసాగె.

తెలుగునేల నాలుగు చెరగుల మెలగెను
చెలిమికలుములు. పొలచెను తొలివెలుగులు
నిలిచె కీరితిబావుటా అలరెక్రొత్త
ఏటిమాను తొలినవకై ఈ యుగాది.

హర్షోత్కర్షము నూతన
వర్షాగమన శుభవేళ ప్రవిమల వైరా
మర్ష రహితమ్ముగాను ప్ర
వర్షితమై తనరుత అనవరతమ్మాంధ్రిన్.

ప్రాక్తన సంప్రదాయ వినిబద్ధ కవిత్వములోని దేశి మా
ర్గోక్తుల సంస్మరించి మధురోహల దారుల సంచరించి శ్రీ
సూక్తుల రమ్య దివ్య పరిశుద్ధ నవీనత సంతరించి—వే
మౌక్తిక పద్యహారమున మన్ననచేసెద నీ నవాబ్దికిన్ !

సమాధిలో నేను


శ్రీ కె. అంజయ్య

అవున్నిజమే
 పుస్తకాలముందు సమాధిలో నేను
తీగతెగి రాగం పట్టుతప్పి
నాగల్ని లాగుతూ బక్కెద్దులు తీస్తున్న శోకం.

ఆలోచనలేకుండా
పండుటాకుల్ని
నలిపిపారేస్తూ కదుల్తున్నకాళ్ళు.
సముద్రంలో మొలకలేస్తున్న చేతులు
అమాయకుల్ని కౌగిట్లోకిలాగి
శవాల్నిచేస్తుంటే రాలిన ఆర్తనాదం.
అలుకుడు పిడచలో జీవితాన్నిమోస్తూ
పేడనీళ్ళలో కలిసిపోయిన విట్టూర్పులు.

'కందెన'లేని ఇరుసుపై
అరుగుతూ కదుల్తూ
గుండెలు బాదుకుంటూ అరుస్తున్న 'గీర' (చక్రం)

లంకెమొద్దు
గిత్త కోడెతనము చప్పరిస్తుంటే
ఉక్కిరిబిక్కిరౌతున్న ఆవేశము.
దృశ్యనాదాలేవీ నన్ను కదల్చలేనపుడు
నిజమే నేనింకా సమాధిలోనే
పుస్తకం నన్ను నిద్రలేపనంతకాలం
పుస్తకం ఆయుధం కానంతకాలం
నేనింకా తలరాతలోనే
జాతకచక్రంచుట్టూ గింగిర్లు కొడుతూనే
ఊహల రసపిచ్చిలో నలిగిపోతూనే ... !


దాసరి నారాయణరావు
అలనాడు దేవదాసు.
ఇప్పుడు ప్రేమదాసు
ఉగాది శుభాకాంక్షలు!
మీకు ఆయన కావాలి! నాకూ ఆయన కావాలి!
ఏవస్తువైనా ఇద్దరు కావాలనుకున్నపుడు-
ఇద్దరూ కొనుక్కోవాలనుకున్నపుడు-
ఎవరు ఎక్కువ రేటు పెడితే
వాళ్లకే దక్కుతుంది
శ్రీమతి అక్కినేని అన్నపూర్ణ సమర్పించు
ప్రేమాభిషేకం
అన్నపూర్ణా స్టూడియోస్
వెంకట్ అక్కినేని. నాగార్జున అక్కినేని
అన్నపూర్ణ
GEETHA
JAGAPATHI

డా. హెచ్. ఎస్. బ్రహ్మానంద

ఆలంకారికుల వాక్ తత్త్వదర్శనం

అనుపాసిత వృద్ధానాం విద్యానాతి ప్రసీదతి
(వాక్యపదీయం 2–493)

'ది గాడెస్ ఆఫ్ లెర్నింగ్ డస్ నాట్ స్మయిల్
ఆన్ దోస్ హు నెగ్లెక్ట్ ది ఏంషన్ట్స్'
[J. Brough అనువాదం 1951]

0. 0. ప్రవేశిక

భామహాదుల్ని ఆలంకారికులు అని వ్యవహరించడం సాహిత్య రంగంలో అలవాటు. ఈ వ్యాసంలో ఆలంకారికులు దర్శించిన 'వాక్' స్వరూపాన్ని పాఠకులకు అందించడం ప్రధాన ఉద్దేశ్యం. (చూ. అ. సూ. 1.) ఈ శతాబ్దం ప్రత్యేకత ఏమిటంటే భారతీయులకంటె పాశ్చాత్య పరిశోధకులే అధికంగా సంస్కృత గ్రంథాల్ని సమగ్రంగా పరిశీలించడమూ, తమ తమ శాస్త్రాల్లోని లోతుల్ని ఆ గ్రంథాల్లో దర్శించి హర్షించడమూ, విస్తృతంగా రాయడమూ జరుగుతూ ఉండటం. అలాంటి సందర్భం ఒకటి చూద్దాం:

"కంటెంపరరీ స్కాలర్‌షిప్ విథిన్ దిస్ ఫిలలాజికల్ పర్‌స్పెక్టివ్ కంటిన్యూస్ టు ప్రొడ్యూస్ వాల్యుబుల్ రిజల్ట్స్ దట్ ఆర్ న్యూ టు వెస్టర్న్ స్కాలర్స్ దో ఆఫెన్ పర్‌ఫెక్ట్‌లీ వెల్‌నోన్ టు ఇండియన్ పండిట్స్. ఆల్ ది సేమ్, దేర్ ఈజ్ ఎ రీసెంట్ రివయివల్ ఆఫ్ ఇంటరెస్ట్ ఇన్ ది శాన్‌స్క్రిట్ గ్రమేరియన్స్ విచ్ ఈజ్ పార్ట్‌లీ లింక్‌డ్ విత్ ది ఎక్స్‌ట్రార్డినరీ డెవలప్‌మెంట్స్ దట్ హావ్ టేకెన్ ప్లేస్ డ్యూరింగ్ ది లాస్ట్ డికేడ్ ఎండ్ ఎ హాఫ్ ఇన్ వెస్టర్న్ లింగ్విస్టిక్స్."

—జె. ఎఫ్.స్టాల్ (1972) ప్రిఫేస్ xii

0. 1. ప్రొఫెసర్ స్టాల్ అమెరికాలో ఒక తత్త్వశాస్త్ర పండితుడు. ఇండియాలో తిరిగి వైదిక వాఙ్మయంమీద, 'న్యాయ' తత్త్వంమీద చాలా పరిశోధన చేసినవాడాయన. ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"బట్ నౌ దేర్ ఆర్ ఎట్‌లీస్ట్ టూ టోటల్లీ న్యూ రీజన్స్ ఫర్ సచ్ ఎ రివయివల్. ఫస్ట్, ది యాక్టివిటీస్ ఆఫ్ ది ఇండియన్ గ్రమేరియన్స్ ఆర్ ది క్లోసెస్ట్ పారలెల్ ఇన్ హిస్టరీ టు కంటెంపరరీ లింగ్విస్టిక్స్. సెకండ్, ఇట్ ఎపియర్స్ దట్ ఓన్లీ కంటెంపరరీ ఇన్‌సయిట్స్ కెన్ పేవ్ ది వే ఫర్ ఏడెక్వేట్ ఇంటర్‌ప్రెటేషన్స్ ఆఫ్ ది వర్క్ ఆఫ్ ది శాన్‌స్క్రిట్ గ్రమేరియన్స్ దెమ్‌సెల్వ్స్."

(అదే)

ఆయన రాసింది వైయాకరణుల విషయంగానేనైనా—ఈ సందర్భంలో—ఆలంకారికుల భాషాతత్త్వ దర్శనాన్ని అర్థం చేసుకోవడంలో కూడా స్టాల్ మాటల్లోని యాథార్థ్యం బయట పడుతుంది. ఇక్కడ రెండు విషయాలు గుర్తించాలి. (1) ఏ శాస్త్ర పరిణామంలోనైనా కొన్ని సమానలక్షణాలుంటాయి. ఒకప్పటి వ్యాకరణ—తర్క—అలంకార శాస్త్రాల పరిణామానికీ ఆధునిక భాషా విజ్ఞానంలోని భిన్నసంప్రదాయాల నడుమ కనిపించే చారిత్రక పరిణామానికీ అలాంటి సంబంధ సామ్యాలున్నాయి. (2) అత్యాధునిక శాస్త్రాల పరిజ్ఞానం ఎంత లోతుగా ఉంటే ప్రాచీన శాస్త్రాల 'తత్త్వం' అంత బాగా అవగాహనకు వస్తుంది.

0. 2. ఈ వ్యాసంలో ఆధునిక భాషాశాస్త్రనేపథ్యంతో ఆలంకారికుల్ని పరిశీలించడంవల్ల దాదాపు వేయిసంవత్సరాలక్రితం కొన్ని శతాబ్దాలపాటు భిన్న ప్రాంతాల్లో తిరిగిన ఆలంకారికుల పరిశోధనలో కనిపించే మౌలికమైన 'వాక్'తత్త్వ పరిశీలన బయటపడుతోంది. ఈ దృష్టితో కాకుండా కేవల కావ్యసౌందర్యంకోసమో, అలంకార, ధ్వనుల సంఖ్యకోసమో ఆ శాస్త్రాల్నిచూస్తే ఈ అంశం బయట పడేదికాదు. అందువల్ల ప్రధానంగా గుర్తించాల్సింది — శాస్త్రానికి ఆధునిక ప్రాచీనభేదం లేదనడం. సత్యప్రతిపాదనమే శాస్త్రలక్ష్యం.

0. 3. ఆధునిక భాషాశాస్త్రం భిన్న శాస్త్రాల నేపథ్యంతో చిలువలు పలువలుగా వ్యాపించిపోతోంది. నా పరిశీలనకు అందినంత వరకు ఆలంకారికుల భాషాపరిశీలనలో క్రింది విభాగాలలోని మౌలిక లక్షణాలు కనిపిస్తున్నాయి. స్టయిలిస్టిక్స్ (ఛాట్‌మాన్ ఎడ్.1971) సెమియోటిక్స్ (రోలాండ్ బార్త్స్ 1964, టెరెన్స్ హాక్స్ 1977), ఛెయిల్డ్ లాంగ్వేజి (పియాజెట్, జెస్పర్సన్, జాకోబ్‌సన్ 1971), డ్రీమ్ థియరీ—ది ప్రిన్సిపల్ ఆఫ్ అన్‌కాన్‌షస్ (జుంగ్, 1953), మ్యూజిక్, పెయింటింగ్ ఎండ్ డాన్స్ (ఆనంద కుమారస్వామి, 1928), ఆంత్రోపాలజీ ఎండ్ ఫోక్‌లోర్ (హ్యామ్‌స్లెవ్, మాలినోస్కీ, బార్త్స్ 1964). ఇంకా కొన్ని విభాగాలున్నాయి. ఈ వ్యాస ప్రయోజనం దృష్ట్యా ఇంత చాలు.

0. 4. ఇన్ని భిన్నశాస్త్రాలు ఎలా పుట్టాయన్న ప్రశ్న వేసుకొంటే 'భాష' ఎలాంటి విశ్వస్వరూపాన్ని కల్గిందో అర్థం చేసుకోవచ్చు. పరిశోధకుడు వేసుకొనే ప్రణాళికనుబట్టి ప్రయోగం జరుగుతుంది. అంచేత పాణిని కాని, భర్తృహరికాని భామహుడుకాని భిన్న నేపథ్యాలనుంచి భాషాదర్శనం చేశారని అర్థం. ఆయా దృక్పథాల్లో నుంచిచూస్తే అవి భాషమీద మౌలికమైన సిద్ధాంతాలనే చెప్పవచ్చు. అందరు శాస్త్రకారులూ 'భాష'మీదే పరిశోధన చేస్తారు — మౌలిక

మైన 'సామగ్రి' అదే కాబట్టి—కాకపోతే ఆ కోణాన్ని కనుక్కోవడంలో వుంది సమస్య అంతా—

"ఇట్ ఈజ్ ఇండీడ్ నాట్ ఎట్‌ఆల్ సర్‌ప్రయిసింగ్ దట్ పాణిని ఎండ్ హిజ్ కొలీగ్స్ కెనాట్ బి ప్రాపర్‌లీ అండర్‌స్టుడ్ అన్‌లెస్ దే ఆర్ టేకెన్ సీరియస్‌లీ ఫర్ వాట్ దె ఆర్, దట్ ఈజ్, లింగ్విస్టిక్స్". (అదే)

అని స్టాల్ అనడంలో ఈ రహస్యముంది.

ఆలంకారికులు చేసింది దర్శనం. దానికిది ప్రయోగముఖ నిరూపణం. అన్ని శాస్త్రాల్లోను 'స్ఫురణ'ముందు 'ఆలోచన' తర్వాత (చూ. అ. సూ. 2).

0. 5. ఆలంకారికుల్లో ప్రథముడు భరతుడు. నాట్యశాస్త్రంలో వాక్కు (ఎక్స్‌ప్రెషన్) అభినయ ప్రభేదంగా గుర్తింపబడింది. (చూ. నాట్యశాస్త్రం 6–24). అందువల్ల వాక్కు వ్యంజకం. దేనికి? రస భావానికి—అని అతని సిద్ధాంతం (చూ. 4. 6.) 'భావ'తత్త్వాన్ని శబ్దార్థముఖంగా నిర్వచించి 'వ్యంజన' సూత్రాన్ని స్థాపించినవాడు ఆనందవర్ధనుడు. భరతానంద వర్ధనుల సిద్ధాంతాలను తాత్త్విక పరిధిలో గ్రహించి వాక్సృష్టిని అభివ్యక్తి (ప్రిన్సిపల్ ఆఫ్ మానిఫెస్టేషన్)గా వ్యాఖ్యానించి వాక్తత్త్వ సీమాంత ప్రయాణం చేసినవాడు అభినవగుప్తపాదులు (ఆయన అభినవ భారతి, లోచనగ్రంథాలు ఈమాట కాధారం). ఈ ముగ్గుర్నీ వాక్తత్త్వ దర్శనంలో ప్రధానమైన 'మజిలీ'లుగా గ్రహించి భారతీయాలంకారికుల్ని సమగ్రంగా అర్థం చేసుకోవడానికి అవకాశం వుంది.

0. 6. ఆలంకారికులు చేసిన భాషాతత్త్వ దర్శనానికి వెనుక వైదిక వాఙ్మయంనుంచీ పుట్టి పెరిగిన భిన్నశాస్త్ర శాఖల నేపథ్యం వుంది. (చూ. లూయీ రినూ, 1941–42. 1961). ఆలంకారిక సిద్ధాంతాలు వైయాకరణ, మీమాంసక, నైయాయిక,వేదాంత వాదాలతో ముడిపడి వున్నాయి (చూ. అ. సూ. 3). ప్రొ. స్టాల్ మరోచోట ఈ విషయాన్నే ఇలా గుర్తించారు :

"ది డిస్టింక్షన్ బిట్వీన్ ప్రయిమరీ ఎండ్ సెకండరీ మీనింగ్ ఈజ్ నాట్ కన్‌ఫయిన్డ్ టు అద్వయితా. ఆన్ ది కాంట్రరీ, ఇట్ ఈజ్ వెరీ కామన్‌లీ మెట్ విత్ ఎమాంగ్ గ్రమేరియన్స్ ఎండ్ ఫిలాసఫర్స్, వయిల్ ఇట్ ప్రొవయిడ్స్ ది ఫవుండేషన్ ఫర్ ది సయిన్స్ ఆఫ్ పొయెటిక్స్ (అలంకారశాస్త్ర)...దేర్ ఆర్ మెనీ లింక్స్ బిట్వీన్ శాన్స్‌క్రిట్ పొయెటిక్స్ ఎండ్ లిటరరీ థియరీ ఎండ్ క్రిటిసిజమ్ ఆన్ ది వన్ హేండ్, ఎండ్ సమ్ ఫిలాసఫీస్ ఆఫ్ కాశ్మీర్ శైవిజమ్ ఆన్ ది అదర్"

(స్టాల్ 1969 ఇన్ సి. టి. ఎల్., పు.522–23)

0.7. ఆలంకారికుల 'వాక్' తత్త్వదర్శనం — విశిష్టమైందనడానికి ఇంకా ఒక తార్కాణంవుంది. అది భారతీయ తాత్త్విక దృష్టి — వ్యక్తావ్యక్త సమన్వయ ముఖంగా విచారణ చెయ్యడం— ఈ ప్రత్యేకత. ఈ లక్షణం పాశ్చాత్య దేశాల్లో ఎక్కడా మాత్ర రూపాన్ని పొందినట్టులేదు. ఈ విషయాన్ని మొదట గుర్తించింది రనయిరో ఎ. నోలీ (1968. ప్రిఫేస్ XXXIV) (చూ.అ.సూ.4.)

0.8. వాగ్వ్యవహారంలో వ్యక్తం – శబ్దం/అర్థం. అవ్యక్తం— భావం. ఈ మూటినీ సమన్వయించడంలో పుట్టిన సిద్ధాంతాలే భిన్న ఆలంకారిక మార్గాలు. ఆలంకారికుల్లో ఆనందవర్ధనుడిదాకా ఉన్న భామహ సంప్రదాయం శబ్దముఖ పరిశీలన. భట్టోద్భట వామనాదుల మార్గం అర్థముఖ పరిశీలన – ఆనందుడి తర్వాతి కుంతకుడు శబ్దార్థసంస్పర్ధ వాదం చేశాడు. అభినవులు శబ్దార్థ అభివ్యక్తి వాదం చేశాడు. ఇది ఆనందవర్ధనుడి శబ్దార్థ ఉపసర్జన వాదానికి పునర్వ్యాఖ్యానం. భరత మత నిరూపణం.

0.9. అందువల్ల వైదిక శబ్దవిచారణకు యాస్కుని మొదలు సాయణుని దాకా ప్రమాణంగా కనిపించే పరోక్షమార్గ (ఇంటలెక్చువల్ ఎప్రోచ్) ప్రభావం ఆనందవర్ధనుడిదాకా నిబిడంగావుంది. ఆయనతో మొదలైన నిదానమార్గం (ఇన్‌ట్యూషనల్ మెథడ్) కుంతకుడిలో పరాకాష్ఠను పొందింది. అందువల్ల మీమాంసక నైయాయిక మార్గాలు అద్వైతంలో ఒకరకంగా పర్యవసిస్తే – శివాద్వయ వాదంలో మరోరకంగా రూపునందుకున్నాయి. (ఈనాడు మళ్ళీ శబ్దాన్ని 'స్ఫురణా' దృష్టితో చూడటానికి హేతువు తత్త్వ, మానసిక శాస్త్రాల్లో ఇటీవల వచ్చిన పరిణామాలు. అరవిందుల వేదదర్శనం ఈ పద్ధతికి చెందింది కావడం గమనార్హ విషయం.) చూ.అ.సూ.5

0.10. భర్తృహరి వైయాకరణ మార్గంలో 'స్ఫోట'కు అద్వైత వ్యాఖ్యానం చెప్పాడు – ఇది నిర్గుణదృష్టి (వాక్యపదీయం 1–1. నిదర్శనం). ప్రత్యభిజ్ఞా, స్పంద సిద్ధాంతాలు 'శివాద్వయ' దృష్టినుంచి పుట్టాయి. ఇవి 'సగుణ' మార్గాలు. ఆనందవర్ధన, కుంతక, మహిమ, అభినవులు —ఈ ప్రస్థానంలో మైలురాళ్ళు.

1.0. వాక్ తత్త్వపరిధి

అభిధ – లక్షణ – తాత్పర్య – వ్యంజన మార్గాలు వాక్ తత్త్వపరిధి (ది ఎక్స్‌టెంట్ ఆఫ్ ది యూస్ ఆఫ్ ఎక్స్‌ప్రెషన్) ని నిర్వచించడంలో భిన్నత్వాన్ని సూచిస్తాయి. ఒక్క వ్యంజనలో మాత్రమే తక్కిన మూడు మార్గాలూ సమన్వయిస్తాయి. ఆలంకారికుల్లో ఈ నాల్గుమార్గాలూ కనిపిస్తాయి. ఇందరిలోనూ సమానంగా కనిపించే లక్షణాలు కొన్ని వున్నాయి :

1 శబ్దార్థాలను వ్యాపార ముఖంగా పరిశీలించడం. ఇది మొదలు పెట్టింది భామహుడు — (శబ్దార్థౌ సహితౌ కావ్యమ్ కా. అ. 1–16)


2 ఆలంకారిక ప్రతిపాదనలు ఒక భాషాకావ్యానికి సంబంధించిన 'డిస్‌క్రిప్టివ్ ఎకవుంట్' కాకుండా — శబ్దార్థాలనాధారంగా చెయ్యటం వల్ల — ఇతర భాషలకీ అన్వయించగలగడం.

ఉదాహరణకు – అలంకార గుణాదులు ఒక సంస్కృతానికి మాత్రమే సంబంధించినవికావు. అందుకే ప్రాకృతాది భాషల నుంచీ సప్తశతీత్యాది ముక్తకాలనుంచి, భగవద్గీత మొదలైన శాస్త్ర గ్రంథాలనుంచి – వాగ్వ్యాపార వికల్పానికి ఉదాహరణ లివ్వడం.

3 ఒక నిర్దిష్టమైన తాత్త్వికసూత్రాన్నో, తత్త్వమార్గాన్నో అవలంబించి ప్రతి ఆలంకారికుడూ తన పరిశీలన జరపడం. సూత్ర (ప్రిన్సిపల్) ప్రమాణ (మెథడాలజీ)లకు మధ్య ఒక సమన్వయం (సింథసిస్) కనిపించడం.

1.1. శబ్దార్థ భావత్రికం

క్రిందిపటంలో శబ్దం – ఫోనెమిక్, మార్ఫెమిక్, సిన్‌టాక్టిక్ అన్న మూడుదశల్ని సూచిస్తుంది. అర్థం / సింక్రోనిక్/ హిస్టారిక్ అన్న రెండు భేదాల్ని సూచిస్తుంది.→గుర్తు గమనాన్ని సూచిస్తుంది. ఊర్ధ్వద్దిశ అవ్యక్త అంశాన్ని, అధోదిశ వ్యక్తాంశాల్ని సూచిస్తున్నాయి. (వివరణకు చూ. బ్రహ్మానంద 1979. అధ్యాయం 2)



(వైఖరి) శబ్దం = − (ఋణధ్రువం) వాగ్ వ్యవహారం ఇస్తున్నది (శవ్ –టు గివ్)
(మధ్యమ) అర్థం = + (ధనధ్రువం) వాగ్ వ్యవహారంలో పొందుతున్నది (అదే –టు రీచ్)
(పశ్యంతి) వాక్కు = ± శబ్దార్థాలుగా వినిర్గమించే తటస్థ దశ (ఇనీషియల్ స్టేజ్)
(పర) భావం = శబ్దార్థాలు సమన్వయించే దశ
(చూ. లోచనాంత వాక్స్తుతులు ఆ.సూ. 6)

2.0.శబ్దముఖ పరిశీలన

(ఫార్మ్ ఓరియంటెడ్)

మీమాంసకులు అభిధా తాత్పర్యవాద ప్రతిపాదకులు. వీరిలో ప్రాభాకర వర్గంలోని వాళ్లే ప్రాథమికంగా శబ్దదృష్టి కల్గినవారు. వీళ్ళు శబ్దాన్ని అభిధాన (నేమ్) మన్నారు. అంటే పేరు. 'అమ్మ' అనే శబ్దానికి 'తల్లి' అనే మరో శబ్దం అర్థం. కాబట్టి అర్థం– అభిధేయం – అంటే శబ్దం ద్వారా బోధింపబడేది. కొన్ని నియమాలు అర్థాన్ని నియమిస్తాయి – సంసర్గ, విప్రయోగ, సాహచర్యాది హేతువులు ఇలాంటి నియమాలు (వాక్యపదీయం 2–317)

2.1. అభిధానం, అభిధేయం 'అభిధా' శక్తి – వ్యాపారం (నేమింగ్ పొటెంషియాలిటీ) చేత కలిసి ఉంటాయి. అందువల్ల శబ్దం – వాచకం (విచ్ నేమ్స్) అర్థం– వాచ్యం (దట్ విచ్ ఈజ్ నేమ్డ్) అందువల్ల శబ్దార్థాలమధ్యనున్నది వాచ్యవాచక సంబంధం (వాక్యపదీయం 2–401)

'సమయాపేక్షా వాచ్యావగమన శక్తి రభిధాశక్తిః'
(లోచనం. పుట 62)

కాని వ్యవహారంలో విశేషార్థాలు అనుభవంలోకి రావడం వుంది. దీనికి సందర్భాదిహేతువుల్ని ఊహించారు మీమాంసకులు. అన్వితాభిధానవాదులు అభిధ–బాణంలాగా దీర్ఘదీర్ఘ వ్యాపారం (ఎక్స్‌టెన్షన్) కల్గిందన్నారు.

2.2. పదదశలో 'అభిధ' సమర్థమేకాని వాక్యదశలో అర్థావగాహనను నిరూపించడానికి మరో ప్రమాణం కావాల్సివచ్చింది. అది తాత్పర్యం (పర్పోర్ట్). శబ్దముఖంగా సాగిన మీమాంసక మీమాంస ఉపక్రమోపసంహార, అభ్యాసాది షట్ ప్రమాణాలు చెప్పి వక్తృ వివక్షతో తాత్పర్యసిద్ధికి సంబంధంలేదని తేల్చింది. వక్తృ వివక్షప్రధానమన్న భాట్ట మీమాంసకులు 'అభిధా' మూలంగానే 'లక్షణ' ద్వారా తాత్పర్యం పుడుతోందన్నారు. నైయాయికులు ఆకాంక్ష యోగ్యతా సన్నిధుల్ని తాత్పర్యసిద్ధికి ప్రమాణాలుగా చెప్పారు.

2.3.ఆలంకారికులు - అభిధాతాత్పర్యదృష్టి

భామహుడే వాచ్యవాచక పరిధికిలోబడ్డ అలంకార విమర్శ మొదలు పెట్టినవాడు. 'ఉపమ'లో ఈలక్షణ సమన్వయం ఉండొచ్చు కాని 'సమాసోక్తి'లో కుదరదు – అందుకే భామహుడు

'యత్రోక్తే గమ్యతేఽన్యోఽర్థః' (కావ్యాలంకారం 2–79)

అని సూత్రించక తప్పిందికాదు. 'వక్రత' (ఎంబెలిష్‌మెంట్) అనే మరో లక్షణాన్ని అదనంగా గ్రహించకనూ తప్పిందికాదు. ఈ రెంటినీ అభిధా ముఖంగానే చూశాడనటానికి ఆధారమిది :

'వక్రాభిధేయ శబ్దోక్తి రిష్టావాచమలంక్రియా'
(కావ్యాలంకారం1–30)

2.31.అందుకే ఉద్భటుడు భామహ వివరణంలో 'శబ్దశ్చందోభిధానార్థః' అనే కారికను వివరిస్తూ

'శబ్దానాం – అభిధానం – అభిధావ్యాపారః ముఖ్యోగుణవృత్తిశ్చ'

పిల్లల పుట్టుక

అవును - ఈ తరుణం ఆనందోత్సాహభరితం.

కాని వారి విద్యా వివాహాలను గురించి వెంటనే ఒక ప్రణాళికను సిద్ధం చేసుకోండి. ప్రతినెల రు. 37–24 వంతున 10 సంవత్సరాలపాటు మా క్యాష్ సర్టిఫికెట్స్‌లో మదుపు చేయండి.

11 వ సంవత్సరం నుండి 20వ సంవత్సరం వరకు ప్రతినెల రు. 100 వంతున మీరు పొందగలరు. వారి కాలేజీ చదువులకు యిది సకాలంలో లభించే సహాయం కాదా ?

లేదా

ప్రతి నెల రు. 100 వంతున 120 నెలలు మా కుటుంబ సంక్షేమ పథకంలో మదుపుచేయండి. 122వ నెలనుంచి ప్రతి నెలా రు. 169·85 వంతున వాపసు పొందడమే కాకుండా చివర్లో రు. 20,557 పెద్ద మొత్తంకూడా మీకు లభించగలదు. మా క్యాష్ సర్టిఫికెట్ పథకము మరియు కుటుంబ సంక్షేమ పథకము వివరాలను సమీపంలో గల మా బ్రాంచిలో అడిగి తెలుసుకొనండి.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్

(ప్రపంచ మంతటా బ్రాంచీలు విస్తరించిన స్టేట్ బ్యాంక్ గ్రూపులో సభ్యత్వము కలిగియున్నది)

అవి ముఖ్య గుణవృత్తుల్ని రెంటినీ అభిధాంతర్గతంగానే వ్యాఖ్యానించాడు. మీమాంసక ప్రభావం స్పష్టంగా కనిపించేచోటు ఇది.

2.32. తాత్పర్య విషయకంగా కూడా ఈ వాచ్యవాచక పరిధి కనిపిస్తుంది. తాత్పర్యం వాక్య పరిమితివరకేనని కొందరు, శబ్దశక్తిగా వ్యాఖ్యానించాలని కొందరు — ఘర్షణ పడటానికి నిదర్శనం :

'యదేవం విధేయంతత్రైవతాత్పర్యమ్' (కావ్యప్రకాశం7–51)

సాహిత్యదర్పణం (1–2,8–4)లో చర్చింపబడ్డ అవిమృష్ట విధేయాంశదోషం — తాత్పర్యానికి ఉద్దేశ్య — విధేయ ముఖంగా వాక్యాన్వయంలో ఇచ్చిన నిర్వచనానికి సంబంధించింది. అందుకే కావ్యప్రకాశం (పుటలు 16–18) పదదశలో అభిధాశక్తిని, వాక్య దశలో తాత్పర్యశక్తిని గుర్తించాలన్న మీమాంసకాభిప్రాయాన్ని 'రికార్డు' చేసింది.

2.33. ఈ అభిప్రాయం మీద విమర్శ ఇలావుంది. ఒక వాక్యానికి విలక్షణార్థముంటుంది. అది పృథక్పదార్థాలకన్నా భిన్నంగా వుంటోంది కాబట్టి తాత్పర్యం వాక్యదశకు సంబంధించిందని అంగీకరిస్తే — వాక్యాంతర్గతంగావుండే పదానికివుండే విశేషార్థం (లక్ష్యార్థం) — ఎలా ఏర్పడుతోంది ? కాబట్టి 'అభిధ' వ్యాపారం (తాత్పర్యం కలిపి) సాధించలేని అంశాలున్నాయి. ఆనందవర్ధనుని విమర్శ ఇది :

(1) వాచ్యోఽర్థః సాక్షాత్ శబ్దస్య సంబంధీ తదితరస్తు అభిధేయ సామర్థ్యాక్షిప్తః సంబంధి అవాచకస్యాపిగీతశబ్దాదే రసాది లక్షణార్థో అవగమ దర్శనాత్ అశబ్దస్యాపిచేష్టాదేః అర్థవిశేష ప్రకాశన ప్రసిద్ధేః (ధ్వన్యాలోకం పుటలు 417,446–47)

(2)యథా పదార్థద్వారేణ వాక్యార్థః సంప్రతీయతే (అదేగ్రంథం 1–10)

(3)నచపదార్థ వాక్యార్థన్యాయో వాచ్యవ్యంగ్యయోః (అదే.పుట.419)

ఈ అంశాలపై వివరాలకు చూ. 4.4.

2.34. లోచనం తాత్పర్యాన్ని ఇలా నిర్వచించింది. 'తదన్యథా నుపపత్తి సహాయార్థావబోధన శక్తి స్తాత్పర్యశక్తిః' (లోచనం పుట. 62).ఆనందుని దృష్టిలోమాత్రం వాగ్ వ్యాపారాలు మూడుమాత్రమే! (తదేవం శబ్దవ్యవహారేత్రయ ప్రకారః—వాచకత్వం, గుణవృత్తిర్వ్యంజకత్వంచ— అదే పుట). అభినవులు గుర్తించినా తాత్పర్యం—వాక్యదళకే పరిమితం.

2.35.భోజునికాలానికి 'తాత్పర్య' శబ్దార్థం వాక్యదశనుంచి కావ్యదశకు పెరిగింది.

'తాత్పర్యమేవ వచసి ధ్వనిరేవకావ్యే' (శృంగార ప్రకాశం. పుట 161.)

తాత్పర్యానికి వాచ్య, ప్రతీయమాన, ధ్వని రూపదశలు మూడున్నాయని భోజుడభిప్రాయపడ్డాడు.

2.36. దశరూపక వ్యాఖ్యాతకూడా ధ్వని తాత్పర్యంలో భాగమని వాదించాడు. వాచ్యవాచక సంబంధాన్ని కార్య — రసాలమధ్య నిరూపించడం ధనికుడి దృష్టి. ఇక్కడ ఒకతర్కంవుంది. వాచ్య వ్యంగ్యాలమధ్య ప్రధానత, అప్రధానతలు ఉన్నాయి. వ్యంగ్యం ప్రధానమైతే అదే ముఖ్యార్థం (ప్రయిమరీమీనింగ్).అపుడు అది వాచ్యార్థ ప్రతిపత్తి కలిగిందేనని ధనికుడు వాదించాడు.

2.37. వ్యంగ్యార్థం అనుభూత మవుతున్నపుడే (సయిమల్టేనియస్‌గా) వాచ్యార్థంకూడా నిలిచివుండటం ఎలాగో—అభిధాతాత్పర్యాలు నిరూపించలేవు. అందుకే ఇది ఘటతదుపదాన న్యాయంకాదు— ఘట ప్రదీపన్యాయమన్నాడు ఆనందవర్ధనుడు. (ధ్వన్యాలోకం పుట419) కాబట్టి శబ్దముఖవాదం నాల్గు అంశాలకు సమాధానం చెప్పలేక పోయింది.

(1)అర్థంలేనిచోట్లలో ప్రవర్తించే శబ్దం ఎలాంటిది?

(2)శబ్దం — పరిణామం పొంది (స్వార్థంలో) మరో అర్థాన్ని ఎలా సంక్రమింప చేస్తోంది ?

(3)కొత్త అర్థంతోపాటు శబ్దం తన స్వార్థాన్నీ ఎలా నిలుపుకో గలుగుతోంది ?

(4)పదదశకు, వాక్యదశకూ — అర్థనిరూపణకు భిన్న ప్రమాణాలు ఎందుకు ?

3.0.అర్థముఖ పరిశీలన

(కంటెంట్ ఓరియంటెడ్)

లక్షణ/భాక్తవాదం అర్థముఖ పరిశీలనకు తార్కాణం. ఇక్కడ అర్థపరిగ్రహణ (సెమాంటిక్ పర్సెప్షన్) ఎలా జరుగుతుందన్న అంశం ప్రధానం. మీమాంసకుల్లోనే భాట్టులు — ప్రాభాకరుల కంటె భిన్నంగా — 'అభిధ' — లక్షణ ద్వారాకూడా కొన్ని సందర్భాల్లో ముఖ్యార్థాన్ని చెప్పడం ఉందన్నారు. నిరూఢ లక్షణ (ఫేడెడ్ మెటాఫర్) ప్రసిద్ధ నిదర్శనం. పదదశలో కూడా లక్ష్యార్థమున్న చోట్లు ఉన్నాయని ఈవాదం (చూ.ఐ.టి.ఎమ్.పి. 187, బ్రహ్మానంద 'సమాస నిర్మాణం —లక్షణం' 1978)

3.1. అభిధావృత్తి మాతృక (పుట17)— లక్ష్యార్థం ఏర్పడ్డానికి అభిధేయ సంబంధ,సాదృశ్య, సమవాయ, వైపరీత్యక్రియా యోగాదికారణాలు చెప్పింది. ఈ లక్షణాన్నే లోచనం ఇలా సూత్రీకరించింది :

'పదార్థేన ప్రసిద్ధతయా ఉత్ప్రేక్ష్యతే ఇతి భక్తిర్ధర్మః తతోఽగతో లాక్షణికోఽర్థః' (లోచనం పుట.2)

ఇక్కడ పదార్థమంటే — అభిధేయమని అర్థం. అందుకే లక్షణ అభిధాపుచ్ఛ (ఎక్స్టెన్షన్ ఆఫ్ ప్రయిమరీ మీనింగ్) భూతమని లోచనం నిరసించింది. రెండు పదార్థాల మధ్యమున్న సంబంధాన్ని ఉత్ప్రేక్షించడం (పర్సెప్షన్) ఇక్కడ గమనించదగింది.

3.12. అర్థప్రకరణాపేక్షతో పుట్టే అప్రధాన/ప్రధాన అర్థ విశేషం 'గౌణ' మనే పేరిట వ్యవహరింపబడింది.

అర్థప్రకరణాపేక్షో యోవా శబ్దాంతరైః శహ
యుక్తః ప్రత్యాయయత్యర్థం తంగౌణమపదేవిదుః
(వాక్యపదీయం 2–264)

సిద్ధి/అసిద్ధి అర్థ విశేషాలుగా భావింపబడ్డ ఈ భేదపరిగణనసే తరువాతి ఆనందవర్ధనాదులు వ్యంజన ప్రతిపాదనలో ఒక అంశంగా గ్రహించారు.

3.13. 'ఉపచార' మనేమాట నైయాయిక మార్గానికి సంబంధించింది. ఇక్కడ 'శబ్ద' ప్రాధాన్య మనలులేదు. అర్థం కేంద్రం. ఇది మేధోమార్గం. అందుకే గౌతమాక్షపాదులు ఉపచారాన్ని ఇలా నిర్వచించారు.

'తత్సంబంధాత్ ఫలనిష్పత్తేః స్త్రీషు ఫలవదుపచారః'
(న్యాయసూత్రాలు 4–1 54)

విశేషార్థ హేతువులుగా గౌతముడు సహచరణ–స్థాన–తాదర్థ్య–వృత్త–మాన– ధారణాదుల్ని (2–2–64) ఊహించాడు.

ఈ మార్గాన్ని అవలంబించిన ఆలంకారికుల్లో కుంతకుడు, మహిముడు గుర్తించదగిన వాళ్ళు.

3. 2. ఆనందవర్ధనుడు 'భాక్తమాహుస్తమన్యే' (ధ్వన్యాలోకం 1–2)అని ఖండించినవాదం–మీమాంసకులది కావాలి. లోచనం లక్షణకు చూపిన నిర్వచనం ఇది :

'ముఖ్యార్థ బాధాది సహకార్యపేక్షార్థ ప్రతిభాసనశక్తిర్లక్షణా శక్తిః' (లోచనం పుట 62)

కావ్యప్రకాశంలో ఈ లక్షణం కనిపిస్తుంది :

'ముఖ్యార్థ బాధే తద్యోగే రూఢితోఽథ ప్రయోజనాత్
అన్యోఽర్థో లక్ష్యతేయత్ సా లక్షణారోపిత క్రియా'
(కావ్యప్రకాశం 2–9)

ముఖ్యార్థానికి నిర్వచనం ఇది :

'శుద్ధస్యోచ్చారణే స్వార్థః ప్రసిద్ధో యస్య గమ్యతే
స ముఖ్య ఇతిశ్లేయో రూపమాత్ర నిబంధనః
(వాక్యపదీయం 2–263)

కాబట్టి 'లక్షణ'లో ప్రధానాంశం అర్థాంతర ప్రతిభాసనం (చూ. అ. సూ 7)

3. 3. తనకు ముందటి ఆలంకారికుల్లో గుణవృత్తిని గుర్తించిన భట్టోద్భటవామనాదులు ధ్వనిమార్గాన్ని కొద్దిగా స్పర్శించారు. (ధ్వన్యాలోకం పుట 31)—అంటూ ఆనందవర్ధనుడు వ్యంజనలో లక్షణను ఆవిర్భవించడానికి ప్రయత్నించాడు. భామహుని గుణసామ్య ప్రతీతి (కావ్యాలంకారం 2–80), దండి 'సమాధి'గుణం (కావ్యాదర్శం 1–93) వామనుని సాదృశ్యలక్షణ (కావ్యాలంకార సూత్రవృత్తి 4–3–8)–లక్షణను సమర్థించే అంశాలు. ఇన్నిటా సమానంగావున్న లక్షణం వాచ్యార్థ సామర్థ్యంమీద ఆధారపడి వుండటం.

3. 31. అర్థముఖ వాదంమీద ఒక ప్రశ్నే మిగిలింది. వాచ్యార్థం లేనిచోట్ల గీత శబ్దాదులు- సంగీతం, చేష్ట–ఇవి అవాచకాలు. కాని ఇక్కడ విశేషార్థ స్ఫురణవుంది. స్వప్న సన్నివేశానికి వాచ్యార్థం అసలులేదు. ఇలాంటిచోట్ల 'లక్షణ' మనకిచ్చే–వివరణ ఏమిటి ? అందువల్ల శబ్ద/అర్థదశల్ని సమన్వయించేమార్గం మరొక్కటి కావాలి.

3. 4. అనుమితి (అర్థాపత్తి) తర్కం

(ది లాజిక్ ఆఫ్ ఇన్‌ఫరెన్స్)

ఆలంకారికుల 'వాగ్' దర్శనానికి సమకాలికంగా పుట్టిన శాస్త్రీయ విమర్శ 'అనుమితి'దృష్టి. 1. 1.లో చూపబడ్డ చిత్రాన్ని తిరగవేసి అర్థం చేసుకొంటే అనుమితి వాదం అర్థమవుతుంది. మహిమభట్టు ఒకవైపు నైయాయికమార్గంతో, మరోవైపు భర్తృహరి 'పశ్యంతీ' దృష్టితో, మరోవైపు 'పరా' స్వరూప వివేకంతో చాలా 'కాంప్లెక్స్' విమర్శను పుట్టించాడు. తర్కం మేధావంతుల పని. వ్యవహార మార్గగ్రస్తుల్లు జరిపే చర్చల్లో (ఆధునిక పరిశోధనల్లోలాగా) తర్కానికున్నంత ప్రాధాన్యం అనుభవానికి ఉండదు. మహిమభట్టు ఈ కోవలోని మేధావి.

3. 41. శబ్దార్థాలపైన మహిముడి అభిప్రాయం చాలా విలక్షణమైంది. శబ్దం కేవలం సాధనం (ఇన్‌స్ట్రుమెంట్).

'శబ్దప్రయోగః ప్రాయేణ పదార్థ ముపయుజ్యతే
నహితేన వినాశక్యో వ్యవహారయితుం పరః'
(వ్యక్తివివేకం 1–37)

శబ్దానికి స్వతంత్ర స్థితిలేదు. అందుకే నామశబ్దాలన్నింటికీ క్రియాజన్యత్వాన్ని అంగీకరించాడు (1–10). అందువల్ల అర్థాన్ని తెలిపేది శబ్దంకాదు- దాన్ని సాధనంగా క్రియామూలశక్తి ('సత్త' అని వ్యక్తి వివేకపరిభాష 1–14) అర్థాన్ని ఉపాదిస్తోంది. ఇదే 'అర్థాపత్తి'.

'తస్మాన్నామ పదేభ్యోయః కశ్చిదర్థః ప్రతీయతే
నస సత్తామనాసాద్య శబ్దోవాచ్యత్వ మర్హతి' (1–18)

కాబట్టి శబ్దం పద, వాక్య భేదాల్ని మాత్రమే కలిగింది. (వర్ణం–అసలులేదు). ఈ రెండూ మూలమైన క్రియాశక్తినుంచే అర్థాన్ని గ్రహిస్తున్నాయి.

3. 42. అర్థం వాచ్యమని, అనుమేయమని రెండు రకాలు. శ్రుతిమాత్ర వ్యవస్థితార్థం వాచ్యం. అనుమేయం—

'తతఏవ అనుమితాద్వాలింగ భూతాద్ యదర్థాంతర
మనుమీయతే సోఽనుమేయః'

(వ్యక్తివివేకం పుటలు 39–40)

కాబట్టి రసపరిశీలనలో 'శబ్దశక్తి' అన్నమాటకు చోటులేదు– ఆ చోట క్రియామూలశక్తి ప్రవేశించింది.

అర్థాంతర ప్రతిభాసనంగా ఏది భావింపబడుతోందో అదంతా అనుమేయం–పరార్థానుమేయం (ఇన్‌ఫరెన్స్ ఆఫ్ ది కన్వెన్షనల్ మీనింగ్)

'యుక్తం త్రిరూపలింగాఖ్యయా పరార్థానుమితి కేవలంసంజ్ఞా భేదః' (1–24 వృత్తి)

3. 43. లింగ–లింగి, సాధన–సాధ్యభావాలు కావ్య వ్యవహారంలో కుదరడానికి లోచనం ఘటప్రదీప న్యాయాన్ని చూపింది.

'ప్రదీప లోకాదే లింగలింగి భావ శూన్యేఽపి హి
వ్యంగ్య వ్యంజక భావోఽస్తి' (లోచనం పుట 449)

ఘట ప్రదీప స్వరూపాన్నిగురించి భిన్న వ్యాఖ్యానాలున్నాయి. చిల్లులున్న కుండలో ఉంచబడ్డ దీపం–అని ప్రామాణికమైన నిరూపణం వుంది. (చూ. అ. సూ. 8).

4. 0. శబ్దార్థ ముఖపరిశీలన

(ఫార్మ్ ఎండ్ కంటెంట్ ఓరియంటెడ్)

వ్యంజన (ధ్వని), వక్రోక్తి మార్గాలు శబ్దాన్ని [–], అర్థాన్ని [+], రెంటినీ ప్రధానంగా గ్రహించాయి. మహిముని వాదమంతా ఆలోచనకు సంబంధించింది. కాని శబ్దం 'స్ఫురణా' రూపమైంది. అది పరావాగ్దశలోని భావం–ఉన్మీలన (వికసించడం)పొంది వాక్కుగా అవతరించడానికి సంబంధించింది. శబ్దోచ్చారణ మానవుడిలోని ప్రతిభాగుణం. ఇక్కడ తర్కం పనిచెయ్యదు. ఉచ్చారణ తర్వాతనే విమర్శలన్నీ.

'సా ప్రతిభానాను మీయమానా, అపితు ఇదాలేశేన
భాసమానేత్యర్థః' [లోచనం పుట 92]

4. 1. వేదోపనిషద్ వాఙ్మయం, రామాయణ భారతాలు చేసిన 'ఆత్మ' ముఖపరిశీలనమే 'వ్యంజన' పరిశీలనకు భూమిక. అందుకే కావ్యానికి 'ఆత్మ' ఏదన్న మీమాంసతో ధ్వన్యాలోకం మొదలుపెట్టింది. 'తత్' పదం వాడటం ద్వారా 'ఆత్మ' ను సూచించడం అద్వైత మార్గం (ప్రథమకారికలో 'తస్యర్థం' – అన్న ప్రయోగం)

కాశ్మీర శైవాగమ మార్గం లోకంలోని పరమేశ్వరాంశను గుర్తించడంలో శాంకరంకంటె వేరయిన అంశం ఒకటుంది. చిదానంద రూపుడైన మహేశ్వరుడు ఈ జగత్తుకు 'ఆత్మ' స్థానీయుడు. ఆ లోకంలో 'రసం' కావ్యానికి ఆత్మగా ప్రతిపాదింపబడటంలో ఈ ఆగమ రహస్యం వుంది.

'శివసూత్రా' లలో ఆత్మ ద్వివిధంగా నిర్వచింపబడింది – చైతన్యమాత్మా – చిత్తమాత్మా. విశ్వవ్యాప్తం – చైతన్యం. వ్యక్తి పరిమితం – చిత్తం. ప్రతీయమానం – చైతన్యం. వాచ్యం–చిత్తం. అందుకే వాచ్య ప్రతీయమానాలు(ఆత్మలుగా) రెండూ ప్రధానంగా గుర్తింపబడ్డాయి. (చూ. జయదేవ్‌సింగ్ 1977. పుట. 62)

'యోఽర్థః సహృదయ శ్లాఘ్యః కావ్యాత్మేతి వ్యవస్థితః
వాచ్యప్రతీయ మానాఖ్యౌ తస్య భేదావుభౌస్మృతౌ'

(ధ్వన్యాలోకం 1 2)

ఆత్మలు రెండుగా చెప్పడం అశాస్త్రీయం కదా! దీనికి వివరణం లోచనం ఇలా చెబుతోంది.

'...తదాహ సహృదయ శ్లాఘ్య ఇతి పరిక ఏవార్థో
ద్విశాఖతయా వివేకి భిర్విభాగ బుధ్యా విభజ్యతే'

(లోచనం పుట 42)

'శివదృష్టి' అన్న శైవాగమగ్రంథంలో

'శైవమతానుసారికి స్వాత్మజ్ఞానం శైవమతానుసారికి
వస్తువునల్ల కలుగుతుంది'

(చూ. భట్టాచార్య. ఎస్. 1964. పుట 53)

అని చెప్పబడింది. వ్యవహారంలో వస్తువు – శబ్దార్థ రూపంలో వుంటుంది. దాన్నే 'వాక్కు' గా వైదిక గ్రంథాలు విచారించాయి. దేవిగాను, ధేనువుగాను నిరూపించి స్తుతించాయి. (ధ్వన్యాలోకం 1–6 కింద లోచన బాలప్రియ వ్యాఖ్యానాలు చూడవచ్చు. ధేనుర్వాగస్మాసుపసుష్టు తైతు – వంటి వైదిక మంత్రాలు దీనికి సాక్ష్యం – ఋక్కు. 8–100–11)

బ్రహ్మాద్వయవాదులు కూడా శబ్ద ప్రాధాన్యం గుర్తించారు:

'న సోఽస్తి ప్రత్యయే లోకే యః శబ్దానుగమాదృతే
అనువిద్ధ మివ జ్ఞానం సర్వం శబ్దేన భాసతే'

(వాక్యపదీయం 1–124)

వాగ్ ధర్మం ఒకటుంది. అది ప్రచేతనం (ఇది వైదికమైన అభిప్రాయం) కాబట్టి వ్యక్తావ్యక్తాలకు అంకె వాక్కు. 1. 1. లో వేసిన బొమ్మలో ఈ అభిప్రాయమే వివక్షింపబడింది. అందుకే దేవీవాదుల ప్రకారం వాక్కు వ్యక్తమైన వైఖరిగా (శబ్దం), వ్యక్తావ్యక్తాలైన మధ్యమ, పశ్యంతులుగా (అర్థం–స్ఫోట). అవ్యక్తమైన పరగా (భావం) ఉంటోందని గుర్తించాల్సి వుంది (చూ. జాన్ వుడ్‌రాఫ్, 1958 పుటలు 218––26). దేవి ప్రకాశమని : స్వామి విమర్శమని వీరి రూపణం. ఒకటి ప్రవృత్తి (ఆవిర్భావం) మరొటి నివృత్తి (తిరోభావం) (→గుర్తు సూచించే గమనం ఈ అర్థాన్నే తెలుపుతుంది). ఈ రెంటి ఆవృత్తినీ వాళ్ళు 'వ్యంజన' మని పిలిచారు.

4.12 ఈ విరుద్ధ విషయ సమన్వయాన్ని సాధించడానికే శబ్ద – అర్థ శబ్దాలను ఆనందవర్ధనుడు చాలా విస్తృత పరిధిలో

నిర్మాణం చేసేవారి ఏకైక ఎన్నిక

చార్మినార్

ఏసి కొర్రుగేటెడ్ షీట్స్

మా ఉత్పత్తుల శ్రేణి :

- 'న్యూకర్' ఏసి కొర్రుగేటెడ్ షీట్స్
- ఫ్లెక్స్-ఓ-బోర్డు (ఆటోక్లేవ్డ్ ఏసి సాదా రేకులు)
- ఏసి ప్రెషర్ పైపులు-నీటి సరఫరా మరియు పంపిణీకి
- కేబుల్ డక్ట్స్
- ఆస్బెస్టాస్ మిల్లిబోర్డు
- హెసిల్ (థెర్మల్ ఇన్సులేషన్ బ్లాక్స్)

హైదరాబాద్ ఆస్బెస్టాస్

సిమెంటు ప్రొడక్ట్స్ లిమిటెడ్.,

సనత్‌నగర్, హైదరాబాద్-500 018

ఫ్యాక్టరీలు : హైదరాబాద్, ఏ.పి., బల్లభ్‌ఘర్, హర్యానా

ఆస్బెస్టాస్ సిమెంటు ఉత్పత్తులకు భారత్ అగ్రగామి విక్రేతలు, ఎగుమతిదార్లు

స్వీకరించాడు. అంతకు ముందున్న అన్ని శాస్త్రీయ వాదాలకూ అతీత మైన 'సహృదయ' తర్కాన్నీ, ప్రత్యభిజ్ఞా సూత్రాన్నీ ఆధారంగా, సర్వమానవగతమైన స్ఫురణా (ఇన్‌ట్యూషన్) వ్యాపారాన్ని ఆధారంగా వాగ్వ్యాపారంగా వ్యంజనాశక్తిని నిర్వచించాడు (చూ. కుంజున్ని రాజా 1975.)

లోచనం ఇలా నిర్వచించింది :

'తచ్ఛక్తి త్రయోఽర్థ జనితార్థావగమ మూలజాత తత్ప్రతి భాస పవిత్రిత ప్రతిపత్తృ ప్రతిభా సహాయార్థ ద్యోతకశక్తిః ధ్వని వ్యాపారం' (పుట 62- 63)

4.2 ఈ 'ద్యోతన' స్వభావం ఎక్కడా చెప్పబడలేదనే సందేహం పండితులకు కలుగుతుంది. ఇదే ప్రత్యభిజ్ఞా సిద్ధాంతంలోని మౌలికాంశం :

'స్మరణానుభవారూఢా సామాన్యాధికరణ్యధీః
సంస్కారేంద్రియజన్యావ ప్రత్యభిజ్ఞా ప్రకల్పితా'
— ప్రత్యభిజ్ఞా హృదయం. పుట 117

సంస్కారేంద్రియాల ద్వారా ఒకేసారి జరిగే వ్యక్తి విషయక బోధ (పర్సెప్షన్ – ది రికగ్నిషన్ ఆఫ్ ది రియల్ సెల్ఫ్ - అని జయదేవ్‌సింగ్ అనువాదం)

4.3. అభిధను అవగమనమని, లక్షణను ప్రతిభాసమని తాత్పర్యను బోధ అని, వ్యంజనను ద్యోతనమని — వింగడించటంలో ఆనందుని సూక్ష్మేక్షిక కనిపిస్తుంది. లింగ లింగి సమన్వయాన్ని, వాచ్యార్థబాధను, గ్రహిస్తూ వాచ్యార్థంలేని దశల్లోనూ — సమన్వ యించేలా అవివక్షితవాచ్య — వివక్షితాన్యపరవాచ్యంగా ధ్వనిని గుర్తించి విరుద్ధ మార్గాల మధ్య ఆనందుడు సమన్వయాన్ని చూపగలిగాడు. అసంలక్ష్యక్రమాన్ని గుర్తించడంతో 'శబ్ద' స్వాతంత్ర్యం స్థాపింప బడింది. (వివరాలకు చూ. బ్రహ్మనంద 1979 అ. 2) 'వ్యంజన' చేసిన ఈ సమన్వయాన్ని కావ్యప్రకాశం ఇలా గుర్తించింది.

సర్వేషాం ప్రాయశోఽర్థానాం వ్యంజకత్వమపీష్యతే
(కావ్యప్రకాశం 2–6)

4.4. శబ్దార్థ స్పర్ధ - కుంతకుడు

నైయాయికుల 'ఉపచార' నిర్వచనం కాశ్మీర వాదంలో కొంత అర్థ వివృతిని పొందింది. ప్రపంచగతి (మువ్‌మెంట్)లో పరమేశ్వర స్పంద (కించిచ్చలనమని స్పందకారిక అంటోంది) ఆభాస (రిఫ్లె క్షన్) ను పొంది కనిపిస్తుందన్నది స్పందవాదుల తర్కం. కుంతకుడు స్పందవాది. కాబట్టి శబ్దార్థగతిలో కనిపించే స్పర్థ (కంట్రాస్టివ్ మువ్‌మెంట్)ను సూత్రీకరించడానికి 'వక్రోక్తి జీవితం' (జీవితం — అనుప్రాణకం — అని జయరథుని వ్యాఖ్య) ప్రయత్నిం చింది. (చూ. అలంకార సర్వస్వ వ్యాఖ్య. పుట 9)

'స్పంద' తత్త్వం అవ్యక్త వ్యక్త దశల్లో భిన్నంగా ఉంటూ ఒకదానిలో మరొకటి ఔపచారిక లక్షణాన్ని(అప్పారెంట్ సిమిలిట్యూడ్) ప్రదర్శిస్తూ ఉంటాయి.

ఆత్మస్వరూప ప్రతీయమాన నిజధర్మం సామాన్యస్పందం [ఇంటర్నల్ స్టేట్].అనాత్మరూప ప్రభవోన్మీలన[మానిఫెస్ట్ ఎండ్ ఇన్‌ఫెస్ట్ రిలేషన్] రూపజ్ఞానం విశేషస్పందం [సెకండరీ స్టేట్] అందువల్ల లోక/కావ్య కర్మ ఒక వైచిత్ర్య చిత్రకర్మ. రెండు సమాం తర రేఖల్ని కలపడానికి కర్ణం [డయాగొనల్] కావాలి. ఆకర్ణస్థానం వక్రం [డీవియంట్]. కవి ఆస్థానంలో ఉంటాడని కుంతకుని నిరూ పణం. ఈ వైచిత్రి శబ్దార్థాలమధ్యనున్న ప్రభవోన్మీల ప్రక్రియద్వారా బయట పడుతోంది [1. 1.లో→గురు సూచించే గమనం ఇదే] దీన్ని వాచ్య [స్పోకెన్ ఆఫ్], వాచక [స్పీకింగ్] సంబంధమన్నాడు కుంతకుడు [చూ. జె. ఎఫ్. స్టాల్ వాక్యాలు 1969 ముందు ఉదా హృతమైనవి]– స్పష్టంగా ఇది అభిధామార్గంలోని వాచ్యవాచక సంబంధంకన్నా విలక్షణమైంది [చూ. అ. సూ. 9].

'ఇతి ఏవం విధం వస్తు ప్రసిద్ధం ప్రతీతమ్. యో వాచకః
స శబ్దః యో వాచ్యశ్చాభిధేయః సోఽర్థ ఇతి నమచ
ద్యోతక వ్యంజకావపి శబ్దౌ సంభవతః తద సంగ్రహాన్నా
వ్యాప్తిః, యస్మాదర్థ ప్రతీతి కారిత్వ సామాన్యా దుపచారా
త్తావపి వాచకావేవ. ఏవం ద్యోత్య వ్యంగ్యయోరర్థయోః
ప్రత్యేయత్వ సామాన్యా దుపచారాద్వా చ్యత్వమేవ. తస్మాద్
వాచకత్వం వాచ్యత్వంచ శబ్దయోర్లోకే సుప్రసిద్ధం–
యద్యపి లక్షణం తథావ్యస్మిన్ అలౌకికే కావ్యమార్గే
కవికర్మవర్త్మని అయమేత యోర్వక్ష్యమాణ లక్షణః
పరమార్థ కిమస్య పూర్వతత్త్వ మిత్యర్థః'
(వక్రోక్తి జీవితం, పుట 34)

ఉందువల్ల పరావాక్ పరిస్పందంగా శబ్దాన్ని దర్శిస్తే [అభిధా వాదుల్లోలేని లక్షణం] 'వ్యంజన'మన్న మరో దశను గుర్తించాల్సిన అవసరంలేదని కుంతకమతం [వక్రోక్తి జీవితం 1–40] ఈ పద్ధతి కూడా మార్గాంతరంగా అభిధా వ్యతిరేక మవటంవల్ల మహిమభట్టు వ్యంజన వక్రోక్తుల్ని రెంటినీ సమానంగా ఖండించాడు.
[వ్యక్తి వివేకం 1–73]

4. 5. శబ్దార్థ అభివ్యక్తి - అభినవులు

భరతమహర్షి రససూత్రాన్ని వ్యాఖ్యానించడానికి ఏ అభివ్యక్తి సూత్రాన్ని వాడుకొన్నాడో అదే సూత్రాన్ని కావ్యాత్మగా ఆనందుడు ప్రతిపాదించిన 'ధ్వని'లోని వ్యంజనా వ్యాపారాన్ని గుర్తించడానికి అభి నవులు వాడుకొన్నాడు [వ్యంజ్, వ్యక్తి, వ్యక్త–వీటిలోని ధాతువు అంజ్–అంజూ వ్యక్తి శ్లక్ష్ణకాంతి గతిషు అని నిఘంటువు]

రసమాత్రం ప్రసిద్ధం. దానికి అభినవ వివరణం ఇది. [సందర్భం–భట్టనాయక మతఖండనం. భట్టనాయకుడు 'వ్యంజన'ను అంగీకరిస్తూ 'ధ్వని'ని నిరసించాడు. భావ సంయోజనా వ్యంగ్య పర

సంవిత్తిగోచరః—ఇత్యాది భట్టనాయకుడి కారికను ఉదాహరిస్తూ అభినవులు ఇలా అంటాడు :]

'ఇతిత్ర వ్యజ్య మానతయా వ్యంగ్యో రక్ష్యతే. అనుభవేనచ తద్విషయ ఇతి మంతవ్యమ్'

[మా. నోలి 1968 పుట 12]

"భట్టనాయక ఎప్పారెంట్లీ కంసిడర్స్ రసాస్ మానిఫెస్టెడ్—సో దట్ ది థియెరీ ఆఫ్ మానిఫెస్టెడ్ ఈజ్ రాదర్ మెయిన్ టెయిన్డ్ దాన్ డిస్కార్డెడ్" [ట్రాన్స్‌లేటర్ నోలి పే. 51]

4. 6. సప్తమాధ్యాయంలో 'భావ' విషయ ప్రస్తావన భరతుడు చేశాడు. అభినవులు రెండు వ్యుత్పత్తులు 'భావ' శబ్దానికి చూపారు : ఇగి ధాతు నిరూపణం కాదు : ప్రక్రియాముఖ నిరూపణం.

1. భవంతి ఇతి బావాః [పుట్టేవి]

2. భావయంతి ఇతి భావాః [అనుభవింప చేసేవి]

[నాట్యశాస్త్రం. అ. 7. పుటలు 62–63]

ఆలోక లోచనాలు రెండూ భావాన్ని రెండుదశల్లో వ్యాఖ్యానించాయి :

1 శబ్దార్థగతంగా 2 వక్తృశ్రోతృముఖంగా. వాగ్వ్యవహారంలో–వక్త/శ్రోత–లలోని భావం [ఐడియా] వ్యవహారంలో శబ్దం/అర్థంద్వారా పుట్టేభావం [కాన్‌సెప్ట్]తో సమన్వయించడం జరుగుతోందని అర్థం.

నాకర్థమయింది—అనడం, మాటలు వాలవు—అనడం దీనికి ప్రబలమైన నిదర్శనాలు. ఇది ఎంత ప్రాచీన ఆలంకారిక దర్శనమో అంత నవ్యాతి నవ్యమైన వాగ్ వ్యవహారతత్త్వ సిద్ధాంతం. సరిగ్గా ఇలాంటి అభిప్రాయాన్నే ఆధునిక మనస్తత్త్వవేత్తా గుర్తించడం చూడవచ్చు:

"వాట్ ది ఆర్టిస్ట్ ఎయిమ్స్ ఎట్ ఈజ్ టు ఎవేకెన్ ఇన్ అజ్ ఈజ్ ది సేమ్ మెంటల్ కాన్‌స్టెలేషన్ యాజ్ దట్ విచ్ ఇన్ హిమ్ ప్రొడ్యూస్డ్ ది ఇంపెటస్ టు క్రియేట్"

[మోడ్స్ ఆఫ్ మయికేల్ ఏంజిలో – ఫ్రాయిడ్, సి. ఎఫ్. విగోట్‌స్కీ 1934 పు. 203]

4.7. ఈ అభిప్రాయ సర్వస్వాన్నీ నాట్యశాస్త్రం ఇలా సమీక్షించింది :

'వాఙ్మయానీహ శాస్త్రాణి వాఙ్నిష్ఠాని తథైవచ
తస్మాద్వాచః పరం నాస్తి వాగ్ఘి సర్వస్య కారణమ్'

(వాచికాభినయం 7–50)

ఈ రహస్యాన్ని పాతికేళ్ళ క్రితమే గుర్తించిన పాశ్చాత్య పండితులూ ఉన్నారు.

"యాజ్ ది యేన్షంట్ ఇండియన్ మయిట్ సే, ది అట్టరెన్సెస్ ఆఫ్ ది కాస్టర్ సాంగ్స్, ది లాంగ్వేజ్ ఆఫ్ ది గ్రేట్ పొయట్ ఎండ్ ది ఫార్ములె ఆఫ్ ది ఎటామిక్ ఫిసిసిస్ట్ ఆర్ ఆల్ ఇన్ సమ్ సెన్స్ మానిఫెస్టేషన్స్ ఆఫ్ ది సేమ్ డివయిన్ వాక్"

(జాన్ బ్రౌ 'సమ్ ఇండియన్ థియరీస్ ఆఫ్ మీనింగ్, 1953 పే 423.)

4.8. కార్ల్ బుహలర్ (1934), రోలాండ్ బార్త్స్ (1964) మొదలైన విమర్శక భాషా పరిశీలకులు చెప్పిన సిద్ధాంతాలు కూడా ఈ దర్శనానికి ప్రయోగతుల్యాలుగా ఉన్నాయి. (చూ. అ. సూ. 10)

అధోజ్ఞాపికలు

1 ఈ వ్యాసకర్త 1978, 79, 80 లలో ఆంధ్రపత్రిక ఉగాది సంచికల్లో రాసిన వ్యాసాలకు ఈ వ్యాసం పొడిగింపు. ఆలంకారికుల వాగ్దర్శనం వైదికమైన మార్గానికి సంబంధించింది. 'వాగ్ధేను'స్సు భావనా విశేషం — సరస్వతి, దేవీ నామాంతరాల్లో భరత ఆనందాభినవుల్లో ఒక నిర్దిష్ట మార్గంలో కనిపిస్తుంది. దీనికి చూ. బ్రహ్మానంద 'వాగ్ధేనువు' (రిఫరెన్స్‌లలో చూడాలి)

2 హెర్బర్ట్ రీడ్ ఒక వ్యాసంలో (1960 చూ. రిఫరెన్సులు) ఈ విషయాన్ని గురించి విస్తృతంగా చర్చించాడు. విజ్ఞాన శాస్త్రాభివృద్ధి అంతా 'స్ఫురణా' జన్యమనడానికి 'కాంట్' వాదాన్ని ప్రస్తావించాడు (చూ. పుటలు 24–25)

3 కుంజున్ని రాజాగారు తమ గ్రంథంలో (1969. చూ. రిఫరెన్సెస్) ఒక అనుబంధంగా (పుటలు 316–21) విస్తృతంగా భిన్న మార్గీయుల గ్రంథాల్ని, వేదాలను ఉదాహరించారు. కె. సి. పాండేగారి 1959, 1963 గ్రంథాల్లోనూ అలంకారమార్గ వివరాలున్నాయి.

4 పాశ్చాత్యదేశాల్లో 'ధ్వని' సిద్ధాంతచ్ఛాయ గలిగిన సూత్రం ఎందుకు పుట్టలేదనడానికి నోలి ఇచ్చిన వివరణం ఇది :

'ది మెయిన్ డిఫరెన్స్ బిట్వీన్ ఇండియా ఎండ్ ది వెస్ట్ ఈజ్ బేస్డ్ ఆన్ ది ఫాక్ట్ దట్ విత్ అస్ (ది వెస్ట్ - బ్ర.) దిస్ కన్‌సెప్షన్ (ఆఫ్ డిఫరెన్షియేటింగ్ బిట్వీన్ ది లిటరల్ ఎండ్ ది స్పిరిట్యువల్ మీనింగ్స్ ఇన్ లాంగ్వేజి యాజ్ – బ్ర.) హిచ్ గోన్ బాక్ టు ది అలెగ్జాండ్రియన్ స్కూల్ ఎండ్ ఎస్పెషల్లీ టు ఆరిజిన్స్ – హాజ్ రిమెయిన్డ్ రెస్ట్రిక్టెడ్ టు ది థియలాజికల్ స్పెక్యులేషన్. హాడ్ ఇట్ బీన్ డెవలప్డ్ ఇన్ ఎ లిటరరీ డయిరెక్షన్, వుయి వుడ్ హేవ్ హాడ్ ఎ సార్ట్ ఆఫ్ కవుంటర్ పార్ట్ టు ది కన్సెప్షన్ ఆఫ్ ఆనందవర్ధన'(పో XXXIV 1968)

5 అరవిందులు 'ఆన్ ది వేద' (1956) అనే గ్రంథంలో 'సైకలాజికల్ అప్రోచ్ టు వేద' మీద చేసిన విస్తృత చర్యలు ఈ విషయాన్ని స్థాపిస్తాయి.

6 ధ్వన్యాలోకంలో 4 ఉద్యోతాలు వున్నాయి. లోచన వ్యాఖ్య చేస్తూ ప్రతి ఉద్యోతానికి చివరా వరసగా పరా—పశ్యంతి—మధ్యను వైఖరుల్ని స్తుతించాడు. ఆయా ఉద్యోతంలో వున్న విషయ సారమంతా ఒకో వాక్కుకి అన్వయించాడు. కౌలమార్గతంత్రికం. (కాబట్టే బొమ్మ త్రిభుజాకారంలో వుంది).

7 అరిష్టోటిలుతో మొదలైన అలంకారిక దృష్టి అతని 'మెటఫర్' నిర్వచనంలో రూపుదిద్దుకొన్నది. రీడ్ (1968) ఈ నిర్వచనాన్ని మనకు అందించాడు: క్రింద 'పర్సెప్షన్' అంటే 'ప్రతిభాననమే.'

'మెటఫర్ ఈస్‌ది సింథసిస్ ఆఫ్ సెవరల్ యూనిట్స్ ఆఫ్ అబ్సర్వేషన్ ఇంటు వన్ కమాండింగ్ ఇమేజ్ : ఇట్ ఈస్ ది ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఎ కంప్లీట్ అయిడియా నాట్ బయి ఎనాలిసిస్, నాట్ బయి ఆబ్‌స్ట్రాక్ట్ స్టేట్‌మెంట్, బట్ బయి ఎ సడెన్ పర్సెప్షన్ (గీతలునావి - బ్ర)ఆఫ్ ఏన్ ఆబ్జెక్టివ్ రిలేషన్...' రీడ్ (పొయెటిక్స్ XXII పే.16–17; 23, 1968)

8 చూ. ధ్వన్యాలోకము. పుటలు 420–21, వాక్యపదీయం 2-298, కె. కృష్ణమూర్తిగారు (1974) ప్రచురించిన నూత్నధ్వన్యాలోక ప్రతిలో ఈ ఘటప్రదీప చర్చ విస్తారంగా వుంది. కాని ఆయన కూడా 'ఘటమును వ్యక్తముచేయుచున్న' అనే అభిప్రాయాన్నే అంగీకరిస్తారు (పుటలు 376–77) నానాచ్ఛిద్ర ఘటోదరేత్యాది శ్రీ శంకర దక్షిణమూర్తిస్తవం ఈ రచయిత చూపిన వివరణకు నిరూపణం.

9 కుంతకుడి వాదాన్ని కేవలం అభిధాదశకు చెందిందిగ భావించి కృష్ణచైతన్య చేసిన వాదం కొంత ఆలోచించాల్సివుంది. 'ఇన్‌దట్ వుయి సీడ్‌నాట్ ఈవెన్ మూవ్ ఆన్ టు పర్—పోర్ట్ ఫ్రమ్ డినొటేషన్' (శాన్‌స్క్రిట్ పొయెటిక్స్, పే. 124, 1965)కుంతకుడి కాశ్మీర శైవాగమ మార్గాన్ని ఆధారంగా గ్రహించేవుంటే ఈ అభిప్రాయం మరోలా వ్యక్తమై ఉండవచ్చు.

10 'స్టైయిలిస్టిక్స్' అన్న ఒకశాఖ ఇటీవలి సంవత్సరాల్లో పాశ్చాత్య దేశాల్లో వృద్ధిపొందింది. అది 'లింగ్విస్టిక్స్'లో ఒక ఉపశాఖ మాత్రమేనని కొందరభిప్రాయ పడటంవుంది. ఈ సమస్యను తేల్చుకోవడానికి 1969లో 'విల్లా సెర్బెల్లోనీ'లో ఒక సదస్సు జరిగింది. శైలిని నిర్వచించడానికి: వివరించడానికి ఇప్పటిభాషా శాస్త్ర సిద్ధాంతంలోని అపమర్థతను, అసమగ్రతను ఆ సదస్సు నిరూపించింది. ఆమోదించింది. భాషలోని ఆలంకారికతను కూడా నిర్వచనగతంగా స్వీకరించాలని ఆ సదస్సులో పండితులభిప్రాయపడ్డారు. (చూ. వివరాలకు సేమూర్ ఛాట్‌మాన్, 1971)

రిఫరెన్సులు

(ఎ) బ్రహ్మానంద, హెచ్. ఎస్. : 'సమాస నిర్మాణంలో లక్షణ స్రవంతి, మార్చి (1978)

,, 'వ్యంజన మాత్రం' పిహెచ్.డి. గ్రంథం. (1979)

,, 'భారతదేశంలో భాషా శాస్త్రం' ఆ. ప. ఉ. సం. (1978)

,, 'వాగర్థాద్వైతం' ఆ. ప. ఉ.సం. (1979)

,, 'వాక్కు భాష' ఆ. ప. ఉ. సం. (1980)

(బి) సంస్కృత గ్రంథాలు

అభినవగుప్తుడు : 'అభినవ భారతి' (చూ. నాట్యశాస్త్రం / భరతుడు)

,, 'లోచన వ్యాఖ్యానం' (ధ్వన్యాలోకాంతర్గతం. చూ. ఆనందవర్ధనుడు) (ఉద్భటుడు లోచనం నుంచి ఉదా.)

ఆనందవర్ధనుడు : 'ధ్వన్యాలోకమ్', పండిత పట్టాభిరామశాస్త్రి పరిష్కృతి. చౌఖాంబా ప్రచురణ. వారణాశి (1940)

కృష్ణమూర్తి. కె (సం) ఆంగ్లం, ధార్వాడా యూనివర్సిటీ ప్రచురణ (1974)

కుంతకుడు : 'వక్రోక్తి జీవితమ్', రాధేశ్యామ్‌మిశ్రాగారి హిందీ అనువాదం, ఉపోద్ఘాతం, చౌఖాంబా ప్రచురణ (1967) (స్పందకారిక ఇందులోంచి ఉదా.)

గౌతముడు : 'న్యాయ సూత్రాలు', సతీష్‌చంద్ర విద్యాభూషణుల ఆంగ్లానువాదం. మున్షీరామ్ మనోహరలాల్ ప్రచురణ, న్యూఢిల్లీ(1975

దండి : 'కావ్యాదర్శమ్', భండార్కర్ ఓరియంటల్ ఇన్స్టిట్యూట్ ప్రచురణ, పూనా (1938)

ధనికుడు : 'దశరూపక వ్యాఖ్యానం' (చూ. భోజుడు)

భట్టనాయకుడు : 'హృదయ దర్పణం' (చూ. అభినవ భారతి)

భరతుడు : 'నాట్యశాస్త్రమ్' మన్‌మోహన్‌ఘోష్ (సం), మనీషా గ్రంథాలయ ప్రచురణ (1967)

భర్తృహరి : 'వాక్యపదీయమ్', అభ్యంకర్, కె. పి., లిమాయే వి. పి. (సం), పూనా సంస్కృత ప్రాకృత ప్రచురణలు న్యూఢిల్లీ (1965)

భామహుడు : 'కావ్యాలంకారమ్', నాగనాథశాస్త్రి ఆంగ్లాను వాదం, మోతీలాల్ బనార్సిదాస్, న్యూఢిల్లీ (1970)

భోజుడు : 'శృంగార ప్రకాశ', పి. రాఘవన్ (సం. ఆంగ్లం) పునర్వ్యసు ప్రచురణ, మద్రాసు (1963)

మమ్మటుడు : 'కావ్యప్రకాశమ్', ఆర్. సి. ద్వివేది (ఆంగ్లాను వాదం)మోతీలాల్ బనార్సిదాస్ ప్ర.(1966)

మహిమభట్టు : 'వ్యక్తివివేకమ్', (కారికలు 'మహిమభట్ట' అన్న హిందీ గ్రంథం నుండి ఉదా.) వ్రజ్ మోహన్ చతుర్వేది. ఢిల్లీ (1967)

రుయ్యకుడు : 'అలంకార సర్వస్వమ్, (జయరథ వ్యాఖ్యతో) గిరిజాప్రసాద్ ద్వివెది (సం) నిర్ణయసాగర్ ప్రచురణ (1939)

వామనుడు : 'కావ్యాలంకార సూత్రవృత్తి', పూనా ఓరియంటల్ సీరీస్ (1928)

విశ్వనాథుడు : 'సాహిత్య దర్పణమ్', వేదంవారి ఆంధ్రాను వాదం, మద్రాసు (1954)

(సి) ఆంగ్లగ్రంథాలు, వ్యాసాలు

Ananda Coomara Swamy — The Dance of Shiva, Sagar Publications (1918 repr. 1956)

Aurobindo — 'On the Veda', Aurobindo Ashram Pub. (1956)

Barthes, Roland — 'Elements of Semiology', Cape Editions, London (1964/67)

Bhattacharya S.P. — 'Corner Stones of Rasa ideology and 'Saiva Darsana of Kashmir' (1964)

Brough, John — 'Theories of General Linguistics in the Sanskrit Grammarians. T. P. S. (1951) (See Staal 1972)

" — 'Some Indian Theories of Meaning', T. P. S. (1953. see Staal 1972)

Buhler, Karl — 'Sprach theories (Jena 1934) (See Chatman 1971)

ఉగాది పండుగ సందర్భములో మా ఖాతాదారులకు శ్రేయోభిలాషులకు హృదయపూర్వక అభినందనలను తెలియజేస్తూ సరసమైన ధరలకు నాణ్యమైన ప్రింటింగ్ ఇంకులను సరఫరా చేయగలమని హామీ ఇస్తున్నాము !

నాణ్యమైన లెటర్‌ప్రెస్, ఫోటో ఆఫ్‌సెట్, లితోగ్రాఫిక్, రోటరీ మొదలగు ప్రింటింగ్ ఇంక్స్ మరియు ప్రింటింగ్ ఎయిడ్స్‌లకు మా ప్రత్యేకత

కాంతి ప్రింటింగ్ ఇంక్స్ ప్రైవేట్ లిమిటెడ్

ఆఫీసు :
అంజనేయ పంతులు వీధి
లబ్బీపేట, విజయవాడ-520010
(ఫోన్ నెం. 72060)

ఫ్యాక్టరీ :
పిచ్చయ్య వీధి,
లబ్బీపేట, విజయవాడ-520010
(ఫోన్ నెం. 74083)

Chatman, Seymour (ed), 'Literary Style', O U P (1971)

Gnoli, Raniero 'Aesthetic Experience According to Abhinava Gupta', Chowkhamba pub (1968)

Hawkes, Terence 'Structuralism and Semiotics', Methean & Co. London (1977)

Hjemslev, Louis 'Prolegomena to a theory of language', F. J. White field (tr. Eng) Univ. of Wisconsin press (1961)

Jakobson, Roman 'Why mama and papa ?—Some studies on Child language and aphasia', Monton (1971)

Jesperson, Otto. 'Mamma and Papa—some fundamental problems'—Language, its nature and development and Origin(1922, repr. London(1964)

Jung C. J. 'Psychological Types', Routledge and Kepan Paul (1953)

Malinovsky, B. 'Coral Gardens and their magic'' George Allen & Unwin Ltd London (1935) from Chatman (1971)

Pandey K. C. 'Comparative Aesthetics', Chowkhamba Skt. Series (1959)

'Abhinava Gupta', Chowkhamba Skt. Series (1963)

Piaget, Jean 'The language and thought of the child', Meridian Books, New-York (1966)

Raja, Kunjunni 'Indian Theories of Meaning' Adyar Library series (1963, 69, 77) 'Vyanjana-Suggestive function of Language', Annals of the O. R. I. Madras (1975)

Renou, Louis 'Les connexions entre le rituel et la grammaire en Sanskrit', (1941-42) (see Staal, 1972)

" 'Grammaire et Poetique en sanskrit' (1961) (see Staal 1972)

Singh, Jayadev 'Pratyabhijna Hrdayam', Motilal Banarsidas Pub. (1977)

Staal, J. F. 'Sanskrit philosophy of Language' in C. T. L. 5 (1969)

" 'A Reader on the Sanskrit Grammarians', M I T Press (1972)

Vigotsky L. S. 'Thought and speech' (1934) in Sal Saporta (ed) (1966)

Woodroffe John 'The Garland of Letters', Shri Ganesh Pub. Co. (1958)

నిద్రపోయేవేళ

శ్రీ కొడవంటి లీలామోహనరావు

నిద్రపోయేవేళ
ఏమిచేస్తున్నావని అడక్కు —
సుప్తసాగర గర్భంలో
కలల తిమింగిలాల వేట.

సప్తాశ్వాల స్వారీలో
పట్టుతప్పి నేల కొరిగే తరుణంలో
వేసుపెట్టే చావుకేక
మూరడుగుల దూరాన వింటావు.

సుళ్ళుతిరిగే కళ్ళల్లో
ఎగజిమ్మిన రక్తం
చూడదలిస్తే అడుగు
పొద్దుతిరుగుడు పువ్వు చూపిస్తుంది.

అభినందనలు!



బ్యాంక్ ఆఫ్ బరోడా గిఫ్ట్ చెక్
అభినందనలిచ్చే కొత్త తీరు

కానుక ఎంచుకోవడం ఇక ఎంతో తేలిక
నగదు ఇవ్వడంకన్న మరి ఎంతో మేలు ఇక

బ్యాంక్ ఆఫ్ బరోడా ఏ శాఖకైనా సరే వచ్చి గిఫ్ట్ చెక్ కొనుక్కోండి,
మీకిదే స్వాగతం. ఇవి నాలుగు రకాల విలువల్లో లభిస్తాయి—రు. 101, రు. 51,
రు. 21, రు. 11. నిజానికి మీరు యిలాంటి మొత్తాల్నే పెళ్ళిళ్ళకీ,
పుట్టిన రోజుకీ, యింకా ప్రత్యేకమైన సమయాల్లోనూ యిస్తూ వుంటారు.

ఇవి తీసుకునే వ్యక్తి (ఆ వ్యక్తికి బ్యాంక్ ఆఫ్ బరోడాలో ఖాతా
ఉండవలసిన అవసరం లేదు) తన చెక్కును ఏ శాఖలోనైనా సరే నగదుగా మార్చుకో
వచ్చును లేదా ఏ బ్యాంకులోనైనా జమ చేసుకోవచ్చు.

బ్యాంక్ ఆఫ్ బరోడా గిఫ్ట్ చెక్ కొనండి. అభినందనలు యిచ్చే
కొత్త తీరును అమలులో పెట్టండి.

బ్యాంక్ ఆఫ్ బరోడా
(భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ)

ULKA/BOB/GC-2-TEL

శ్రీ పి. యస్. శాస్త్రి

ఉటోపియా 2081!

మళ్ళీ ఉద్యోగం పోయింది! విశ్వనాథానికి చిరాగ్గావుంది! ఎన్ని సార్లిలా? ఈ "లీవ్ వేకెన్సీ టెంపరరీ" వుద్యోగాలనుంచి తనకు విముక్తిలేదా? ఈ జన్మకు తను పెర్మనెంటు వుద్యోగంలో స్థిరపడ లేడా? విసుగు—కోపం—నిస్పత్తువ—నిస్సహాయత — విశ్వనాథాన్ని ముంచెత్తుతున్నాయి.

మళ్ళీ ఎన్నాళ్ళు పడుతుందో మరో టెంపరరీ వుద్యోగం దొరక డానికి! సగటుమనిషి భారతదేశంలో యాభైయేళ్ళు జీవిస్తాడంటారు! అందులో సగంపైన చదువుకోవడంలో, ఉద్యోగాల వేటలో గడిచిపోతే యింక జీవితంలో సారం యేం వుంది? ఇటువంటి గొడవలు, గోలలు లేనికాలంలో పుట్టివుంటే ఎంత హాయిగా వుండేదో! అసలీ గోలలు లేని లోకం లేదా ఎక్కడా?

ఎండలో నీరసంగా కాళ్ళీడ్చుకుంటూ నడుస్తున్న విశ్వనాథానికి తల తిరుగులున్నట్టనిపించింది...కళ్ళు చీకట్లు కమ్మాయి. చాప చుట్టలా క్రిందపడ్డాడు.

ఎంతోసేపటికి కళ్ళు తెరచిన విశ్వనాథానికి తన మనస్సంతా ఆనందంతో నిండి, శరీరం తేలికై, ఎక్కడికో తేలిపోతున్నట్టు అని పించింది. వంటికి పరుపు మెత్తగా తగులుతోంది!

గదిచుట్టూ ఎటు చూసినా పాలరాతితో చేసినట్టున్న తెల్లటి గోడలు మెరిసిపోతున్నాయి. గది గుమ్మాలకు మల్లెపూలంత తెల్లటి తెరలు! అవి పాతకాలపు కథల్లో వర్ణించే చీని చీనాంబరాలో, ఢక్కా మస్లిన్‌లో తెలియడంలేదు!

ఎక్కడనుండో మంద్రస్థాయిలో మనోహరమైన సంగీతం వినిపిస్తోంది. ఆ సంగీతం ఎంతో ఆనందం కలిగిస్తూ ఎన్నిరోజులేనా, నిద్రాహారాలు మాని అలా వినాలనిపిస్తోంది!

తన ఆనందాన్ని ఎవరితోనేనా పంచుకుంటే బావుండుననిపిం చింది విశ్వనాథానికి. అసలు తను ఆ గదిలోకి ఎలా వచ్చాడో తను బ్రతికి వున్నాడో, చచ్చిపోయి మరో లోకం చేరాడో కూడా తెలుసు కోవాలనిపించింది.

అతనికి ఎవరినేనా కలుసుకుని మాట్లాడితే బావుండుననిపిం చిన మరుక్షణమే, ఎవరో ఆ గదివైపు నడిచివస్తున్న శబ్దం విని పించింది!

ఆ వచ్చినవాళ్ళు అత్యంత సుందరంగావున్న యువతులు! వాళ్ళు విశ్వనాథం చూసిన సినిమాల్లోని దేవకన్యల్లా వున్నారు! వడ్డాది పాపయ్యగారి బొమ్మల్లా వున్నారు!

"నేనెక్కడ వున్నాను? మీరెవరు?" ఎంత వద్దనుకున్నా, సినిమాల్లోని డైలాగుల్లానే అడిగాడు వారిని విశ్వనాథం.

"నువ్వు కోరుకున్న లోకంలో వున్నావు! మేము నీవు కోరు కున్న సుఖాలను అందించడానికి వచ్చినవాళ్ళం!" ముసిముసిగా నవ్వుతూ వాళ్ళు తమ చేతుల్లోని బంగారు పళ్ళేరాలను అక్కడి దంతపు బల్లలమీద పెట్టారు. వాటినిండా పన్నజాజుల దండలు, కస్తూరి జవ్వాజిలాంటి సుగంధద్రవ్యాలు, చందనం, వగైరా లున్నాయి!

"...వీళ్ళెవరు? తెలుగులోని గొప్ప నాటక కర్తల డైలాగు ల్లోలా యింత గుంభనగా, గంభీరంగా మాట్లాడుతున్నారేమిటి? అడిగినదానికి తిన్నగా జవాబివ్వకూడదూ?" తనలో తనే విసుక్కు న్నాడు విశ్వనాథం.

"అడగ్గానే తిన్నగా జవాబిస్తే సంభాషణలో సాగనుపోతుంది. వినేవాళ్ళకి సస్పెన్సు పోతుంది! అందుకే తిన్నగా జవాబివ్వకూడదు! అలా జవాబివ్వనందుకు నువ్వు మనస్సులో కూడా విసుక్కోకూడదు!" నవ్వుతూ అందో అందాల సుందరి!

విశ్వనాథం ఖంగుతిన్నాడు! తన మనసులో ఆలోచనలు, పెదవి దాటి మాటలుగా వెలువడకుండానే వీళ్ళు చదివేసి జవాబులు చెప్పే స్తున్నారు! చాలా అసాధ్యుల్లా వున్నారు! వీళ్ళు ఇలా మనసులో మాటలు చదివేస్తూంటే తనకు చాలా కష్టం! మనసులో పుట్టే 'సెక్స్' గురించిన వెధవాలోచనలను పసిగట్టేరంటే వాళ్ళు హూనం చేసెయ్యగలరు?

"నిజమే! అసాధ్యులమే! నువ్వు జాగ్రత్తగా వుండటమే మంచిది!" మరో అమ్మాయి అంది నవ్వుతూ!

"బ్రతికించారు! ఆ తరువాత విషయం గురించి ప్రస్తావించ లేదు!" అనుకున్నాడు విశ్వనాథం.

"నువ్వు సిగ్గుపడుతున్నావనే ప్రస్తావించలేదు!" మరో అమ్మాయి అంది అతనికేసి చిలిపిగా చూస్తూ!

పాతికేళ్ళ విశ్వనాథం పదేళ్ళ కుర్రవాడిలా ముడుచుకుపోయాడా మాటలకి!

"పాతికేళ్ళ యవ్వనంలోఉన్న కుర్రాడివి! అలా ఆడపిల్లలా సిగ్గుపడిపోతున్నావేమిటి? కమాన్ యంగ్ మాన్! మాటలు రావా నీకు? అందమైన అమ్మాయిలు చుట్టూ పరివేష్టించివుంటే మీ జానపద సినిమాల్లో మహారాజుల్లా పరిచర్యలు చేయించుకోవాలను కున్నావుగా? ఎన్నోసార్లు కలలు కన్నావుగా? ఇంతాచేసి అలాంటి

పరిస్థితుల్లో మూగగా మారిపోయావేమిటి? ఏం మగాడివయ్యా నువ్వు?''

ఓ అందాల చిన్నది జయమాలినిలా కవ్వించింది అతన్ని!

అప్పటికి కొంచెం తేరుకున్నాడు విశ్వనాథం!

''అన్నీ నిజమే కాని అమ్మాయిలూ! మీ మనసుల్లోని ఆలోచనలు నాకు తెలియకుండా నా మనస్సులోని మాటలు మాత్రమే మీకు తెలియచెయ్యటం అన్యాయంకాదూ?'' చిరునవ్వుతో అన్నాడు.

''అమ్మయ్య! మమ్మల్నిచూసి మైమరచి మాట పడిపోయిందేమో, డాక్టరును పిలవాలేమో అనుకున్నాను! ఫరవాలేదు!'' ఓ చిన్నది చిలకలా పలికింది.

''పెద్ద! మీరంత గొప్పగా యేం లేరు! మా జయప్రద, జయసుధ, శ్రీదేవిలు మీకంటే అందంగానే వుంటారు మా సినిమాల్లో! మీరు వాళ్ళముందు దిసికట్టే!'' రోషంగా అన్నాడు విశ్వనాథం!

''జననీ జన్మభూమిశ్చ...'' అని మొత్తానికి నువ్వు పుట్టిన తెలుగుదేశం, తెలుగుజాతి, తెలుగు సినిమాలమీద నీకున్న అభిమానానికి సంతోషించాం! మా ఆతిథ్యం స్వీకరించు! ఆ తర్వాత నీ ప్రశ్నలకు జవాబులు మెల్లిమెల్లిగా తెలుసుకుందువుగాని!

ఆ అమ్మాయిలు అతనిమీద పన్నీరు జల్లుతూ, చిరునవ్వుల పువ్వుల్తో కొడుతూ, సన్నజాజుల, మల్లెపూల దండలతో అతన్ని అలంకరించి; అతను ఎప్పుడూ తిని వుండని రకరకాల పరిమళాలతో, అలౌకికపు రుచులతో నిండివున్న పదార్థాలను పళ్ళేలలో పెట్టించి, కొసరి కొసరి తినిపించారు!


ప్రక్కన కూర్చుని హాస్యాలాడియూ, చతురోక్తులతో అతన్ని తన్మయుణ్ణి చేసారు.

అలా ఎంతసేపు గడిచిందో అతనికే తెలియదు. కళ్ళు మూతలు పడుతూంటే ఓ అందాల సుందరిని చెయ్యి పట్టుకుని మీదకు లాక్కున్నాడు. ఆమె కాదనకుండా అతని కౌగిలిలో కరిగి పోయింది!

ఇలా ఎన్నాళ్ళు గడిచాయో కూడా మొదట విశ్వనాథం గుర్తుపెట్టుకోడానికి ప్రయత్నించలేదు. కాని కొన్నాళ్ళుపోయాక యీ జీవితం విసుగెత్తించినట్టనిపించేసరికి మళ్ళీ పాత ప్రశ్నను వాళ్ళమీద ప్రయోగించాడు.

''అబ్బ! అరిగిపోయిన గ్రామఫోను రికార్డులా అస్తమానం ఆ ప్రశ్న లెందుకు? ఇది యేదో ఓ లోకం! మేం ఎవళ్ళమో, యీ లోకంలోకి నీవెలా వచ్చావో, యీ ప్రశ్నలన్నీ యెందుకు నీకు? అన్ని ప్రశ్నలు, ఆలోచనలు మాని, సుఖంగా వుండలేవు? ఏం మనుషులో ఏమిటో! సుఖం లేనన్నాళ్ళు సుఖం కావాలో అని గోలకెత్తుతారు! తీరా ఆ సుఖం అనుభవంలో కొచ్చేసరికి సమస్త ప్రశ్నలూ వేస్తారు! అన్ని అనుమానాల్తో బాధపడలేరు! మళ్ళీ ఉదయం సాయంత్రం 'నిష్కామకర్మ' అంటూ భగవద్గీతలో శ్లోకాలు వల్లిస్తారు. అటువంటి ఓ నిష్కామకర్మగానే 'సుఖపడటం' చెయ్యలేరు!''

మా అభిమానులు, ఖాతాదారులు, శ్రేయోభిలాషులకు
నూతన తెలుగు సంవత్సరాది శుభాకాంక్షలు.



విసుక్కుంది అతని అందాల ప్రేయసి !

ఆ దెబ్బకు హడిలిపోయాడు విశ్వనాథం ! మళ్ళీ కొన్నాళ్ళు ప్రశ్నలు వేయలేదు !

కాని యీ జీవితం అతనికి విసుగెత్తి సాగింది. మళ్ళీ వోరోజు "మీరెవరు? నే నెందుకిక్కడ కొచ్చాను ? ఎలా వచ్చాను ?" అన్న ప్రశ్నల్ని మళ్ళీ వేశాడు !

"పోనీ చెబుదామే ! చెప్పకపోతే బెంగతో చచ్చిపోయేలా వున్నాడు!" ఆ సుందరీమణుల్లో వో అమ్మాయి అంది.

"సరే నీ యిష్టం !" అయిష్టంగానే ఒప్పుకున్నారు మిగిలిన వాళ్ళు.

"నువ్వెప్పుడేనా 'టైమ్ మెషిన్' అన్న హెచ్. జి. వెల్స్ కథ చదివావా?" ఓ అమ్మాయి ప్రశ్నించింది అతన్ని.

"విన్నాను ! కథ బాగుందని చాలాసార్లు అనుకున్నాను. అలా జరిగితే ఎంత బావుంటుందో అని కలలు గన్నాను !" విశ్వనాథం విస్మయంతో అన్నాడు, టైమ్ మెషిన్‌కూ వీళ్ళకూ సంబంధం ఏమిటో తెలియక.

"అందులోవున్న టైమ్ మెషిన్‌లాంటిదాన్ని మీ ఇండియా లోనే వున్న వొక శాస్త్రవేత్త తయారుచేసాడు. అది ఎవరిమీదైనా ప్రయోగించడానికి భయం వేసిందాయనకి. చివరకి నువ్వు కనిపించావు. నీమీద ప్రయోగించాడు ! ఆ 'మెషిన్' కాలంలో ముందుకూ వెనక్కూ వెళ్ళగలదని నీకూ తెలుసుగదా! అలా నువ్విప్పుడు 'ఇండియా క్రీ. శ. 2081'లో వున్నావు. అంటే మేమంతా క్రీ. శ. 2081 వాళ్ళం! నువ్వు క్రీ. శ. 1981లోంచి హటాత్తుగా 2081లోకి అడుగుపెట్టడంవల్ల నీలో పాత వాసనలు పోలేదు !"

ఓ అమ్మాయి వివరించింది అతనికి.

విశ్వనాథానికంతా వింతగావుంది. 'వెల్స్' సరదాగా కథ అల్లాడని అనుకున్నాడు గాని తను అది సాధ్యపడుతుందని ఎప్పుడూ అనుకోలేదు.

అసలు వీళ్ళు చెప్పిందంతా నిజమేనా ? ఇదంతా తనమీద ప్రయోగించబడుతున్న వో పెద్ద ఇంద్రజాలం కాదుగదా ! లేక తను యేదేనా పెద్ద కలను కంటున్నాడా ? వీళ్ళు తాము చెప్పినట్టుగా '2081'లో వాళ్ళా లేక మహాభారతం కథలో నాగకన్య ఉలూచి అర్జునుణ్ణి నాగలోకానికి తీసుకుపోయినట్టు తనమయిక్కడికి యెత్తుకు వచ్చిన కామపిశాచులా ?

విశ్వనాథం తనలో తనే గుంజాటన పడుతున్నాడు.

"నీ అనుమానాన్నిప్పుడే పటాపంచలు చేస్తామోయ్ విశ్వనాథం!" మరో అమ్మాయి అంది అతని చెయ్యి పట్టుకు లాగుతూ!

మరో అమ్మాయి హటాత్తుగా అతనిబుగ్గ పట్టుకు కొరికింది మెత్తగానే!

"అమ్మా!" అని బాధతో బుగ్గ తడుముకున్నాడు విశ్వనాథం!

"కనుక నువ్వు కలగనటం లేదని నీ కర్థమైందికదా!" మరో సుందరి కిసుక్కున నవ్వింది.

"బైటకు రా! యిక్కడి వింతలు చూపిస్తాం !" ఆ అమ్మాయిలు అతన్ని మృదువుగా ప్రక్కమీంచి లేపి నూతన వస్త్రాలతోటీ, పూల హారాలతోటి, సుగంధ ద్రవ్యాలతోటి అలంకరించారు.

"ఆంధ్రుల అభిమాన సినిమా హీరోలకంటే గొప్ప అదృష్టం పట్టింది నాకు!" విశ్వనాథం మురిసిపోయాడు, బయటకు నడుస్తూ.

ఎదురుగా పెద్ద మైదానం ! వెన్నెల్లాంటి మెత్తటి కాంతి అంతటా ఆవరించివుంది. ఆ మైదానంలో రంగురంగుల పక్షులు, చక్కటి కంఠంతో కూస్తూ ఎగురుతున్నాయి. రంగురంగుల హరివిల్లులు అన్నివైపులా మెరుస్తున్నాయి దిగంతాలలో ! దివ్యనాదాలు అన్నివైపుల్నించీ వినిపిస్తున్నాయి.

"ఆ పక్షులు మేం తయారుచేసినవే ! ఆ హరివిల్లుల్ని యెప్పుడుపడితే అప్పుడు ఆకాశంలోకి ప్రసరించగలం ! చంద్రుడు లేకుండా వెన్నెలని సృష్టించగలం ! మధుర నాదాల్ని యెంత దూరమైనా సమ్మోహనకరంగా పంపి వినిపించగలం !"

గర్వంగా చెప్పింది ఓ సుందరి !

ఓవైపున ఆ మైదానంలో పెద్దపందిరి వేసివుంది. వెండి స్తంభాలకు బంగారు తోరణాలు కట్టివున్నాయి. పందిరినుండి వజ్రాలూ, మాణిక్యాలూ, మరకతాలు, నీలాలూ వ్రేలాడగట్టివున్నాయి.

వాటిని చూస్తూనే విశ్వనాథం అదిరిపడ్డాడు.

"అవి నిజం వెండి, బంగారు వస్తువులే ! ఆ మరకత మాణిక్యాలు అన్నీ నిజమైనవే! కాకపోతే వాటిని కృత్రిమంగా తయారుచేశాం ! వాటిని టన్నుల్లో చవగ్గా ఉత్పత్తిచేసేసరికి, వాటిని కొనేవారూ, అమ్మేవారూ లేరు ! ప్రజలకు వాటిమీద మోజు పోయింది !" ఓ అమ్మాయి వివరించి చెప్పింది.

హంసతూలికా తల్పాల్లాంటి వాటిమీద సభికులు విశ్రమించివున్నారు. వారిచేతుల్లో వున్న స్ఫటికపు గ్లాసుల్లో బంగారురంగు ద్రవాలు మధుర పరిమళాన్ని గుబాళిస్తూ వున్నాయి. వాటిని మెల్లి మెల్లిగా త్రాగుతూ వాళ్ళు ఎదురుగావున్న పెద్ద రంగస్థలంమీద ప్రదర్శించబడుతున్న నృత్యాలు, నాటకాలను ఆనందంగా చూస్తున్నారు. అవన్నీ మనకళ్ళ కెదురుగా నిజజీవితంలో వున్న దృశ్యాల్లో కదులుతూ కనిపిస్తున్నాయి.

తమకు నచ్చిన అంశాలు వచ్చినప్పుడు సభికులు పెద్దపెట్టున హర్షధ్వానాలు చేస్తున్నారు.

అదంతా కొంతసేపు చూశాక విశ్వనాథానికి విసుగేసింది.

"నీకు విసుగ్గా వున్నట్టుంది ! ఈ ప్రక్కకెడదాం రా !" మహాసుందరి మరోవైపుకు తీసుకువెళ్ళిందతన్ని.

"దీనికి సంగీతం గోల" మొదటి అమ్మాయి విసుక్కొంది ఆమెను.

"నేను రాను మీరు వెళ్ళండి!" అంది నృత్యాలు చూస్తూ.

వేరేవైపున మొదటి రంగస్థలంకంటే చిన్నరంగస్థలం వుంది. కాకపోతే యిక్కడ రకరకాల సంగీత కచేరీలు జరుగుతున్నాయి. ఇంత వరకూ గాలిలో మంద్రంగా తేలివస్తున్నట్టు వినిపిస్తున్న మధుర నాదాలు యిప్పుడు ప్రస్ఫుటంగా వినిపిస్తున్నాయి.

హిందుస్తానీ, కర్నాటక, పాప్, జాజ్, రాకెన్‌రోల్ అవీ యివీ అనికాదు! అన్ని రకాల సంగీత కచేరీలు జరుగుతున్నాయి! ఎవరి కిష్టమైన సంగీత కచేరి వచ్చినప్పుడు వాళ్ళు రెట్టింపు ఉత్సాహంతో చప్పట్లు చరుస్తున్నారు.

విశ్వనాథానికి అక్కడా విసుగేసింది.

"నీకు యిక్కడా విసుగ్గావుంది! ఆవైపుకు వెడదాం రా!" మరో అమ్మాయి అంది.

"దానికి కవిత్వం పిచ్చి!" రెండో అమ్మాయి విసుక్కుంది మూడో అమ్మాయిని.

ఒకవైపు వేదికమీద కవితాగానాలు సాగుతున్నాయి. కాకపోతే యీ వేదిక గుండ్రంగా నిర్మించబడింది! ప్రేక్షకులవి చక్రాలకుర్చీలు! ఎవరి భాషా కవితాగానం వున్నవైపుకు వాళ్ళు తమ మరకుర్చీల్లో వెళ్ళి వింటున్నారు. ఎన్నెన్ని భాషలలో కవిత్వాలు వినిపిస్తున్నా యిక్కడ!

అందాల సుందరులతో పాడి మాటలు మాట్లాడటంతప్ప మరేమీ చెయ్యని విశ్వనాథానికి తెలుగు కవితాగానం వినగానే వొళ్ళు పులకరించింది. మనస్సు పరవశించిపోయింది.

కొంతసేపయ్యాక అతనికి విసుగేసింది!

"ఇంకా ఏంకావాలి నీకు?" ఆశ్చర్యంగా ప్రశ్నించింది అతన్ని నాలుగో అమ్మాయి.

"ఇంతే? ఇంతేనా? ఇంకేంలేదూ?" విశ్వనాథం ప్రశ్నించాడామెను.

"ఇంకా ఏం కావాలి? ఇక్కడ నువ్వు కోరుకున్నట్టుగానే తిండికి, గుడ్డకు, వసతికి, ఆనందానికి దేనికీ లోటులేదు! ఇంతకంటే ఇంకా ఏంకావాలి?" విసుగ్గా అందా అమ్మాయి.

"అందరూ యిలాగే వుంటారా? ఇదే అందరి జీవితమూనా?" విశ్వనాథం ప్రశ్నించాడు ఏదో ఆలోచిస్తూ.

"అంతే!" వెల్ఫేర్‌స్టేట్, "సర్వమానవ సమానత్వపూర్వక శ్రేయో రాజ్యం" అంటే యింతకంటే మరేమిటి? ఎదురు ప్రశ్నించిందామె!

"నేనూ అందరిలాంటివాడినేనా? ఏమీ తేడా లేదా? నా వ్యక్తిత్వం, ఆలోచనలు, అభిరుచులు, వీటికేం విలువలేదా?" ఏడుపు మొహంతో ప్రశ్నించాడు విశ్వనాథం!

"అంతే! నువ్వు అందరిలాంటివాడివే! నీ గొప్పేముంది!" వెక్కిరించిందా అమ్మాయి.

"ఇక్కణ్ణుంచి కష్టపడి, మరెక్కడికైనా, యింకా అందమైన లోకంలోకి..."

"ఎందుకు కష్టపడటం? ఈ సుఖం చాలదూ?"

"ఇక్కడ వృద్ధత్వం, అనారోగ్యం ఇలాంటివేవీలేవూ?"


"ఏమీలేవు! అన్నింటినీ జయించాం! నిత్య యవ్వనం, నిత్యానందం! ఇదేగా మీ దేశంవాళ్ళు కోరుకునేదీ, మీ పూర్వులు యజ్ఞాలుచేసి సాధించాలనుకున్నదీను!" విరాగ్గా జవాబిచ్చింది ఆ సుందరి!

"ఇలా బ్రతకడం విసుగుపుడితే..." భయపడుతూనే అడిగాడు విశ్వనాథం!

"ఇది కష్టమని ఎవరికీ అనిపించదు! ఎవరేనా వో పిచ్చివాడికి అలా అనిపిస్తే ఆ మైదానం చివరవున్న గదిలోకి వెళ్ళి స్విచ్చి నొక్కితేచాలు! మరుక్షణం శూన్యంలో కలిసిపోతాడు!"

మా ఖాతాదారులకు శ్రేయోభిలాషులకు

మా శుభాకాంక్షలు



"అది 'చచ్చిపోవడం' ఆత్మహత్య కాదూ?"

"కాదు! స్వేచ్ఛగా, యీ విశ్వంలో కష్టంలేకుండా లీన మవడం! మీ భారతంలోకూడా భీష్ముడికో యెవడికో అతని తాతో, తండ్రో అలాంటి 'యిచ్ఛామరణం' వరంగా ప్రసాదించాడట గదా! హాయిగా ఏబాధా లేకుండా, గాల్లో కలవటం 'చావు' అనే భయంకర విషయం ఎందుకవుతుంది? ఇంకచాలు! ఇప్పటికే చాలాసేపు మాట్లాడాం!" ఆగిందామె.

"రా! హాయిగా వుందాం! ఏ ఆలోచనలు పెట్టుకోకు! సుఖాన్ని అనుభవించటం నేర్చుకో! అవకాశం వచ్చినప్పుడు ఏ ఆలోచనలు లేకుండా అనుభవాల నందిపుచ్చుకోవడమే యీ–2081 అలవాటు." అతన్ని గదిలోకి లాగుతూ అందామె!

గదిలోకి వచ్చినా విశ్వనాథం ఆలోచించకుండా వుండటానికి ప్రయత్నిస్తూనే ఆలోచిస్తున్నాడు. మనసుకు శాంతి లభించటంలేదు!

ఒకరోజు, రెండు రోజులు, మూడు రోజులు ... ఎన్నాళ్ళిలా నిర్వ్యాపారంగా గడపడం? ఏ రకమైన బాధా, కష్టం, ప్రయత్నం ఏవీ లేకుండా, గానుగెద్దు బ్రతుకులా బ్రతకడమేనా? ఇలా బ్రతకడంవల్ల ఏమిటి ప్రయోజనం?...తను సాధించవలసినవి కాని, సాధించానన్న తృప్తి పొందటానికి అవకాశాలుకాని లేవు! గొర్రెల మందలో వొకడిగా బ్రతుకుతూ వుండటమేనా? తనదంటూ వో జీవితంకాని, తను నలుగురికంటే భిన్నంగా, సాహసవంతంగా బ్రతకడానికిగాని అవకాశమే లేదు!

విశ్వనాథాన్ని యీ ఆలోచనలే తినేస్తున్నాయి! అసంతృప్తి అతన్ని తొలిచేస్తోంది! ఇలా కాదు యీ బ్రతుకు తనకు నచ్చటం లేదు. పురుషప్రయత్నానికి అవకాశంలేని యీ సమాజం తనకొద్దు అనుకున్నాడు.

"ఎందుకు విశ్వనాథం అనవసరపు ఆలోచనలు! ... మాలా హాయిగా కాలం గడిపివెయ్యలేవూ?" ... ఆ సుందరీమణులు అతన్ని జాలిగా ప్రశ్నించేవారు.

విశ్వనాథం జవాబిచ్చేవాడు కాదు.

ఒకరోజు మైదానం వేపుకు వెళ్ళాడు. అటూ యిటూ నడుస్తూనే శూన్యమందిరంవైపుకు పరిగెట్టుకు వెళ్ళాడు.

"విశ్వనాథం అటు వెళ్ళకు! ఇటురా! వెళ్ళకు!" ఆ సుందరీమణులు అతన్ని వెనక్కి పిలుస్తున్నారు.

"నేను రాను! నేను శూన్యంలో కలిసి మళ్ళీ మా లోకంలో జన్మిస్తా! నా కష్టాలు, నా దుఃఖాలు, వాటిని అధిగమించటంలో నాకు లభించే తృప్తి యివి కావాలి నాకు! సుఖం, దుఃఖం, మానవ ప్రయత్నానికి విలువ, మానవులకొక్కొక్కరికీ వుండే విలక్షణ వ్యక్తిత్వం కావాలి నాకు! ఈ సర్వసమానత్వ 'మోనాటనీ' ని నేను భరించలేను! నా లోకమే నాకు కావాలి! ఎన్ని కష్టాలు పడినా, ఏదో వొకదానికి సుఖిస్తాననే ఆశ, సుఖాన్ని సాధించానన్న విజయ గర్వం, కావాలి నాకు! ఎన్నిసార్లయినా, మా లోకంలోనే జన్మిస్తామ" అరుస్తూ విశ్వనాథం స్విచ్చినొక్కాడు!

శూన్యం ... శూన్యం ... మహా శూన్యం ... తను ఏదో అయిపోయాడు.

...ఇదేమిటీ ఎవరివో మాటలు వినిపిస్తున్నాయి! ... ఎక్కడున్నాడు తను? ... మళ్ళీ తనలోకంలో కొచ్చేశాడులావుంది! విశ్వనాథం ఆలోచనలో పడ్డాడు.

"పాపం ... మొహం తిరిగి పడిపోయినట్లున్నాడు! కాసిని నీళ్ళు జల్లండి మొహాన్ని...లేస్తాడు!"

"కొంచెం కాఫీని పట్టించండి! నీరసం మూలాన్ని పడ్డాడో యేమో!"

"ఈ అరుగు మీద పడుకోపెట్టండి! కొంచెం గాలి తగల నివ్వండి!"

విశ్వనాథం మెల్లగా కళ్ళు విప్పాడు!

ఆశ్చర్యం! ఇది తన లోకమే! తన లోకాన్ని దర్శించగానే అతనికి ఆనందం వుప్పొంగింది! అయితే తను శూన్యంలో కలిసి మళ్ళీ క్రొత్తగా పుట్టలేదు! పాతికేళ్ళ విశ్వనాథం లానే వున్నాడు! అంటే తను యింతకు ముందు చూసిన లోకంలో శూన్యంలో కలవ లేదన్నమాట! అయితే కలగన్నాడాతను?

"ఏం జరిగిందయ్యా! నడిరోడ్డు మీద చావచుట్టలా పడి పోయావ్! నీ అదృష్టం బావుంది... కొద్దిలో పెద్దప్రమాదం తప్పింది! లారీ అవతలగా పోయింది! కాస్త జాగ్రత్తగా వుండు!" ఒకాయన హెచ్చరించాడు.

"అలాగే! అలాగేనండి!" తనలో ఉబికివస్తున్న ఆనందాన్ని, ఉత్సాహాన్ని అణచుకుంటూ అన్నాడు విశ్వనాథం.

అందరూ ఎవరిదారిని వాళ్ళు వెళ్ళారు.

"ఎంత పెద్దకల! ఎంతగమ్మత్తైన కల! ఎంత వింత అనుభవం కలిగింది కొద్ది క్షణాల్లో నాకు! నాకు నిర్వ్యాపారత,కష్టపడకుండా వచ్చే సుఖం వద్దు! రేపు మరో మంచి వుద్యోగం లభిస్తుంది! ఏదీ కాకపోతే నేనే ఏదో ఒక చిన్న వ్యాపారం ప్రారంభిస్తా! మనిషి తలుచుకోవాలే కాని సాధించలేనిది ఏమిటి? కావలసిందల్లా పట్టుదలే! దాన్ని నాకు ప్రసాదించిన యీ కల యెంత గొప్పది!... థాంక్యూ ఉటోపియా 2081!...థాంక్యూ వెరీమచ్! నా జీవితం లోని మాధుర్యాన్ని నాకు తెలియజెప్పావ్!" నవ్వుకుంటూ ఆనందంగా తనలో తనే ఏదో మాట్లాడుకుంటూ పోతున్న విశ్వనాథాన్ని, జనం వింతగా చూస్తున్నారు!

క్రొత్తనిర్ణయాన్ని తలపెట్టండి ఈ ఉగాది శుభ సమయములో

ఇదిగో మళ్ళీ వచ్చింది అహ్లాదకరమైన మరో క్రొత్త సంవత్సరము. ఆ శౌరంజికమైన ఈ నూతన నంవత్సరములో మీ భవిష్యత్తును బంగారు బాటగా మలచుకొండి. మీ రాబోయే కాలాన్ని సంతృప్తికరముగాను, ప్రశాంతముగాను, సురక్షితముగాను, ఉండాలంటే, మీరు ఈ నాడే ఒక మంచి పనిని చేయుటకు పూనుకొండి ప్రతినెల చేసే స్వల్పమైన ఆదాలపై అధికమైన ప్రతిఫలమునిచ్చు **కెనరాబ్యాంకువారి రికరింగు డిపాజిట్** మరియు **బాలక్షేమ** పథకములు మీ కొరకే ప్రవేశపెట్టబడినవి.



కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ (జాతీయ బ్యాంక్)
దేశము మొత్తమున 1,285కు పైగా శాఖలు కలవు.


maa CB 3 Tel 81

శ్రీ కుంటముక్కల లక్ష్మీనారాయణశర్మ

భాషా వైవిధ్యం-జానపద సాహిత్యం

0. సజీవ భాషకు మార్పు సహజం. మార్పు వల్ల భాషకు బహురూపత, వైవిధ్యం సిద్ధిస్తాయి. వైవిధ్యపు పూర్వాపరాల సాధారణ చిత్రం లోగడే గీయబడింది [1979 (a)]. ప్రస్తుత వ్యాసం జానపద (గేయ) సాహిత్య 'వైవిధ్యాన్ని' వివరిస్తుంది. జానపదేతర సాహిత్య వైవిధ్య పరిశీలన ఇతర వ్యాసాల్లో [1977 (a) (b) 1978, 1979 (b)] సూక్ష్మప్రాయంగా చిత్రించడం జరిగింది.

1.1 అనాదిగా ఆవృత్తమవుతున్న ఆశు, లిఖిత సంప్రదాయాలలో జానపద సాహిత్యం మొదటి కోవకు చెందింది. అనతికాలంలో 'లిఖిత' సాహిత్యంతో ఉన్న పరస్పర సంబంధ బాంధవ్య సన్నికర్షల ఫలితంగా రెండు సంప్రదాయాలకు ప్రతినిధులుగా లిఖిత సాహిత్య ప్రవర్తకులే రక్షకులుగా నిల్చారు. ఈదృష్టిలో జానపద సాహిత్యాన్ని సంకలితం, ప్రచారంగా విడదీయవచ్చును. ప్రజా సమూహం నుంచి సేకరించి 'సంస్కరణ'లకు లోనయి ప్రచురణకు నోచుకున్నది, ఆధునిక రచయితలు 'జానపదుల' పేరిట సృష్టిస్తున్న సాహిత్యంతో కూడినది 'సంకలిత' జానపద సాహిత్యం. సాంకేతిక పరికరాలను ఉపయోగించి యథాతథంగా సంగ్రహించగలిగిందీ, అప్పుడప్పుడూ జరిగే ఈ సంగ్రహణలకు అతీతంగా, సజీవంగా సమాజంలో నిలువగలిగిందే 'ప్రచార' జానపద సాహిత్యం. సంకలిత జానపద సాహిత్యం రెండు రకాలుగా ఉంటుంది. వ్యక్తిగత లిఖితాలు కావచ్చును లేదా ప్రచురితం కావచ్చును. అచ్చుయంత్రం వచ్చిన తర్వాత, సమాజంలో పెరిగిన నాగరికత కొద్దీ, మానవుడికి అబ్బిన సోమరితనం దృష్ట్యా మొదటి విధానం కరువవుతూ వచ్చింది. మొత్తం విభజనకు సూచిక రూపం ఇవ్వవచ్చును.



1.2 వ్యవహారంలో కలిగే మార్పులన్నీ సాహిత్యంలో చోటు చేసుకోవడం ఎంత అరుదో, ప్రచార సాహిత్యంలో కన్పించే మార్పులన్నీ సంకలిత సాహిత్యంలో కన్పించడం అంతే అరుదుగా ఉంటుంది. లేఖనానికి, వ్యవహారానికి ఎంత అంతరం ఉందో 'ప్రచారా'నికి, 'సంకలితా'నికి అంతే అంతరం ఉండటం ముఖ్యమైన కారణం. రెంటికీ వాహిక తుదిగా భాష కావడంవల్ల పోలికలు తేడాలు కన్పిస్తాయి. ఈ వ్యాసంలో వర్ణ విభాగంలో కలిగే వైవిధ్యం చర్చించబడినా వివరాలన్నీ సంకలిత సాహిత్యానికి సంబంధించినవి. ప్రచార సాహిత్యంలో కన్పించనిదీ సంకలిత సాహిత్యంలో మాత్రమే కన్పించే ముఖ్యమైన విషయం 'సంస్కరణ'. సంస్కరణలు భాషలో కన్పించే వైవిధ్య చిత్రాన్ని చెరిపివేస్తూ అప్పుడప్పుడూ అసాధురూపాల్ని అందిస్తూంటాయి.


వ్యక్తిగతంగా సంకలనం చేసేప్పుడు వ్యక్తిగత,స్వమాండలికాల ప్రభావం తప్పనిసరిగా ఉచ్చారణ, లేఖనాల్లో తొంగిచూస్తూంటుంది. ఉదా: గాయకుడు 'ఉన్నదు' అని పాడితే, సేకర్త వ్యవహారంలో 'ఉన్నాడు' ఉంటే, స్వలేఖన ప్రమాదం వల్ల 'ఉన్నేడు' రాసుకోవడం అర్థం దృష్ట్యా ఇబ్బంది కలిగించకపోయినా భాషా పరిశీలకులను తప్పుదోవను పట్టిస్తుంది. వీటిని మించి సంప్రదాయ జ్ఞాన ప్రభావమూ కన్పిస్తుంది. ఉదా : గాయకుడు 'దనం' అంటే సేకర్తకు 'ధనం'గానే వినబడుతుంది మరి! ఈ విషయం అన్నివిభాగాల 'సంస్కరణ'ల్లోను తప్పనిసరిగా కన్పిస్తుంది.

ఇది సాహిత్యం 'ఆశు'వు నుంచి 'లిఖిత' దశకు చేరే సమయంలో జరిగే సంస్కరణ.

'లేఖనం' నుంచి 'అచ్చు'కు చేరే దిశలో కన్పించే సంస్కరణలు 'ప్రచురిత' విభాగానికి చెందుతాయి. నైతికంగా సంస్కరణలు చేయడానికి 'అచ్చు' వారికి ఏ మాత్రం హక్కు లేనప్పటికీ 'ముద్రారాక్షసాల'కు అందని సంస్కరణలు 'సామూహికంగా' (కాంపోజిటర్ నుంచీ ప్రచురణ కంపెనీ మేనేజర్, ఎడిటర్ వరకూ) జరిగిపోతూనే ఉంటాయి. వ్యక్తిగత విజ్ఞానం, సంప్రదాయ జ్ఞానం ఈ పరస్పర సంస్కరణలకు దారితీస్తాయి.

2. జానపదుల యెద సందళ్లను దాచుకున్న జానపద సాహిత్యం ఇన్ని వడబోత సంస్కరణలకు తట్టుకొని సజీవంగా ప్రజల మధ్యకు వైవిధ్యంతో వస్తోంది. కన్పించే భాషా వైవిధ్యాన్ని [1] ఈ క్రింది రకంగా విభజించి చూపవచ్చును.


అమావాస్య
చంద్రుడు
కలర్
దర్శకత్వం: సింగీతం శ్రీనివాసరావు
సంగీతం: ఇళయరాజా
సాయికృష్ణ
Bachi
THARAKAPRABHU ADS.


వైవిధ్యం (2.0)
(2.1)
(2.2) అసాధురూపాలు
భాషాశాస్త్రపరంగా (2.1.1)
సమాజభాషాశాస్త్రపరంగా (2.1.2)
ఇతరాలు (2.1.3)
(2.2.1) ప్రచురణ/లేఖన వ్యత్యయం
(2.2.2) అశుద్ధ లేఖ్యాలు
(2.2.3) ముద్రారాక్షసాలు
(2.2.4) వివరణ హీనాలు
ఆగమాలు
లోపాలు
.1 వర్ణ, అప్రధాన వర్ణాలు
.2 భేదక తటస్థీకరణం
.3 వర్ణ పర్యాయ ప్రవృత్తి
.4 అస్తవ్యస్త వర్ణరూపాలు (Sporadic)
కృతక సాధురూపాలు (.1)
ప్రాంతీయ, సమాజ మాండలిక రూపాలు (.2)
శైలీ మిశ్రమం (.3)
ప్రాచీన/నవీనాలు (.31)
సాహిత్య/వ్యావహారికాలు (.32)
ప్రమాణ/అప్రమాణాలు (.33)
లిఖిత/వ్యావహారికాలు (.34)

తెలుగు ఉగాదికి శుభాకాంక్షలు

అన్ని భాషలలోనూ
అన్ని రకముల ప్రింటింగ్ టైపులు
డిజైన్‌చేసి, తయారుచేయగలము.

నెల్సన్ టైప్ ఫౌండ్రి ప్రైవేట్ లిమిటెడ్.

34, సామిపిళ్లై వీధి, చూలై,

మద్రాసు-600 007.

ఫ్యాక్టరీ : నెల్సన్ మాణిక్య ముదలియార్ రోడ్డు.
అంజికరై, మద్రాసు-600 029.

2.1.1.1. వర్ణ, అప్రధాన వర్ణ వైవిధ్యం : నియత స్థానంలో నిర్వేశించిన వర్ణానికి బదులుగా మరొక వర్ణం కన్పించినా అర్థంలో మార్పు కనిపించకపోవడం దీని లక్షణం. జానపద సాహిత్యం[2] లో కన్పించేవి సాధారణంగా క్రింది రకాలుగా ఉంటాయి.

(ఎ) పదాదిని తాలవ్య, కంఠ్యాచ్చులుంటే ముందు అభేదక శ్రుతులు (య, వ) అదనంగా గోచరిస్తాయి.[3]

అప్పుడు ఇ, ఈ=యి,యీ ఉ, ఊ=వు,వూ లకు సమానం
ఎ, ఏ=యె, యే ఒ, ఓ=వొ, వో

ఉదా : యిగ (=ఇక), యేడ (=ఏడ), యీపున(=ఈపున <వీపున)యెన్నెల (=ఎన్నెల<వెన్నెల), వుత్తముడ (=ఉత్తముడ) వోలలాడు (=ఓలలాడు)

(బి) వ, య లను అనుసరించి వచ్చే న్యూనాచ్చులు వర్తుల కృత, నిర్వర్తుల కృతాలై ఉండడం చేత వైవిధ్యానికి తావిస్తుంటాయి. వ, వా=వొ,వోలుగాను, య, యా=యె, యే లుగాను చలామణీ అవుతాయి. ధ్వని నియత రూపలేఖనం, లేఖన ఆధార రూపం ప్రచురణలో వొ,వో/వ,వా; యె,యే/య,యా లు గాను కన్పిస్తుంది. ఈ మార్పు ముఖ్యంగా అనుశ్రుతులతో మొదలయే ఒ,ఓ, ఎ,ఏ లలో గమనించవచ్చును.

1) (ఎ) ఒ,ఓ=వొ,వో/వ,వా (ఒడి=) వడి
(బి) వ=వొ, వ వొండు (=వండు)

2) ఎ ఏ=యె,యే/య,యా యాకటి (=ఏకటి)
యాడ (=ఏడ)

(సి) ఇయాంత[4] నామ ప్రాతిపదికలు భిన్నరూపాల్లో కన్పించడం మరొక వర్ణపు ఉనికిని తెలియజేయడమే. ప్రచురణలోను లేఖనంలోను సంకేతం లేనందువల్ల కలిగే మార్పిది. ఆధునిక తెలుగులో ప్రయోగించే న్యూన మధ్య వివృతాచ్చు(X)కావచ్చును.[5]

ఇయ~ల~ఎ విడిం~విడియెం~విడం, వీణియ~వీణ పద ప్రారంభంలో ఏ (X) కారం యా, ఏ లతో కూడి ఉంటుంది. మ్యానత్త (=మేనత్త) ల్యాగ (=లేగ)

(డి) అకారం ఇ, ఉ, ఎ లుగా మారడం.

దండి (=దండ), తలుప్రాలు (=తలంబ్రాలు), చెంద్ర (=చంద్ర)

(ఇ) 1) ఎ, ఏ లు ఇ, ఈ లుగా మారడం : చింగు (=చెంగు) కీక (=కేక)
2) ఇ కారం ఎ కారంగా కావడం:గోరెంట(=గోరింట)
3) ఉ కారం ఒ కారంగా మారడం : మొయ్యేడు (=ముయ్యేడు)
4) ఎ,ఏ లు అ,ఆ లు గాను, ఒ,ఓలు అ,ఆ లు గాను మారడం : పయ్య (=పెయ్య), చావ (=చేవ), జన్నారం (=జొన్నవరం) సాయి (=సోయి)

(ఎఫ్) తాలవ్యాచ్చుల ముందు దంత్యోష్మం (వ) తాలవ్యోష్మంగా (శ) మారుతుంది. కాశె (=కాసె), బాడిశె (=బాడిస) పాశెం (=పాయసం)

(జి) మకారం వకారంగా మారడం[6] : లేవుడి (?=లేమి) బావనిది (=బ్రాహ్మణది)

2.1.1.2 భేదక తటస్థీకరణం : ఏ స్థానంలోనైనా అర్థ భేదక వర్ణం తటస్థీకరింపబడితే ఆ స్థానంలో రెండు వర్ణ సంకేతాల, లేఖన రూపాలు ఆవృత్తమవుతాయి.[7] ఆ,వ లతో కూడిన య, చ వర్ణరూపాలకు వైవిధ్య రూపాల్ని గుర్తించవచ్చును. పూర్వం [2.1.1.1 (ఎ)] గమనించినట్టుగా అభేదకశ్రుతి వర్ణం 'య' ఎ, ఏ లకు ముందు పద ప్రారంభంలో ఉంటుంది. శ్రుతి చేరిన రూపాలు (యె,యే) య,యా లుగా మారుతుంటాయి.

ఉదా : యాడివే(=యేడివే<ఏడివే),యాడ(=యేడ<ఏడ)
యాటల (=యేటల<ఏటల)

చ కారంతో కూడిన ఎ, ఏలు, అ, ఆ లతో మార్పు చెంది (పర్యాయ రూపాల్తో) కన్పిస్తుంటాయి. చ వర్ణ సంయుత అ,ఆ లు ఎ, ఏ లుగా పరివర్తన పొందవు. దేశ్య చ వర్ణానికి వివృతాచ్చుల ముందు సవర్ణయాపిత కన్పిస్తుంది.[8]

సారెడు (=చేరెడు) సాయుమను (=చేయమను) సారెడు (=చేరెడు)

2.1.1.3 వర్ణ పర్యాయ ప్రవృత్తి : ఒకే వర్ణస్థానంలో భిన్నవర్ణం ఉన్నప్పటికీ అర్థభేదకం కాకపోవడం (2.1.1.1లోవర్ణం కానీ, ఇతర వర్ణ సవర్ణాలు కానీ ఉన్నప్పటికీ అర్థభేదకత్వానికి దారి తీయవు).

(ఎ) పదాంతం దీర్ఘాచ్చు సాధారణంగా వక్రతమాలతో పర్యాయ ప్రవృత్తి పొందుతూ ఉంటుంది.

కాసా (=కాసూ), మేసా (=మేసూ)


(బి) య/వ, వ/య ల పర్యాయ ప్రవృత్తి సర్వసాధారణం. అయిరేణి/అవిరేణు, బాయి/బావి, వావిలి/ఆయిలి, రావె/రాయె.

2.1.1.4 అస్తవ్యస్త వర్ణరూపాలు : సంబంధం లేని వర్ణాలు వస్తూ వైవిధ్యాన్ని సూచిస్తుండడం.

సింగిణి (=శింజిణి), చేరెలు(=చేడెలు), పరమటి (=పడమటి) లొట్ట (=సొట్ట), మూగలు (=మువ్వలు), బుజిలి (=బిజిలీ)

2.1.2.1 కృతక సాధురూపాలు : సాంఘిక, రాజకీయ, ఆర్థిక కారణాల మూలంగా సంఘంలో ఉన్న అధమవర్గం వారు ఉన్నత వర్గం వారిని అనుకరించాలన్న తపన వలన సన్నికర్ష ద్వారా వ్యవహారంలో ఉన్న సాధురూపాలు తొలగి వాటి స్థానే కృతక సాధు రూపాలు ఆక్రమించుకుంటాయి.[9]

(ఎ) స్పర్శ స్థానంలో మహాప్రాణ స్వరాయించడం జానపదుల అప్రమాణ స్పర్శ ఉచ్చారణను తెలియజేస్తుంది.[10]



నిత్య నూతనత్వానికి పునాది
ఆంధ్రా బ్యాంకు

అందుకే—
ఆంధ్రా బ్యాంకు అంటే, అందరికీ అంత అభిమానం.
జాతి సర్వతోముఖ వికాసానికి, అనువైన పథకాలతో
సదా సిద్ధంగా వుంటుంది ఆంధ్రా బ్యాంకు.
ఆంధ్రా బ్యాంకు గ్రామీణాభివృద్ధికి విశేషంగా పాటుపడుతుంది.
మీ ఆశలకూ, ఆశయాలకూ జీవం పోస్తుంది.
మారుతున్న ప్రపంచంలో, మారని ఉన్నత ప్రమాణాలుగల
ఏకైక బ్యాంకు ఆంధ్రా బ్యాంకు!

ఉగాది శుభాకాంక్షలతో

మీ పురోభివృద్ధికి మాతో చేయి కలపండి

ఆంధ్రా బ్యాంక్

(భారత ప్రభుత్వ సంస్థ) కేంద్ర కార్యాలయం, సుల్తాన్ బజార్, హైదరాబాదు

ACIL/0212/80

ధట్టంబు (=దట్టంబు), కంఠకము (=గంటకము)

(బి) స,శ కారాలకు బదులుగా పదాదిన చకార కృతక సాధు రూపాలు విరివిగా కన్పిస్తాయి. చితఫలం (=సీతాఫలం) చేరు (=శేరు)

2.1.2.2 ప్రాంతీయ, సమాజ మాండలికరూపాలు: ప్రాంతీయతా వైవిధ్యాన్ని గుర్తించినంత తొందరగా సామాజిక వైవిధ్యాన్ని గుర్తించలేం. సామాజిక వైవిధ్యం విడదీసి చూపేప్పుడు బ్రాహ్మణ మాండలికాన్ని, బ్రహ్మణేతరుల మాండలిక విభేదాల్ని ప్రమాణ, అప్రమాణ శైలీ వైవిధ్యాన్ని చూపించినంత సులభంగా చూపలేం.

[ఎ] ర/న, న్రాతి (=రాత్రి) [బి] ల/న, చాన (=చాల) [సి] ర/ల, లెంకె (=రెంకె), కలియామ (=కరివేప) [డి] ణ/ల, వడ్డ్యాలం (=వడ్డాణం) [ఇ] ద/న, మీాన (=మీాద) [ఎఫ్] బ/మ, మోకాలి మంటి (=మోకాలి బంటి) [జి] ణ/డ, కంకడం (=కంకణం) [హెచ్] వ/శ; వాలిమ్మ (=దానిమ్మ) [ఐ] డ/ణ, వణతి (=వడతి)

పై ఉదాహరణల్లో (ఎ) నుండి (ఇ) వరకు ఇచ్చిన వైవిధ్య రూపాలు తెలంగాణా ప్రాంతానివి (ఎఫ్) ఆధునికాంధ్ర సంప్రదాయ కుటుంబాల్లో కన్పించే వైవిధ్యం (జి) నుండి (ఐ) ఇతర సామాజిక కుల వర్గాల వైవిధ్య లక్షణాలు.[11]

2.1.2.31 ప్రాచీన, నవీన శైలీ మిశ్రమం: నవీన రూపాలలో పాటు పూర్వరూపాలను ప్రయోగించడం. యవ్వనం/జవ్వనం, ఇక/ఇగ, అగు/అవు. మొ.

2.1.2.32 సాహిత్య/వ్యావహారిక శైలీ మిశ్రమం: (ఎ) రవర్ణ యుతమైన సంయుక్తాక్షరాలు పదాదిన ప్రాచీనాంధ్రంలో ప్రచురంగా ఉండేవి. వాడకంలో అసంయుక్త రూపాలున్నా ఇంకా జానపద సాహిత్యంలో వీటి ఉనికి తగ్గలేదు.

ప్రాకు (=పాకు), త్రాగు (=తాగు)

(బి) ర వర్ణయుత వ కార సంయుక్తత చారిత్రకంగా కోల్పోయినా జానపద సాహిత్యంలో సంయుక్త రూపాలే కన్పిస్తుంటాయి. వ్రాసి (=రాసి)

2.1.2.33 ప్రమాణ, అప్రమాణ శైలీ మిశ్రమం: భాషా వ్యవహారంలో ఆదిన ఏది ప్రమాణమో, ఏది అప్రమాణమో తెలుసుకోవడం కష్టమే అయినా కాలమానంతో ప్రాంతీయ మాండలిక లక్షణాలను నెట్టివేస్తూ అధికంగా ఆదరింపబడే రూప లక్షణాలను గుర్తించవచ్చును. అవే కాలక్రమేణా ప్రమాణంగా నిలుస్తాయి.[12]

కింద చర్చించే ప్రమాణ లక్షణాలు భాషా వైవిధ్యాన్ని అత్యధికంగా తెలియజేస్తాయి.

1) (ఎ) మహాప్రాణాలు జారిపోవడం: జానపద సాహిత్యంలో కన్పించే సాధారణ వైవిధ్యం. ఇందుకు వ్యతిరేకంగా జరిగితే కృతక సాధురూపాలు [2.1.2.1 (ఎ)] నిలుస్తాయి. మొకం (=ముఖం), గోరం (=ఘోరం), చత్రి (=ఛత్రి), రదం (=రథం) దార (=ధార), సీతపలం (=సీతాఫలం), బంగి (=భంగి)

(బి) హకారం కోల్పోవడం: ఇంది (హింది), అరతీయ (=హారతీయ), ఇమ్మతు (=హిమ్మతు)

(సి) ఆంగ్ల, పర్షియన్, అరబిక్ భాషలలో కన్పించే ఫ (=f) కారం 'ప'గా పలకడం. కాపీ (=కాఫీ) పలుకునమ (=ఫలక్‌నుమా)

(డి) ఆంగ్ల, ఉర్దూ భాషలలో కన్పించే జ (=z)ను జ కారంగా పలకడం మజా (=మజా), బాజార్ (=బాజార్)

2) తాలవ్యీకరణం: (ఎ) పదాది చకారం సకారంగా మారుతుంటుంది. దీన్ని సరిదిద్దుకోవడానికి ప్రయత్నించినప్పుడు కృతక సాధురూపాలు [2.1.2.1 (బి)] కన్పిస్తాయి.

సంపు (=చంపు), సలు (=చల్లు), సిగురు (=చిగురు)

(బి) ధ కారం జ గా మారుతుంది: గోజుమలు(=గోధుమలు)

3) పదాది వకారం కోల్పోవడం: ఈదుల్ల (=వీధుల్ల), అద్దు (=వద్దు), ఇరిగిన (=విరిగిన)

4) సంయుక్తాక్షరాలు సవినాకరణం కానీ, స్వరభక్తి కానీ చెందుతాయి. [ఎ] లచ్చిమి (=లక్ష్మి), అగ్గి (=అగ్ని), లగ్గం (=లగ్నం) [బి] సరం (=స్వరం) సామి (=స్వామి), సౌరం (=క్షౌరం) [సి] చేసుతారా (=చేస్తారా)

5) శ, షలు స కారంగా మారుతాయి.[13]

ష/స: దోసకారి (=దోషకారి), ఆయుస్సు (=ఆయుష్షు)

శ/స: సూల (=శూల), ఆకసం (=ఆకాశం)

ఆదాన పదాల్లో షకారం శ (>స)గా మారటానికి అవకాశం ఉంది. శోకు (=షోకు), శేకు (=షేకు)

6) మూర్ధన్యాలు దంత్యమూలీయా లవుతాయి: పానం (=ప్రాణం) గన (=గణ)

7) ఊష్మీకరణం: ఊష్మేతర స్పర్శాలు క్రమక్రమంగా ఉష్మంగా మారుతుంటాయి. పవడాల (=పగడాల) పరిమళాల్ (=పరిమళాల్), బావనిది (బ్రాహ్మణిది)

ఇవికాక ఇతర లక్షణాలు (2.1.1) ప్రమాణ, అప్రమాణ లక్షణాలుగా సందర్భాన్ని బట్టి ఉపయోగపడుతుంటాయి.

2.1.2.34 లిఖిత వ్యావహారిక శైలీ మిశ్రమం: ఈ వైవిధ్యానికీ మిగిలిన విభాగపు వైవిధ్యాలకు ఎక్కువగా పోలికలు కన్పిస్తుంటాయి.

సరం (=స్వరం), సామి (=స్వామి), యవసాయం (=వ్యవసాయం) సౌరం (=క్షౌరం), సామల్ (=శ్యామల), బ్యారెడు (=బారెడు)

మా ఖాతాదారులకు
దుర్మతి ఉగాది
శుభాకాంక్షలు

*

మీ సరుకులను
మా సంరక్షణకు
ఒప్పగించండి!

కమర్షియల్ గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్స్ Regd.

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు :
247, తంబుచెట్టి వీధి,
పి. బి. నెం. 1254
మద్రాసు-1.
ఫోన్ నెం. 24485 & 25748.

*

హెడ్ ఆఫీసు :
కొత్తపేట, పి. బి. నెం. 89,
గుంటూరు-1.
ఫోన్ నెం. 20560.

సిటీ బ్రాంచీలు : మౌంట్ రోడ్డు, 11బి, అత్తిపట్టన్ వీధి, ఫోన్ : 846708.
బుకింగ్ ఆఫీసు : మద్రాసు-1, 125, తంబుచెట్టి వీధి, ఫోన్ : 22648.
అంబత్తూర్ : ఇండస్ట్రియల్ ఎస్టేట్.
వాల్టాక్స్ రోడ్ : 98, రాసప్పశెట్టి వీధి.
బొంబాయి : 20, ఓల్డు బెంగాలిపుర వీధి, ఫోన్ : 338837.

మరియు బ్రాంచీలు : బెంగుళూరు, మైసూరు, ఎర్నాకుళం,
మరియు ఆంధ్రప్రదేశ్‌లోని 41 వాణిజ్య కేంద్రములు.

2.1.3 (ఎ) ద్విత్వరూపాలు : పదాంతంలో ద్విత్వత (ఎక్కువగా దంత్యమూల అనునాసికం, పార్శ్వికం,తాలవ్య అనిరుద్ధం పాల్గొంటూ) కన్పించడం సాధారణం. గాన సౌలభ్యంకోసం భాషపొందే వైవిధ్యాల్లో ఇది ముఖ్యమైంది. ధాత్వక్షరగతమైన ఊనిక కదలి అధాతుగతంగా మారటం భాషాగతమైన కారణం.

అందెల్ల(=అందెల), సాయిన్న (=నాయన) మొ॥

సమీకరణపొందిన ఆదాన పదాలకు, పొందని పదాలకు ద్విత్వత సామ్యధోరణిలో వ్యాప్తిపొందడం గమనించదగిన విషయం.

సివ్వరెడ్డి(=శివారెడ్డి), అయ్యోధ్య (=అయోధ్య)

దీర్ఘాచ్చు లోపంవల్ల ఏర్పడిన ద్విత్వరూపాల్నీ గమనించ వచ్చును.[14] తొవ్వ (=దోవ<త్రోవ), పువ్వు (=పూలు)

(బి) సంక్షిప్తరూపాలు : వ్యవహర్తల సౌలభ్యం కోసం రూపాలు సంక్షిప్తీకరించబడుతాయి. అప్పుడప్పుడు సంధిగతంగా వస్తే మరికొన్నిసార్లు విడివిగల రూపాలు కుంచించుకుపోతాయి.

బోనగిరి (=భువనగిరి), అనసా (=అనసూయ,) ఈదు (=విభూతి), ఎముడాల రాజన్న (=వేములవాడ రాజరాజేశ్వరుడు)

2. 2. అసాధు రూపాలు : 'అందరి' పదబోతలకు తట్టు కొని ప్రచురిత జానపద సాహిత్యంలో కన్పించే పచ్చినిజాలు. సంద ర్భాన్నిబట్టే రూపాన్ని అవగాహన చేసుకోవాల్సిందే తప్ప వేరేరకమైన ఆధారం లభించదు.

2. 2. 1. ప్రచురణ / లేఖన వ్యత్యయాలు : వ్యక్తిగత సంకలనాలవల్ల వచ్చిన ముప్పిది. వ్యవహార వ్యత్యయాలను చూసి భ్రమపడి లేఖన వ్యత్యయాలు తద్వారా ప్రచురణ వ్యత్యయాలుగ మారే అవకాశం ఉంది.

వ్యవహారంలో : ఎముదాల (=వేములవాడ), గావరాన (=గారాబాన) పర్గిన (=పగిలిన)

లేఖనంలో : మార్వాకపురి (=మార్కాపురి)

2. 2. 2. అశుద్ధ లేఖ్యాలు : అక్షరరూపంలో పోలికలవల్ల ప్రచురణకర్త అశ్రద్ధవల్ల ఏర్పడుతాయి.

(ఎ) అ (=ఆ) అటపాట (=ఆటపాట)
ఆ(=అ) అమ్మ (=అమ్మ)

(బి) న (=వ) వెలుమలా (=వెలుమలా)

2. 2. 3. సంగ్రహణకర్తల అశ్రద్ధకు నిదర్శనాలు ఈ ముద్రారాక్షసాలు.

(ఎ) ఆగమం : కంఠ్లం (=కంఠం)

(బి) లోపం : కంకజమ (కంకరజవ), జా (=జాజి)

2. 2. 4. క్రిందిరకపు అసాధు రూపాల వివరణకు పాఠ కుల/శ్రోతల సందర్భజ్ఞానం తప్ప వేరేదీ సహకరించదు. బుట్టా (=పెట్టా), పిల్లనగొయ్యి (=పిల్లనగ్రోవి) రావాడు (=రాముడు) సాయిరేసి (=చెయిపేసి)

3. ముందుభాగాల్లో విపులంగా సమీకరించిన వైవిధ్య ఫలి తాలు వర్ణవిభాగానికి సంబంధించినవి. ఇక పదాంశ, వాక్యవిభాగాల్లో జరపాల్సిన కృషిని నొక్కి చెప్తోంది. ఇంతేకాక లిఖిత, ప్రచార సాహి త్యపు పున్నాగ రచనలెన్నో ఉన్నాయి. లోతుకు పోతున్నకొద్దీ వైవి ధ్యపు వివరాలన్నీ శైలీశాస్త్రపు పరిధుల్లోకి చొచ్చుకుపోతుంటాయి. ఆ వివరాలను మరొకమారు ప్రస్తావిస్తాను.

రిఫరెన్సులు

బాపూజీ చౌదరి, ఎ.,1979 : లాంగ్వేజ్ స్టాండరైజేషన్ వెర్సస్ ఐడెంటిటి ఇన్ హైదరాబాద్ తెలుగు, పరిశోధక సిద్ధాంతవ్యాసం, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాదు.

చిన్నయసూరి, పరవస్తు 1858 : బాలవ్యాకరణము, (పునర్ముద్రణ, 1972) బాలసరస్వతి బుక్ డిపో, మద్రాసు.

ద్రోణప్ప, టి., 1971 : "మై పర్ఫార్మెన్స్ ఇన్ లిటరరీ ఎండ్ కొలోక్వియల్ తెలుగు" ఇన్ ప్రొసీడింగ్స్ ఆఫ్ ది ఫస్ట్ ఆల్ ఇండియా కాన్ఫరెన్స్ ఆఫ్ లింగ్విస్ట్స్, డక్కన్ కాలేజ్, పూనా.

కోస్టిచ్, డి. అలోకానంద మిత్తర్, భ. కృష్ణమూర్తి, 1977 : ఎ షార్ట్ అవుట్‌లైన్ ఆఫ్ తెలుగు ఫొనెటిక్స్, ఇండియన్ స్టాటిస్టికల్ ఇనిస్టిట్యూట్, కలకత్తా.

కృష్ణమూర్తి, భ., 1972 : "బైలింగ్వలిజమ్ ఎండ్ సోషియల్ డైలెక్ట్స్ ఇన్ తెలుగు" (మిమియో)

(ఎడి) 1974 : తెలుగు భాషాచరిత్ర, ఎ. పి. సాహిత్య అకాడెమీ, హైదరాబాద్.

1974 : "తెలుగు మాండలికాలు — ప్రమాణ భాష" కృష్ణమూర్తి 1974లో

1976 : "లాంగ్వేజ్ స్టాండర్డైజేషన్ ఇన్ ఇండియా" ఇన్ ఉస్మానియా పేపర్స్ ఇన్ లింగ్విస్టిక్స్,2:1-22, హైదరాబాద్.


దేవీ ఫిలింప్రొడక్షన్స్
తిరుగులేని మనిషి
ఈస్ట్‌మన్ కలర్
విజయా రిలీజ్
నిర్మాత
కె. దేవీవరప్రసాద్ B.E.,
దర్శకత్వం
కె. రాఘవేంద్రరావు B.A.,

లక్ష్మీనారాయణశర్మ, కె.

1977 (ఎ) : "శైలీశాస్త్రం–యెంకి", తెలుగు, 6/1 : 67-77, హైదరాబాద్.

1977 (బి) : "కను బొమల్లో ...", భారతి 54/7 : 52–54.

1978 : "జానపదగేయం–వ్యవస్థ", భారతి, 55/6 : 33–35.

1979 (ఎ) : "భాషావైవిధ్యం–తెలుగు", సిద్ధార్థి నామ సంవత్సరాది ఆంధ్రపత్రిక సంచిక, విజయవాడ.

1979 (బి) : "కనుబొమనుడి...కనువివ్వ", భారతి 56/6 : 53–55.

1980 : "కృతక సాధురూపాలు –దార్ఢ్యతా సూత్రం", భారతి, 57/6 : 59–64.

ది లింగ్విస్టిక్ ఎనాలిసిస్ ఆఫ్ తెలుగు ఫోక్ సాంగ్స్, (సమర్పించబోతున్న) సిద్ధాంత వ్యాసం, అణ్ణామలై విశ్వవిద్యాలయం, అణ్ణామలైనగర్.

మహాదేవశాస్త్రి, కె., 1969 : హిస్టారికల్ గ్రామర్ ఆఫ్ తెలుగు ఎస్. వి. యూనివర్సిటీ, తిరుపతి.

పొలిట్జర్, ఆర్. ఎల్.,

1951 : "ది ఫొనీమిక్ ఇంటర్‌ప్రిటేషన్ ఆఫ్ లేట్ లాటిన్ రికార్డ్స్", లాంగ్వేజ్, 27/2.

ప్రకాశం, వి., 1975 : "నాదోత్పత్తి", తెలుగు 4/3 : 167–72.

రాధాకృష్ణ, బి., 1971 : ప్రాచీనాంధ్ర శాసనాలు, ఎ. పి. సాహిత్య అకాడెమీ, హైదరాబాద్.

రామారావు, సి., 1974 : "ఆధునిక భాష–సంగ్రహవర్ణనం", కృష్ణమూర్తి 1974లో.

రామరాజు, బి., 1978 :

[ఎడి] తెలంగాణా పల్లెపాటలు [మొదటి భాగం], ఆంధ్రసారస్వతపరిషత్తు, హైదరాబాదు.

రంగనాథాచార్యులు, కె. కె.,

1978 : ఎ హిస్టారికల్ గ్రామర్ ఆఫ్ తెలుగు, పరిశోధకసిద్ధాంతవ్యాసం, ఉస్మానియా విశ్వవిద్యాలయం హైదరాబాదు.

శాంతి, జి., 1977 : లింగ్విస్టిక్ ఎనాలిసిస్ ఆఫ్ తమిళ్ ఫోక్ సాంగ్స్, పరిశోధక సిద్ధాంత వ్యాసం, అణ్ణామలై విశ్వవిద్యాలయం, అణ్ణామలైనగర్.

శివానందశర్మ, పి., 1977 : "హైపర్ కరెక్షన్స్ ఇన్ తెలుగు : ఎ సోసియో లింగ్విస్టిక్ స్టడీ" ఇన్ తెలుగు అకాడెమీ 1977.

సుబ్రహ్మణ్యం, పి.ఎస్., 1970 : "లాంగ్ వొవల్స్ బిఫోర్ య ఇన్ తెలుగు", ఇండియన్ లింగ్విస్టిక్స్, 31/3 : 1–7, పూనా.

1974 : ఏన్ ఇంట్రడక్షన్ టు మాడర్న్ తెలుగు, అణ్ణామలై యూనివర్సిటీ, అణ్ణామలైనగర్.

తెలుగు అకాడెమీ, 1977 : సెమినార్ ఆన్ సోసియో లింగ్విస్టిక్స్, తెలుగు అకాడెమీ హైదరాబాదు.

అధోజ్ఞాపికలు

1 ఇంకా వివరాలకు ఇదే రచయిత [సమర్పించబోతున్న] సిద్ధాంత వ్యాస గ్రంథాన్ని సంప్రదించవచ్చును. ప్రస్తుత వైవిధ్య విభజన శాసన సాహిత్య [వైవిధ్య] పరిశీలన [మహాదేవశాస్త్రి 1969; రంగనాథాచార్యులు 1978; రాధాకృష్ణ 1971] ఆధారంగా చేసింది. పాలకుల ఒత్తిడికి లోనవుతున్నా తాకిడికి తట్టుకొని సజీవభాష శాసనాల్లో దాచుకుంటే, లిఖిత సాహిత్య ప్రవర్తకుల అణచివేతలకీ, ఛీత్కారాలకీ, సంస్కరణలకీ బలయి పోగా మిగిలింది జానపద సాహిత్యంలో ఉండటమే ఈ విధానాలను ఎన్నుకోవడానికి ముఖ్య కారణం. ఇదివరలో శాంతి [1979] జానపద సాహిత్య వైవిధ్య రూపాలను ఉదాహరించారు కాని విభజించి చర్చించలేదు. వైవిధ్యం కలగడానికి నాలుగు కారణాలు పేర్కొన్నారు. అవి: 1] గాయకుల పొరపాట్లు 2] ప్రాంతీయతా భేదాలు 3] అన్యదేశ్య పదాదాన ప్రభావం 4] [illegible], వ్యావహారిక రూపాల వాడకం.

2 ఈ వ్యాసంలో సూచించిన ఉదాహరణలు అధిక భాగం 'తెలంగాణ పల్లెపాటలు' [సంపాదకుడు, రామరాజు: 1968] లోనివి.

3 లిఖిత, వ్యావహారిక శైలి కావ్యాల్లో ప్రవేశించకుండా ఉండటానికి వీలుగా బాల వ్యాకరణం [=బా.వ్యా.]లో సూత్రం [సంజ్ఞా, 17] ఉండటం గమనించవగిన విషయం.

4 ఈ వైవిధ్యాన్ని గుర్తిస్తూ బ.వ్యా.లో [ఆచ్ఛిక: 23] సూత్రం ఉంది. బహుశా ఇది వ్యవహారం నుంచి 'లిఖిత' సాహిత్యానికి పాకి ఉండాలి.

5 సుబ్రహ్మణ్యం [1974 : 5] క్రియలో [ఇయ+అ,ల] సంధి ఫలితంగా సంభవించిన ధ్వనిగా గుర్తిస్తున్నారు.

6 ఆధునిక తెలుగులో ఈ వైవిధ్యం కన్పిస్తుంది. రామారావు [1974: 354] ... "మ వర్ణానికి అచ్చుల మధ్య, పదాంతంలోను, అనునాసిక వకారోచ్చారణ ఉంది. సంస్కృతాది భాషల నుంచి వచ్చిన శబ్దాల్లో మాత్రం ఈ ఉచ్చారణ విన్యాపంతుల్లో లేదు. సంస్కృత శబ్దాలయినా సంవత్సరం, వంశం, మాంసం, సింహం వంటి మాటల్లో పదాంతంలోను, సంయోగంలోను, వ, శ, స, హ ల ముందు ఈ ఉచ్చారణ ఉంది. అనునాసిక వకారోచ్చారణ కోస్తా జిల్లాల్లో ఎక్కువగా ఉంది. తెలంగాణా, రాయలసీమ వ్యవహర్తలందరిలో ఈ ఉచ్చారణ లేదు."

సుబ్రహ్మణ్యం [1974 : 12] ... ... "ఇట్ ఈజ్ ప్రనౌన్స్‌డ్ యాస్ బయిలేబియల్ నాసలయిజ్డ్ ఫ్రికేటివ్ బిట్వీన్ వొవెల్స్ [బట్ నాట్ ఇన్‌డబ్లింగ్] బిఫోర్ వి ఎండ్ హెచ్ ఎండ్ ఇన్ వర్డ్ ఫయినల్ పొసిషన్.

కోస్టిచ్, మొ॥[1977 :170]..."ఇన్ స్టాండర్డ్ స్పీచ్ 'ఎమ్' ఈజ్ ప్రొనౌన్స్‌డ్ యాస్ అక్లూసివ్ వర్డ్ ఇనిషియల్లీ ఎండ్ ఇన్ జెర్మినేషన్. వర్డ్ ఫయినల్లీ ఇంటర్ వొకాలికల్లీ వెన్ సింగిల్ ఎండ్ బిఫోర్ ది కాన్సొనెంట్ 'వి,ఎస్,హెచ్' ఇట్ ఈజ్ ప్రొనౌన్స్‌డ్ యాస్ ఎ బయిలేబియల్ ఫ్రిక్షన్‌లెస్ కంటిన్యుయంట్ విత్ నాసలయిజేషన్ దట్ ఈజ్ 'వఁ'. దిస్ ఎల్లోఫోనిక్ డిఫరెన్స్ డస్ నాట్ ఎక్సిస్ట్ ఇన్ ది ఈస్టర్న్ ఎండ్ నార్తరన్ డయలెక్ట్స్.

7 పోలిట్జర్ [1951] లాటిన్ సామగ్రిని పరిశీలిస్తూ ఈ విషయాన్ని పేర్కొన్నారు.

8 ఈ పరిసరంలో ఏ/అ మార్పు <u>ఏ</u> [=X] వర్ణాన్ని సూచిస్తుందని సుబ్రహ్మణ్యం గారు వాదిస్తున్నారు.

9 తూమాటి దొణప్ప [1971] సాహిత్య, వ్యావహారిక భాషలో కన్పించే కృతక సాధురూపాల విభజన చేశారు. శివానందశర్మ [1977] కృతక సాధురూపాల వెనుక గల సాంఘిక అవగాహనను సూచించారు. ప్రస్తుత వ్యాస రచయిత మరొక చోట [1980] వర్ణ వ్యవస్థకు కృతక సాధురూపాలకు మధ్య గల సంబంధాన్ని తెలియబర్చడం జరిగింది.

10 ఆధునిక తెలుగు [సంఘ ఉన్నత వర్గ వ్యవహారంలో] స్పర్శ స్థానాన్ని మహాప్రాణం ఆక్రమిస్తే తీవ్రతను సూచిస్తుందని ప్రకాశం [1975], రామారావు [1974] గార్లు అభిప్రాయపడుతున్నారు.

11 సమాజ మాండలికాల విభజన నిమిత్తం ద్విభాషా ప్రభావం; ప్రమాణ, అప్రమాణ శైలుల ప్రభావం పరిశీలించాలని కృష్ణమూర్తి [1972] గారి అభిప్రాయం.

12 ప్రమాణ, అప్రమాణ శైలీ లక్షణ చర్చ కృష్ణమూర్తి [1974: 402, 1976: 1-21] గారు చేసినప్పటికీ, ఇటీవలి బాపూజీ చౌదరి [1979] ప్రమాణ లక్షణాల పట్టిక పదాంత లక్షణాలు గ్రహిస్తూ మరికొన్ని కొత్త విషయాల్ని చెబుతోంది.

13 శ, ష, స లలో చివరిది ప్రాచీనమనీ, మిగిలిన రెండు ఇండో ఆర్యన్ భాషల్నుంచి ప్రవేశించాయని సూచిస్తూ,నిరోష్ఠ్యచ్చుల ముందు [ఇ,ఈ, ఎ,ఏ, అ,ఆ,] శ, ష లకు భేదం కన్పించదనీ,ఓష్ఠ్యచ్చుల ముందు కన్పిస్తుందని రామారావు[1974: 352] భావిస్తున్నారు. శుభ్రం, త్రిశూలం, శోభనం మొ॥

14 ఇటువంటి రూపాల చారిత్రక వివరణకి సుబ్రహ్మణ్యం [1970 : 31–3]ను సంప్రదించవచ్చును.



మా సెల్ఫ్ బ్రాంచీలు

1. పట్టాభి మార్కెట్ ,మచిలీపట్నం. 2. శేషయ్యవీధి, విజయవాడ. 3. ట్రంక్ రోడ్, నెల్లూరు. 4. జి. కార్ స్ట్రీట్, తిరుపతి. 5. గాంధిరోడ్డు తిరుపతి. 6. సుభాష్ రోడ్డు, అనంతపురం. 7. ఎవెన్యూరోడ్డు, బెంగుళూరు. 8. గాంధి బజారు, బెంగుళూరు 9. జయంతి బిల్డింగ్స్, బెంగుళూరు. 10. మునిసిపల్ మార్కెట్, కర్నూలు. 11. గాంధి బజారు, షిమోగా. 12. మద్రాసు రోడ్డు, కడప. 13. రామర్ కోయిల్ స్ట్రీట్, చిత్తూరు. 14. వాగుల కుంట రోడ్డు, నంద్యాల. 15. గాంధివిగ్రహం వద్ద, నర్సరావుపేట. 16. అమ్మవారి శాల వద్ద, మార్కాపురం.

శ్రీ నిడుదవోలు వేంకటరావు

మల్లికార్జున పండితారాధ్యుని జీవితము పునః పరిశీలన

అవతరణ

శ్రీ వృషాధి నాయకునకు బసవనామం బిడి ప్రమథానుమతిని భూలోకమునకు పంపుసమయమున అనుపమ పరమపరానంద మొసగు తన పాదభక్తియు, నందికేశు సర్వజ్ఞతయు, భృంగి సహజ నిష్ఠ, దుర్వాస ముఖ్యుల ధ్రువశాపశక్తి, అక్షపాదాదుల వాగ్విచక్షత, ఉపమన్యు సద్గురుత్వము, రుద్ర ప్రమథ గణాధిపుల సహజ స్వకీయ ప్రసాదైకరతియు, ప్రాక్తన నూతన భక్తగణముల వ్యక్త దృష్ట ప్రత్యయారూఢమహిమ, వీరభద్రుని శౌర్యము — వీని నన్నింటిని శివుడొక మూర్తిగా దలప, ఆ తలపే మూర్తీభవించినది. ఆమూర్తి పరమేశ్వరునకు వాగలి మ్రొక్కెను. దానికి శంభుడానందమొంది నానా పురాణ విజ్ఞానమొసగి

"బసవకుమారుని పజ్జను నీవు
వసుధకు శివభక్తి వర్ధనార్థముగ
నరుగు"

మని యాదేశించెను.

తాను మానవరూప ధారియై భూలోకమునకొచ్చి శిష్య ప్రశిష్య ప్రసిద్ధిగావించి, లోక గురుత్వము, అనమశాపానుగ్రహ సమగ్రత, శివమహత్వ ప్రతిష్ఠిత వచస్సిద్ధి, శివతత్త్వ సారసంచిత కళావృద్ధి, శివయోగ సంపత్సమృద్ధి, అమిత దృష్ట ప్రత్యయాంచిత మహిమ, ఘోరనిస్సార సంసార వారాశి పారగత్వము మొదలగు శక్తు లిచ్చెదనని యమూర్తిని దీవించెను. శివుడింకను నిట్లు చెప్పెను.

భూలోక జననము

వేంగిమహోర్వీస్థలమున దక్షారామమున శ్రీ భీమేశ్వరోరులింగము సముద్యన్మహామహిమ నొప్పారుచుండును. అద్దేవు పురోహిత శ్రేష్ఠుడు భీమన పండితుడు — విద్వన్మహిష్ఠుండు, వీరభక్తి సత్తముడు, సద్బ్రాహ్మణోత్తముడు. వాననవంశవర్ధనకరుడు. ఆతడు పుత్రార్థియై శ్రీదివ్యపంచాక్షరీ శుభమంత్రమును శుద్ధాత్ముడై బహుపురశ్చరణాలు పాటించి (శివుడామూర్తితో మాట్లాడుతున్న సమయమున) శ్రీ గిరి మల్లికార్జునుని సన్నిధిని నొక పురశ్చరణ కావింపుచున్నాడు. అతనికి యుదయింపునునుడు వెంటనే భీమాఖ్య సాధ్విగౌరాంబ గర్భమున ప్రవేశించె. మల్లికార్జున కృపాసంభూతుడగుటచే గౌరాంబా భీమపండితులు తమ బిడ్డనికి మల్లికార్జునుడని పేరు పెట్టిరి. ఆ పేరుతో పండిత మల్లికార్జునుడు దాక్షారామమున కొచ్చి కోటిఫలి యారాధ్యుల హస్తమస్తక సంయోగమును, దీక్షను వీరశైవోక్త విధిని పొందెను.

దక్షారామవాసులు పండితుని వీరశైవవేషమునుజూచి వెక్కిరించుట

మల్లికార్జునపండితు డీవిధముగా నొక కొత్తపద్ధతికి లోనై ఒడలనిండ విభూతిని పూసుకొని, రుద్రాక్షలు, లింగమును ధరించి దక్షారామమున దిరుగుచుండగా నచ్చటి భూసురులు, నరులు పండితయ్యను జూచినవ్వక

'పండితయ్యా ! నీవు పౌరాణికుడవు
సద్విజోత్తముడవు, సచ్చరిత్రుడవు
విద్వాంసుడవు, వేదవిదుడవట్లయ్యు
భూతియు, రుద్రాక్షములు దాల్పనగునె ?
నీతియే లింగ సన్నిహితమైన యునికి
పాదోదకంబుఁ బ్రసాదంబు గొనఁగ
భూదేవతాన్వమే వైదికమతమె ?
హరివిరించ్యాది సురాసురమునిని
కరసుఁ దాల్చినవారుఁ గలరె మున్నాది"

అని ప్రశ్నించిరి. పండితుడు చిరునవ్వునవ్వి వారికి విభూతి, రుద్రాక్ష, పాదోదక, లింగార్చన, లింగధారణ, ప్రసాదస్వీకారాది వీరవ్రత విధులకు వేదేతిహాసపురాణాదులనుండి యనేక సాక్ష్యములను గుమ్మరించి తెలియ జెప్పగా నా విప్రులు పండితుని కీర్తించి తమతమ వీళ్లపట్టున కరిగిరి.

వేమనారాధ్యులు, సూరసానమ్మ, యితర జంగమములు పండితుని చూడవచ్చుట

పోరండ్ల సూరసానమ్మ, పేరెన్నబడిన శ్రీ బెల్దేవి వేమనారాధ్యులాదిగా నలరు జంగమములు [దక్షరామమునమున్న] పండితారాధ్యుని జూచువేడుక బయలుదేరిరి. ఆత [దక్షారామమున] పండితు డొకనాటి మధ్యాహ్నవేళ లింగార్చనోద్యుక్తుడయ్యెను. మజ్జన మాచరించు సమయంబునకు సూరసానమ్మ వేమనారాధ్యులు వచ్చిరి.

పండితుని కరస్థలముననున్న లింగము తాత్కాలికముగా నంతరిక్షమున నిలుచుట

కరస్థలమున లింగమున్న సంగతి మరచి వారి దర్శనము జంగమదర్శనముగా భావించి లేచి, వారికి మొక్కగా కరస్థలము నందున్న విగ్రహము యంతరిక్షమునకెగసి తిరిగి పండితుని దేహమును జేరెను. పండితయ్య వారిని కౌగలించుకొని సాష్టాంగపడై లేచువరకు నాలింగమట్లే యుండెను. [ఇక్కడ లింగార్చనకంటె జంగమార్చన ముత్తమమని తెల్పుట.]

పండితుని శివార్చనా నియతికి, జంగమునిష్ఠకు వచ్చిన వారు అద్భుతానంద పరవశులయి పండితుని కొనియాడిరి. శివభక్తికి ప్రఖ్యాతుడయిన బసవన్న చరితమును పండితునకు వినిపించిరి. [అందు వారు పుట్టుక మొదలు జంగమ పారవశ్య సద్భక్తియందు బసవన చేసిన ఘన కార్యములను మాత్రమే చెప్పబడినది.]

వెల్లగొండ మహాదేవయ్యకు పండితుడు శిరచరణాదు లొసగుట

పండితారాధ్యుడొక్కనాడు తానును శిష్యవర్గము సుప్రభాతమున నుత్సుకత మేల్కాంచి పువ్వులు గోయుచుండిరి. తన శివార్చన సమయమునకు ముందు నెవ్వరేని కోసుకొని పోవుదురోయనియు తుమ్మెదలందలి మధువును గ్రోలకమునుపు తాను గోసుకొనెడివారు. పండితుని శిష్యవర్గము పూవులుగోయు శబ్దము వినవచ్చి లేచి ముందుకు పోగగా శివార్చోపకరణములు కాళ్లకు తాకెను. వెంటనే నాయయ్య తాన రెండు కాళ్లను గుత్తులవరకు గడికొండలుగా నరికికొనెను. మహాదేవుని వీరభక్తికి పండితుడు మెచ్చుకొని శరణు నేడెను. వ్పుడుదీప తైలంబు దెచ్చి పూసెను. తున్కలును గుత్తులును జకొల్పి సంధించి విభూతి మంత్రించి వాటిపై జల్లెను. మహాదేవయ్యకు కాళ్లు వచ్చినవి. అచ్చటనున్న శివభక్తులందరకును మహాదేవయ్యచే పండితుడు నమస్కరింపజేసెను.

చందవోలులో వెలనాటి బోడుని సభ : పండితుని వాదము!

పండితుడు చందవోలను పుర యందు మహాసద్భక్తి మహిమతో వర్తించుచుండెను. అతని సర్వజ్ఞత్వము, శీలసంపద చూడజాలక వెలనాటిబోడనికి గురుడగు పెద్దుడు తన శిష్యుని రావించి పండితయ్యతో వాదమిప్పింపుమని, శైవము మోక్షైక సాధనమని, రుద్రుడే దైవమను వార్త వారింతునని



"బౌద్ధదర్శన పట్టబద్ధుండు గురుఁడొ
శుద్ధ వైదిక శైవ బద్ధుండు గురుఁడొ" (వాద.116)

తేల్చవై చెదనని చెప్పెను. చోడడు ఊరిలోన వారినెల్ల పేరుపేరున బిల్చుటయేగాక

"ఊర నీసభకు రాకొకడు నిక్కనము
ధారుణీశ్వరునాజ్ఞఁ దప్పినవారు
నుండోయనుచు బురిచుట్టు చాటించె"

ను. పండితుడు సభకు వెడలెను. ఆయనవెంట
"పరమ లింగార్చనపరులు స్వాధ్యాయ
పరులునై చను మహాబ్రాహ్మణోత్తములు"

వేదభాష్యములు చదువుచు, చెప్పుచు వచ్చిరి. వేమనారాధ్యులు, నూరసానమ్మ వారివెంట నుండిరి. పండితుడు పరవాది మత్తేభ పంచాననుడువలె నుండెను. శ్రుతివిరుద్ధము, భవపాశబద్ధము, భువి నిషిద్ధము, దుఃఖ సమ్మృద్ధము, పాపబద్ధము శుద్ధ యబద్ధమని బౌద్ధమును, నితర సమయములను పాశుపత మతముతో సరికావని వాదించి తుదకు

"గౌరీశుమీద
దైవంబు లేడని తలియిచ్చి పడయు
దును, మంటఁబట్టుదు, దొడరిన గెలుతుఁ
బనుగొవ వాదజల్ప వితండములను
జెలగి, యట్లుమగాక శివుమీదనొకడు
గలడన్న నా యటకాలెత్తి వాని
నడుదల దన్నుదు నాదు ప్రతిజ్ఞ
యెడవక యేను గాలెత్తితి ననుచు"

శ్రీ మహాదేవు మహిమ వారూథముగా మల్లికార్జున పండితులాద్యు లేవవ బ్రతిష్ఠించె. (పుట 162)

బౌద్ధగురుని హత్య: పండితునికి అక్షిదండన

బౌద్ధగురువు నోరు మెదల్పలేక సభాస్థలిని విడిచెను. లోక గురుత్వము, పండితత్వము మల్లికార్జు నారాధ్యులవారికే తగునని పౌరులు, బుధులు కీర్తించిరి. ధరపుట్టిన సాక్షాత్ దక్షిణామూర్తి యని వర్ణించిరి.


కొన్నిదినములు చనినవెనుక బౌద్ధగురుడు తనకు జరిగిన యవమానమును సహింపలేక మల్లికార్జున దీపమాలె గంబమును యెల్లవారు చూడ తన శిష్యునిచే పగులగొట్టించి తెప్పించెను. అట్టి పాపము చేసినవానిని చంపక విడవరాదని రేమయ దేవయలను విద్దరు నొకనాటి వేకువజామున పరవర లింగావసరములు చెల్లించి హరు ప్రసాదంబు భోగించి జనులెర్గకుండ సమీప సముద్రాంతరస్థలి మున్న లంకయందుగల బౌద్ధాలయమును ప్రవేశించి దీపమాలెకంబము పగుల గొట్టినట్లు బౌద్ధగురుని దేహము కడికండలుచేసి, తలత్రెవ్వి పొట్టలో బెట్టి, యాతని దేహముపై నిది యసంఖ్యాత మహేశ్వరుల పంపునను నొక లేఖ రొమ్మపై బెట్టి యవతలిదిక్కు రేవున యదృశ్యమైరి.

పండితుని అమరావతి ప్రయాణము :
వెలనాటి క్షయము

ఈవార్త విన్న చోడుడు పండితున కక్షిదండన విధించెను. పండితుడులింగోద్భవ దేవునికి నమస్కరించి 'లింగోద్భవగద్య' చదివెను. పండితుడే తన కండ్లను రెండుసార్లు మూడబీకుకొనియుంచగా దిరిగి కండ్లు వచ్చెను. చోడడిది యవమానమని తలచి మూడవసారి దృష్టి రాకుండ పండితుని యామికుల చేబట్టి తెప్పించి, నేత్రములుప్పించి జీళ్లపాలు బోయించి వెడలిపోయెను. అమరారామమున తిరిగి దృష్టి దెప్పించి బౌద్ధవిభూతి పొగడునట్లుగా నుండజేయుమని పండితుడు శివుని ప్రార్థించెను. తానిక పనదుపోలున నుండజాలనని మహేశ్వర క్రోధోత్కటానల పటల విరచిత జ్వాలల వెలనాటిబోడ ధరణీ తలేశ్వ రాధమ పతంగము భస్మమయ్యెడుగాకయని శాపంబిచ్చి యమరావతికి బయనమయ్యెను. వెలనాడున మరోత్పాతములు పుట్టి, చోడుని యుద రంబుస్రవణబాధ మిక్కుటమయ్యె.అమరావతిదిక్కునపోవుచున్న పండిత కుటుంబమును, శిష్యులను దర్శించి చోడని భటులు పశ్చాత్తాపమును దెలిపిరి. రమ్మనిరి. తనరాజ్య మిత్తునని చోడడు చెప్పెననిరి. కాని పండితుని దయకు వారు పాత్రులు కాలేక వెడలిపోయిరి. చోడుడు మరణించెను. అతని సంతానమెల్ల రాజ్యార్థమై పోరాడుకొని చచ్చిరి. వెలినాడు పాడయ్యెను. పండితుడు దోవలో గణసహస్ర నామావళిని పఠించెను. అమరావతి చేరి అమరేశ్వరునిపై యష్టకమును జెప్పెను. అక్కడ దీర్ఘికా మధ్యమున సభదీర్చి వెలనాటి సీమను దాటివచ్చినట్లు తన భక్తులకు చెప్పెను. (చోడుడు తనకు ఊర్ధ్వనేత్రలాభము గలిగెను. మరణించెనను వార్త దెలియగానే.)

కర్ణాట భాషాలబ్ధి :
బసవని చూచువేడ్కలో కల్యాణపుర ప్రయాణము:
మొదటి మజిలి—విడుగుడములు

అమరా రామమున భక్తానీక మంకనలు చేయుచుండగా మల్లి కార్జునుడు మఖలీలనున్నాడు. భక్తగణములకు వస్త్రభూషణావలులు సమర్పించి విభూతి వీడియంబు లొసంగినాడు. ఆనంద గీతములు, శంకరగీతములను బాడుచు హరగణంబులు పరమశివానందభరితమై యున్న సమయమున కర్ణాట భాషలో కవిత్వము చెప్పశక్తి కావలెనని పండితుడు అంతకు ముందెన్నడో బంపిన జంగమము భక్తవరులు వచ్చి బసవన్న పరమహత్త్వంబు ప్రస్తుతింపుచు బసవన్న హస్తామగత భూతిని అందివ్వగా సాంగముగా కర్ణాటభాషలో కర్ణాటగీత సంగతుల బాడుచు బసవన్నను పండితుడు సాక్షాన్మహోత్సు, శిక్షిత ప్రతివతు, బసవగణాధ్యతు నక్షణమ వీక్షింతమను చింతకల్యాణపురంబున కభిగమ నంబు చేసెను. దారిలో నూరూర పద్భక్తు లెదుర్కొని పాదాభి వందనంబు లర్పించిరి. విడుగుడముల కేతెంచి పారంగేశుని త్రికాలము పూజింతు వాడును, సతత జంగమపరిచర్యానురక్తుడును, యుదధ్యాత పూర్ణవర్ణ్య తమ్యక్తి, శ్రుతిబోదితాచార మనథ ప్రయుక్తుడును పండితుని తగనివ్యాదు దోసయ్య కగణాధునకు విరచాక్షి భాజియ్యచే భక్తభావన పండితుడు ప్రతినర్తిగొనెను.


చూడండి!
ఇల్లాలు
భర్తకు ప్రేమమూర్తి!
బిడ్డకు మాతృమూర్తి!"
సృష్టికే దేవతామూర్తి!!"
ఎ. పూర్ణచంద్రరావు
సమర్పించు
బాబు ఆర్ట్స్
ఇల్లాలు
కలర్
దర్శకత్వం
తాతినేని రామారావు
నిర్మాత
జి. బాబు B.Sc.
సంగీతం: చక్రవర్తి
SREE PUBS

రెండవమజిలి–పానుగల్లు

నిడుగుడములనుండి పండితుడు పానుగంటికి బయలుదేరెను. అచ్చట శిష్యుడు బండరువు గోవిందప్రెగ్గడ ఈ వార్తవిని పుర మభిరామముగా నలంకరింపజేసెను. పండితుడు పురప్రవేశము చేయగనే సాష్టాంగుడై మ్రొక్కెను. ముంగట గురువర్యార్తి నడవగా నాయన వెంట శిష్యుడు గోవిందప్రెగ్గడ పండితుని ఛాయద్రొక్కక, ఆయన త్రొక్కినచోటు త్రొక్కక ప్రీతితో స్వగృహమునకు గొనిపోయెను. పండితునకు తన యింటనున్న సకల ధనకనక చీని చీనాంబర వస్తు సందోహమును గురుదీక్షగా నొసగెను. భక్తవరులు, పండితయ్యయు భక్తిసుధా రసాసార తనధి నోలలాడిరి.

ఉదయావనీశుడు–ధవళేశు నామయ్య : పానుగంటి రాజ్యక్షయము

ఆ యూరి యేలిక ఉదయావనీశ్వరుడు. అతని పెద్దలెంక ధవళేశు నామయ్య. సహజలింగ నిష్ఠావృత్తిలో నడుచుకొనుచుండెను. తోడిలెంకలు రాజుకడకేగి నామయ్యపై కొండెములాడజొచ్చిరి. రాజు తమ్మ పెట్టించుకొని తాను భక్తుండనని పారవేయుననియు, పిలిచిన రాడనియు, నిన్నటినుండి ప్రొద్దస్తమానము పండితునియొద్ద, భక్తులయొద్ద కూర్చుండుననియు, రాజును లెక్కసేయడనియుజెప్పిరి. అంత నా రాజు నామయ్యను రప్పించి తన తమ్మయొసగగా నా తమ్మను భూమీకు నొద్దనె పారవైచెను. నామయ్య సేవక వృత్తిని విరసింప ఉదయావనీశుడు "మీబసవరాజాదిగా సేవాక్రమమున నడచినవారె. వారి కంటె యేవిధముగా భక్తుడవు? మొదటిసారికి తప్పు పట్టను గాని ఇదిగొ తమ్మ. తీసుకో...లేనియెడల మా యొడలు మాకిమ్మ"నెను.

అంత నామయ్య

"నన్నంటివిగాక ! అన్యశరణులను, భక్తగణ నాథులనుగూర్చి పల్కుటయేల. ఇష్టలింగ ప్రసాదేచ్ఛానుభవులు కష్టమానవుల యుచిష్టములను తిందురా. బసవయ్య భవుని [బిజ్జలుని] కొలసలేదా యని గదా ప్రశ్న. బసవయ్య మహిమ నీకు చక్కగా తెలియదు. పరమేశ్వరుడు బసవని సద్భక్తి వర్ధనార్థము భువికి పంపినాడు. ఆయన మహత్వమునకు గురియైన పలుదూషకులవల్లకాని తెలియదు. కంటకాసురుడనగా నొక్కదివిజ కంటకుని బ్రతిపక్షుగాబంప పుడమిపై బిజ్జలుని సృజించినాడు. అతడు బల్లహపట్టభద్రుడు. ఆ బిజ్జలుడు కప్పడి సంగమేశ్వరమునకేగి బసవన్న దొడ్డెచ్చి బంబరువిచ్చి సకల నియోగాధ్యక్షునిగా జేసినాడు. కాని యాతడు బిజ్జలుని నరమాత్రుని గనే చూచెను. జంగమములయందుండు భక్తి బిజ్జలునియందులేదు. మిండజంగమములకైనను రాజు నెదుటనే ధనము ధారవోయును. ఎన్నిసారులు తప్పనట్టెనని బసవడన్ని తూరులు బిజ్జలు ఒప్పగావించి శివభక్తి మాహాత్మ్యమును బ్రతిష్ఠించెను.

అల్లయ్య, మధుపయ్యలను శివభక్తులను బిజ్జలుడు చంపించగా బసవనమంత్రి కల్యాణము పాడుగావుతమని శపించెను. జగదేకమల్ల, బొమ్మయలు బిజ్జలుని హతిమార్చిరి. కావున భక్తులు సేవకవృత్తి కొలిచిన కొలుతురుగాని సత్పథంబు విడవరని నామయ్య చెప్పి యుదయావనీశుచేసున్న చురియ చెచ్చెర పుచ్చుకొని యూరిలోని గోపుర ద్వార హర్మ్యమెక్కి ఉదయావనీశుని వంశమంతరించుగాక యని శాపమిచ్చి తన కంఠ ముత్తరించుకొనెను.

అది వినిన పండితుడు కోపోద్రిక్తుడై "ఉదయాభిధానావనీ వల్లభశ్చ సపుత్ర కళత్రమిత్ర బాంధవో వినశ్యంతి క్షిప్రం పరం విదూషరో"యని శాపజలంబులెత్తి చల్లె. ఈ పానుగంటి నుండంగ గాదనుచు పురి వెడలంగ వెనుక నక్కజముగా గల్పోన్న పూచె, కల్కోడి కూసె. పానుగంట నుత్పాతములు పుట్టె, ఉదయావనకు సబాంధవముగా నశించెను.

మూడవ మజిలి – వనిపురము

పానుగంటినుండి పండితుడు వనిపురమునకు వచ్చెను. వనిపుర శంకరయ్య యను భక్తుడు భక్త సమేతుడై పండితు నెదుర్కొని ఊరిలోనికి గొనివచ్చెను. పండితు డక్కడ కొన్ని వాసరములు గడిపి కల్యాణమున కలిగినమనంబుసేయ అచ్చట భక్తి గజిబిజి పుట్టి జగదేవమల్ల బొమ్మయలు బల్లహు బిజ్జలుని చంపిరని, బసవేశ్వరుడు కప్పడి సంగమేశ్వర గర్భములో దేహముతో చొచ్చెనని, నిది జరిగి యెనిమిది దినములయినదని నొక యయ్య చెప్పగా పండితు దుల్కిపడి, దుఃఖపడి

"నామాత నాభ్రాత ననుబెట్టి నీవు
గా యుజసంహారు గర్భంబు సొచ్చి
తాయంచు "హాయంచు"

బసవేశ్వరుని గూర్చి ప్రలాపించెను.

ఆనాడు లింగార్చనము చెల్లించి పండితయ్యయు, శంకరయ్యయు, సద్భక్తవరులు బసవ దండాధీశు మహిమ గొనియాడుచు మహోద్భుతా క్రాంతాత్ములై యుండిరి.

నాలుగవ మజిలి – వెల్లటూరు

వనిపురమునుండి శంకరయ్యగారిని వీడ్కొని పండితారాధ్యుడు శ్రీశైలప్రాంతమునై పుకి మరలెను. సమీపమున కేగుతరి నైష్ఠికశైవపాశుపతులు వీరమాహేశ్వరులు కనబడిరి. శ్రీశైలము త్రింశద్యోజనభూమి. కొన్నిదినములు ప్రయాణము చేసి చేసి వెల్లటూరున కొచ్చెను. ఆయనకు శ్రీశైలమంతయు దివ్యలింగ స్వరూపమై వెలింగె. దానినే శ్రీ లింగమూర్తి సాక్షాత్కారముగా తలంచి పండితుడు లింగావసరమును చెల్లించె.

దోనయ్య శ్రీశైల దర్శనము

అంత తనశిష్యుడు దోనయ్యను బిలిచి శ్రీగిరినాథుని పోయి సేవింపుమని, శివరాత్రి యచ్చటనే చెల్లింపుమని పర్వతము చుట్టు ప్రదక్షిణము కావించి తన వ్రతముమాప్తిని కావింపుమని యాజ్ఞ యిచ్చెను. శిష్యుని కోరికపై శ్రీశైల మాహాత్మ్యమువినిపించెను. దోనయ్య సాష్టాంగపడి గురువు యాజ్ఞను శిరసావహించి శ్రీశైలమున

కరిగెను. వృషభపురమున బసవేశ్వరుని యాలయమును దర్శించి యచ్చటనున్న చతుర్ముఖ బసవలింగంబునకు పూజ చేసెను. అచ్చట నుండి బయలుదేరెను. దారిలో బసవపురాణ, పర్వత పురాణములు చదువువారిని చూసెను. చివరకు మల్లికార్జున పురము చేరెను. మల్లన్నను దర్శించి జంగమారాధనలు సల్పెను. శివరాత్రి జాగరణ మొనర్చెను. శ్రీశైల మల్లికార్జునుడే వృద్ధ తపోధనుని లీల దోనయ్యను కలుసుకొని, తన పూర్వ స్నేహితుడైన పండితయ్య యోగక్షేమము లడిగెను. ఆదట దోనయ్యను 'నొక దీపవృక్షముపై నెక్కించి శ్రీగిరి జూడమనెను. ఆ చెట్టుపైనుండి దోనయ్యకు బర్వతమంతయు గనిపించెను. వృద్ధమల్లయ్య తరువాత యదృశ్య మయ్యెను.

పండితుని లింగైక్యము

యాత్ర ముగించుకొని దోనయ్య శైలము దిగి వెల్లటూరు నకు తిరిగివచ్చెను. పాదాభివందనమొనర్చి జరిగిన విశేషములన్నియు జెప్పెను. వృద్ధ మల్లికార్జునుడు తనను దలచినందుకు పండితయ్య పరమానందమొందెను. తనను ప్రమథ మండలిలో జేర్చుకొమ్మని వేడెను. పండితారాధ్యులవారు, నాత్మ సంతతితో కులసతీ సమేతముగా లింగోదరమున లీనమైరి.

సకలభువన పావనుని యపూర్వ తనూజ కేదారయ్యకు లోకారాధ్య పట్టమునుగట్టి దోనయ్య భక్తిరాజ్యము నేలుచుండెను. కేదారయ్యకు మనుమపండితుడు, భీమనపండితుడు, మహాదేవయ్య, చెన్నవిభుడు అను నలుగురు పుత్రులుగలరు. ఇక శైవసంతానములో ఇవటూరి సోమనాథయ్య, వారి పుత్రులు సూరీశ్వరుడు, లోకారాధ్య విశ్వనాదప్పయ, సింగణమంచి కలరు. వారినుండి గురుపరంపర తేజరిల్లె.

పండితుని జీవితము : పునఃపరిశీలన

పుట్టుక

పండితునిది దక్షారామము జన్మదేశమని ఇతః పూర్వ చరిత్ర కారులు చెప్పినారు. కాని పండితుడు పుట్టినది శ్రీశైలమే.

దక్షారామ భీమేశుని పురోహిత శ్రేష్ఠుడైన భీమయపండితుడు శ్రీశైలమందు సంతానార్థమై పంచాక్షరీ పురశ్చరణ చేయుచున్న కాలమున నాతని భార్య గౌరాంబ గర్భమున శివుని సృష్టించినమూర్తి యవతరించెను. భార్యాభర్త లిరువురును తీర్థయాత్రా స్థలమున నుండుటయే సనాతన ధర్మము. కావున గౌరాంబకూడ తన భర్త సన్నిధిని శ్రీశైలములోనున్నది. ఆమె యచ్చటనే గర్భము ధరించి శిశువును కన్నది. మల్లికార్జున పూజాఫలమగుటచే నాతనికి 'మల్లికార్జున' యని పేరు పెట్టిరి. గౌరాంబా భీమయపండితు లేమైరో తెలియదుగాని కుమారుడు తండ్రి గ్రామము దాక్షారామమునకు పండిత మల్లికార్జున నామముతో తిరిగివచ్చెను.

Grams : OFFCHEM

Phone : 39352

With Best Compliments

FROM

SILVERCHEM INDUSTRIES

171, Mint Road : : MADRAS-600 001.

"పండితి మల్లికార్జునుం డనఁగ
సగణితి ప్రీతి దక్షారామమునకు
జని"

కోటిపల్లి యారాధ్యుల వద్ద దీక్షను స్వీకరించెను. శివతత్త్వ సార కృతికర్తయగు మల్లికార్జున పండితుని తాను ప్రతిదినమును తలంచుకొనుచుండెడివాడనని పాల్కురికి సోమన అనుభవ సారమున కీర్తించి యున్నాడు. ఈ కృతి త్రిపురాంతకమున వ్రాయబడినది. బహుశః బసవ పురాణము గూడా నచ్చటనే వెలసి యుండును. బసవన కంటె పండితుని గూర్చియే సోమనకు తెలుసు. అనుభవ సార మున స్తుతించుటకు కారణము పండితుడు శ్రీశైల ప్రాంతము వాడని యానాడు ప్రచారములో నుండి యుండును. మరియు సోమ నాథుడు బెలిదేవి వేమనారాధ్యుల మనుమని శిష్యుడగుట చేతను, ఆ వేమనారాధ్యులు పండితుని కాలము వాడగుటయేగాక తెలంగాణము నుండి పోరండ్ల సూరసానమ్మతో దక్షరామమునకు వచ్చి పండితుని దర్శించెను. పోరండ్ల కరీంనగర్ తాలూకాలోని 143 నెం. గ్రామ ముగా జనాభాశాఖవారు రిజిస్టరు చేసుకొన్నారు. బెల్దేవి గ్రామము బలి గ్రామమై యుండెనా? వేరె గ్రామమేదై యుండును? అదియు తీరాంధ్రమునకు సంబంధించినది కాదు. నేటి హైదరాబాదు నగర మున 'బెల్దేవి' వారని ఇంటిపేరు గల వణిల్ ప్రభువులు గలరు. వని పురము వనపర్తి. మహబూబు జిల్లాలోని తాలూకా గ్రామము. వెల్గొండ మహదేవయ [పండితుని సమకాలికుడు]ది వెల్గొండ. ఆ గ్రామము పండితుడు నిర్యాణ మొందిన వెల్లటూరును మహ బూబ్‌నగర్ జిల్లా కొల్లాపురము తాలూకాలో 64, 74 గ్రామ సంఖ్యలలో నున్నవి. పాలకుర్తి సోమన నిసలైన తెలంగాణా ప్రాంతము వాడు. తానెన్నడు శ్రీశైల ప్రాంతముల జేరెనో తెలియదు. అచ్చ టనే పండితుని జీవిత విశేషములు సులభముగా సేకరించి యుండును.

పండితులు దాక్షారామము వచ్చుటకు తన తండ్రి యుద్యో గమే కారణమై యుండును.

పండితుడు కర్ణాట బ్రాహ్మణుడు

కుంతల బనవాసి ప్రాంతము నుండి వానసవంశ బ్రాహ్మణులు తీరాంధ్రమున చేరుట మనకు నారాయణ భట్టు చరిత్ర తార్కాణము. ఇతడు రాజరాజ నరేంద్రుని కాలము వాడు. ఆ తరువాత క్రీ. శ. 1118 నుండి 1137 వరకు తీరాంధ్రమున పశ్చిమ చాళుక్య ప్రభుత్వమే. వానస బ్రాహ్మణ వంశీయుడగు అనంతపాల దండనాయ కుడే తీరప్రాంతమునకు తనతో బాటు యనేక బ్రాహ్మణులను తీసుకు వచ్చెను. అనంతపాలయ కుటుంబ సభ్యులే యెక్కువ రాచ నదవు లలంకరించిరి. మరియు కొండపల్లి రాజధానిగా చేసుకొని అనంత పాలయ ప్రభుత నెరపిన దినములలోనే శ్రీపతి పండితుడు బెడవాడ ఇంద్రకీలాద్రిపై నిప్పులు మూటకట్టెను. శ్రీపతి పండితుడు అనంతపాలుని యాస్థానియని చెప్పబడుటచే వాతడును వానసవంశీయు డనుటలో సందేహము లేదు. వీరి మాతృభాష కన్నడము. దేశము బనవాసి. బనవాసియే తెలుగున వానసయైనది.

పండితుడి తండ్రి భీమయ పండితుడు దక్షారామమున పురోహితుడు. ఆనాడు దక్షారామము అనంతపాలయ యధికారము లోనిది. పండితుడు తెలుగు దేశము నందు పుట్టుటచే తెలుగు వచ్చి యుండును.

పండితుడు — కర్ణాట భాష

పండితునికి బసవేశ్వరుడు విభూతి పంపకమునుపే కర్ణాటక భాష తెలియును. దక్షారామమున నున్న రోజులలో లింగార్చన సమయమున పండితుడు శివ పంచస్తవములతో బాటు శంకర, ఆనంద గీతములు, బండారు బసవన్న భవ్యగీతముల బండారు బసవన్న ప్రాణే శుని పొగడినట్లు సోమన చెప్పినాడు. చూ. దీక్షా. పుట.

నేడు వైష్ణవులు, మాధ్వులు బైట తెలుగు మాట్లాడినను ఇంట తమిళ కన్నడ భాషలు మాట్లాడుకుటుంబములను జూచు చున్నాము. అయితే కన్నడమునందు కవిత్వ శక్తి కావలయునని కాబోలు పండితుడొక శిష్యుని బసవన వద్దకు పంపియుండును.

శివతత్త్వసారము

పండితుని శివతత్త్వసారము ముద్రితమైనది. అది అసం పూర్ణము. 489 పద్యములుగల కృతిని కొమర్రాజువారు పరిష్క రించిరి. ఇందు బసవన చివరిలీల విషమారగించుట వర్ణితమైనది. మిగిలిన భాగమునం దేవిషయము లుండియుండునో తెలియదు. కంద పద్యమయమయిన నీ కృతియందు నొకమకుటము లేకపోవుటచేతను, పద్యసంఖ్య నూటికంటె దాటిపోవుటచేతను దీనిని శతకమనుటకు వీలు లేదు. దీనిని పండితు డెప్పుడెక్కడ రచించెనో చెప్పుట కష్టము. దక్షారామముననున్న పండితునికి బెలిదేవి వేమనారాధ్యులు వచ్చి చెప్పు వరకు బసవన్ననుగూర్చి తెలియదు. బసవన్ననుగూర్చి చెప్పిన పద్యములు గల శివతత్త్వసారమును పండితుడు అంతకుముందు వ్రాయలేదని చెప్పవలసియున్నది. కాని సోమనవ్రాత దీనికి విరుద్ధముగా కాన్పించు చున్నది. "శివతత్త్వసార సంచిత కళావృద్ధి"ని శివుడే పండితునకు ప్రసాదించెనట. అది జన్మవృత్తాంత సందర్భమున దెల్పబడినది. ఆ తరువాత దక్షారామమున పండితుడు "వీరమాహేశ్వరాచార మార్గము సారియై శివతత్త్వసార సత్కృతిని కేవల భక్తిగతి బ్రతిష్ఠించి యాదట దానును సల్లవర్తించుచున్నాడ"నియు, లింగార్చన సమ యమున నాతడు శివతత్త్వసార సంచిత మహామహిమ 'శివతత్త్వ సార'మనె శివకృతిని జదివెడివాడనియు సోమన చెప్పినాడు. ఇంతలో సూరసానమ్మ, వేమనారాధ్యులు పండితుని దర్శింపవచ్చి యాతని జంగమారాధన సచ్చీలమునకు నివ్వెరనంది బసవేశ్వర సదృశమూర్తిగా దలంచి బసవన చరితమును చెప్పదొడంగిరి. అందు బసవన విషాహార ప్రవక్తియును జెప్పిరి.

కావున పండితుడు ముందుగా శివతత్త్వసారమును రచించెనని సోమన చెప్పినమాట నమ్ముటకు వీలులేనిదిగా నున్నది. బహుశః పండితుడు శివతత్త్వసారమును వీలుగలిగినప్పుడెల్ల రచించుచు వచ్చె ననియు నందువల్లనే మకుటమును, సంఖ్యయు మారెననియు చెప్పి పరి

పెట్టుకోవలసియుండును. శివతత్త్వసారమునకు కన్నడానువాదమో, ఇదియే మూలమో యనదగిన కృతి అసంపూర్తిగా ముద్రితమైనది.

పండితుడు - వెలనాటి చోడుడు

పండితుడు చందవోలులో దర్శించినది రెండవ వెలనాటి చోడుడని [1161–1182] చెప్పుచున్నారు. గ్రంథములో వెలనాటి చోడుడనియే యున్నది. కాని చందోలు కైఫీయతునందు

"వావన కులోద్భవులయిన శ్రీ మల్లికార్జున పండితారాధ్యుల వారు శ్రీశైల ప్రదక్షిణోద్యుక్తులై యీ మార్గాన చందవోలు వచ్చి శ్రీ పాండీశ్వరస్వామివారియొక్క ముఖమంటపములో వుండివున్నందున శ్రీమన్మహా మండలేశ్వర కొండ పడమటిబుద్ధరాజులుంగారి గుర్వు బవుధ మతానుసరణ శాస్త్ర ప్రవీణుడై యిక్కడనె వుండినారు గన్క."

యని యున్నది. వెలనాటిచోడు డేవిధముగా శివద్వేషికాడు. అట్లనుట మహాపాపము. ఆతడు దక్షారామ భీమేశ్వరుని కొనర్చిన కైంకర్యములే చాలు చోడుని శివదీక్షాపరత్వమునుపట్టి తెల్పుచున్నది. సోమనాథుడు విని వ్రాసినదికాని వాస్తవ సంఘటనయైనట్లు తోచదు. పండితుని కళ్లలో జీడిపోయించినది బుద్ధరాజని విశ్వసించుటయే యుక్తము. బుద్ధరాజు చోడుని బావమరది. ఇతని శాసనము లున్నవి.

కాని చందవోలులో నీ వాదసభ జరిగి యుండెనని చెప్పుటకొక చిన్నయాధారము కన్పించినది. మహిమ ప్రకరణములో బౌద్ధ గురువును చంపుటకు


'దిట్టమై దేమయ దేవయలపుడు
గట్టుగ్రలీల గంకణములు గట్టి'

బౌద్ధగురువును నాతని మందిరమున జంపిరి.

ఆ రేమయ దేవయలు నాటి శాసనమున కన్పడుచున్నారు. స్వస్తిశ్రీ శకవర్షంబులు ౧౦౮౮ అగునేంటి ఉత్తరాయన సంక్రాంతి నిమిత్యమున శ్రీమన్మహా మండలేశ్వర కులోత్తుంగ రాజేంద్రచోడ రాజులను ధర్మార్థముగా వాదిండ్ల శ్రీ కేశవదేవరకు రెండు దీవంబులకు...ముపాటి బీరనాము దోసయ రేమసలు ఆచంద్రార్కముగా (ద. హిం. శా. సం. 4. నెం. 689) దీని కాలము క్రీ. శ. 1166. గ్రంథమున బ్రయుక్తులయిన రేమయ దేవయలే శాసనమున దోసయ రేమసలయి యుందురు. తిక్కన బయ్యనలకు మారుగా అక్కన బయ్యనలు కనబడుతున్నారుగదా!

కల్కొడి–కల్వొన్న

పండితుడు పానుగల్లులో ఉదయావనిశు శపించి, యూరి విడిచినప్పుడు



"మసలక పండిత మల్లికార్జునుడు
వెసదలిర్పగ బురి వెడలంగ వెనుక
నక్కజంబుగ బూచెనంత గిల్పొన్న
సుక్కురో కుట్టని కూసె కల్కోడి" (మహిమ)

యని యున్నది. ఈ విషయము శాసన మందిట్లున్నది.

నల్గొండ తాలూకాలోని బల్లాల గ్రామం పొలిమేర అరిగి పోయిన స్తంభముమీద చెక్కిన శాసనము. ఇది కందూరి మల్లికార్జున చోడునిది. శాసన కాలము క్రీ. శ. 1097.

పున్నాగస్తం బ్రమాద్యోపల నుసలమయౌ చోడవంశ్యా [ ]
పుష్పస్వనాభ్యాం కిల మనుజపతిం సంశయేషు వ్యనక.

(ఎపిగ్రాఫియా ఆంధ్రికా. సం. 4. పుట. 60. డా. పి. వి. పరబ్రహ్మశాస్త్రిగారి సంపాదితము)

ఆరాధ్యులు

తెలుగు దేశముననున్న యారాధ్యుల పుట్టుపూర్వోత్తరము తెరుగుటకు సోమనాథుని గ్రంథములే పరమ ప్రామాణికములని ప్రత్యేకముగా చెప్పనక్కరలేదు. శ్రీపతి పండితుడు, శివలెంక మంచన, మల్లికార్జున పండితారాధ్యులు, ఇవటూరి సోమనాథయ్య, రెంటాల మల్లినాథయ్య, బెల్దెవి వేమనారాధ్యులు మనకు సోమనాథుడు తెలిపిన ఆరాధ్య పురుషులు. వీరి నామములు గృహనామములుగా నున్నవారు నేడు తెలుగు దేశమున విస్తరించియున్నారు. కాశీనాథునివారు, ముదిగొండ, తాడికొండ, కొడిమెల, కొంపల్లి, చాగంటి మొదలయిన లింగధారి కుటుంబములు నేడున్నవి గాని వానిపేర్లు సోమనాథు డెత్తలేదు. ద్వాదశారాధ్య సంప్రదాయమును సోమన తడవలేదు. పంచాచార్యుల ప్రసక్తి సోమన తేలేదు. నన్నయకాలమున ఆరాధ్య బ్రాహ్మణులున్నట్లు సమకాలీన నిదర్శనములులేవు. వెలనాటి చోళుల కాలమునుండి ఆరాధ్య శాఖవారి వివరములు తెలియుచున్నవి.

బసవేశ్వరుని యావిర్భావము వలన తెలుగు దేశమున శుద్ధ శైవము విజృంభించినది. శుద్ధ భక్తిమార్గమును శివతత్త్వసారమున పండితుడు ప్రవచించినాడు.

శివలెంక మంచెనకు తెలుగు దేశములో కంటే కర్ణాటకమున ప్రచారమధికము. మంచెన తండ్రి తాతలు కాశీవాసులు.

పండితత్రయమని సోమనచే కీర్తింపబడిన వారు క్రీ. శ. 12 శతాబ్దము వారు అంతకు ముందు కర్ణాటాంధ్ర దేశముల యందు యారాధ్యులే కన్పట్టరు. ఒకవేళ కన్పట్టినను వారు కాలాముఖ గురువులు.


అనుబంధము – పండితారాధ్య చరిత్ర ముద్రణలు

శ్రీ శివాయనమహః శ్రీమాన్ జగద్గురు మల్లికార్జున శ్రీ పండితారాధ్య చరిత్ర. శ్రీ మదష్ట భాషానుకవిత్వ రచనా బిరుదాంకితులగు పాల్కురికి సోమనాథారాధ్య కవిచే రచింపబడినది. ఇది మ॥రా॥ నిడుదవోలు సుందరం పంతులవారి చేతను, శ్రీగురు, శ్రీగిరి దిగంబర మల్లికార్జున స్వాములవారి సేవకుడగు చింతకుంట పనపుల నాగయ్యగారి చేతను మూడు ప్రతులను చూచి సవరింపబడినది. శ్రీ విజయరామచంద్ర ముద్రాక్షర శాలయందు ముద్రింపించి ప్రకటింపబడియె. విశాఖపట్నం. 1914 ఆనంద సం॥ఆషా॥ భా॥ 13 సోమవారం.

కర్నూలు జిల్లా సిరుగళ్ళ తాలూకా పెదచింతకుంట గ్రామ నివాసి వయస్య రత్నాకరుండగు పనపుల పుట్టయ్య శ్రేష్ఠిగారి కుమారులు నాగయ్యగారు. వీరు శ్రీగిరి షన్మత స్థాపనా చార్యులగు దిగంబర మల్లికార్జున స్వాముల సేవకుడు. పడకండ్ల వీరయ్యగారికి ముఖ్య శిష్యుడు. శ్రీ మహేశ శతక రచయిత. పడకండ్లలో ఏటి తూర్పున గుడిమోల మఠములోని పద్మశాల వీరయను యోగి ఈతని గురువు.

కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు శ్రీ గిడుగు రామ్మూర్తి గారికి పండితారాధ్య చరిత్ర పరిష్కరణ పని అప్పగించిరి. కాని రామ్మూర్తి పంతులుగారు డాక్టరు. చిలుకూరు నారాయణరావు గారు, రామ్మూర్తి పంతులుగారి కుమారుడు సీతాపతిగారు కలిసి కొంత పరిష్కరణను చేసిరి. తరువాత పని భారమును శిష్యుడైన చిలుకూరి నారాయణరావు గారికే అప్పగించిరి. నారాయణరావుగారు మూడేండ్లు కష్టపడి అచ్చుప్రతిని సిద్ధము చేసి నాగేశ్వరరావు గారికి పంపినారు. చి॥ నా॥ గారు మహిమ పర్వత ప్రకరణములను ఒంటిగా సంస్కరించిరి. నాగేశ్వరరావు పంతులుగారు అచ్చు వెంటనే ప్రారంభించిరి కాని గ్రంథ స్వరూపమును కళ్ళార చూడకయే శివైక్యము చెందిరి. 1939 ఏప్రిల్ నెలలో తమ మామగారి సంకల్పమును సఫలము చేయవలెనను దృఢమైన పట్టుదలతో శ్రీ శివలెంక శంభుప్రసాదు గారు నారాయణరావు గారిని చిన్న పీఠిక వ్రాయమని శలవిచ్చిరి. అట్లయినను ఆంధ్ర సాహిత్యములో అచ్చుపడ్డ ప్రాచీనాంధ్ర గ్రంథములలో విపుల విస్తార విషయ సంభృతమగు పీఠికను నారాయణరావుగారు వ్రాసిరి. ప్రధాన గ్రంథము 713+554=1267. నారాయణరావుగారి ఉపోద్ఘాతము 348+అనుబంధము 197=545.

1939 డిశంబరు నెల 4వ తేదీకి అచ్చు పూర్తి అయినది. క్రీ॥శే॥ డా॥ చి॥నా॥ గారు1939లో పరిష్కరించిన ఆంధ్ర గ్రంథమాల ప్రతి 1974 లో పునర్ముద్రణ చేయబడినది. దీనికి మధురై విశ్వవిద్యాలయము తెలుగు ప్రొఫెసరు, సుప్రసిద్ధ పండితులు శ్రీ॥ టి॥ కో॥ గారు 21 పుటల పీఠికను వ్రాసిరి.


దాసరి నారాయణరావు
భాగ్యలక్ష్మీ క్రియేషన్స్
దీపారాధన
ఈస్ట్‌మన్‌కలర్
నిర్మాత:
నన్నపనేని సుధాకర్
సంగీతం:
చక్రవర్తి
ఫోటోగ్రఫీ:
కె.యస్.మణి

తొలి దినావసానము

శ్రీ వసంతరావు వేంకటరావు

నిను మున్నెన్నడొ గాంచి నేటికి గతిం
చెన్ వత్సరార్ధమ్ము, ఆ
గని కాలమ్మెటు వంటి మార్పు కలుగం
గా జేసెనో ఇందు ? యౌ
వన సామ్రాజ్య విలాస లాలన మహా
భాగ్యంబు చేకూర త
ద్ఘన భారంబు వహించి రాజ్యరమ చే
తన్ బట్టగా కార్య సా
ధన దీక్షైక నిమగ్న మానసము మా
త్న జ్యోత్స్నలం జల్లి చే
కొను మంచెంతయు అంగసౌష్ఠవము నీ
కుం గూర్చెనో ! అప్పరాం
గనవేమోయని సందియం బొదవునో
కన్నెత్తి వీక్షింపగా?
అని చింతాకుల మానసుండనయి కొం
డంతాశతో చెచ్చెరన్
జనుదేరన్ తొలి వాసరమ్మునసె ఆ
శా భంగమ్మై, పొంగి పొం
గి నిరాటంకముగా యథేచ్ఛగ భవత్
స్నేహంబు రూపావలో

కన భాగ్యంబు తదేక భోగమొకటే
కాంక్షించి పర్వెత్తు చుం
డిన వాంఛాని చయమ్ము కూలబడి కిం
చిత్ ప్రయ్యలయ్యెన్; విరా
శ నిరుత్సాహము చేతకాని తనమున్
సంకెళ్ల వోలెన్ మన
మ్మను బంధించి వియోగ తాపమను జీ
మూత గృహంబందు ద్రో
చిన చందంబు ఘటిల్లె, కోర్కెలిక వి
శ్శేషంబుగా మాయ మౌ
వను భీతాహము పుట్టె, పుష్కలముగా
వ్యాపించె ముచ్చెమ్మటల్;
కను లందశ్రు కణమ్ములూరి నిలువె
ల్లం కంపమొందించె, మె
ల్లం చైతన్యము వీడె, నిర్మల మనో
ల్లాస ప్రవాహంబునన్
కవికార మ్మినుమంత లేక విధి కొం
డన్ ద్రోచినట్లయ్యె; ఆ
దిన మేవాడు తలంప దుర్భర మనో
ద్రేకంబు కల్గింపదే !

ఆంధ్రపత్రిక

ఆంధ్రపత్రిక ఇప్పటికి ఇంచుమించు ఏడు దశాబ్దాలుగా తెలుగు వారికి సేవ చేస్తోంది.
విజయవాడ మరియు హైదరాబాద్ నుండి వెలువడుచున్నది.
తాజా వార్తలు, పక్షపాతం లేని వ్యాఖ్యలకి ఆంధ్రపత్రిక పెట్టింది పేరు.
ఇవి కాక అన్ని రకాల అభిరుచులనీ సంతృప్తిపరిచే ఇతర శీర్షికలు ఎన్నో
మీరు ఆంధ్రపత్రికలో చదవగలరు !

★ మన సినిమాలు ★ డాక్టరు కబుర్లు ★ కలైడోస్కోపు కార్టూన్
★ దినవారఫలాలు ★ మా ఊరి సమస్య ★ శ్రీకృష్ణభాగవతం
★ ఇది వారి దృక్పథం ★ వాల్మీకిరామాయణం ★ వింత యథార్థం

★ ఇంకా — వ్యాసాలు, గేయాలు, కార్టూన్లు … …
ఎప్పటికప్పుడు ఆంధ్రపత్రికలో సరికొత్త ఆకర్షణలు ప్రవేశపెడుతూనే ఉంటాము !
వెంటనే ఆంధ్రపత్రిక చందాదారుగా చేరండి ! మేనేజరు, ఆంధ్రపత్రిక

దుర్మతీ !

శ్రీ బులుసు వేంకటేశ్వరులు
(కాకినాడ)

దుర్మతి నామ వత్సరమ ! దుర్మదనాశక! స్వాగతంబు. స
త్కర్మము లాచరింపుమయ ! దైవత మన్నను కాలమన్న నీ
ధర్మమయ స్వరూపమె కదా! పయికిం గనుపట్టెడున్ భవ
ద్దుర్మతినామ మెంతయును దుష్టముగా నది సత్యమౌనొకో ?

‘పేరు గొప్ప కాని ఊరు దిబ్బ’ యటన్న
పలుకు నీ యెడలను నిలువఁబోదు
‘నేతిబీఱకాయ’ నీ చంద మెప్పుడుఁ
గాదు నాకుఁ దెలియు నీదు మహిమ.

దుర్మతులకు దుర్మతి వయి
నిర్మలతన్ విడువఁబోక నిరుపమ కరుణన్
ధర్మమ్మును నలుగాలను
మర్మము మాయయును లేక మహి నిల్పుమయా !

ఉన్నతకీర్తి గన్న భరతోర్వియె నేఁడు భయంకరస్థితిన్
గన్నెఁ దుచ్ఛదాహ మధికారమునన్ ప్రబలివాని కక్కటా ?
విన్నద ? కన్నదా ? మునుపు విశ్వయశంబును గన్నదేశమే
ఛిన్నము భిన్న మయ్యెను సుశీలురకున్ గఱ వయ్యె నెయ్యెడన్.

కేవల మర్థకామములకే యెగఁబ్రాఁకుచు నున్నవారు దు
ర్భావులు ధర్మమోక్షములు పార లెఱుంగరు చిత్రమయ్యెడున్
పావన భారతావనిని పాడొనరించెదు దుర్మదాంధులన్
నీ విఁక దుర్మతీ ! నిలిపి నిస్తుల శిక్షను బ్రోవు దేశమున్.

ఋషుల పవిత్రదేశ మిది హీనగుణంబుల కాకరంబు దే
విషయమునందునైన నవిపింపఁగ రాదు ప్రపంచ శాంతికిన్
విషమత రూపుమాపుటకు వేయి ప్రయత్నము లాచరింపనౌ
విషపు దురూహలన్ దొలఁచి విశ్వముఁ బ్రోవుము నీవు దుర్మతీ !

కాలదేవత వైన నీలీల లివ్వి
యెవరి నేమనఁగందుము ? భువి నెవరికి
నించుకైన స్వతంత్రత యేది ? కీలు
బొమ్మలము మేము రక్షింపఁబూను నీవె.

దుర్మతీ ! ఈ యుగాది సంతోషమయ
మందు మాకిమ్ము ప్రవిమలానంద మెందు
శుభములు సుఖంబులున్ ప్రేమసూచకముగ
చెప్పుకొందుము నీపేరె యెప్పటికిని.

స్వాగతం!!

శ్రీ బులుసు వేంకటేశ్వర్లు
(అంకలపాలెం)

రావే! నవ్యఉగాది! జీవన రసార్ద్ర స్నేహ పాదోధి! మా
భావంబుల్ పులకింపగా మధుర కావ్యశ్రీ రసాభ్యంచిత
ప్రావీణ్యంబున పల్కు స్వాగతము సంభావింపవే! కోకిలా
రావంబుంబలె వింతకున్ శ్రవణ పర్వంబై వినుం గొల్పెడిన్!!

ప్రతియేడాదినవావతార మహిమన్ భాసించి నవ్యోత్సవ
శ్రుతులన్ విన్చి — చిరంతనామృత మహస్సుల్ — భావి సౌఖ్యాగత
స్మృతులన్ మాయెదలందు జల్లెదవు · సమ్మోదంబు నిండింతువో
యతిసౌందర్య వసంతకాంతి!! కొనుమా యర్ఘ్యమ్ము పాద్యమ్ములన్!!

With Best Wishes For Happy UGADI

FROM

PUJARA & COMPANY

23-18-14, Vyakarnamvari Street.,
Satyanarayanapuram,
VIJAYAWADA-520 011

Phones : Off : 76888 *Grams : "PUJARA"*
Ree : 77199

ASSOCIATE CONCERNS :

UMESH KUMAR & COMPANY

Post Box No : 003, Door No. 22-3-93/1/A
Mathakidri, Dabeerpura,
HYDERABAD-500 028

Phones : Off : 52118 *Grams : "PUJARA CO"*
Res : 44294

Waste Paper, Cotton Waste, Linters, Cloth & Gunny Rags
Merchants and Paper Mill Suppliers

Printed and Published for Nageswara Rao Estate (Private) Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 61247.

శ్రీరస్తు - శ్రీ త్రిపురసుందరీ పరశివాభ్యాం నమః

శ్రీ దుర్మతి నామ సంవత్సర పూర్ణశాస్త్రీయ (ఆంధ్రపత్రికా) పంచాంగమ్

బ్రహ్మశ్రీ శ్రీమత్పిడపర్తి సుబ్రహ్మణ్యశాస్త్రిణః పుత్రాభ్యాం
శ్రీ కాంచీ కామకోటి పీఠ సంస్థానాఽఽస్థాన సిద్ధాన్తిభ్యాం
"దైవజ్ఞ చిన్తామణి" శ్రీ చినకృష్ణమూర్తి శాస్త్రి, "భాషాప్రవీణ" శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రిభ్యాం ప్రణీతమ్
సహరచయితార శ్చిరంజీవినః శ్రీ పూర్ణకల్యాణవీరభద్రశర్మా - శ్రీ వీరేశ్వరశాస్త్రి ప్రభృతయశ్చ

విఘ్నేశ విధిమార్తాండ చంద్రేంద్రోపేన్ద్ర వందిత నమో గణపతే తుభ్యం బ్రహ్మణాం బ్రహ్మణస్పతే.
వేదమయీం నాదమయీం బిందుమయీం పరపదోద్య దిందుమయీం
మంత్రమయీం తంత్రమయీం ప్రకృతిమయీం నౌమి విశ్వవికృతిమయీం.

సంవత్సర ఫలము

ఈసంవత్సరమునరాజు, సేనాధిపతి, అర్ఘాధిపతి, మేఘాధిపతిసూర్యుడు. మంత్రి చంద్రుడు. సస్యాధిపతి, నీరసాధిపతి గురుడు. ధాన్యాధిపతి కుజుడు. రసాధిపతి శని. ఇట్లు నవనాయకులలో 3 ఆధిపత్యములు, 30 ఆధిపత్యములలో 15 ఆధిపత్యములు శుభఫలకములైనవి. సర్వ సస్య సముదాయమగు 16 పీసములలో 11 పీసముల పంట ఫలించును. తొలకరి పంటలు విశేషముగా ఫలించును. పశు పాలకుడు, దొడ్డి నుండి విడిపించువాడును యముడు. దొడ్డిపెట్టువాడు బలరాముడు. రెండు కుంచముల వర్షము. వత్సరాది ప్రభృతి వైశాఖ శు౬ శనివార పర్యంతం బ్రాహ్మణ యువకుని హస్తమందును, తదాది జ్యేష్ఠ బ 30 బు॥ వ॥ బ్రాహ్మణబాలునిహస్తమందును, తదాది ఆశ్వయుజ శు౧౪ సోమ॥ వ॥ బ్రాహ్మణయువకుని హస్తమందును తదాద్యావత్సరము వృద్ధబ్రాహ్మణుని హస్తమందును కుంచముండును. పశువుల కారోగ్యము తగ్గును. క్షీరము తక్కువ. ఎఱ్ఱ భూములు, ఎఱ్ఱ సస్యములు పుష్కలముగ ఫలించును. దేవమాతృకలు విశేషముగా ఫలించును. ఆషాఢ బ30 స్వా



సూర్యగ్రహణము విజయవాడ, రాజమండ్రి ప్రాంతములకు లేదు. హైదరాబాదుకు 1/100 గ్రాసము. పౌష శు౧౫ శుక్రవారము వచ్చుచున్న చంద్రగ్రహణం ఆశ్వయుజ30 బస్యా మంగ॥ కావేరీనదీ పుష్కర ప్రారంభము. రాబోవు దుందుభి సంవత్సరమున ఆశ్వయుజ (సంసర్ప) అధిక మాసము. పౌష మాఘ యుగళీభూత (అంహస్పత్య) క్షయ మాసము. ఫాల్గునమధిక మాసము సంభవించును.

మౌఢ్యాదికములు

వత్సరాది ప్ర॥ వైశాఖ శు౧ మంగళ॥ ప॥ శుక్ర మౌఢ్యము. భాద్రపద బ. ౧౪ ఆ॥ ప్ర॥ ఆశ్వయుజ బ30 స్యా మంగళ॥ ప॥ గురుమౌఢ్యము. పౌష బ ౭ ఆది॥ ప్ర॥ పౌష బ ౧3 శని॥ ప॥ తిరిగి శుక్రమౌఢ్యము.

శకములు

కల్యాద్యబ్దాః ౫౦౮౩ శాలివాహన శకః ౧౯౦3
ఫసలీసన్ ౧3౯౧-౯౨ హిజరీసన్ ౧౪౦౧—౧౪౦౨
క్రీస్తు శకః 1981—82 భారత స్వాతంత్ర్య శకః 34-35

ఆంధ్రపత్రికా కార్యాలయము, గాంధీనగరం, విజయవాడ-3

పంచాంగ పద్ధతి వివరణము

ఇందు కాలమానము యథాప్రకారముగా విజయవాడ, గుంటూరు, ఏలూరు మొదలగు ఆంధ్రప్రదేశ్ మధ్యభాగమునకు చూపబడినది. తిథి, నక్షత్రములు ఘటికలలోను, గంటలలోను కూడ చూపబడినవి. శుభ ముహూర్తములు—దుర్ముహూర్తములు—వర్జ్యములు—మహాపాతలు గంటలలో మాత్రం చూపబడినవి. యోగకరణ, అమృత, గ్రహ ప్రవేశములు ఘటికలలో మాత్రం చూపబడినవి. భారత ప్రభుత్వముచే నియమింపబడిన కాలెండరు రిఫారం కమిటీవారి నిర్ణయము ననుసరించి ప్రకటింపబడిన ఇండియన్ ఎఫెమెరీస్ అండ్ నాటికల్ అల్మనాక్కునకు సరిపడునట్లు చూపబడినవి. మాతన వేధశాలల యందు కనుగొనబడిన భూకేంద్రమునకు సరిపడు వాస్తవిక రవి చంద్రులచే సాధింపబడిన తిథ్యాదికము, గ్రహసంచారము చూపబడినవి. ఈ తిథ్యాది గ్రహ సంచారములే పంచాంగమున వ్రాసినట్లు ఆకసమున సరిపడుచున్నవి. ఇందు తిథ్యాది, ఘటికలు, ఉదయాస్తమయములు, శుభ ముహూర్తములు, దుర్ముహూర్తములు, లగ్నాంతకాలములు, విజయవాడ, గుంటూరు, ఏలూరు ప్రాంతములకు చూపబడినవి. నిరయణ స్ఫుటగ్రహములు ఇండియన్ స్టాండర్డ్ టైము ననుసరించి గం.5-29 ని. లకు చూపబడినవి. దేశాంతర చక్రములును చూపబడినవి. ఇందు వేదాంగ జ్యోతిషమున సూచింపబడిన అశ్విన్యాదిని గ్రహించి ఈ పంచాంగ రచన చేసియున్నాము గావున వైదికము సనాతనము గూడ యగుచున్నది. 10 అక్షాంశ లగాయతు 30 అక్షాంశ వరకు లగ్న ప్రమాణములు యివ్వబడినవి. శాస్త్రమునకు ప్రత్యక్షమునకు సముచితమై యొప్పు ఈ పంచాంగమును గ్రహించి శ్రౌతస్మార్త కర్మల నాచరింప గోరుచున్నాము.

తిథ్యాదికమునందు దేశాంతర చక్రము

	చైత్ర మేష	వైశాఖ వృషభ	జ్యేష్ఠ మిధున	ఆషాఢ కర్కాట	శ్రావణ సింహ	భాద్ర కన్యా	ఆశ్వీజ తులా	కార్తిక వృశ్చిక	మార్గశిర ధను	పుష్య మకర	మాఘ కుంభ	ఫాల్గున మీన
మైసూరు	−౩౯	−౪౯	−౫౬	−౫౯	−౫౬	−౪౯	−౩౯	−౩౦	−౨౩	−౨౦	−౨౩	−౩౦
బెంగుళూరు	−౩౦	−౩౮	−౪౪	−౪౭	−౪౪	−౩౮	−౩౦	−౨౨	−౧౬	−౧౪	−౧౬	−౨౨
అనంతపురం	−౩౦	−౩౪	−౩౭	−౩౯	−౩౭	−౩౪	−౩౦	−౨౬	−౨౩	−౨౧	−౨౩	−౨౬
బళ్ళారి	−౩౭	−౪౦	−౪౩	−౪౪	−౪౩	−౪౦	−౩౭	−౩౪	−౩౨	−౩౧	−౩౨	−౩౪
కర్నూలు	−౨౬	−౨౭	−౨౮	−౨౯	−౨౮	−౨౭	−౨౬	−౨౪	−౨౩	−౨౨	+౨౩	−౨౪
హైదరాబాద్	−౨౧	−౨౦	−౧౮	−౧౮	−౧౮	−౨౦	−౨౧	−౨౩	−౨౫	−౨౫	−౨౫	−౨౩
వరంగల్లు	−౧౧	− ౭	− ౪	− ౩	− ౪	− ౭	−౧౧	−౧౩	−౧౬	−౧౭	−౧౬	−౧౩
తిరుపతి	−౧౩	−౧౯	−౨౪	−౨౭	−౨౪	−౧౯	−౧౩	− ౭	− ౨	+ ౦	− ౨	− ౭
వెల్లూరు	− ౬	−౧౧	−౧౪	−౧౬	−౧౪	−౧౧	− ౬	− ౨	+ ౨	+ ౪	+ ౨	౨
కుంభకోణం	−౧౨	−౨౪	౩౪	−౩౮	−౩౪	−౨౪	−౧౨	− ౦	+ ౯	+౧౩	+ ౯	− ౦
కాంచీపురం	− ౯	−౧౭	−౨౪	−౨౬	−౨౪	−౧౭	− ౯	− ౧	+ ౬	+ ౮	+౬	− ౧
మద్రాస్	− ౪	−౧౧	−౧౭	−౨౦	−౧౭	−౧౧	− ౪	+ ౪	+౧౦	+౧౨	+౧౦	+ ౪
భద్రాచలం	+ ౩	+ ౫	+ ౭	+ ౮	+ ౭	+ ౫	+ ౩	+ ౦	− ౨	−౩	− ౨	+ ౦
బందరు	+ ౫	+ ౫	+ ౪	+ ౪	+ ౪	+ ౫	+ ౫	+ ౬	+ ౭	+ ౭	+ ౭	+ ౬
రాజమండ్రి	+ ౧౧	+౧౩	+౧౩	+౧౪	+౧౩	+౧౩	+౧౧	+౧౦	+ ౯	+ ౯	+ ౯	+౧౦
విజయనగరం	+ ౨౮	+౩౨	+౩౪	+౩౬	+౩౪	+౩౨	+౨౮	+౨౪	+౨౧	+౨౦	+౨౧	+౨౪
బరహంపురం	+ ౪౨	+౪౮	+౫౩	+౫౫	+౫౩	+౪౮	+౪౨	+౩౬	+౩౧	+౨౯	+౩౧	+౩౬

సూచన

విజయవాడ నుండి భారత ప్రభుత్వము వారిచే నిర్ణయింప బడిన చైత్రాది మాసారంభము (అనగా మేషాది సాయన మాసారంభము). యందు కలుగు దేశాంతర విఘటికలు యీ పై చక్రమునందు చూపబడినవి. స్వగ్రామమునకు సమీపమందున్న పట్టణమునకు అభీష్ట మాసాదియందు గల విఘటికలను యీ చక్రమునను సరించి విజయవాడకు పశ్చిమ దేశములయందుండు వారు యీ పంచాంగ మందలి తిథ్యాదులలో తీసివేయగాను, ప్రాగ్దేశములవారు కలువగాను స్వస్థానమునకు సూర్యోదయాది తిథ్యాది కాలము లగుచున్నవి. యీ విజయవాడ యామ్యోత్తర రేఖకు సమీపమందుగల దక్షిణోత్తరదేశముల వారు ఇందు ఆయా మాసములలో చూపిన + ధన — రుణ చిహ్నాలను గుర్తించి సంస్కరించుకొన వలయును. ఇందుచూపిన విఘడులు మాసాదియందు చూపబడినవి. మాసమధ్యయందు త్రైరాశికముచే దేశాంతరమును గ్రహించి సంస్కరించినచో సూర్యోదయాది స్ఫుటతిథ్యాది కాలములగును. ఇష్టగ్రామమునకు సూర్యోదయ గంటలు పై ప్రకారము దేశాంతర విఘటికల కగు నిమిషములను ఈ విజయవాడ కగు సూర్యోదయ గంటలలో ధనరుణ చిహ్నాలకు వ్యత్యస్తముగా (అనగా విజయవాడకు పశ్చిమ దేశమందుండు వారు కలుపగను, ప్రాగ్దేశవాసులు (తీసివేయ గను) . సంస్కరించిన యెడల స్టాండర్డ్ టైము ననుసరించి ఇష్ట గ్రామమునకు సూర్యోదయ గంటంగును; ఈ ప్రకారము సూర్యాస్తమయ కాలమును చేయరాదు.

లగ్నాంతకాలములయందు దేశాంతర చక్రము

	మీన	మేష	వృష	మిధు	కర్క	సింహ	కన్య	తుల	వృశ్చి	ధను	మక	కుంభ
మైసూరు	+19	+22	+24	+23	+20	+17	+13	+10	+ 8	+ 4	+11	+15
బెంగుళూరు	+14	+17	+19	+18	+16	+13	+10	+ 7	+ 5	+ 6	+ 8	+11
అనంతపురం	+13	+15	+15	+15	+14	+12	+11	+ 9	+ 2	+ 9	+10	+11
బళ్ళారి	+16	+17	+17	+17	+16	+15	+14	+13	+12	+13	+13	+15
కర్నూలు	+11	+11	+12	+11	+11	+10	+10	+ 9	+ 9	+ 1	+10	+10
హైదరాబాదు	+ 8	+ 7	+ 7	+ 7	+ 8	+ 8	+ 9	+10	+10	+10	+ 9	+ 9
వరంగల్లు	+ 3	+ 2	+ 3	+ 1	+ 2	+ 4	+ 5	+ 6	+ 7	+ 6	+ 5	+ 4
తిరుపతి	+ 7	+ 9	+11	+10	+ 8	+ 6	+ 3	+ 1	− 0	+ 0	+ 2	+ 5
వెల్లూరు	+ 4	+ 5	+ 6	+ 6	+ 5	+ 3	+ 1	− 1	− 1	− 1	+ 0	+ 2
మదరాస్	+ 4	+ 6	+ 8	+ 7	+ 5	+ 2	+ 1	− 4	− 5	− 4	− 2	+ 1
కుంభకోణం	+ 9	+13	+15	+14	+11	+ 6	+ 1	− 3	− 5	− 4	− 1	+ 4
కాంచీపురం	+ 6	+ 9	+10	+10	+ 7	+ 4	+ 1	− 2	− 3	− 3	− 0	+ 3
భద్రాచలం	− 2	− 3	− 3	− 3	− 2	− 1	− 0	+ 1	+ 1	+ 1	+ 0	− 1
బందరు	− 2	− 2	− 2	− 2	− 2	− 2	− 2	− 3	− 3	− 3	− 3	− 2
రాజమండ్రి	− 5	− 5	− 5	− 5	− 5	− 5	− 4	− 4	− 4	− 4	− 4	− 4
విజయనగరం	−12	−14	−14	−14	−13	−12	−10	− 9	− 8	− 8	− 9	−11
బరహంపురం	−19	−21	−22	−22	−20	−17	−15	−13	−11	−12	−14	−16

ఇందు చూపబడిన లగ్నాంతకాలములు స్టాండర్డు టైము ననుసరించి విజయవాడకు లగ్నాంతకాలము లగుచున్నవి. ఇతర దేశముల వారు, ఈ చూపబడిన దేశాంతర చక్రము ననుసరించి, ఆయా లగ్నాంత కాలములకు చూప బడిన నిమిషములను, విజయవాడకు పశ్చిమదేశమున నుండువారలు ఆ యా కాలములలో కలుపగాను, ప్రాగ్దేశములయందుండువారు తీసివేయగను, స్టాండర్డు టైముననుసరించి ఇష్టమగు వారి వారి గ్రామములకు లగ్నాంత కాలము అగును. తిథులలో ప్రతిమాసము దిగువను ప్రతిరోజున లగ్నాంత కాలములు చూపబడినవి.

భారతదేశమున ఆయా అక్షాంశ ప్రదేశములకు మేషాది నిరయణ రాశి ప్రమాణములు — ఘటికలు-విఘటికలు-పరలు

అక్షాంశ	మేషము	వృషభము	మిధునము	కర్కాటకము	సింహము	కన్య	తుల	వృశ్చిక	ధనుస్సు	మకరం	కుంభం	మీనం
	ఘ. విఘ. పర.	ఘ. విఘ. పర.	ఘ. విఘ. పర.	ఘ. విఘ. పర.	ఘ. విఘ. పర.	ఘ. విఘ. పర.	ఘ. విఘ. పర.	ఘ. విఘ. పర	ఘ. విఘ. పర	ఘ. విఘ. పర.	ఘ. విఘ. పర.	ఘ. విఘ. పర.
10	౪-౩౫-౧౬	౫-౮-౧౦	౫-౨౮-౧౧	౫-౨౦- ౧	౫- ౨-౧౯	౪-౫౭-౫౧	౫-౧౧-౧౩	౫-౨౭-౨౧	౫-౨౦-౫౧	౪-౫౦-౧౬	౪-౨౨-౧౭	౪-౧౬-౧౪
11	౪-౩౩-౨౬	౫- ౭-౦౦	౫-౨౮-౩౫	౫-౨౧-౩౨	౫- ౪-౨౨	౪-౫౯-౫౯	౫-౧౩- ౪	౫-౨౮-౨౦	౫-౨౦-౨౮	౪-౪౮-౪౪	౪-౨౦-౧౪	౪-౧౪- ౬
12	౪-౩౧-౩౪	౫- ౬-౧౧	౫-౨౮-౫౭	౫-౨౩- ౫	౫- ౬-౨౬	౫- ౨- ౮	౫-౧౪-౫౫	౫-౨౯-౨౦	౫-౨౦- ౫	౪-౪౭-౧౨	౪-౧౮-౧౦	౪-౧౧-౫౭
13	౪-౨౯-౪౧	౫- ౫-౧౧	౫-౨౯-౨౦	౫-౨౪-౩౮	౫- ౮-౩౧	౫- ౪-౧౮	౫-౧౬-౪౭	౫-౩౦-౨౧	౫-౧౯-౪౨	౪-౪౫-౩౮	౪-౧౬- ౫	౪-౯-౪౮
14	౪-౨౭-౪౮	౫- ౪- ౯	౫-౨౯-౪౪	౫-౨౬-౧౨	౫-౧౦-౩౮	౫- ౬-౨౮	౫-౧౮-౪౧	౫-౩౧-౨౧	౫-౧౯-౧౯	౪-౪౪- ౪	౪-౧౩-౫౯	౪- ౭-౩౭
15	౪-౨౫-౫౩	౫- ౩-౯	౫-౩౦- ౭	౫-౨౭-౪౭	౫-౧౨-౪౫	౫- ౮-౩౯	౫-౨౦-౩౬	౫-౩౨-౨౩	౫-౧౮-౫౫	౪-౪౨-౨౯	౪-౧౧-౫౨	౪- ౫-౨౫
16	౪-౨౩-౫౮	౫- ౨- ౭	౫-౩౦-౩౦	౫-౨౯-౨౩	౫-౧౪-౫౩	౫-౧౦-౫౩	౫-౨౨-౩౧	౫-౩౩-౨౫	౫-౧౮-౩౧	౪-౪౦-౫౩	౪- ౯-౪౩	౪- ౩-౧౨
17	౪-౨౨- ౧	౫- ౧-౩	౫-౩౦-౫౫	౫-౩౧- ౦	౫-౧౭- ౨	౫-౧౩- ౮	౫-౨౪-౨౮	౫-౩౪-౨౮	౫-౧౮ - ౭	౪-౩౯-౧౬	౪- ౭-౩౪	౪- ౦-౫౭
18	౪-౨౦- ౩	౪-౫౯-౫౯	౫-౩౧-౨౦	౫-౩౨-౩౯	౫-౧౯-౧౩	౫-౧౫-౨౪	౫-౨౬-౨౭	౫-౩౫-౩౨	౫-౧౭-౪౨	౪-౩౭-౩౭	౪- ౫-౨౩	౩-౫౮-౪౧
19	౪-౧౮- ౩	౪-౫౮-౫౪	౫-౩౧-౪౫	౫-౩౪-౧౯	౫-౨౧-౨౬	౫-౧౭-౪౧	౫-౨౮-౨౭	౫-౩౬-౩౨	౫-౧౭-౧౭	౪-౩౫-౫౮	౪- ౩- ౯	౩-౫౬-౨౪
20	౪-౧౬- ౦	౪-౫౭-౪౮	౫-౩౨-౧౦	౫-౩౬- ౦	౫-౨౩-౪౧	౫-౨౦- ౧	౫-౩౦-౨౮	౫-౩౨-౪౨	౫-౧౬-౫౩	౪-౩౪-౧౬	౪- ౦-౫౫	౩-౫౪- ౫
21	౪-౧౩-౫౮	౪-౫౬-౪౧	౫-౩౨-౩౬	౪-౩౭-౪౩	౫-౨౫-౫౭	౫-౨౨-౨౨	౫-౩౨-౩౧	౫-౩౮-౪౯	౫-౧౬-౨౭	౪-౩౨-౩౩	౩-౫౮-౩౯	౩-౫౧-౪౪
22	౪-౧౧-౫౬	౪-౫౫-౩౪	౫-౩౩- ౨	౫-౩౯-౨౭	౫-౨౮-౧౫	౫-౨౪-౪౫	౫-౩౪-౫౬	౫-౩౯-౫౩	౫-౧౬- ౧	౪-౩౦-౪౯	౩-౫౬-౨౧	౩-౪౯-౨౧
23	౪-౯-౪౫	౪-౫౪-౨౫	౫-౩౩-౨౮	౫-౪౧-౧౪	౫-౩౦-౩౫	౫ ౨౭-౧౦	౫-౩౬-౪౩	౫-౪౧- ౭	౫-౧౫-౩౩	౪-౨౯- ౩	౩-౫౪- ౧	౩-౪౬-౫౬
24	౪- ౭-౩౭	౪-౫౩-౧౪	౫-౩౩-౫౫	౫-౪౩ - ౨	౫-౩౨-౫౮	౫-౨౯-౩౭	౫-౩౮-౫౩	౫-౪౨-౧౭	౫-౧౫. ౬	౪-౨౭-౧౫	౩-౫౧-౩౯	౩-౪౪-౨౮
25	౪- ౫-౨౫	౪-౫౨- ౨	౫-౩౪-౨౩	౫-౪౪-౫౨	౫-౩౫-౨౨	౫-౩౨- ౬	౫-౪౧- ౩	౫-౪౩-౨౯	౫-౧౪-౩౯	౪-౨౫-౨౫	౩-౪౯-౧౪	౩-౪౧-౫౯
26	౪- ౩-౧౧	౪-౫౦-౪౮	౫-౩౪-౫౨	౫-౪౬-౪౫	౫-౩౭-౫౦	౫-౩౪-౩౮	౫-౪౩-౧౭	౫-౪౪-౪౩	౫-౧౪-౧౧	౪-౨౩-౩౨	౩-౪౬ ౪౭	౩-౩౯-౨౭
27	౪- ౦-౫౪	౪-౪౯-౩౪	౫-౩౫-౨౦	౫-౪౮ ౩౯	౫-౪౦-౧౯	౫-౩౭-౧౩	౫-౪౫-౩౪	౫-౪౫-౫౮	౫-౧౩-౪౧	౪ ౨౧-౩౮	౩-౪౪-౧౨	౩-౩౬-౫౩
28	౩-౫౮-౩౫	౪-౪౮-౧౭	౫-౩౫-౫౦	౫-౫౦-౩౫	౫-౪౨-౫౨	౫-౩౯ ౫౦	౫-౪౭-౫౩	౫-౪౭-౧౪	౫-౧౩ ౧౨	౪-౧౯ ౪౦	౩-౪౧-౪౪	౩-౩౪-౧౫
29	౩-౫౬-౧౪	౪-౪౬-౫౮	౫-౩౬ ౨౦	౫-౫౨-౩౫	౫-౪౫-౨౭	౫-౪౨-౩౧	౫-౫౦-౧౫	౫-౪౮-౩౩	౫-౧౨-౪౧	౪-౧౭-౪౦	౩-౩౯- ౯	౩-౩౧-౩౪
30	౩-౫౩-౪౮	౪-౪౫-౩౮	౫-౩౬-౫౨	౫-౫౪-౩౮	౫-౪౮ - ౬	౫-౪౫-౧౪	౫-౫౨-౪౦	౫-౪౯-౫౫	౫-౧౨-౧౦	౪-౧౫-౩౯	౩-౩౬-౨౯	౩-౨౮-౫౧

N. B. :- ౧౦ అక్షాంశ ప్రదేశము నుండి ౩౦ అక్షాంశ ప్రదేశము వరకు మేషాది నిరయణ లగ్న ప్రమాణములు ఇవ్వబడినవి. [illegible]

విజయవాడ ప్రాంతములకు

మేషాది నిరయణ లగ్న ప్రమాణములు — పుష్కరలు

లగ్న ప్రమాణములు				పుష్కర ప్రమాణములు			
మేషము	౪-౨౩	గం	1—45	మేషము	౩- ౪	గం	1—14
వృషభము	౫- ౨	గం	2—01	వృషభము	౨-౨౦	గం	0—56
మిధునము	౫-౩౦	గం	2—12	మిధునము	౪-౨౪	గం	1—46
కర్కాటకము	౫-౩౧	గం	2—12	కర్కాటకము	౧-౧౭	గం	0—31
సింహము	౫-౧౬	గం	2—06	సింహము	౩-౪౧	గం	1—28
కన్య	౫-౧౨	గం	2—05	కన్య	౨-౨౬	గం	0—58
తుల	౫-౨౪	గం	2—10	తుల	౪-౧౯	గం	1—44
వృశ్చికము	౫-౩౪	గం	2—14	వృశ్చికము	౧-౧౮	గం	0—31
ధనుస్సు	౫-౧౮	గం	2—07	ధనుస్సు	౩-౪౩	గం	1—29
మకరము	౪-౪౦	గం	1—52	మకరము	౨-౧౦	గం	0—52
కుంభము	౪- ౮	గం	1—39	కుంభము	౩-౧౮	గం	1—19
మీనము	౪- ౨	గం	1—37	మీనము	౦-౫౬	గం	0—22

N B. :- ఈ లగ్నాంశ కాలములో ముహూర్త లగ్న సంబంధమైన పుష్కర గంటలను కలిపి శుభ ముహూర్తా లగ్నమందు పుష్కర సమయము వచ్చును.

రాజమండ్రి ప్రాంతములకు

మేషాది నిరయణ రాశి ప్రమాణములు

మేషము	౪-౨౨	తులాయా	౫-౨౪
వృషభము	౫- ౧	వృశ్చికము	౫-౩౫
మిధునము	౫-౩౧	ధనుస్సు	౫-౧౮
కర్కాటకము	౫-౩౧	మకరము	౪-౩౯
సింహము	౫-౧౭	కుంభము	౪- ౮
కన్యాయా	౫-౧౩	మీనము	౪- ౧

విజయనగర ప్రాంతములకు

మేషాది నిరయణ రాశి ప్రమాణములు

మేషము	౪-౨౦	తులాయా	౫-౨౭
వృషభము	౫- ౦	వృశ్చికము	౫-౩౬
మిధునము	౫-౩౧	ధనుస్సు	౫ ౧౭
కర్కాటకము	౫- ౩౩	మకరము	౪-౩౮
సింహము	౫-౧౯	కుంభము	౪- ౫
కన్యాయా	౫-౧౬	మీనము	౩-౫౮

అయనాంశలు { నూతన సంస్కార సంస్కృత చైత్ర పక్షాయనాంశలు
సంవత్సరాదికి 23°-35'-26" అయనగతి 50", 26

ఆంధ్రప్రదేశ్-భారతదేశముల సౌభాగ్యములు

మి	వృ	మే	మీ
		ర. చం కు. శు	బు
	వర్ష లగ్న కుండలి		కే
రా			ల
	శ గు		

మి	వృ	మే	మీ
		ర. కు బు. శు	
	జగల్లగ్న కుండలి		కే
రా. చ			
	గు శ	ల	

వర్షలగ్న పేక్షయా లగ్నధనాధి పతియగు శని తృతీయ వ్యయాధి పతియగు గురునితో కలిసి దశమ కేంద్రమందుండి రవి, చంద్ర, కుజ శుక్రులచే జూడబడుచుండెను. ద్వితీయమున కేతుస్థితి. తృతీయమున షష్ఠ భాగ్యాధిపతియగు బుధుడు నీచస్థితి. అష్టమాధి పతియగు రవి సప్తమాధిపతి చంద్రుడు పంచమ రాజ్యాధిపతియగు శుక్రుడు. వాహన లాభాధిపతియగు కుజుడు చతుర్థ మందుండి తృతీయ వ్యయాధి పతియగు గురుని చేతను లగ్న ధనాధిపతియగు శని చేతను చూడబడుచుండెను. అష్టమమున రాహు స్థితి. జగల్లగ్న పేక్షయా లగ్న షష్ఠాధిపతియగు కుజుడు స్వక్షేత్రవర్తియై షష్ఠమున నుండి భాగ్యాధిపతియగు రవితోను, అష్టమ లాభాధిపతియగు బుధునితోను సప్తమ వ్యయాధిపతియగు శుక్రునితోను కలిసి షష్ఠమున నుండెను. ధన పంచమాధిపతి యగు గురుడు తృతీయ వాహనాధిపతియగు శనితో కలిసి వ్యయ మందుండి రవి-కుజ-బుధ-శుక్రులచే జూడబడుచుండెను. వాహనమున కేతుస్థితి. భాగ్యాధిపతియగు చంద్రుడు రాజ్యమున రాహువుతో స్థితికలిగి యుండెను.

ఇట్లు పర్యాలోచనము చేయగా పాలకవర్గమును నందభిప్రాయ భేదములు కలుగుచున్నను సుస్థిరముగా నుండగలదు. రాష్ట్ర ప్రభుత్వము విద్యా పరిశ్రమల పట్ల అభివృద్ధికరములైన కార్యకలాపములు చేపట్టుచున్నను భాగ్యాధిపతి నీచస్థుడగుటవలన కోరినంత సౌకర్యము కలుగజేయుట కష్టము. కేంద్ర ప్రభుత్వముతో సరిపొరలు గలుగుటకు నాంది సూచనలున్నవి. ధరవరల నదుపులో పెట్టుటకు ప్రయత్నించినను కృతకృత్యులగుటకు శ్రమపడవలసియున్నది. రాజ్యాధిపతి యగు రవి యుచ్చస్థితుడై యున్నను బుధ శుక్రుల యోగము వలన ప్రజలలో నుండి యెక్కువ పేరు పొందును లగ్నాధిపతి యోగము చేతను-గురువీక్షణము వలనను సుస్థిరముగా నుండి ప్రపంచ రాజ్యములలో పేరుబలముగా నుండును.

కార్తెలు — ఫలితములు

1981 వైశాఖ ౨ ౮ సోమ 11-5-81 ఉ గం 6-33 కృత్తికకార్తె-సాధారణ వృష్టి
బ ౫ ఆది 24-5-81 రా గం 2-54 రోహిణికార్తె-సామాన్య వృష్టి
జ్యేష్ఠ శు ౪ ఆది 7-6-81 రా గం 12-44 మృగశిరకార్తె-సువృష్టితుల్య
బహు ౮ ఆది 21-6-81 రా గం 11-49 ఆర్ద్రకార్తె-అనుకూలవృష్టి
ఆషాఢ శు ౪ ఆది 5-7-81 రా గం 11-21 పునర్వసు కార్తె-సువృష్టి
బ ౩ ఆది 19-7-81 రా గం 10-56 పుష్యమి.కార్తె-అప్పుడప్పుడువృష్టి
శ్రావణ శు ౩ ఆది 2-8-81 రా గం 9-46 ఆశ్రేషకార్తె-సువృష్టితుల్య
బహు ౧ ఆది 16-8-81 సా గం 7-24 మఖకార్తె-అకడకడ వృష్టి
భాద్రపద శు ౧ ఆది 30-8-81 ప గం 3-22 పుబ్బకార్తె-సామాన్యవృష్టి
శు ౧౪ ఆది 13-9-81 ప గం 9-12 ఉత్తరకార్తె-సాధారణవృష్టి
బ ౧౩ శని 26-9-81 రా గం 12-42 హస్తకార్తె-సువృష్టితుల్య
ఆశ్వయుజ శు ౧౩ శని 10-10-81 ప గం 1-35 చిత్తకార్తె-చిత్రవృష్టి రివ
బహు ౧౧ శుక్ర 23-10-81 రా గం 12-7 స్వాతికార్తె-స్వాతాల్పవృష్టి
కార్తిక శు ౯ శుక్ర 6-11-81 ప గం 8-8 విశాఖకార్తె-వాతాధికవృష్టి
బహు ౮ గురు 19-11-81 ప గం 2-14 అనూరాధకార్తె-సువృష్టితుల్య

వర్ష సారాంశము

వత్సరాది ప్రాంతమున సామాన్య వర్షములు పడి క్రమేపియు నెండలు తీవ్రమగును. బహుళమున గాలితోగూడిన దభాటు వర్షములు పడును. వైశాఖమున రవి-కుజ-బుధ-శుక్రులకు చండవాయునాడీ వాయునాడీ సంచారముల వలన మధ్య మధ్య గాలిదుమారములు రేగినను ఈ మాసమున క్రమేపియు నెండలు తీవ్రమగును. జ్యేష్ఠ శుద్ధమున నాడీ సంచారము శుభాశుభ మిశ్రమముగానున్నను తొలకరివానలు ప్రారంభమగును. బహుళమున ఆకాశము తరచుగా మేఘాచ్ఛాదితమై యుండును. అనూ ప్రాంతమున సస్యానుకూల వర్షములు పడును. ఆషాఢ శుద్ధమున దేశమంతట సస్యానుకూల వర్షములుపడి గోదావర్యాదినదులు ప్రవహించును. బహుళమున అనావృష్టి యోగ ప్రాబల్యమున్నను సర్వగ్రహములకు శుభనాడీ సంచారమువలన అపుడపుడు మంచివర్షములు కురియును. శ్రావణశుద్ధమున పూర్వార్ధము దాటినది లగాయతు సస్యానుకూల వర్షములు కురియుటయేగాక గోదావర్యాది నదులు కూలంకషముగా ప్రవహించును. బహుళమున కొన్ని ప్రాంతములవారు వర్షమునకై తహతహలాడుదురు. భాద్రపద శుద్ధమున శుక్రేతర గ్రహములకు శుభనాడీ సంచారము కలదు! వర్షయోగాయోగములు సమముగా నున్నందున అపుడపుడు గాలితో కూడిన వర్షములు పడును. ఆశ్వయుజమున శుభాశుభమిశ్ర నాడీ సంచారము. శుక్లములో గాలితోకూడిన వర్షములు పడును. అండాంతరములు తుఫాను సూచనలున్నవి. బహుళమునతెరపిగా నున్నను దీపావళి ప్రాంతమున నధిక వర్షములు కురియు సూచనలున్నవి. కార్తిక శుక్లమున తెరపిగనున్నను రవి-బుధ-గురు-శుక్రులకు చండవాయు వాయు నాడుల సంచారమువలన పూర్ణిమా ప్రాంతమున అండాంతరముల తుఫాను సూచనలున్నవి. బహుళమున తెరపిగలిగి వర్షాకాల విశ్రాంతి చిహ్నాలు కనబడును. మార్గశిర శుద్ధమున ఆకాశము మేఘాచ్ఛాదితమై యుండును. శుద్ధషష్ఠి ప్రాంతమున వర్ష సూచనలున్నవి. బహుళమున తెరపిగనుండి క్రమేపియు శీతలము(చలి) తీవ్రమగును. పౌష శుద్ధమున ఈదరగాలులు వీచు నతిశీతలము కలిగి అమా ప్రాంతములో వర్షములు కురియును. మాఘశుద్ధమున తెరపిగలిగి బహుళమున మాఘపాళి వర్షములు కురియును. ఫాల్గుణ శుద్ధమున సామాన్యముగ తెరపిగనున్నను, అమా ప్రాంతమున వృష్టి ప్రాంతములలో తటాకములు నిండునట్లు వర్షించును.

వర్షసారాంశము:-వైశాఖ బహుళ జ్యేష్ఠ శుద్ధములలో తొలకరియగును. జ్యేష్ఠాషాఢ మాసములు సస్యానుకూల వర్షములు. శ్రావణము తెరపి. భాద్రపదాశ్వయుజ కార్తిక శుక్లములలో అనుకూల వర్షములు కురిసి పదునొకండు పీసముల పంట ఫలించును. మెరక ప్రాంతములు బాగుగా ఫలించును.


సూర్య గ్రహణము

ఈ ఆషాఢ బ 30 స్థిర శుక్ర 1981-7-31 తారీఖున సంభవించెడి సూర్యగ్రహణము విజయనగరము, రాజమండ్రి విజయవాడ ప్రాంతములలో రవి చంద్రబింబము అత్యాసన్నముగా వచరించుటవలన ఉ గం 7-30 లగా 7-45కు గల మధ్యకాలమున రవిబింబోత్తరోర్ధ్వ భాగమున కొంచెము కాంతి తగ్గినట్లు కనబడును. ఈ ప్రాంతములలో నెంతమాత్రము గ్రాసము లేనందున పుణ్యకాలములేదు - నైమిత్తికాదులను యథావిధిగా యథాకాలమున నిర్వర్తించు కొనవచ్చును. పూరీ హైదరాబాదు రేఖకుత్తరమున క్రమేపియు గ్రహణము కనబడును. హైదరాబాదునకు స్పర్శ I.S.T. ఉ గం 7-38 మధ్య I.S.T. ఉ గం 7-27మోక్షము I.S.T. ఉ గం 7-38 గ్రాసము 0.014 కావున యంత్రాది సాధనములద్వారా చూచువారికి మధ్యకాలమున చింతాకంత మొర్రి కనబడును. ఆ ప్రాంతీయులు శుద్ధమోక్షానంతరము స్నాన మాచరించి వచనములేసి యథాకాలమున యథావిధిగా నిత్యనైమిత్తికాదుల నాచరించవలెయును.

చంద్రగ్రహణము

ఈ పౌష శు 15 మ శనివారము 9-1-1982 పునర్వసు నక్షత్ర మిథున రాశి యందు ఖగ్రాస (సంపూర్ణ) చంద్రగ్రహణము. రాహుగ్రస్తము పింగళ వర్ణము.

స్పర్శకాలము	I.S.T రా గం	11-44
నిమీలన కాలము	I.S.T రా గం	12-47
మధ్య కాలము	I.S.T రా గం	1-26
ఉన్మీలన కాలము	I.S.T రా గం	2-5
శుద్ధమోక్షకాలము	I.S.T రా గం	3-8
బింబా దర్శన కాలము	గం	1-18
ఆద్యంత పుణ్యకాలము	గం	3-24



దక్షిణ గోళము. సవ్యగ్రహణము. పాగీశాన్య మధ్య స్పర్శ. పశ్చిమ నైఋతి మధ్య నిమీలనము. ప్రాగాగ్నేయ మధ్య ఉన్మీలనము. పశ్చిమ వాయవ్య మధ్య మోక్షము. గ్రహణమగ్న రాత్రమునకు పూర్వమే స్పర్శ యగుట వలన వ్రతాల్లి కాదులను మధ్యాహ్నే త్పూర్వమున నిర్వర్తించవలెను.

గ్రహణ గోచారము

మేష-సింహ-కన్య-మకర- రాశి వారలకు శుభఫలము.
వృషభ-తుల-ధనుస్సు- కుంభ రాశి వారలకు మధ్యమ ఫలము.
మిథున-కర్కాటక-వృశ్చిక-మీన రాశివారలకు అధమ ఫలము.

గ్రహణశాంతి

జన్మనక్షత్రము నందుగాని జన్మరాశి యందు గాని గ్రహణము సంభవించిన వేడితో చంద్ర బింబ నాగ ప్రతిమలను చేయించి వాటిని నేతితో నిండిన కాంస్య (కంచు)పాత్ర యందుంచి తీవ్రస్థ దక్షిణలను సంపాదించి గ్రహణ మధ్య కాలానంతరము సంకల్పము చేసి రవి చంద్ర రాహు గ్రహణ ధ్యానించి "తమోమయ మహాభీమ సోమసూర్య విమర్దన. హేమతార ప్రదానేన మమ శాంతి ప్రదోభవ. విధింతుంద నమస్తుభ్యం సింహికానంద నాచ్యుత. దానేనానేన నాగస్య రక్షమాం వేద జాద్భయాత్" అను మంత్రముల పలేక పర్యాయముల మచ్చరించి ఘృత కాంస్య (కంచు) పాత్ర యందుంచిన ఆ ప్రతిమలను యథాశక్తి తిలవస్త్ర దక్షిణలతో "గ్రహణ సూచితారిష్ట వినా శార్థం-శుభ ఫల ప్రాప్త్యర్థంచ ఇదం సంప్రదదే నమమ" అను దాన వాక్యముతో బూజించ బడిన బ్రాహ్మణున కీయవలయును.

ధర్మ నిర్ణయః

సుబ్రహ్మణ్య షష్ఠీ నిర్ణయః

మార్గశిర శు 5 బుధవారం 6-5 స్కందావరనామక సుబ్రహ్మణ్య షష్ఠి ఉ గురువారం 8-05

"తదుక్తం ధర్మప్రవృత్తౌ" స్కంద షష్ఠ్యాం తు కర్తవ్యా పంచమ్యా సహితా బుధైః। ఉప వాసే నహ ప్రోక్తా పరాస్కంద్య పూజనే। నప్తమ్యా సహితాయాంచ షష్ఠ్యాంస్కందం ప్రపూజ యేత్। పారణం (భోజనం) తత్ర కర్తవ్యం బ్రాహ్మణైః స్వహుబంధుభిః। ఇతి॥ పంచమీయుత షష్ఠ్యా ముపవాసః। నప్తమీయుత షష్ఠ్యాం పారణంచేతి నిష్కృష్టోర్థః వుర్ధః॥ నిర్ణయ సింధౌ చ॥ ఇయు మేవస్కంద షష్ఠీ పూర్వయుతా గ్రాహ్యా॥ కృష్ణాష్టమీ స్కంద షష్ఠీ శివరాత్రి శ్చతుర్దశీ ఏతాః పూర్వయుతాః కార్యాస్తిథ్యంతే పారణం భవేత్ ॥ఇతి॥ అనేన నప్తమీ సహిత షష్ఠ్యాముపవాసః తదనంతరదినే అష్టమీ సహిత నప్తమ్యాం పారణం చేత్యత్ర బహు నిబంధన గ్రంథ విరోధశ్చేతి స్పష్టమవ గమ్యతే॥ అపిచధర్మ సింధౌ॥ మార్గశిర షష్ఠీ మువక్రమ్య॥ ఇయమేవస్కంద షష్ఠీ సాపూర్వ విద్ధా గ్రాహ్యా ॥ఇతి॥ స్మృతి కౌస్తుభేతి ఏవమేవ॥ స్కంద వ్రతేయం పూర్వైవేత్యుక్తం స్మృతి దీపికా। పురుషార్థ చింతామణౌ చ॥ తత్ర పూర్వవిద్ధా గ్రాహ్యా॥ "కృష్ణాష్టమీ స్కంద షష్ఠీ"తి వచనాత్ ఏవంచ బహు గ్రంథ పర్యాలోచనయా పంచమీ బుధ వారేచ సుబ్రహ్మణ్య దేవతా దర్శన నిమిత్త తీర్థాదిక ముపవాసశ్చేత్యలం పల్లవితేన ॥తా॥ పంచమితో కూడిన షష్ఠి రోజున సుబ్రహ్మణ్యస్వామి నిమిత్తముగు ఉపవాసము సుబ్రహ్మణ్య స్వామి దర్శన నిమిత్తముగు తీర్థాదికము నాచరించవలెనని శాస్త్ర నిర్ణయము. మరియు-తిథ్యంతే పారణంభవేత్. ఇంతేకాక నప్తమీయుత షష్ఠ్యాం పారణం (భోజనం) అని కంఠోక్తిగ చెప్పుటచే షష్ఠి త్రిముహూర్తములు లేనప్పుడు పంచమినాడు అనునది, సర్వ నిబంధన గ్రంథ విరోధము పూర్వాపర గ్రంథములకు విరోధము కావున పంచమీ బుధవారం రోజున సర్వజన సందర్శనార్థము (సుబ్బారాయుడు) సుబ్రహ్మణ్యస్వామి తీర్థము, తన్నిమిత్త ఉపవాసము జరిపించవలయునని శాస్త్ర సమ్మతమగు సర్వ నిబంధనముల అంగీకారమైనది.

శుభమస్తు   శ్రీరస్తు   అవిఘ్నమస్తు

శ్రీ బాలాత్రిపురసుందరీ సమేత శ్రీ మేధా దక్షిణామూర్తి పరబ్రహ్మణేనమః

శ్రీ దుర్మతినామ సంవత్సర పంచాంగపీఠికా ప్రారంభః

శ్లో॥ అవిన్మాయవ్యక్త రూపాయ నిర్గుణాయ గుణాత్మనే। సమస్త జగదాధారమూర్తయే బ్రహ్మణేనమః ॥1॥ లంబోదరాం ప్రిద్వయముంబజశ్రీ సర్వస్వహార్యస్వహమర్పయామి। యద్ భృయ బ్రహ్మముఖామరేశా విరించతాయం సఫలీకృతార్థాః ॥2॥ ప్రావృట్ప్రరన్మేఘనిభౌ భుజంగ శయ్యానిభాసౌ విహగేశ్వవాహా। గోపాల మల్లేశ్వర దేవ దేవౌస్తువః ప్రియదత్త ప్రాదర్శదేహౌ ॥3॥ వేదమయీం నాదమయీం బిందుమయీం పరపదోద్య దిందుమయీం। మంత్రమయీం తంత్ర మయీం ప్రకృతిమయీం నౌమివిశ్వవికృతిమయీం ॥4॥ లక్ష్మీప్రదాన సమయే నవవిద్రుమాభాం విద్యాప్రదానసమయే శరదిందు శుభ్రాం। విద్వేషివర్గవిజయేచ తమాలనీలాం గౌరీం త్రిలోకజననీం శరణం ప్రపద్యే ॥5॥

జగద్గురు వర్ణనం

శ్లో॥ జగద్గురూ గురూ వందే శంకరాచార్య రూపిణౌ।
స్మరణే మోక్షదాతారౌ కామకోటి మహేశ్వరౌ॥౬॥
శ్రీ చంద్రశేఖరాభిఖ్య జయేంద్రాఖ్యౌ యతీశ్వరౌ।
స్మరణే జ్ఞానదౌ నిత్యం వాంఛితార్థ ఫలప్రదౌ॥౭॥

కులగురు స్తుతిః

శ్లో॥ ఉచ్చైర్నాగ్రహ విగ్రహం ప్రవితత జ్యోతిః పదైకాశ్రయం।
విద్యాగోచర మాహతోరు తమసం త్రయ్యాత్మకం విష్ణుకం।
శ్రీమద్భూరి కులాగ్రణీ గుణి మిమం శ్రీ సూర్యనారాయణం।
విద్వాంసం తముఖాని మౌ శుభధియా విద్యేష్ణుమ రాధ్నవః।

స్వీయ వంశ క్రమః

శ్లో॥ శ్రీ కౌండిన్యస గోత్రే పిడపర్త్యాఖ్యాన్వయే ప్రసిద్ధతమే। త్రిస్కంధశాస్త్రకృతినో భవాన్త శర్మద్భుహోః కాలాత్ ॥౯॥ చలమాఖ్య వేంకట చలాఖ్యస్తదా భవద్వి బుధః। యోలవర్తమాన విషయకవాదేనా గణయదపిచ విశ్వపతిం ॥౧౦॥ తస్యసుత సత్పుద్భుత శ్రీశైల దైవ నిత్రుపరః జజ్ఞాతే తస్యసుతౌ పూర్ణౌ విద్యామసరిపూర్ణౌ ॥౧౧॥ తయోర్ద్వితీయోఽద్వితీయ ప్రతిభావాన్సు తథోత్తమః। శ్రీ పూర్ణార్యః సుబ్బరాది సంప్రాప్తోజ్జ్వలం ద్యశాః ॥౧౨॥ తస్యార్య వర్యస్య పితృప్రసాద ప్రాప్తాఖిల జ్యోతిష సద్రహస్యః। త్రిస్కంధ శాస్త్రాబ్ధి కృతాధిక శ్రమః పంచాత్మజాన్సద్గణిత ప్రవీణాః ॥౧౩॥ శాంతస్వేను ద్వితీయః శ్రీ సుబ్రహ్మణ్య సుధీమణిః। బాల్యేవయః తాతేన జ్యోతిశ్శాస్త్రే సుశిక్షితః ॥౧౪॥ వారాణస్యాం గురుర్యస్య రఘోపాఖ్య మురళీధరః తదను గృహ సంప్రాప్త గోల విద్యా విచక్షణః। ॥౧౫॥ జేతాసభాసు శత్రూణాం గణితే భీమ విక్రమః। మహారాజస్య విజయ నగర్యాం దైవ విజ్ఞాణి ॥౧౬॥ శైవ బాలా మహోపాంత జపపూజా పరాయణః। యస్మై దత్తం శ్రీముఖం శ్రీ కామకోటిపీఠేశ్వరైః ॥౧౭॥ గణాపవ గుహౌ శంభోరివ ద్వౌ తస్య నందనౌ। తయోః పూర్వస్తు శ్రీకృష్ణ సుబ్రహ్మణ్యాహ్వయః పరః ॥౧౮॥ గురువర కృపయా వాభ్యాం సిద్ధాన్తి కృత్య విహిత పంచాంగం॥ స్వమతం తథాద్య క్రియతే పంచాంగం ధర్మకర్మార్థం ॥౧౯॥

సంవత్సరాది కృత్యం

బ్రాహ్మే ముహూర్త ఉత్థాయ దంతధావనపూర్వకం। స్నానాదివిధివత్కృత్వా దూర్వాం చారాను పారతః ॥౨౦॥ అబ్దాదౌ మిత్ర సంయుక్తో మంగల స్నానమాచరేత్। అలంకృతో గణాధ్యక్షం వాణీం దైవ విదం గ్రహాన్ ॥౨౧॥ గురూన్విప్రాంశ్చ సంపూజ్య మందితో బ్రహ్మజన్మతః। సంవత్సర ఫలం కృత్వాసుకృతావాం ఫలం లభేత్. ॥౨౨॥

అథాదౌ బ్రహ్మాయుః ప్రమాణమ్

శ్లో॥ తీక్ష్ణ సూచ్యాబ్జపుష్పస్య దళవేధ స్తృటిర్భవేత్। తచ్ఛతం లవ ఇత్యుక్తస్త్రింశత్తు నిమేషకః ॥౨౩॥ నిమేషైస్సప్తవింశత్యా కాలో గుర్వక్షరస్యచ। దశగుర్వక్షరో చ్చారకాలః ప్రాణోభిధీయతే ॥౨౪॥ షడ్భిః ప్రాణైర్వినాడీ స్యాత్తత్షష్ట్యా నాడికాస్మృతా। ఇత్యాది సకాల నియమోస్తీహ బ్రహ్మణః పరమాత్మనః॥౨౫॥ఇత్యస్త బ్రహ్మసిద్ధాంత వాక్యానుసారేణ సౌరమానేన బ్రహ్మణస్త్రుటికాల ప్రమాణం మాసాః ౫ దినాని ౨౭ ఘట్యః ౪౬ విఘట్యః ౪౦। లవకాల ప్రమాణం సం ౧౯ మా ౪ దినా ౧౭ ఘట్యః ౪౬ విఘ ౪౦। నిమేషకాల ప్రమాణం సం ౧౪౭౧ మా ౫ దినా ౨౩ ఘట్యః ౨౦। గుర్వక్షరో
[illegible]

ఘటికా ప్రమాణం సం ౧౪ కో ౪౦ లక్షాః। అహః ప్రమాణ సం ౪౩౨ కోటయః। అహోరాత్ర ప్రమాణ సం ౮౬౪ కోటయః। మాస ప్రమాణ సం ౨౫౯౨౦ కోటయః। ఋతు ప్రమాణ సం ౫౧౮౪౦ కోటయః। అయన ప్రమాణ సం ౧౫౫౫౨౦ కోటయః। సంవత్సర ప్రమాణ సం ౩౧౧౦౪౦ కోటయః। పరమాయుః కృతం తస్యతయా హోరాత్ర సంఖ్యయా। ఆయుర్బ్రాఖ్యం తదర్ధంతు పరార్థ మభిధీయతే ॥౨౬॥ ఇత్యుక్తత్వాద్బ్రహ్మణ స్స్వమానేన ఆయుర్వర్ష శతమేవ। తత్ప్రమాణ సౌరాబ్దాః ౩౧౧౦౪౦౦౦ కోటయః వర్తమానస్యాస్య బ్రహ్మణః పరాఖ్య స్యాయుషోర్ధం గతం। ద్వితీయపరార్ధే ప్రథమవర్షే ప్రథమమాసరే గత ఘట్యాదయః ఘ ౧౨ విఘ ౪౨ ప్రాణ[౧]గుర్వక్షరో చ్చార కాలః ౩ నిమేష ౧౯ లవకాల ౧౮ త్రుటికాల ౯౨సంప్రతిగ్రన వతితమే త్రుటికాలే మాసాం దినా ౮ ఘ ౫౩ విఘ ౨౦। బ్రహ్మణ స్సౌరమానేన వయోగత వత్సరాః ౧౫౫౫౨౧౯౭ కో ౨౯ ల ౪౯ సహ ౮౨ సం। ఇదానీంతన శ్వేత వరాహ కల్పే స్వాయంభువ స్వారోచిషోత్తమజ,తామస,రైవత, చాక్షుష, వైవస్వత,సూర్యసావర్ణి, దక్షసావర్ణి,రుద్రసావర్ణి, బ్రహ్మసావర్ణి, ధర్మసావర్ణి,రౌచ్య, భౌత్యాఖ్యేషు మనుషు స్వాయంభువాద్యాష్షణ్మనవో గతాః। సప్తమే వైవస్వత మన్వంతరే సప్తవింశతి మహాయుగాని గతాని। సంప్రత్యష్టావింశతి తమే మహాయుగే కృత త్రేతా ద్వాపరయుగాని గతాని సప్తర్షీంద్ర మను నాంద ఘటికా కాలసంభవాః ద్వ్యబ్ధీందవో వత్సరాద్యైః బ్రహ్మ వర్ధనయేత్పరం॥ పరమాయుషి చైతేషాం యుగానామేక సప్తతిః। ఇతి సప్తర్షీంద్రమనూనామపి స్వమానేనాయుర్వర్ష శతమేవ। తత్ప్రమాణ సౌరాబ్దాః ౩౦ కో ౬౭ ల ౨౦ సహస్రాణి। సంవత్సర ప్ర॥ సం ౩౦ ల ౬౭ సహ ౨౦౦ సం। అయన ప్ర॥ సం ౧౫ ల ౩౩ సహ ౬౦౦ సం। ఋతు ప్ర॥ సం ౫ ల ౧౧ సహ ౨౦౦ సం। మాస ప్ర॥ సం ౨ ల ౫౫ సహ ౬౦౦ సం। అహోరాత్ర ప్ర॥ సం ౮౫౨౦। దిన ప్ర॥ సం ౪౨౬౦ ఘటి ప్ర॥ సం ౧౪౨। వర్తమానస్యాస్య వైవస్వత మనోర్వయో గత సంవత్సరాః ౧౨కో ౫ల ౯౭ సహ ౯౨ సం।విష్యాబ్దాః ౧౮ కో ౬౧ల ౮౬ సహ ౯౧౮ సం। మహాయుగ ప్ర॥ సం ౪౩౨౦౦౦౦ కృతయుగ ప్ర॥ సం ౧౭ ల ౨౮౦౦౦। త్రేతాయుగ ప్ర॥ సం ౧౨౯౬౦౦౦ ద్వాపరయుగ ప్ర॥ సం ౮౬౪౦౦౦ కలియుగ ప్ర॥ సం ౪౩౨౦౦౦ సృష్టికాలాత్ బ్రహ్మ ధ్యాన గత వత్సరాః ౧ కో ౭౦ ల ౬౪ సహ। సృష్ట్యాదిగత సౌరాబ్దాః ౧౯౫ కో ౫౮ ల ౮౫ సహ ౮౨ సం। కలిగతాబ్దాః ౫౦౮౨ శ్రీమజ్జగద్గురు శ్రీశంకర భగవత్పాదపూజ్యావతారాబ్దాః ౨౦౫౩ శ్రీ భాష్యకార రామానుజ పాదపూజ్యావతారాబ్దాః ౯౬౬ శ్రీమధ్వాచార్య పాదపూజ్యావతారాబ్దాః ౮౬౭। అస్మిన్కలియుగే యుధిష్ఠిర, విక్రమార్క, శాలివాహన, విజయాభినందన, నాగార్జున, కల్కినష్షట్శకాః వర్తంతే। తత్ప్రమాణ సౌరాబ్దాః యుధిష్ఠిరస్య ౩౦౪౪ విక్రమార్కస్య ౧౩౫ శాలివాహనస్య ౧౮ సహ విజయాభినందనస్య ౧౦ సహ నాగార్జునస్య ౪ లక్షాః కల్కేః ౮౨౧ ఏతేషాం షట్శకానాం మధ్యే వర్తమాన శాలివాహన శకే గత సౌరాబ్దాః ౧౯౦౩ ప్రభవాది గత సౌరాబ్దాః ౫౪ విష్యాబ్దాః ౬.

వ్యవహార నిరూపణం

అథాస్మిన్దేశే లోకవ్యవహారార్థం చాంద్రమానాబ్దో గ్రాహ్యః వింధ్యస్యోత్తరదేశే బార్హస్పత్య మానాబ్దో గ్రాహ్యః। అయనేన ఫలనిర్ణయార్థం మానద్వయం గ్రాహ్యః॥ చాంద్రమానేనాదయం దుర్మతినామ సంవత్సరః। బార్హస్పత్యమానేన శారదయం భావనామ సంవత్సరః। అయమేవ చైత్రాబ్ద ఇత్యుచ్యతే। ''యుగంభవేద్వత్సరపంచకేన యుగానితు ద్వాదశవర్ష షష్ట్యాం'' ఇతి శ్రీపత్యుద్యుక్తేః ప్రభవాదిక్షయాన్తేషు షష్టి సంవత్సరేషు పంచవత్సరాత్మకాని ద్వాదశయుగాని భవంతి। తత్రాశ్విన దేవతాకమేకాదశ యుగం వర్తమానం। అస్మిన్యుగే సంవత్సర - పరివత్సరేదావత్సరాను వత్సరేద్వత్సరాణాం పంచానాం మధ్యే రుద్ర దేవతాకేద్వత్సరః పంచమః దుర్మతినామ సంవత్సరః। అస్మిన్వత్సరే రజత దానం మహాఫలం। తదుక్తం విష్ణుధర్మోత్తరే ''ఇద్వత్సరే రజతస్యాపి దానం ప్రోక్తం మహాఫలం'' ఇతి. యు ఫలం చత్వారిచాన్యాన్యప్యనుమాని వింద్యాత్॥ సంవత్సరఫలం. మోదుర్మతిర్మధ్యమ వృష్టికృత్స్యాత్॥ బార్హస్పత్య మానేన శ్రీ భావనామ సంవత్సరస్య ఫలముక్తం వరాహ సంహితాయాం। భావాబ్దే ప్రచురాగావో మదః పస్సార్వసస్యయుః। రాజానో యుద్ధనిరతా స్సధాసి సుఖినోజనాః॥

శ్రీ దుర్మతినామ సంవత్సర ఫలమ్

శ్లో॥ దుర్మత్యబ్దేఖిలాలోకా భూపా దుర్మతయస్తథా।
తథాపి సుఖినస్సర్వే సంగ్రామాస్సంతిచే దపి॥

బార్హస్పత్యమాన భావాబ్ద ఫలమ్

శ్లో॥ వాపీకూప తటాకపూర్తి రతులా వ్యస్తాః క్షితిశాక్షితా।
దేవస్వర్ధిజనైష్టు సస్య నికరై ర్నానావిధై రాకరైః
ధాత్రీభాతి నిరంతరం శుకపిక శ్రీకంఠపుం స్కోకిలభ్రాజత్
షట్పదగాన మోదిత వనై ర్భావాహ్వ యేఽబ్దే సదా॥

గు రూ ద యా బ్ద ఫ ల మ్

శ్లో॥ చైత్రాబ్దే భూమిపాః స్వస్థాక్షోణీ చాల్ప ఫలప్రదా।
సుదుర్లభంచోత్త మాన్నం ప్రజానాం వ్యాధితోభయం॥

తా॥ ఈ సంవత్సరమునకు చాంద్రమాన వశమున "దుర్మతి" అని పేరు. బార్హస్పత్య మాన వశమున "భావ" అని పేరు. గురూదయ వశమున "చైత్రాబ్ద" మని పేరు. అశ్వినీ దేవతాకమగు ఏకాదశ యుగమున నయిదవదగు రుద్ర దేవతాకమగు ఇద్వత్సరమను పేరుగల దుర్మతి నామ సంవత్సరమున రజతదాన మహాఫలము. జనులు రాజులు సత్ప్రభావములేని వారగుదురు. యుద్ధభయమును కలిగియును సుఖవంతులగుదురు.

భావనామ సంవత్సరఫలం:— భూమి యంతట వాపీకూప తటాకాదులు జలములతో నిండును. ప్రభువులు సుఖముగనుందురు! సమస్త వస్తు సంపూర్ణముగనుండును. పూలవనములు ఫలవృక్షములు ఫలించి మధురమగు కంఠస్వనముతో శుకపికాద్యారావముంతో తుమ్మెద గానము తో చక్కగనుండును.

తస్యైతాదృశఫల విశిష్టస్య, సమస్త కల్యాణ భాజనస్య. శ్రౌతస్మార్తాద్యఖిల క్రియా తంత్ర వ్యవహార హేతు భూతస్య దుర్మతి నామ సంవత్సరస్య.

1. రాజా రవిః	11. పరీక్షకః బుధః	21. నరాధిపతిః రవిః
2. మంత్రీ చంద్రః	12. గణకః శుక్రః	22. గ్రామనాయకః బుధః
3. సేనాధిపతి రవిః	13. గ్రామపాలకః చంద్రః	23. వస్త్రాధిపతిః రవిః
4. సస్యాధిపతి గురుః	14. దైవజ్ఞః రవిః	24. రత్నాధిపతిః చంద్రః
5. ధాన్యాధిపతి కుజః	15. రాష్ట్రాధిపతిః రవిః	25. వృక్షాధిపతిః కుజః
6. అర్ఘాధిపతి రవిః	16. సర్వదేశోద్యోగపతిః చంద్రః	26. జంగమాధిపతిః గురుః
7. మేఘాధిపతి రవిః	17. అశ్వాధిపతిః చంద్రః	27. పశ్వాధిపతిః శుక్రః
8. రసాధిపతి శనిః	18. గజాధిపతిః గురుః	28. మృగాధిపతిః రవిః
9. నీరసాధిపతి గురుః	19. పట్టణాధిపతిః రవిః	29. శుభాధిపతిః రవిః
10. పురోహితో గురుః	20. దేవాధిపతిః గురుః	30. స్త్రీగణాధిపతిః రవిః

రా జ్ఞ స్సూ ర్య స్య ఫ ల మ్

శ్లో॥ అన్యోన్య వైరంస్థితి పాలకానాం నాల్పంబు ముంచంతి బలాహకాశ్చ।
భూపాద్భయం శస్త్రభయం ప్రజానాంలోకే ఽగ్నిదాభాబ్ద పతౌపతంగే॥

తా॥ ప్రభువు లన్యోన్యము. విరోధముతో నుందురు. స్వల్ప వర్షము. రాజభీతి, శస్త్ర భయము, అగ్నిభయము ప్రజలకు మెండుగా నుండును.

మంత్రిణః చంద్రస్య ఫలమ్

శ్లో॥ సువృష్టిః సర్వ సస్యానాం ఫలితా వృక్షజాతయః।
క్షేమారోగ్య సుభిక్షంచ శశాంకే సచివే సతి॥

తా॥ సర్వసస్యానుకూల వృష్టి. వృక్ష జాతులు ఫలించును. క్షేమము ఆరోగ్యము. సుభిక్షముగా నుండును.

సేనాధిపతేః సూర్యస్య ఫలమ్

శ్లో॥ అన్యోన్య యుద్ధం ధరణీశ్వరాణాం అల్పాంబుదా వారి ధరాస్సవాతాః
రక్తాని సస్యాని ఫలంతి భూమౌ సైన్యాధిపత్యే దివసేశ్వరస్య॥

తా॥ ప్రభువు లన్యోన్యము యుద్ధ నిరతి కల వారగుదురు. మేఘములు గాలిచే నెగురకొట్టబడుచు స్వల్పముగా వర్షించును. ఎర్రని సస్యములు ఫలించును.

సస్యాధిపతేః గురోః ఫలమ్

శ్లో॥ యవగోధూమ చణకాః ఫలితాస్సుః మహీతలే।
పీతధాత్రీ సుఫలితా గురౌ సస్యాధిపే సతి॥

తా॥ యవలు, గోధుమలు, సెనగలు పుష్కలముగ ఫలించును. పచ్చని నేలలు ఫలించును.

ధాన్యాధిపతేః కుజస్య ఫలమ్

శ్లో॥ ఫలంతి శాకధాన్యాని రక్తధాన్యాని యానిచ।
రక్తభూమిష్వపి ఫలితా భౌమే ధాన్యాధిపే సతి॥

తా॥ పెట్టె ధాన్యములు, ఎర్రని ధాన్యములు, ఎర్రని నేలలు ఫలించును.

అర్ఘాధిపతేః సూర్యస్య ఫలమ్

శ్లో॥ రక్తధాన్యార్ఘ వృద్ధిస్స్యాద్రక్తమేఘః ప్రవర్షతి।
సూర్యవంశాశ్చ రాజానో జాయన్తే ఽర్ఘాధిపే రవౌ॥

తా॥ ఎర్రని ధాన్యములు. ధరలు అభివృద్ధి గాంచును. ఎర్రని మేఘములు వర్షించును. సూర్యవంశ రాజుల కభివృద్ధిగా నుండును.

మేఘాధిపతేః సూర్యస్య ఫలమ్

శ్లో॥ మహద్భయం ఫలం స్వల్పం వర్షం స్యాత్ఖండ మండలే।
రక్తసస్యం సుఫలితం సూర్యే మేఘాధిపే సతి॥

తా॥ భయ మధికము. ఫలము స్వల్పము. ఖండవృష్టి. ఎర్రని సస్యములు ఫలించును.

రసాధిపతేః శనేః ఫలమ్

శ్లో॥ తిలమాష కులుత్థాది కృష్ణధాన్యాని యానిచ।
కృష్ణభూమిష్వపి ఫలితా మందే యది రసాధిపే॥

తా॥ నువ్వులు, మినుములు, ఉలవలు మున్నగునవి నల్లని (నల్లార్న) ధాన్యములు. నల్లనేలలు పుష్కలముగా ఫలించును.

నీరసాధిపతేః గురోః ఫలమ్

శ్లో॥ పూగీ ఫలాన్యఖిల రత్న సువర్ణ ధాన్య కార్పాస చర్మ
కుసుమాని చ చందనంచ। వృద్ధింయయుర్ద్వి జగణా
స్సుఖినోభవంతి భూమాచ నీరసపతౌ సురరాజ పూజ్యే॥

తా॥ పోకచెక్కలు, సమస్త రత్నములు, బంగారము, ధాన్యము, కార్పాసము, చర్మము, పూవులు, మంచి గంధము వృద్ధి పొందును. భూసుర గణము సుఖముగా నుండును.

పు రో హి తా ది ఫ ల మ్

శ్లో॥ క్రూరగ్రహా ఫలం క్రూరం శుభగ్రహా ఫలం శుభం।
పురోహితాది సర్వేషాం భవేదీశ సముద్భవం॥

తా॥ పురోహితాదులు క్రూరులగుచో అశుభ ఫలమును, శుభులగుచో శుభ ఫలము నిత్తురు.

సావన వర్షారంభః – ఫలమ్ చ

శ్రీ రౌద్ర నామ సంవత్సర పౌష బ ౭ మంగళవాసరే 27-1-1981 సావన వర్షారంభః।

సావనవర్షాధిపతేః కుజస్యఫలమ్

శ్లో॥ అతి తస్కర రోగాస్సృర్నృప విగ్రహతాభృశం।
హతిసస్య బహువ్యాకోభౌమే వృష్టి వినాశనమ్॥

తా॥ చోరభయము. రోగభయము. రాజభయము, యుద్ధభయము, సస్యవినాశనము. సర్పవృద్ధి కలిగియుండును.

ప శు పా ల కా ది ని ర్ణ యః ఫ ల మ్ చ

అస్మిన్నబ్దే యమః పశుపాలకః। పశుపాలకస్య యమస్య ఫలం॥ అనర్ఘశ్చాల్పవృష్టిశ్చ స్వల్ప క్షీరం తథాగవాం పశుపీడ భవేన్నిత్యం యమేతు పశుపాలకే॥ ధరలధికము. స్వల్పవర్షము. గోవులు పాలు తక్కువగా నిచ్చును. నిత్యము పశువులకనారోగ్యము. గోష్ఠప్రాపకః బలరామః। పశువులను దొడ్డిపెట్టువాడు బలరాముడు. ఫలము :— సువృష్టి పూర్వదేశానాం సర్వసస్య సమృద్ధయః। మధ్యదేశే మహద్వర్షం బలరామేతు ప్రాపకే॥ సమస్త దేశములయందు సువృష్టిగా నుండును. సమస్త సస్యములు సమృద్ధిగా ఫలించును। మధ్య ప్రదేశమున వర్షభీతి కలుగును.॥ గోష్ఠ బహిష్కర్తా యమః। పశువులను దొడ్డినుండి విడిపించువాడు యముడు — ఫలము। అనర్ఘశ్చాల్పవృష్టిశ్చ స్వల్పక్షీరం తథాగవాం। పశుపీడా భవేన్నిత్యం బహిర్కర్తా యమోయది॥ ధరలధికము.స్వల్పవర్షము.గోవులు స్వల్పముగా పాలనిచ్చును. నిత్యము పశువుల కనారోగ్యము కలుగును॥

ఆ ఢ కా ది ని ర్ణ యః ఫ ల మ్ చ

ద్వ్యాఢక పరిమితం వర్షం—రెండు కుంచముల వర్షము. ఆఢక ప్రమాణం—॥ షష్టి యోజన విస్తీర్ణం శతయోజన మున్నతం। ఆఢకస్య ప్రమాణంతు దేవమానేన గణ్యతే॥ అస్య విభాగః—దశభాగావ్సముద్రేషు భూధరేషుచ సప్తచ। ద్వౌభాగౌ భువిపర్జన్యశ్చైవం పర్షతిప్రతిధా॥ అత్యహస్తం గతత్వఫలంచ। వత్సరాది ప్రభృతి వైశాఖ శు ౬ శనివారం 9-5-1981 పర్యంతము యావమయో విశిష్ట బ్రాహ్మణ హస్తమందును। తత్ప్రభృతి జ్యేష్ఠ బ ౩౦ స్థ బుధవారం 1-7-81 పర్యంతము బాల్య వయోవిశిష్ట బ్రాహ్మణ హస్తమందును। తత్ప్రభృతి ఆశ్వయుజ శు ౧౫ సోమవారము 12-10-81 పర్యంతము యావన వయోవిశిష్ట బ్రాహ్మణ హస్తమందును తత్ప్రభృత్యావత్సరము వార్ధక్య వయోవిశిష్ట బ్రాహ్మణహస్తమందును ఉండును. హస్తం గతత్వఫలం—దుర్భిక్షం బ్రాహ్మణకరే। వయసః ఫలమ్—బాల్యేవృష్టిర్వినాశస్స్యాద్యౌవనే వృష్టిరుత్తమా। వృద్ధహస్తే సుభిక్షంస్యా దేవంహి వయసః ఫలం॥

మే ఘా ది ని ర్ణ యః ఫ ల ం చ

కాలవాహకో మేఘః-కాలమేఘస్తు దక్షిణే-కాలేస్యాదల్పవర్షణం [స్వల్పవర్షము]చతుర్మేఘవర్షే పుష్కరో మేఘః - ఈశాన్యే పుష్కరో మేఘః। పుష్కరాహ్వయ మేఘేస్మిన్ సర్వమూల వినాశనం। గ్రంథాంతరే-పుష్కరే దక్షిణావృష్టిః। సంవహనామకో వాయుః-సంవహేచాల్పవృష్టిస్స్యాత్ [స్వల్ప వర్షము] చంచల నామ్నీ విద్యుత్ - చంచలాతు సుభిక్షకృత్ [సుభిక్షము] అసితనామకంగర్జితం - అసితే చోత్తమా వృష్టిః[వర్షమధికము] క్షీరనామక సముద్రః - క్షీరస్స్యాదలపీవచ[అల్పియే]వాసుకి నామకశ్శేషో భూమిం:హరి-భూమి స్థిరా సస్య ఫలాభివృద్ధి రుర్వ్యాం సహి వాసుకి నామ్ని నాగే॥

వర్ష ధాన్యాది ప్రమాణాని (వింశోపకములు)

వర్షం ౧౩ ధాన్యం ౯ శీతం ౧౩ తృణం ౧౪ ఉష్ణం ౧౯ మారుతః ౪ ప్రజావృద్ధిః ౧౭ నాశః ౧౭ రాజ విద్వరం ౧౧ ఉగ్రం ౭ పుణ్యం౭ పాపం౭ [౧౯] వ్యాధయః౧౩ ఉపశమనం ౭ ఆచారః ౨౧ అనాచారః ౧౭ మరణాని ౪ జన్మాని ౧౯ దేశో పప్లవః ౨౧ దేశ స్వాస్థ్యం ౧౭ చోరభయం ౨౧ వా ౪ అగ్నిభయం ౯ వా ౧౩ మృగోపద్రవః ౨౧ వా ౧౪ కీట భయం ౧౯ వా ౧౧ మూషకవ్య ౧౧ వా ౨౧ సర్పవ్య ౪ వా ౨౧ కామః ౧౪ లోభః ౧౪ మదః ౧౩ మత్సరః ౭ సుఖం ౧౧ దుఃఖం ౧౪ భోగః ౧౪ విడంబః ౧౭ సువోన్నధా ౧౭ ద్వేషః ౧౧ ప్రతిష్ఠ ౭ అప్రతిష్ఠ ౧౭ దుర్యశం ౪ ప్రమాదః ౪ పరోత్పత్తిః ౭ ప్రసూత్యుత్పత్తిః ౧౧ ధాతువాదః ౧౪ భయం ౭ శౌర్యం ౯ దుష్టనిగ్రహః ౧౪ శిష్ట పరిపాలనం ౧౪ సత్యం ౨౧ అసత్యం ౪ విశ్వాసః ౯ అవిశ్వాసః ౧౧ దయా ౧౪ నిర్దయా ౧౭ న్యాయః ౧౯ అన్యాయః ౧౯ [౨౧] గోమాయువ్య ౯ వా ౪ కీటవ్య ౭ వా ౧౧ శలభ వ్య ౧౧ వా ౪ మశకవ్య ౩ వా ౩ వృశ్చిక వ్య ౭ వా ౭ వ్యాఘ్ర వ్య ౩ వా ౪ [౧౧] మత్స్య వ్య ౭ వా ౫ బకవ్య ౪ వా ౫ పిక వ్య ౭ వా ౪ కుక్కుట వ్య ౬ వా ౬ [౯] ఖగ వ్య ౮ వా ౫ గో వ్య ౭ వా ౫ మహిష వ్య ౨ వా ౩ మృగ వ్య ౫ వా ౩ ఛాగ వ్య ౫ వా ౨ అశ్వవ్య ౩ వా ౨ గజ వ్య ౮ వా ౮ ఉష్ట్ర వ్య ౭ వా ౭ విప్ర వ్య ౫ వా ౭ క్షత్రియ వ్య ౩ వా ౫ వైశ్య వ్య ౫ వా ౩ శూద్ర వ్య ౨ వా ౮ మ్లేచ్ఛ వ్య ౭ వా ౮ సంకర వ్య ౮ వా ౨ వజ్ర వ్య ౮ వైడూర్య వ్య ౫ గోమేధిక వ్య ౩ పుష్యరాగ వ్య ౮ మరకత వ్య ౭ మాణిక్య వ్య ౧ నీల వ్య ౧ మౌక్తిక వ్య ౧ ప్రవాళ వ్య ౧ [౫] సువర్ణ వ్య ౬ రజత వ్య ౮ తామ్ర వ్య ౬ కాంస్య వ్య ౧౨ లోహ వ్య ౧౮ అయో వ్య ౧౨ త్రపు వ్య ౧౦ సీస వ్య ౫ [౧౮] జ్ఞానం ౧౪ అజ్ఞానం ౧౭ కాపట్యం ౧౩ నిష్కాపట్యం ౯ ధార్మికత్వం ౧౪ అధార్మికత్వం ౧౯ [౧౯] విద్యుత్ ౭ శిలాపాతః ౮ గర్జితం ౩ స్వప్నం ౬ సుషుప్తిః ౮ జాగృతి ౬ (౧౮) అండజ వ్య ౧౩ వా ౯ స్వేదజ వ్య ౧౩ వా ౧౪ ఉద్భిజ వ్య ౧౯ వా ౪ జరాయుజ వ్య ౧౭ వా ౧౭ స్థావర వ్య ౧౧ వా ౭ జంగమ వ్య ౭ వా ౭ [౧౯] వ్రీహి వ్య ౫ శాలి వ్య ౧౬ కులుత్థ వ్య ౧౬ తిల వ్య ౬ మాష వ్య ౧౮ ముద్గర వ్య ౧౫ సర్షప వ్య ౮ చణక వ్య ౧౦ ఆఢక వ్య ౮ గోధుమ వ్య ౧౨ కోద్రవ వ్య ౮ ప్రియంగు వ్య ౧౦ యవనాళ వ్య ౧౨ శ్యామాక వ్య ౫ రాజమాష వ్య ౧౮ నీవార వ్య ౧౫ శింబిధాన్య వ్య ౧౫ [౧౬] అతివృష్టి ౯ అనావృష్టి ౭ మూషక వ్య ౯ శలభ వ్య ౧౯ శుక వ్య ౧౩ స్వచక్రభయం ౧౧ పరచక్రభయం ౧౯ (౧౯) క్షుత్ ౪ తృష్ణా ౩ నిద్రా ౧౩ ఆలస్యం౭ ఉద్యోగః ౪ శాంతిః ౧౧ క్రోధః ౧౩ దంభః ౩ మిత్రభేదః ౧౭ షష్టం ౭ రస నిష్పత్తిః ౪ ఫలనిష్పత్తిః ౧౧ ఉత్సాహః ౯ ప్రాణిసౌఖ్యం ౧

గ్రహ సంచార ఫలములు

రవి సంచార ఫలము

మేష సంక్రమణ కాలీన తిథ్యాది ఫలములు:— దశమి శుభదము. సోమవారము సుభిక్షము. ఆశ్రేష దారుణము. శూల స్వల్పవర్షము. గర దుర్భిక్షము. వృశ్చిక లగ్నము - యుద్ధము. రాత్రి సువృష్టి-ఆరోగ్యము-సంపద. ఆర్ద్రాది నక్షత్ర చతుష్టయము అభివృద్ధి. ఆర్ద్రా ప్రవేశ కాలీన తిథ్యాదిఫలములు :— చవితి-రోగము. ఆదివారము-పశునాశకము. ధనిష్ఠ-సస్యవృద్ధి. విష్కంభము-జలసంపూర్ణము. బాలవ-సుభిక్షము. పగలు సస్యవృద్ధి - క్షేమము-సుభిక్షము. అర్ధరాత్రి సుఖము. ధనిష్ఠాది రువక్షత్ర మండలము-క్షేమము.

మకర సంక్రాంతి పురుష లక్షణము

శ్లో॥ అష్ట కర్ణో విశాలాక్షో లంబ భ్రూర్దీర్ఘ నాసికః। అష్టబాహు శ్చతుర్వక్త్ర స్సంక్రాంతి పురుష స్మృతః॥ తదుపై మౌన్నత్యం విస్తీర్ణం ద్వాదశ్మృతం। ఏవం మ వంహి విజ్ఞేయం సంక్రాంతి పురుషాకృతిః



అస్య పురుషస్య వృందాకిని నామధేయం-విప్రాణామరిష్టం। నింబోదక స్నానం - రాజ్ఞాం శుభం। యావకాక్షత ధారణం-తద్వస్తు నాశనం। పీతవస్త్రం-పీతవస్తు నాశనమ్। గోరోచన గంధం - పశుహానిః। మల్లికా పుష్పం-రసికారిష్టము। వజ్రాభరణం - యశోహానిః। అన్యః పాత్రే అపూప భోజనం-అయో నాశనం స్ఫోటక భయం చ। జంబూఫలం - ప్రజాపీడా। ఖర వాహనం-మహిషనాశనం। దండా యుధం - యుద్ధం భవతి। నీలచ్ఛత్రం - నీలాశ్మ నాశనం। ఛత్రధారణం రాజ్ఞాం శుభం పశ్చిమ దిగ్యానం తద్దేశారిష్టం। నైఋతి చేష్ట-ప్రజానాం సుఖం। సుప్త భవతి-ప్రజావృద్ధిః

పక్షాంతరమ్ :- కృష్ణపక్షే యదా పౌషే మకరస్థే దివాకరే।
సువృష్టి క్షేమ మారోగ్యం బభూవుస్సస్య సంపదః।

పంచమి జయము. గురువారము-సువృష్టి. పూర్వ ఫల్గుని సదా శుభము. శోభనము-నిత్యము శుభములు. తైతుల-సదావృష్టి. తృతీయ ముహూర్తము - మహోత్పాదము. మకరము-జనక్షయము. పూర్వాహ్నము-ప్రభువులకు హాని.

సౌరార్ఘులు

మేష- సింహ- ధనుర్మాసేషు యావనాళ-యుక్తీ- కుంకుమ- హింగు-కాంస్య-తైల-ఎరండ-గోధూమ-కుస్తుర్యాదీనాం మహార్ఘః। ధాన్యాజ్య-చణక-వస్త్ర- కర్పూర- లవణ కులుత్థ-లవంగ-పుష్ప నీపాదీనాం సమార్ఘః। సువర్ణ-రజత-కార్పాస- మాష-ముద్గ- మరిచి-నాగవల్లీదల-ఏలా-జీరక-పిప్పలి-పట్టాది కాయస- శ్రీ గంధ-క్రముక శర్కరాదీనాం శూన్యార్ఘః

వృషభ—కర్కాటక—కన్యా—తుల—మకర—కుంభ మాసేషు యావనాళాదీనాం శూన్యార్ఘః। ధాన్యాదీనామర్ఘః। సువర్ణాదీనాం సమార్ఘః।

మిధున—వృశ్చిక—మీనమాసేషు యావనాళాదీనాం సమార్ఘః ధాన్యాదీనాం శూన్యార్ఘః। సువర్ణాదీనా మహార్ఘః

చంద్రచారమ్

జ్యేష్ఠ శు పాడ్యమి బుధవారము కావున సుభిక్షము- క్షేమము - ఆరోగ్యము-సువృష్టి-సస్య వర్ధనము- రాజులు ధర్మనీతికల వారగుదురు. ఆషాఢ శు పంచమి సోమవారము కావున శుభప్రదము. రోహిణి ఏకాదశితో గూడి యున్నది కావున మధ్యమఫలము స్వాతి పూర్వార్ధము నవమి తోను, ఉత్తరార్ధము దశమితోను కూడియున్నది కావున సర్వత్ర వాయువు వీచును. విత్తనములు మొలకెత్తవియదు। వర్షభీతి కలుగును.

చాంద్రార్ఘులు

చైత్ర—వైశాఖ—జ్యేష్ఠ—భాద్రపద—ఆశ్వయుజ—పౌష—మాఘ ఫాల్గున మాసములయందు యావనాళాదులకు శూన్యార్ఘము. ధాన్యాదుల కత్యర్ఘము. సువర్ణాదులకు సమార్ఘము. ఆషాఢ కార్తిక మాసముల యందు యావనాళాదులకు సమార్ఘము. ధాన్యాదులకు శూన్యార్ఘము. సువర్ణాదుల కత్యర్ఘము. శ్రావణ మార్గశిర మాసముల యందు యావనాళాదుల కత్యర్ఘము. ధాన్యాదులకు సమార్ఘము. సువర్ణాదులకు శూన్యార్ఘము.

కుజచార ఫలము

కుజుడుదయించిన నక్షత్రమునుండి పదునొకండవ నక్షత్రమున వక్రించుటవలన నక్షత్రముఖము. పశ్రదన వస్తువులకు బీడ కలుగును. ప్రజలకు రోగపీడ. అనావృష్టి కలుగును. నక్షత్ర సంచారమువలన కలుగు ఫలము వృష్ట్యనావృష్టి ప్రకరణమున చూపబడును.

బుధచార ఫలము

ఉత్పాతములేనిచో బుధదర్శనము కాదు. పర్వములు పరమగునప్పుడు బుధదర్శన మగుచో వర్షముల కురుయును. పర్వములు పరములేనప్పుడు బుధదర్శనమగుచో వర్షించును. మరియు శస్త్ర చోరాగ్ని కష్టద్వయములు కలుగును.

(1) వైశాఖ శు 8 ఆదివారము 10-5-81 కృత్తికానక్షత్రమున పశ్చాదుదయము।
(2) జ్యేష్ఠ బ 13 మంగళవారము 30-6-81 మృగశిరా నక్షత్రమున ప్రాగుదయము।
(3) శ్రావణ బ 11 మంగళవారము 25-8-81 పూర్వఫల్గునీ నక్షత్రమున పశ్చాదుదయము।
(4) ఆశ్వయుజ బ 12 శనివారము 24-10-81 చిత్రా నక్షత్రమున ప్రాగుదయము।
(5) పౌష శు 7 ఆదివారము 3-1-82 ఉత్తరాషాఢా నక్షత్రమున పశ్చాదుదయము।
(6) మాఘ శు 13 శనివారము 6-2-82 శ్రవణా నక్షత్రమున ప్రాగుదయము।
1-3-5 రాజ-తస్కర-రోగపీడ. 4-6 జగద్భయము. 2 శుభము.

గురు చార ఫలము

వత్సరాది ప్రభృతి ఆశ్వయుజ బ 30 స్యా మంగళవార పర్యంతము కన్యయందు గురుడు. ఫలము :— సువృష్టి-సంతోషము. రాజులకు స్వస్థత. బ్రాహ్మణులకు యజ్ఞములయందు ప్రీతి. జనులకు స్వస్థత కలుగును తదాద్యవత్సరము తులయందు గురుడు. ఫలము :— శ్రావణతో తూచు వస్తువులు సులభముగా లభించును. సువృష్టి-సమస్త సస్యములు ఫలించును.

శుక్ర చార ఫలము

గత వత్సరమునే పూర్వదిశయందస్తమించి వైశాఖ శు పాడ్య మంగళవారమున 5-5-81 కృత్తికా నక్షత్రమున పశ్చిమమున నుదయించెను. ఉత్తర మార్గమునందలి నాగవీధి ప్రవేశము శుభము కలుగును. పాములతో జీవించువారికి పీడ కలుగును. తిరిగి పౌష బ ౦ ఆదివారము 17-1-82 ఉత్తరాషాఢా నక్షత్రమున దక్షిణ మార్గమునందలి దహనవీధియందు పశ్చిమము నస్తమించి పౌష బ ౧౩ శనివారము 23-1-82 ఆ మార్గమునందలి ఆ వీధిలోని యా నక్షత్రమునవే తూర్పు దిశయందుదయించెను. దక్షిణమార్గ మధ్యఫలము. దహనవీధి సస్యహాని-అగ్ని భయము-పిత్తప్రకోపము హెచ్చును॥

శని సంచార ఫలము

కన్యారాశి సంచార ఫలము :— గుర్రములకు, ధాన్యములకు, ఏనుగులకు, పశువులకు - ధర అధికముగును. మహావృష్టి కలిగి సస్యాభివృద్ధి గనుండును. కార్మిక వర్తకములకు (ఉత్పత్తి వ్యాపారము, అనక్షేపణము-అక్రమణము - (వహారణము-గమనము) మధురములకు - భూపతులకు నష్టము వచ్చును. ఉత్తర ఫల్గుని నక్షత్ర చారఫలము :— రాజులకు-బెల్లమునకు-ఉప్పునకు-భిక్షువులకు-ఉదకమునకు-శిల్పి వామలకు మద్యము వచ్చును. హస్త నక్షత్ర సంచార ఫలము :— వంగ్లకు-కువర్ణులకు-తేలిక-చోరులకు-డాక్టర్లకు-శిల్పులకు-ఏనుగులను పట్టుకొను వారలకు-వేశ్యలకు-కోశల దేశవాసులకు-పూలమాలల నమ్ము వారలకు పీడకల్గును. చిత్తా నక్షత్ర సంచారఫలము:—స్త్రీలకు, లేఖకులకు, చిత్ర లేఖన విద్యచే జీవించు వారలకు అనేక విధములుగా ద్రవ్యపీడ (ధనపీడ) కలుగును మూడు నక్షత్రములయందు సంచరించుటవలన అధమ ఫలము కలుగును.

రాహు సందర్శన మాస ఫలము

బ్రాహ్మణులకు, రాజుల కవరోధము కలుగును. సింధు-కుకురు-విదేహ దేశములకు హాని కల్గును. అటు వర్షము స్వల్పము. దుర్భిక్షము, భీతి కలుగును.

కూర్మ చక్ర ఫలము

దర్దుర-మహేంద్ర- వశాశ-సింహళ-తాళిక-కటకలంక-త్రికూట-మలయ-శ్రీపర్వత-కిష్కింధ దేశములకు హాని.

దేశారిష్ట యోగాః

1. వత్సరాది ప్రభృతి ఆశ్వయుజ బ 30 స్యా మంగళవార పర్యంతం గురు శని కన్యాయాం ఏకరాశి స్థితౌ। ఫలము:— అయోధ్య-లంకమధ్యయందు దుర్భిక్షము - శస్త్రభీతి.
2. వత్సరాది ప్రభృతి ఆవత్సరం కన్యాయాం శనిసంచారః॥ ఫలమ్:— వంగ-అంగ-
3. వత్సరాది ప్ర॥ ఆశ్వయుజ బ 30 స్యా మంగళవార పర్యంతం కన్యారాశి స్థిత గురు శని మీనమ: పశ్యతః ఫలమ్:-దుర్భిక్షము. ప్రభువుల కలహము. అకలిదప్పికలు కల్గును.
4. వత్సరాది ప్ర॥ వైశాఖ శు ౯ శని వ॥ హస్తనక్షత్రే శని వక్రం ॥ఫలం॥ యుద్ధ భయం. అనావృష్టి.
5. వత్సరాది ప్ర॥ చైత్ర శు ౯ వ॥ గురు శుక్రయో స్సమసప్తకం ॥ఫలం॥ జల, అగ్ని, రోగ, శస్త్ర, చోర, సర్ప, నిశాచరులవలన భయము కల్గును.
6. వత్సరాది ప్ర॥ వైశాఖ బ ౧౩ వ॥ గురు శని గ్రహద్వయ వక్రం॥ఫలం॥రాజులకుపీడ
7. శ్రావణ బ ౦ ఆ ప్ర॥ ఆశ్వయుజ శు ౧౫ శ॥ వ॥ కుజ రాహు సమాగమః ॥ఫలం॥ అంగ వంగ కళింగ దేశములయందు సస్యహాని. భూకంపము. రాజులకు గొప్ప యుద్ధము జరుగును.
8. భాద్రపద శు ౯ శుక్రవార ప్ర॥ మార్గశిర శు ౯ గురు వ॥ కాలసర్పయోగః ॥ఫలం॥ రాజులకు, రాష్ట్రములకు కీడు చేయును.
9. మార్గశిర శు ౫ బుధ ప్ర॥ ఆవత్సరం కన్యారాశౌ కుజస్తంభః ॥ఫలం॥ 8వ యో॥ చూడుడు.
10. మార్గశిర శు ౫ బుధ ప్ర॥ ఆవత్సరం కుజ శనీ ఏకరాశి స్థితౌ॥ ఫలం 1వ యోగం॥ చూడుడు.
11. మార్గశిర శు ౫ బుధ ప్ర॥ ఆవత్సరం కన్యాయాం కుజ శనీ ॥ఫ॥ దుర్భిక్షము. శస్త్ర-రోగ-చోర భయము కల్గును.
12. పౌష బ ౧౩ శని ప్ర॥ మాఘ శు ౯ వ॥ బుధ శుక్రగ్రహద్వయ వక్రం ॥ఫలం॥ 6వ యో. చూడుడు.
13. మాఘ శు ౯ ఆ ప్ర॥ మాఘ బ ౫ బుధ వ॥ బుధ-శుక్ర- శని గ్రహత్రయ వక్రం ॥ఫలం॥ యుద్ధభయం, అనావృష్టి కల్గును.
14. మాఘ బ ౫ బు ప్ర॥ మాఘ బ ౫ శ ॥ వ ॥ బుధ శని గ్రహద్వయ వక్రం ॥ఫలం॥ 6వ యో. చూడుడు.
15. మాఘ బ ౧౦ శని ప్ర॥ ఆవత్సరం కన్యాయాం కుజ శనీ వక్రగౌ ॥ఫలం॥ యుద్ధము, సైన్య యుద్ధము, అనావృష్టి, దుర్భిక్షము, సస్యహాని, ప్రజలకు పిత్త ప్రకోపము, గోవులకు, అశ్వములకు, గజములకు, వృషభములకు, మహిష ములకు పీడ.
16. మాఘ బ ౧౫ శని ప్ర॥ ఫాల్గున శు ౧ బుధ వ ॥కుజ శనిగ్రహద్వయ వక్రం. 6 యో. చూ॥
17. ఫాల్గున శు ౧ బుధ ప్ర॥ ఆవత్సరం కుజ-గురు-శనిగ్రహత్రయ వక్రం. 13వ యో చూడుము.
18. ఫాల్గున బ ౫ గురు ప్ర॥ ఆవత్సరం హస్తనక్షత్రే కుజ వక్రం ॥ఫలం॥ 4 యో. చూడుడు.

మౌఢ్య విచారః

వత్సరాది ప్రభృతి వైశాఖ శు ౧ మంగళవారము 5-5-1981 కు శుక్ర మౌఢ్యము। భాద్రపద బ ౧౮ ఆదివారము 27-9-1981 ప్రభృతి ఆశ్వయుజ బ 30 స్యా మంగళవారము 27-10-1981 పర్యంతం గురు మౌఢ్యము। పునః పౌష బ ౦ ఆదివారం 17-1-1982 ప్రభృతి

సస్య విచారః

సర్వసస్య సముదాయతః షోడశభాగేషు ఏకాదశ (౧౧) భాగాః ఫలంతి। వాయుకవశా ద్విచార్య మావేతు శరత్ సస్యాపేక్షయా పూర్వసస్యానా మభివృద్ధిః జాయతే। సస్య జాతకరీత్యా విచార్యమానేతు శరత్సస్యాపేక్షయా గ్రైష్మిక సస్యానా మభివృద్ధిః ప్రతిభాతి।

కందాయ ఫలాని

అశ్వి	భర	కృత్తి	రోహి	మృగ	ఆర్ద్రా	పున	పుష్య	ఆశ్లే	మఘ	పుబ్బ	ఉ.ఫ	హస్త	చిత్రా
౧	౪	౭	౨	౫	౦	౩	౬	౧	౪	౭	౨	౫	౦
౧	౨	౦	౧	౨	౦	౧	౨	౦	౧	౨	౦	౧	౨
౪	౧	౩	౦	౨	౪	౧	౩	౦	౨	౪	౧	౩	౦

స్వా	విశా	అనూ	జ్యేష్ఠ	మూల	పూషా	ఉ.షా	శ్రవ	ధని	శత	పూ.భా	ఉ.భా	రేవ
౩	౬	౧	౪	౭	౨	౫	౦	౩	౬	౧	౪	౭
౦	౧	౨	౦	౧	౨	౦	౧	౨	౦	౧	౨	౦
౨	౪	౧	౩	౦	౨	౪	౧	౩	౦	౨	౪	౧

ఫలం: ఆదిశూన్యే భవేద్వ్యాధిర్మధ్య శూన్యే మహాద్భయం। అంత్య శూన్యే భవేద్దానిస్త్రిక శూన్యేన జీవతి॥ విషమేష్వర్థ లాభస్స్యాత్సమేతు సమతాభవేత్। శూన్యేతు శూన్యవత్ప్రోక్తి కందాయ ఫలమీ దృశం॥

ఆదాయ వ్యయౌ

మేష వృశ్చికయోః	ఆదా ౨	వ్యయ ౧౪	సింహస్య	ఆదా ౧౧	వ్యయ ౧౧
వృషభ తులయోః	ఆదా ౧౧	వ్యయ ౫	ధనుర్మీనయోః	ఆదా ౫	వ్యయ ౫
మిథున కన్యయోః	ఆదా ౧౪	వ్యయ ౨	మకర కుంభయోః	ఆదా ౮	వ్యయ ౧౪
కర్కాటకస్య	ఆదా ౮	వ్యయ ౨	సర్వాదాయః ౫౯		సర్వవ్యయః ౫౩

రాజపూజ్యావమానే

మేషస్య	రాజ ౫	అవ ౭	సింహస్య	రాజ ౩	అవ ౬	ధనుషః	రాజ ౧	అవ ౫
వృషభస్య	రాజ ౧	అవ ౩	కన్యాయాః	రాజ ౬	అవ ౬	మకరస్య	రాజ ౪	అవ ౫
మిథునస్య	రాజ ౪	అవ ౩	తులాయాః	రాజ ౨	అవ ౨	కుంభస్య	రాజ ౭	అవ ౫
కర్కాటకస్య	రాజ ౭	అవ ౩	వృశ్చికస్య	రాజ ౫	అవ ౨	మీనస్య	రాజ ౩	అవ ౧

సంవత్సర ఫలం

అశ్విని	పుష్యమి	స్వాతి	అభిజిదాం	అలంకారప్రాప్తిః
భరణి	ఆశ్లేష	విశాఖ	శ్రవణానాం	రోగభయం
కృత్తిక	మఘ	అనూరా	ధనిష్ఠానాం	ఆయుర్వృద్ధి
రోహిణి	పూ॥ఫ	జ్యేష్ఠ	శతతారాణాం	అర్ధలాభము
మృగశి	ఉ॥ఫ	మూల	పూ॥భాద్రాణాం	మనస్తాపము
ఆర్ద్రా	హస్త	పూ॥షాఢ	ఉ॥భాద్రాణాం	రాజపూజ్యము
పునర్వ	చిత్ర	ఉ॥షాఢ	రేవతీనాం	యుద్ధభయము

ఫలమ్ : యుక్త్యుక్తోతి మధు శుక్లపక్షకే వర్షనాథ సచివాదికం ఫలం। ప్రాప్నుయాద్దురితముక్త మిహాశ్వాయుర్ధవతులం యశుమ్సుఖం। కాలానుసారాగాదీః క్యా పుణ్యానికా మేధ్యమ్

తేషాం శం దశమం నియమే నాప్నోతి దైవజ్ఞః। ఆయుర్వృద్ధిం పుత్రపౌత్రాభివృద్ధిం నిత్యారోగ్యం మంగళం నిర్వ్యపాయం। అచ్ఛిన్నానా ముత్సవా నామవాప్తిం యస్సన్త్యేతే పత్సరాదీః ప్రఖ్యాః
శ్రీ. శ్రీ. శ్రీ

శుభ ముహూర్తాని

గమనిక :— శ్లో॥ గురు శుక్ర బుధేందూనాం దినేషు శుభగాభవేత్। సూర్యార్కి భౌమ వారాణాం దినేషు కటుతాభవేత్॥ వారాః ప్రశస్తాః శుభఖేచరాణాం సూర్యార్కివారాఖలు మధ్యమోక్తా। త్యాజ్యస్సదా భూమిసుతస్యవారః॥ ఇత్యాది ప్రమాణముల ననుసరించియు ఆది శనివారములకంటె సోమవారమునందు దోషాధిక్యము లేకపోవుటచేతను గ్రహించి వివాహ ముహూర్తములను సంప్రదాయముగ పెట్టుచున్నాము. పై ఆర్ష ప్రమాణముల ననుసరించి ధర్మసింధువునందు "సోమ, బుధ, గురు, శుక్రవారాః శుభాః" అని నిర్ణయించి చెప్పెను. వివాహమునకు సోమవారము ప్రశస్తమని బహు గ్రంథకర్తల యాశయము. కాలామృతమున చెప్పబడిన "సోమే సపత్నీప్రదః" అను వాక్యమునకు చెప్పు అర్థము ఎంత మాత్రము ఆర్షవచన ప్రమాణ సమ్మతము కాదనియు, సోమవారము వివాహములకు ప్రశస్తమైనదిగా గ్రహించవచ్చునని మా యభిప్రాయము.

(2) లగ్నము-శరీరము.చంద్రుడు-మనస్సు. కావున లగ్నము, పాపదృష్టి పాపాక్రాంతమగుచో శరీరము చెడిపోవును. ఈ రీతిగనే చంద్రుడు పాపాక్రాంత పాపదృష్టుడగుచో మనస్సు చెడిపోవును. అనగా ఆ దంపతులకు ఒకరియందొకరికి నమ్మకము లేకపోవుటచేతను అనేకాన ర్థములు కలుగును. మేము చంద్రదోషములో నగా వేధ క్రాంతలలో ముహూర్తములు పెట్టుటలేదు. కుజాష్టమము-దంపతులకు హాని. భృగుషట్కము-దంపతులు విడిపోవుదురు. అష్టమ చంద్రుడు, వ్యాపాత వైధృతి లనెడి మహాపాతలు చంద్ర జామిత్రము వలన దాంపత్యము లేకుండును. మృత్యు, అగ్నిపంచక ఫలితములు సర్వజన విదితములు. మేమీరీతిగా విచారణ చేసి ముహూర్తములను వ్రాసితిమి. గాన వీటినే గ్రహించవలయును. కొందరు సిద్ధాన్తులు ఈ దోషములతో ముహూర్తములను పెట్టుచుండుటచే సమస్త ప్రజలకు ఈ దోష ఫలితములను తెలియజేయవలసి వచ్చి నందుకు క్షమించవేడెదము.

చైత్ర మాసః

1981 ఏప్రియల్

5 ఆ. పా. అవి. రేవ. వస్త్రాదిత్యే నవ వస్త్రాభరణ ధారణ రాజదర్శనాదులకు మేషము ఉ గం 7-43 వృషభము రాజయోగ వ గం 9-11 మిథున మశి రహితం వ గం 12-1, అశ్వి పాంకర్మాదులకు ధనస్సు రా గం 12-43, దీనికి కుంభమును తె గం 4-31.

8 పావి. బుధ. రోహి. అన్నప్రాశనాదులకు వృషభము వ గం 8-58 ల॥ పం॥ పాల కర్మాదులకు కుంభము తె గం 4-18.

9 పంచ. గురు. మృగ. అన్నప్రాశనాదులకు మేషము ఉ గం 7-28, వృషభము రహితం వ గం 8-55 తిథిసంధి ల. చం.

10 సప్త. శుక్ర. పున. పాంకర్మాదులకు కుంభము తె గం 4-11.

11 అష్ట. శని పున. అన్నప్రాశన పాల కర్మాదులకు వృషభం మతాం వ గం 8-48 పిల్లకు మిథునము రహితం వ గం 11-38 ల. చం.

18 చతు. శవి. చిత్ర. పాంకర్మాదులకు కుంభం రా గం 3-43.

19 ○ పూర్ణి. ఆది. చిత్ర. అన్నప్రాశన హలకర్మాదులకు వృశ్చిక వగం 8-15 వ. వం పిల్లకు మిథునం చోరవం వ గం 11-5.

22 బ తది. బుధ. అనూ. డోలారోహణ సీమంత హలకర్మాదులకు వృషభం వ సం వ గం 8-3 మిథున మపి రహితం వ గం 10-53 షష్ఠచంద్రః.

24 పంచ. శుక్ర. మూల. హలకర్మాదులకు కుంభం రా గం 3-19.

26 సప్త. ఆది. ఉషా. అన్నప్రాశన హలకర్మాదులకు మిథునం వ గం 10-38, హల కర్మాదులకు కుంభం రా గం 3-8 రిః ఫ చం.

27 అష్ట. సోమ. ఉషా. అన్నప్రాశన హలకర్మాదులకు వృషభం మతాం ఉగం 7-44.

29 దశ. బుధ. ధని. అన్నప్రాశన హల కర్మాదులకు వృషభం ఉ గం 7-35, శత. పిల్లకు మిథునమును వ గం 10-25.

వై శా ఖ మా స ము

1981 మే నెల

7 శు. చ. గురు. వ్యాఘ. అన్నప్రాశనాదులకు వృషభం బలి ఉ గం 7-4.

9 షష్ఠి. శని. పున. అన్నప్రాశనాదులకు మిథునం వ గం 9-14 (మ.పు)

16 త్రయో. శని. స్వాతి. వివాహాదులకు కుంభం రా గం 1-50 అర్గళలేదు

17 చతు. ఆది. స్వాతి అన్నప్రాశన వివాహాదులకు మిథునం వ గం 9-16 అర్గళలేదు

19 ○ పూర్ణి. మంగ. అనూ. కుంభము చోరవం రా గం 1-37

21 బ. విది. గురు. మూల. వివాహాదులకు కుంభము రా గం 1-29.

27 అష్ట. బుధ. శత. అన్నప్రాశనాదులకు మిథునం వ గం 8-35.

జ్యే ష్ఠ మా స ము

1981 జూన్ నెల

4 శు. విది. గురు. పున. నవవధూ ప్రవేశాదులకు కుంభము రా గం 12-34,మేషమును మతాం రా గం 3-43.

7 షష్ఠి. ఆది. ఆశ్లే. ఆశ్వలాయనోపనయనమునకు సింహము వ గం 11-48ద్వాదశమున వరాహ చంద్రుడు కుజ దృష్టిఃశ్చ. (మ.పు), మఘ. వివాహములకు ధనుర్మతాం రా గం 8-34.

12 దశ. శుక్ర. చిత్ర. అన్నప్రాశన వివాహాదులకు మిథునం మతాం ఉ గం 7-33 వగ్రహ చంద్రుడు.

13 ఏకా. శ. స్వాతి. వివాహాదులకు ధనుస్సు రా గం 8-12.

15 త్రయో. సోమ. అనూ. వివాహాదులకు కుంభము వమువం రా గం 11-33.

19 బ. విది. శుక్ర. పూషా. ఆశ్వలాయనోపనయనమునకు సింహాశ్వోరవం గం 11-14.

20 తది. శని. శ్రవ. వివాహ గర్భాధానాదులకు కుంభము రా గం 11-32 రిఫ చం.

22 పంచ. సోమ. ధని. అన్నప్రాశనాదులకు సింహము మతాం వ గం 11-1.

24 సప్త. బుధ. ఉభా. వివాహాదులకు మేషము రాజవం రా గం 2-26 రిఫ చంద్రః

27 దశ. శని. అశ్వి. అన్నప్రాశన వివాహాదులకు సింహము వ గం 10-42.

ఆ షా ఢ మా స ము

1981 జూలై నెల

13 శు. ద్వా. సోమ. అనూ. అన్నప్రాశనాదులకు సింహము వ గం 9-40.

19 బ. విది. ఆది. ధని. డోలారోహణాదులకు తుల వ గం 1-42.

20 తది సోమ. శత. అన్నప్రాశనాదులకు సింహము వ గం 9-13

శ్రా వ ణ మా స ము

1981 ఆగస్టు నెల

2 శు. విది. ఆది. పూషా. గర్భాధానమునకు కుంభము వమువం రా గం 8-44.

5 పంచ. బుధ. చిత్ర. వివాహాదులకు మేషము రా గం 11-41 షష్ఠచంద్రుడు.

6 షష్ఠి. గురు. చిత్ర. డోలారోహణాదులకు తుల చోరవం వ గం 12-32.

7 సప్త. శుక్ర. స్వాతి. వివాహగర్భాధానాదులకు కుంభం మతాం రా గం 8-25, విశాఖ గర్భాధానమునకు మేషము రాజవం రా గం 11-33.

8 అష్ట. శని. విశా. గర్భాధానమునకు కుంభము రా గం 8-21.

14 చతు. శుక్ర. శ్రవ. వివాహాదులకు కుంభం వమువం సా గం 7-56 రిఫ చంద్రః.

15 ○ పూర్ణి. శని. ధని. అన్నప్రాశన సీమంతాదులకు తుల వ గం 11-56, నవ గృహారంభ ప్రవేశాదులకు వృషభం రా గం 12-50 (మ.పు).

16 బ. పా. ఆది. శత నవగృహారంభ ప్రవేశాదులకు వృషభం రా గం 12-45 (వ.పు)

19 చవి. బుధ. రేవ. వివాహ నవగృహారంభ ప్రవేశాదులకు వృషభం రా గం 12-33 అర్గళలేదు (మ.పు).

భా ద్ర ప ద మా స ము

31 శు. విది. సోమ ఉభ. అన్నప్రాశనాదులకు తుల వ గం 10-53 రిఫ చం.

1981 సెప్టెంబరు నెల

5 సప్త. శని. అనూ. అన్నప్రాశనాదులకు వృశ్చికం వ గం 11-30 లగ్నచంద్ర.

6 అష్ట. ఆది. అనూ. అన్నప్రాశనాదులకు తుల మతాం వ గం 10-29, అన్నప్రాశ నాదులకు వృశ్చికము రహితం వ గం 11-26 లగ్న చం.

12 త్రయో. శని. ధని. అన్నప్రాశనాదులకు తుల వ గం 10-6.

13 చతు. ఆది. శత. అన్నప్రాశనాదులకు వృశ్చికము వ గం 10-59.

ఆ శ్వ యు జ మా స ము

30 శు. వి. బుధ. చిత్ర. అన్నప్రాశనాదులకు తుల వ గం 8-54 లగ్నచంద్ర.

1981 అక్టోబరు నెల.

1 తది. గురు. స్వాతి. అన్నప్రాశనాదులకు తుల వ గం 8-50 లగ్న చంద్ర.

8 దశ. గురు. శ్రవ. విజయదశమీత్వేన నవవస్త్రాభరణ ధారణాదులకు, అన్నప్రాశ నాదులకు తుల మతాం వ గం 8-22.

14 బ. పా. బుధ. అశ్వి. అన్నప్రాశనాదులకు తుల రాజవం వ గం 8-0

కా ర్తి క మా స ము

1981 నవంబరు నెల

5 శు. అష్ట. గురు శ్రవ. అన్నప్రాశన వివాహాదులకు వృశ్చికం ఉగం7-30కుజదృష్టి.

6 నవ. శు. శత. గర్భాధానాదులకు వృషభం రా గం 7-1 మిథునమును రా గం 9-51 శని దృష్టి.

7 దశ. శని. శత. అన్నప్రాశన యాత్రాదులకు ధనుస్సు ప గం 10-34.

9 ద్వాద. సోమ. రేవ. వివాహాదులకు వృషభం మకాం సా గం 6-49 అర్గళలేదు - వివాహాదులకు మిథునం రా గం 9-38 శని దృష్టి వార్గళః.

13 బ. వి. శుక్ర. రోహి. వివాహ నవవధూ ప్రవేశాదులకు వృషభం సా గం 6-35 లగ్న చన్ద్రః వివాహ గర్భాధానాదులకు మిథునం రా గం 9-25 రిః ఫ చన్ద్రః.

18 పష్ఠ. బుధ. పుష్య. వివాహమునకు మిథునం రా గం 9-6 వగ్రహ చన్ద్రః

20 నవ. శుక్ర. ఉఫ. వివాహ గర్భాధానాదులకు మిథునం మతాం రా గం 8-57 వగ్రహ చన్ద్రః వివాహాదులకు తుల తె గం 5-30 రిః ఫే వగ్రహ చన్ద్రః

మా ర్గ శి ర మా స ము

29 శు. తది. ఆది. పూషా గర్భాధానమునకు మిథునం రా గం 8-21.

1981 డిశంబరు నెల

2 పంచ. బుధ. శ్రవ. అన్నప్రాశన వివాహాదులకు ధనుస్సు ప గం 8-55

3 షష్ఠి. గురు. ధని. అన్నప్రాశన వివాహాదులకు ధనుస్సు ప గం 8-52. శత. నవవధూ ప్రవేశాదులకు కుంభ వసువం తె గం 4-39.

4 సప్త. శుక్ర. శత. గర్భాధాన నవవధూ ప్రవేశాదులకు మిథునం రా గం 8-3.

5 అష్ట. శని. ఉభా. వివాహాదులకు తుల తె గం 4-31 షష్ఠ చంద్రుడు.

6 నవ. ఆది ఉభా. వివాహ గర్భాధానాదులకు మిథునం మతాం రా గం 7-55.

10 చతు. గురు. రోహి వివాహాదులకు మిథునం సా గం 7-39 రిః ఫ చంద్రుడు.

12 బ. పా. శని. ఆర్ద్ర. గర్భాధానమునకు మిథునము రా గం 7-31 లగ్న చన్ద్రుడు.

15 పంచ. మంగ. పుఫ. వివాహమునకు తుల రా గం 3-52.

పౌ ష మా స ము

31 శు. పంచ. గురు. శత. అన్నప్రాశనాదులకు మకరము మతాం ప గం 8-33.

1982 జనవరి నెల

4 నవ. సో. అశ్వి. అన్నప్రాశనాదులకు మకరము మతాం ప గం 8-17.

మా ఘ మా స ము

27 శు. విది. బుధ. శత. నవవధూ ప్రవేశాదులకు తుల రా గం 1-6.

30 పంచ. శని. రేవ. వివాహాదులకు వృశ్చికము చోరవం రా గం 1-51.

31 షష్ఠి. ఆది. అశ్వి. నవవధూ ప్రవేశాదులకు తుల వసువం రా గం 12-49, వివాహాదులకు వృశ్చికము రా గం 1-46 షష్ఠ చన్ద్రుడు.

1982 ఫిబ్రవరి నెల

3 దశ. బుధ. రోహి. నవవధూ ప్రవేశాదులకు వృశ్చికము రా గం 1-35.

6 త్రయో. శని. పుష్య. నవవధూ ప్రవేశాదులకు వృశ్చికవు మతాం రా గం 1-23.

10 బ. విది. బుధ. ఉఫ. వివాహ గర్భాధాన నవగృహ ప్రవేశాదులకు సింహమును తాం రా గం 7-42 లగ్న చంద్రుడు.

11 తది. గురు. హస్త. వివాహ గర్భాధానాదులకు సింహము రా గం 7-38 వగ్రహ చన్ద్రుడు.

13 పంచ. శని. స్వాతి. వివాహాదులకు తుల మతాం రా గం 11-57 లగ్న చంద్రుడు, వివాహాదులకు వృశ్చికము రా గం 12-54 రిః ఫ చంద్రుడు.

17 నవ. బుధ. జ్యేష్ఠ. నవవధూ ప్రవేశాదులకు తుల రా గం 11-41 నవవధూ ప్రవేశాదులకు మకరము తె గం 5-20.

ఫా ల్గు న మా స ము

25 శు. వి. గురు. ఉభా. వివాహ గర్భాధానాదులకు తుల రాజసం రా గం 11-10 షష్ఠ చన్ద్రుడు.

26 తది. శుక్ర. రేవ. వివాహాదులకు తుల రా గం 11-6 షష్ఠ చన్ద్రుడు.

27 చవి. శని. రేవ. అన్నప్రాశనోపనయన వివాహాదులకు మేషం ప గం 10-12 రిఃవ, అశ్వి. వివాహాదులకు మకరము మతాం తె గం 4-41.

1982 మార్చి నెల

3 అష్ట. బుధ. రో. వివాహాదులకు మేషము వసువం ప గం 9-55.

6 ఏకా. శని. పుష్య. నవవధూ ప్రవేశాదులకు తుల రా గం 10-34. దీనికే మకరము మతాం తె గం 4-12.

7 ద్వాద ఆది. ఆశ్లే. వాపీకూప తటాకా రంభాదులకు మకరం తె గం 4-8.

8 చతు. సోమ. మఘ. వివాహమునకు మేషం ప గం 9-35, దీనికే వృశ్చికము రహితము రా గం 11-22.

10 బ. పా బుధ. ఉఫ. అన్నప్రాశన వివాహాదులకు మేషము బలి వ గం 9-27, వివాహాదులకు తుల చోరవం రా గం 10-18 రిఃఫే వగ్రహ చంద్రుడు, వృశ్చికమును రహితము రా గం 11-15 వగ్రహ చంద్రుడు.

11 విది. గురు. హస్త. అన్నప్రాశనోపనయన వివాహాదులకు మేషము ప గం 9-24 షష్ఠ వగ్రహ చంద్రుడు.

13 చవి. శని. స్వాతి. అన్నప్రాశనోపనయన దేవతా ప్రతిష్ఠాదులకు మేషం బలి వగం, 9-16 వివాహ గర్భాధానాదులకు వృశ్చికం రా గం 11-4 రిఃఫ చంద్రుడు, వివాహాదులకు మకరం మతాం రా గం 3-45

15 షష్ఠి. సోమ. అనూ. వివాహాదులకు తుల రా గం 9-59. దీనికే వృశ్చికము చోరవం రా గం 10-56 లగ్నచంద్ర.

మం గ ళం మ హ త్

శ్రీ శ్రీ శ్రీ

N.B. ఈ ముహూర్తములలో 2వ పేజీలో చూపిన లగ్నాంతకాలములయందు దేశాంతరం చక్ర ప్రకారం ఆయా లగ్నములకు నిమిషములను సంస్కరించిన తత్తద్దేశములకు ముహూర్త కాలములగును. ఏవరేజీ (వగటు) ప్రకారం రాజమండ్రికి 5 నిమిషములు, విజయనగరమునకు 11 నిమిషములు తీసివేయవలెను. వరంగల్లుకు 3 నిమిషములు, హైదరాబాదుకు 7 నిమిషములు కలిపిన ముహూర్తకాలములగును.

వధూ వర గుణ మేళన చక్రము (వర నక్షత్రము)

వధూ	అశ్వి	భ	కృ 1	కృ 3	రో	మృ 2	మృ 2	ఆర్ద్ర	పున 3	పున 1	పుష్య	ఆశ్లే	మఘ	పుబ్బ	ఉ 1	ఉ 3	హ	చి 2	చి 2	స్వా	వి 3	వి 1	అనూ	జ్యే	మూ	పూషా	ఉషా 1	ఉషా 3	శ్ర	ధ 2	ధ 2	శత	పూభా 3	పూభా 1	ఉభా	రే
అశ్వి	28	33	28	18	21	22	26	17	18	22	31	27	20	26	17	11	9	13	22	26	22	19	26	15	13	27	24	26	26	21	21	15	16	14	24	25
భ	34	28	29	19	22	13	17	26	26	30	23	24	21	19	28	21	19	6	14	29	22	19	17	19	21	20	27	28	26	10	10	20	24	22	16	28
కృ 1	27	27	28	16	9	15	19	20	21	25	26	23	17	21	22	15	15	18	27	15	19	16	20	26	24	19	14	15	11	25	25	27	19	17	19	11
కృ 3	18	18	19	28	19	25	16	17	18	22	23	20	19	23	24	21	21	23	22	10	14	21	25	31	20	13	9	14	10	22	29	31	23	20	22	14
రో	23	23	10	19	28	36	27	23	23	27	26	13	12	26	28	25	26	20	19	15	9	16	30	24	14	20	11	17	18	20	26	24	30	27	26	19
మృ 2	23	13	18	26	34	28	20	25	23	26	19	22	21	17	25	23	27	13	10	25	17	23	22	25	15	11	18	21	24	13	19	27	29	26	17	27
మృ 2	27	18	21	18	25	20	28	33	31	19	11	15	24	20	28	30	34	21	14	27	19	14	11	13	23	18	24	20	25	12	13	21	23	27	17	27
ఆర్ద్ర	19	27	21	18	24	26	34	28	25	13	20	13	23	29	22	24	24	27	20	27	20	13	17	4	16	27	27	22	22	17	20	11	16	19	26	27
పున 3	19	26	22	19	23	24	32	24	28	16	23	16	22	27	21	23	24	25	18	27	21	13	20	5	13	26	27	27	23	17	18	11	17	19	27	28
పున 1	21	28	23	20	24	25	19	10	14	28	35	28	16	20	14	17	18	20	20	27	20	19	26	10	9	20	21	28	27	21	12	7	11	17	25	25
పుష్య	30	21	26	23	24	17	10	18	21	35	28	30	18	14	23	26	27	12	11	26	21	20	19	22	17	11	22	26	25	13	4	14	18	24	18	27
ఆశ్లే	25	23	22	19	12	21	13	12	15	28	28	28	15	15	17	20	22	26	25	11	16	15	20	26	22	10	8	13	13	27	8	18	12	18	20	12
మఘ	21	21	17	18	11	19	22	22	21	16	18	16	28	30	26	16	16	22	25	11	17	24	26	34	24	21	11	5	4	18	24	25	18	17	18	12
పుబ్బ	27	19	21	22	25	17	20	28	27	21	16	16	30	28	34	24	22	8	11	25	19	26	24	24	19	19	27	21	18	4	11	19	24	23	16	24
ఉ 1	16	27	22	23	27	25	28	21	21	16	25	18	26	34	28	18	16	14	17	26	17	24	30	19	10	27	28	22	20	11	18	12	13	15	26	24
ఉ 3	13	21	16	21	25	23	30	23	23	19	28	21	17	25	19	28	25	24	16	25	16	18	27	13	15	28	29	26	25	16	16	10	14	18	29	27
హ	10	20	16	21	26	26	33	23	23	19	28	23	17	22	17	26	28	27	19	26	17	19	26	12	14	26	27	23	24	19	19	9	14	19	27	27
చి 2	13	6	19	25	20	12	19	26	24	20	12	26	23	9	15	24	27	28	20	19	26	28	11	25	28	13	21	17	19	18	18	24	18	22	11	21
చి 2	22	15	28	23	20	12	13	20	18	20	12	26	25	10	17	17	20	21	28	27	34	24	7	21	28	13	21	25	27	26	20	26	20	15	4	13
స్వా	27	29	17	12	16	27	27	26	26	28	28	15	13	25	25	25	27	21	28	28	20	10	23	18	23	26	18	22	23	27	21	20	25	20	20	13
వి 3	22	22	20	15	10	18	19	21	21	22	21	19	17	19	18	17	18	27	34	18	28	18	17	21	28	21	13	17	17	32	26	26	22	16	13	5
వి 1	16	16	14	19	14	22	13	14	14	19	18	15	21	23	21	18	19	28	23	8	17	28	27	31	23	16	9	12	12	27	27	26	22	21	18	9
అనూ	24	14	19	24	27	20	11	16	21	26	18	21	24	20	29	26	27	12	7	22	17	28	28	31	16	14	22	25	26	12	12	22	24	24	18	27
జ్యే	12	18	24	29	22	22	13	3	6	10	20	26	31	23	16	13	12	25	20	17	20	31	30	28	15	17	17	20	20	21	25	18	11	10	21	21
మూ	12	20	24	19	13	14	21	15	12	8	17	24	35	19	9	13	13	24	27	21	27	24	16	16	28	27	25	15	15	21	25	21	11	17	25	27
పూషా	27	20	19	13	20	12	18	26	26	23	13	17	21	19	27	27	26	11	11	26	19	18	18	19	27	28	34	24	23	3	13	21	29	32	23	32
ఉషా 1	25	27	14	8	11	18	24	26	26	23	24	9	11	27	28	28	27	20	20	19	12	11	25	19	25	34	28	18	17	15	22	22	28	31	32	23
ఉషా 3	28	29	16	14	17	22	20	22	22	27	28	13	6	22	23	26	25	17	24	23	16	14	28	22	16	25	19	28	25	25	17	17	23	30	31	23
శ్ర	27	26	13	10	17	26	23	21	23	28	26	15	17	18	20	23	24	18	25	23	16	14	28	23	16	25	15	24	28	30	[illegible]	18	23	32	31	24
ధ 2	20	10	26	23	20	12	9	17	17	22	13	28	18		12	16	17	16	24	26	30	28	14	28	21	[illegible]	16	25	21	28	18	23	21	26	18	22
ధ 2	20	11	26	30	27	19	10	20	19	14	5	20	25	11	19	17	21	18	19	22	25	28	12	26	29	16	13	18	21	20	28	33	28	18	[illegible]	14
శత	15	21	28	32	25	25	18	10	10	[illegible]	15	20	26	20	13	11	9	25	26	19	26	26	21	19	22	23	23	18	18	25	33	28	19	[illegible]	17	16
పూభా 3	18	25	20	24	31	31	24	17	17	13	20	14	19	25	17	15	17	18	19	28	21	21	7	12	15	30	29	24	25	20	27	19	28	18	23	20
పూభా 1	14	21	16	19	26	26	25	18	18	18	25	18	16	22	14	16	18	19	12	19	14	21	27	11	15	31	30	28	[illegible]	25	17	7	16	28	33	30
ఉభా	24	15	18	21	25	17	16	25	27	26	19	20	17	15	25	27	26	9	[illegible]	19	12	19	20	22	24	22	30	29	2	14	[illegible]	16	21	33	28	34
రే	25	24	11	14	17	26	25	24	25	24	27	13	12	22	22	24	26	20	13	11		12	27	22	27	30	21	19	22	22	14	16	18	20	33	28

✱ [illegible] 18 [illegible]

వివాహమున కుపయోగించు రాశికూటాది చక్రము

నక్షత్రము	రాశి	వర్ణం	వశ్యం	యోని	గణం	నాడి	రాశీశుడు
అశ్విని	మేషము	క్షత్రి	చతుష్పు	అశ్వ	దేవ	ఆది	కుజుడు
భరణి	మేషము	క్షత్రి	చతుష్పు	గజ	మను	మధ్య	కుజుడు
కృత్తిక 1పా॥	మేషము	క్షత్రి	చతుష్పు	మేక	రాక్ష	అంత్య	కుజుడు
కృత్తి 2,3,4	వృషభము	వైశ్య	చతుష్పు	మేక	రాక్ష	అంత్య	శుక్రుడు
రోహిణి	వృషభ	వైశ్య	చతుష్పు	సర్ప	మను	అంత్య	శుక్రుడు
మృగశిర 1,2	వృషభ	వైశ్య	చతుష్పు	సర్ప	దేవ	మధ్య	శుక్రుడు
మృగశిర 3,4	మిధున	శూద్ర	మనుష్య	సర్ప	దేవ	మధ్య	బుధుడు
ఆర్ద్ర	మిధున	శూద్ర	మను	శునక	మను	ఆది	బుధుడు
పునర్వ1,2,3	మిధున	శూద్ర	మను	మార్జాల	దేవ	ఆది	బుధుడు
పునర్వ 4పా	కర్కాట	బ్రాహ్మ	జలచర	మార్జాల	దేవ	ఆది	చంద్రుడు
పుష్యమి	కర్కాట	బ్రాహ్మ	జలచర	[illegible]	దేవ	మధ్య	చంద్రుడు
ఆశ్లేష	కర్కాట	బ్రాహ్మ	జలచర	మార్జాల	రాక్ష	అంత్య	చంద్రుడు
మఖ	సింహ	క్షత్రి	చతుష్పు	మూషక	రాక్ష	అంత్య	రవి
పూర్వఫల్గుని	సింహ	క్షత్రి	చతుష్పు	మూషక	మను	మధ్య	రవి
ఉత్తర 1వ పా	సింహ	క్షత్రి	చతుష్పు	గోవు	మను	ఆది	రవి
ఉత్తర2,3,4పా	కన్య	వైశ్య	మను	గోవు	మను	ఆది	బుధుడు
హస్త	కన్య	వైశ్య	మను	మహిష	దేవ	ఆది	బుధుడు
చిత్త 1,2పా	కన్య	వైశ్య	మను	వ్యాఘ్ర	రాక్ష	మధ్య	బుధుడు
చిత్త 3,4పా	తుల	శూద్ర	మను	వ్యాఘ్ర	రాక్ష	మధ్య	శుక్రుడు
స్వాతి	తుల	శూద్ర	మను	మహి	దేవ	అంత్య	శుక్రుడు
విశాఖ1,2,3	తుల	శూద్ర	మను	వ్యాఘ్ర	రాక్ష	అంత్య	శుక్రుడు
విశాఖ 4వ పా	వృశ్చిక	బ్రాహ్మ	కీట	వ్యాఘ్ర	రాక్ష	అంత్య	కుజుడు
అనూరాధ	వృశ్చిక	బ్రాహ్మ	కీట	లేడి	దేవ	మధ్య	కుజుడు
జ్యేష్ఠ	వృశ్చిక	బ్రాహ్మ	కీట	లేడి	రాక్ష	ఆది	కుజుడు
మూల	ధను	క్షత్రి	మను	శునక	రాక్ష	ఆది	గురుడు
పూర్వాషాఢ	ధను	క్షత్రి	చతుష్పు	వానర	మను	మధ్య	గురుడు
ఉ.షా 1వ పా	ధను	క్షత్రి	చతు	ముంగిస	మను	అంత్య	గురుడు
ఉ.షా2,3,4పా	మకర	వైశ్య	చతు	ముంగిస	మను	అంత్య	శని
శ్రవణ	మకర	వైశ్య	చతు	వానర	దేవ	అంత్య	శని
ధని 1,2	మకర	వైశ్య	జలచర	సింహ	రాక్ష	మధ్య	శని
ధని3,4	కుంభ	శూద్ర	మను	సింహ	రాక్ష	మధ్య	శని
శత	కుంభ	శూద్ర	మను	అశ్వ	రాక్ష	ఆది	శని
పూ.భా 1,2,3	కుంభ	శూద్ర	మను	సింహ	మను	ఆది	శని
పూ.భా 4పా	మీన	బ్రాహ్మ	మను	సింహ	మను	ఆది	గురుడు
ఉ.భా	మీన	బ్రాహ్మ	జలచర	గోవు	మను	మధ్య	గురుడు

వివరణము :— వర్ణకూటము వరునకు ఉత్తమ వర్ణము శుభము. 2. వశ్యకూటము మనుష్య వకు జలచరమువశ్యము సింహముకాదు. 3. తారాకూటము అన్యోన్యము. 3,5,7 తారలు శుభములు కావు. 4. యోని పొంతనము విరోధ జంతువుల వనికిరావు. 5. రాశ్యాధిపతులకు మైత్రి శుభము. 6. గణకూటము ఏకగణము శుభము. 7. రాశికూటము షష్ఠాష్టకములు కూడవు. 8. నాడికూటము ఏకనాడి శుభము కాదు.

వధూవరుల కేకనక్షత్రమయిన వివాహమునకు శుభనక్షత్రములు

వధూవరుల కేకనక్షత్రమయి భిన్నరాశి కలవారైనను, ఏకరాశియయి యుండి భిన్ననక్షత్రము లయి యున్నను శుభప్రదము.

రోహిణి, ఆర్ద్ర, పుష్య, మఘ, విశాఖ, శ్రవణము, ఉత్తరాభాద్ర, రేవతి ఈ 8 నక్షత్రములలోను వధూవరులు ఏకనక్షత్రము వారయినను వివాహము చేయవచ్చును.

అశ్విని, భరణి, ఆశ్లేష, పూర్వఫల్గుని, స్వాతి, మూల, శతభిషము ఈ 7 నక్షత్రములు మధ్యము ములు. తక్కిన నక్షత్రములు ఒక్కటియైనచో వధూవరులకు నాశనము కల్గును.

వివాహయోగ్యాయోగ్య సంబంధ నిర్ణయము

కూటస్థ పురుషుడు మొదలుకొని 4వ పురుషుడు 4వ స్త్రీనిన్ని, 5వ స్త్రీని వివాహము చేసికొన వచ్చును. 4వ పురుషుడు 6వ స్త్రీని వివాహము చేసికొనకూడదు. మూడవ పురుషుడు మూడవ స్త్రీని వివాహము చేసికొన వచ్చునని కొందరు, చేసికొనకూడదని కొందరి మతము. సప్తపురుషానంత రము సంబంధమువలె వివాహము చేయవచ్చును. అత్త వరుసలో మేనమామభార్య చెల్లెలు, కూతురు వరుసలో మేనమామకూతురి కూతురు, కోడలు వరుసలో మేనమామ కొడుకు కూతురు, మేనమామకు మేనకోడలిని, కోడలియొక్క చెల్లెలును, అన్నకు వాగ్దత్తమైన కన్యను, గురుపుత్రికను, క్రయముసొందిన కన్యను భార్యయొక్క తోడబుట్టుల కూతురిని, సవతి మేనకోడలు, పినతండ్రి భార్య చెల్లెలు, ఆమె కూతురిని, పినతల్లి పెదతల్లి సవతికూతురు కూతురు, అన్నభార్య చెల్లెలు వివాహమాడరాదు. తండ్రి వర్గములో 7 తరాలు తల్లి వర్గములో 5 తరాలు, సవతితల్లి వర్గములో 3 తరాలు వివాహమాడరాదు.

జన్మనక్షత్రమున చేయదగినవి, చేయదగని శుభకార్యములు

జన్మనక్షత్రము విశేషక,యాగ, చౌలకర్మ,అన్నప్రాశన,వ్యవసాయ, ఉపనయన, పట్టాభిషేక, భూదాన పి దన, అక్షరాభ్యాసములందు శుభము నిచ్చును. ఇతర కర్మలయిన పుంసవనము, యుద్ధము, సీమం తము, గర్భాదానము, శ్రాద్ధము, క్షౌరకర్మ, ఔషధసేవ, ప్రయాణము వీనియందు శుభప్రదము. "స్త్రీణాం జన్మత్రయం శ్రేష్ఠము"ని చెప్పబడుటవలనను "పుం వివాహమువితం శుభంబుద్ధ్యై" అని చెప్పబడుటవలన వివాహ విషయమై జన్మనక్షత్రము స్త్రీ పురుషులకు శ్రేష్ఠతమము.

వాస్తు ప్రకరణము

గ్రామార్యణము

గ్రామము యొక్క నామనక్షత్రము నుండి జన్మనక్షత్రము వరకు లేక నామనక్షత్రమువరకు లెక్కించవలయును. మొదటి 5 నక్షత్రములయిన లాభము. పిమ్మట 3 ధనక్షయము. తరువాత 5 ధనధాన్యలాభము. తరువాత 6 స్త్రీ దరిద్రము. తరువాత ఒకటి పాదపీడ తరువాత 4 సంపద. తరు వాత ఒకటి భయపీడలు. తరువాత ఒకటి కలహము. తరువాత ఒకటి భేదము.

ఇటుకలు తీయుటకు

కుజాదున్న నక్షత్రము నుండి ముహూర్తకాల నక్షత్రము వరకు లెక్కించవలయును. 1రి5 [illegible] 6రి8 [illegible] 9రి11 [illegible] 12రి16 [illegible] 17రి23

పెట్టవలయును. 1ం7 శోకము. 8ం12 లాభము. 13ం19 రోగము. 20ం23కు భయము. 24ం28 సుఖము కలుగును.

వాస్తు పరిజ్ఞానము

వసధాతువునకు నివాసమని యర్థము. నివాసయోగ్య గృహనిర్మాణమును తెల్పు శాస్త్రమునకు వాస్తుశాస్త్రమని పేరు. నూతనముగా గృహమును కట్టవలయునను కోరికగల వారు మొదటస్థలపరీక్షను చేయవలయును. ఆ స్థలము పుష్పఫల వృక్షములతోను, నూతజల పూర కూపములతోను అందముగా మనోహరముగా నుండవలయును. వీధి శూలలు లేకుండగా నుండవలయును. శివదృష్టి పడకుండగా విష్ణు పృష్ఠము కాకుండగా నుండవలయును. ఆ స్థలములో అడుగు వెడల్పు అడుగు పొడవు అడుగులోతుగల గోతిని త్రవ్వి ఆ మట్టితోనే పూడ్చగ మట్టి మిగిలిన స్థలమున నివసించినచో పుత్రపౌత్ర వంశాభివృద్ధి తోను ధనధాన్య సమృద్ధితోను జీవింతురు. అట్లే గోతినిటిని సూర్యాస్తమయసమయమున ఆ గోతిని నీటితో నింపి వెడలవలయును. మరునాటి దిన సూర్యోదయ సమయమున వచ్చి చూడగా జలశేషమున్న మంచిస్థలమనియు బురదగానున్న మధ్యమమనియు, బీటలుతీసిన నివాసయోగ్యము కాదనియు గ్రహించ వలెను. బ్రాహ్మణులకు తెల్లనేల, రాజులకు ఎర్రనినేల వైశ్యులకు పచ్చనినేల, శూద్రులకు నల్లనినేల ప్రశస్తము. గృహము కట్టు స్థలము కొంపేరులేకుండగాను, సమచతురశ్రముగాగాని, దీర్ఘచతురస్రా కారముగాని యుండవలెను.

మేష చైత్రమాసములలో గృహారంభము చేసిన భయము— విత్తహాని కలుగును. వృషభ వైశాఖ మాసములలో శుభము ధనలాభము, మిథున జ్యేష్ఠ మాసములలో మరణము, కర్కాటకాషాఢ మాసము లలో పశునాశనము, సింహశ్రావణ మాసములలో పుత్రవృద్ధి —సుఖము, కన్యాభాద్రపదమాసములలో రోగము, తులాశ్వయుజ మాసములలో కలహము—సౌఖ్యము, వృశ్చిక కార్తికమాసములలో ధనవృద్ధి, ధనుర్మార్గశిర మాసములలో హాని—భయము, మకర పౌషమాసములలో అగ్నిభయము, కుంభమాఘ మాసములలో పుత్రరత్న వృద్ధి, మీన ఫాల్గున మాసములలో రత్నలాభము మహాభయము కలుగును. చాంద్రమానములలో వైశాఖ—శ్రావణ—కార్తిక—మాఘ మాసములు గృహారంభమునకు శుభప్రదము. సౌరమానములలో వృషభ — సింహ — వృశ్చిక— కుంభము లుత్తమములు. మేష—కర్కాటక—తులా మకర మాసములు మధ్యమములు. తక్కినవి నింద్యములు. కావున విచారించి మంచి మాసములయందు శంకుస్థాపనముత్తమము. విదియ — తదియ — పంచమి — దశమి — ఏకాదశి—త్రయోదశి —పూర్ణిమ అను తిథులును అశ్విని —రోహిణి 2 —3—4పాదములు హస్తము—మృగశిర—పునర్వసు—ఉత్తర—హస్త—చిత్ర—స్వాతి — అనూరాధ — ఉత్తరాషాఢ — శ్రవణము — ధనిష్ఠ— శతభిషము—రేవతి — వీట్లయందున గృహారంభము గావించిన పుత్ర పౌత్రాభివృద్ధి గల్గి ధనధాన్యసమస్త సంపదలతో తులతూగుచుందురు. సోమ, శుక్రవారములు సౌఖ్యము. బుధ గురువార ములు ధనవృద్ధి. సూర్యాంగారక వారములు దుఃఖము. శనివారము—చోరభయము కలుగును. వృషభ మిథున—సింహ—కన్యా— వృశ్చిక—ధనుస్సు—కుంభ మీన లగ్నములు ప్రశస్తములు. అష్టమ శుద్ధిలేని ముహూర్తములు, కర్తరి దినములు— చక్రశుద్ధులు లేని ముహూర్తములు ఒల్లను.

వాస్తుపురుషుడు భాద్రపదాశ్వయుజ కార్తిక మాసములలో తూర్పుశిరస్సుగా శయనించుట వలన స్థలములో తూర్పు ఉత్తరదిశలయందు గృహమును కట్టవచ్చును. మార్గశిర పౌష మాఘ మాసములలో దక్షిణ శిరస్సుగా శయనించుట వలన స్థలములో తూర్పు దక్షిణ దిశలయందు గృహమును కట్టవచ్చును. ఫాల్గున చైత్ర వైశాఖ మాసములలో పడమర శిరస్సుగా శయనించుట వలన స్థలములో దక్షిణ పశ్చిమ దిశలయందు గృహమును కట్టవచ్చును. జ్యేష్ఠాషాఢ శ్రావణ మాసములలో ఉత్తర శిరస్సుగా శయనించుట వలన స్థలములో పశ్చిమోత్తర దిశలయందు గృహమును కట్టవచ్చును. గృహమును మట్టి కీటులతో కట్టినయెడల రెండుగోడలను కలిపి, ఇటుకలతో కట్టిన గోడ వెంటరునుండి గోడవెంటరు వరకు (లేక ఒక గోడకలిపి) రాళ్లతో కట్టిన గోడవెలుపల కొలతలు (రెండుగోడలు కలిపి) పదమునకు స్థల ముగా లెక్కించవలెను. పునాదులు ఎట్లున్నను భూతలోపరిభాగమున నుండు గోడలను బట్టి చూచుకొన వలయును. క్షేత్రీయపదము భిన్నముగా నుండరాదు. ధ్వజాయము మీద గృహము కట్టిన ధనలాభము కలుగును.ధూమాయము—కలహము, సింహాయము—విజయమును (పశుశాలకుపోల్లదు)శ్వానాయము— హాని, వృషభాయము—ధనవృద్ధి, ఖరాయము—రాజభీతి, గజాయము—వంశవృద్ధి, కాకాయము, —ఫలములేకుండుటయేగాక చెరుపును కలుగును. తూర్పు—ఆగ్నేయము దక్షిణము నైఋతి—పశ్చిమము వాయవ్యము—ఉత్తరము—ఈశాన్యము అను దిక్కులకు "అ, క, చ, ట, త, ప, య, శ" వర్గులు స్వ వర్గులు గాను, స్వస్థానముగాను పరిగణింపబడినవి. స్వవర్గ దిశకు 5వ వర్గ దిశశత్రువర్గ దిశగా పరిగ ణింపబడినది. స్వవర్గ గృహము అభివృద్ధికరముగ శత్రువర్గ గృహము హానికరముగ నుండును. సుబ్బా రావు అనుపేరు గల వానికి శవర్గ ఈశాన్యము స్వస్థానము. విదిశలలో గృహముకూడదు. కావున స్థల ములో తూర్పునగాని, ఉత్తరమునగాని యిల్లు కట్టవచ్చును. నైఋతిదిక్కు శత్రువర్గ కావున ఆ ప్రాంతమున గృహము కట్టరాదు. శాస్త్రకారులు కొందరు మేష సింహ ధనూరాశులవారు తూర్పుదిశ యందు, వృషభ కన్యా మకరరాశులవారు దక్షిణదిశయందు, మిథున తులాకుంభరాశులవారు పశ్చిమదిశ యందు, కర్కాటక వృశ్చిక మీనరాశుల వారు ఉత్తరదిశయందు గృహము కట్టవచ్చునని చెప్పిరి. అదియు స్వవర్గునకు శత్రువర్గ స్థానము కాకున్న శోభావంతమగుచున్నది. గృహనిర్మాణమున తూర్పున స్నాన గృహము, ఆగ్నేయమున వంటగది, దక్షిణమున పడకటిల్లును, నైఋతి దిశయందు ఆయుధ—పాక శాలయును, పశ్చిమమున భోజన గృహము, వాయవ్య దిశయందు—పశుశాల, ఉత్తరమున—ధన ధాన్య శాల, ఈశాన్యమున దేవమందిరమును నుండవలయును. వివాహమునకు పొంతనను లెట్లు చూచు కొందురో అట్లే తననక్షత్రమునుండి క్షేత్రీనద జాత నక్షత్రము సరిపడినది లేనిది చూచుకొని సరి యగు పదమున ఇల్లు కట్టవలయును. ఇట్లు చూచుటలో తన రాశినుండి గృహ నక్షత్రరాశి 6, 8, 12 రాశియయిన ప్రయత్నముతో విడిచిపెట్టవలయును. గృహనక్షత్ర గృహపతి నక్షత్రములు ఏకగణ మయిన శుభఫలము నిచ్చును. దేవమనుష్య గణములయిన మధ్యమఫలమును, దేవరాక్షసగణములయిన అధమఫలమును—కలహము నిచ్చును. మానుషరాక్షస గణములయిన మరణము—ఋణగ్రస్తుడగును.

గృహకుడ్యములు మిక్కిలి సందముగా సన్నముగా నుండరాదు. మిక్కిలి పొడవుగా, పొట్టిగా నుండ రాదు. రెండు మూరల వెడల్పుగాని రెండుజానల వెడల్పు గాని గోడమందము పెట్టిన యెడల ధనము సౌఖ్యము వృద్ధిపొందును. గృహమునందలి ద్వారములు మిక్కిలి పొడవుగానుండిన చోరభయము, తక్కు వగా నున్న క్షుద్భయము కలుగును. కావున 64 అంగుళముల పొడవును 34 అంగుళముల వెడల్పును కల ద్వారములుండవలయును. లేకున్న ఏడడుగుల పొడవు అయిదడుగుల వెడల్పుండవలయును. ఇట్లున్న శుభమునిచ్చును. ఇంటియావరణలో మాత్రము దక్షిణము పడమర ఎత్తుగానుండి తూర్పు ఉత్తర ములుగా నీరు ప్రవహించునట్లుండవలయును. నూతన గృహ ప్రవేశ విషయమున గృహారంభమునకు జెప్పబడిన నక్షత్రములలో అశ్విని, పునర్వసు, హస్త, శ్రవణ నక్షత్రములు చరలగ్నములు అశుభప్రదము. కప్పువేయకుండగను, తలుపులు పెట్టకుండగను, బలియివ్వకుండగా (బలి అనగా కొబ్బరికాయ, గుమ్మడి కాయ) ప్రవేశించరాదు.

సోదరులు గాని తండ్రికొడుకులు గాని ఇంటి స్థలమును గాని ఇంటిని గాని పంచుకొనినప్పుడు పెద్దవారు పశ్చిమ దక్షిణ దిశలయందును, కనిష్ఠులు తూర్పు ఉత్తర దిశలయందును ఉండుట శ్రేయము. ఇందులకు విలోమముగున వ్యత్యస్తఫలమును పొందుదురు. తూర్పుతలయంపికా పరుండిన విద్యాలాభము. దక్షిణ శిరస్సుగా పరుండిన ఆయుర్వృద్ధి, ధనలాభము. పశ్చిమ శిరస్సుగాపరుండిన దుశ్చింత, ఉత్తరశిరస్సయిన వ్యాధి మృత్యువు కలుగును. స్వగృహమున తూర్పు దక్షిణ శిరస్సుగాను, పరగృహమున పశ్చిమ శిరస్సుగాను శయనించవలెను. ఉత్తరశిరస్సుగానెప్పుట శయనించరాదు.

గండపురుషస్థితి

ఆషాఢ, భాద్రపద, ఆశ్వయుజ మాఘమాసములయందు స్వర్గలోకమునను, చైత్ర, శ్రావణ కార్తిక, పౌషమాసములయందు భూలోకమునందును, వైశాఖ, జ్యేష్ఠ, మార్గశిర, ఫాల్గున మాసముల యందు పాతాళంబునను గండపురుషుడు నివసించును. గండపురుషుడుభూమిపై నివసించుకాలమున రజస్వల జననమైనచో విశేష దోషముకలదు. ఇతర లోకములయందున్నప్పుడు దుష్టకాలమందు జననాదిక మయినను కొంచెము దోషము తగ్గియుండును.

గౌరీ పంచాంగం కాలము-౧కి

ఘడియలు ౩. ౩/౪ గంట ౧ నిమిషములు ౩౦

పగటి ముహూర్తములు

వారములు	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
౧	ఉద్యో	అమృ	రోగం	విషం	విషం	రోగం	విషం
౨	లాభం	విషం	ఉద్యో	అమృ	ఉద్యో	జ్వరం	అమృ
౩	విషం	ఉద్యో	జ్వరం	శుభం	జ్వరం	అమృ	జ్వరం
౪	అమృ	లాభం	లాభం	ఉద్యో	లాభం	కలహం	ఉద్యో
౫	శుభం	జ్వరం	అమృ	రోగం	అమృ	లాభం	శుభం
౬	ధనం	అమృ	ఉద్యో	శుభం	విషం	శుభం	లాభం
౭	అమృ	లాభం	విషం	ధనం	కలహం	ధనం	ధనం
౮	విషం	ధనం	లాభం	అమృ	జ్వరం	అమృ	లాభం

రాత్రిముహూర్తములు

వారములు	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
౧	శుభం	రోగం	జ్వరం	లాభం	శుభం	అమృ	విషం
౨	అమృ	లాభం	ఉద్యో	రోగం	రోగం	జ్వరం	ఉద్యో
౩	జ్వరం	ఉద్యో	కలహం	విషం	కలహం	కలహం	విషం
౪	రోగం	ధనం	లాభం	ఉద్యో	లాభం	లాభం	అమృ
౫	కలహం	రోగం	రోగం	శుభం	ఉద్యో	శుభం	కలహం
౬	లాభం	అమృ	లాభం	లాభం	జ్వరం	ధనం	రోగం
౭	ఉద్యో	విషం	ఉద్యో	ధనం	లాభం	అమృ	అమృ
౮	రోగం	జ్వరం	ధనం	లాభం	ఉద్యో	విషం	లాభం

ఆర్ద్ర	ఆశ్లే	ఉత్త	స్వా	జ్యే	ఉషా	[illegible]	[illegible]	కృ
పున	మ	హ	విశా	మూ	శ్ర	పూభా	[illegible]	రో
పు	పు	చి	అనూ	పూషా	ధ	ఉభా	భ	మృ

ఇది జ్వర విషయమైన చక్రము. జ్వరమున రవి, చంద్ర జన్మ నక్షత్రములు ఏక రేఖ యందుండిన రోగి జీవించడు.

ఆనందాది యోగములు

ఆది	సో	మం	బుధ	గురు	శుక్ర	శని	యోగము
	మృ	ఆశ్లే	హ	అనూ	ఉషా	శత	ఆనందయోగము: ౧౫ దినములలో కార్యసిద్ధి
	ఆ	మ	చి	జ్యే	అ	పూ	కాలదండయో. ౨౭ దినములలో కార్య సిద్ధి అపజయం
	పున	పు	స్వా	మూ	శ్ర	ఉ	ధూమ్రయో. ౧౫ ది. వరకు పనికాదు. పిమ్మట సౌఖ్యం
	పు	ఉ	వి	పూషా	ధ	రే	ధాత్రీయో. ౧౫ ది. లో కార్యమగును. శీఘ్ర కుండలు కనబడును
	ఆ	హ	అనూ	ఉషా	శ	అ	సౌమ్యయో. ౧౬ ది లో కార్యమగును. సర్వసౌఖ్యము
	మ	చి	జ్యే	అ	పూ	భ	ధ్వాంక్ష యోగము, కార్యహాని, దుఃఖప్రాప్తి
	పూఫ	స్వా	మూ	శ్ర	ఉ	కృ	ధ్వజయోగము. ౨౭ ది. లో కార్యసిద్ధి వేశ్యాగమనము
	ఉఫ	వి	పూ	ధ	రే	రో	శ్రీవత్సయోగము. లాభము
	హ	అనూ	ఉషా	శ	అ	మృ	వజ్రయో. కార్యనాశన వచ్చిన జంతువులు కనిపించును
మ	చి	జ్యే	అ	పూ	భ	ఆర్ద్ర	ముద్గరయోగము కలహము దుశ్శకునము
పు	స్వా	మూ	శ్ర	ఉభా	కృ	పున	ఛత్రయో. ౨౭ ది. స్త్రీ లాభము కమల దర్శనము
ఉ	వి	పూ	ధ	రే	రో	పుష్య	మిత్రయో. ౨౭ ది లో తీర్థ దర్శనము వస్త్రలాభము
హ	అనూ	ఉషా	శ	అ	మృ	ఆశ్లే	మానసయోగము కార్యలాభము
చి	జ్యే	అ	పూ	భ	ఆ	మ	పద్మయోగము ౧౫ దినములలో ఐశ్వర్యప్రదము
స్వా	మూ	శ్ర	ఉ	కృ	పున	పూఫ	లంబయోగము. కార్యవిలంబము అపశకునము
వి	పూ	ధ	రే	రో	పు	ఉఫ	ఉత్పాతయోగము ద్రవ్యనాశనం అవమానం
అనూ	ఉషా	శ	అ	మృ	ఆ	హ	మృత్యుయోగము హాని సర్పదర్శనము
జ్యే	అ	పూ	భ	ఆర్ద్ర	మ	చి	కాణయోగము అవమానము వృద్ధబ్రాహ్మణ దర్శనము
మూ	శ్ర	ఉ	కృ	పున	పు	స్వా	సిద్ధయో. ౧౪ ది. లో పని యగును మహాపురుష దర్శనము
పూ	ధ	రే	రో	పు	ఉ	వి	శుభయోగము ౧౮ దినములలో పని యగును
ఉషా	శ	అ	మృ	ఆశ్లే	హ	అనూ	అమృతయోగము కార్యసిద్ధి స్వర్ణ లాభము
అ	పూ	భ	ఆర్ద్ర	మ	చి	జ్యే	ముసలయోగము దుఃఖము
శ్ర	ఉ	కృ	పున	పు	స్వా	మూ	గదాయోగము చెరుపు కలుగును
ధ	రే	రో	పు	ఉ	వి	పూ	మాతంగయోగము అల్పలాభము బ్రాహ్మణ దర్శనము
శత	అ	మృ	ఆశ్లే	హ	అనూ	ఉషా	రాక్షసయోగము పెద్దది మిత్రకలహము
పూ	భ	ఆర్ద్ర	మ	చి	జ్యే	అ	చరయోగము దుర్వార్త వినుట
ఉ	కృ	పున	పు	స్వా	మూ	శ్ర	స్థిరయోగము శుభాశుభమిశ్రమము శత్రు కనిపించును
రే	రో	పుష్య	ఉ	వి	పూ	ధ	వర్ధమానయోగము శుభదర్శనము ఉత్తమము

రాహు, గుళిక కాల యమగండములు

సూర్యోదయము 6 గంటలకు లెక్క చూడవలెను

వారములు	రాహుకాలము మొదలు	రాహుకాలము వరకు	గుళిక కాలము మొదలు	గుళిక కాలము వరకు	యమగండము మొదలు	యమగండము వరకు
ఆదివారము	4.30	6.00	3.00	4.30	12.00	1.30
సోమవారము	7.30	9.00	1.30	3.00	10.30	12.00
మంగళవారము	3.00	4.30	12.00	1.30	9.00	10.30
బుధవారము	12.00	1.30	10.30	12.00	7.30	9.00
గురువారము	1.30	3.00	9.00	10.30	6.00	7.30
శుక్రవారము	10.30	12.00	7.30	9.00	3.00	4.30
శనివారము	9.00	10.30	6:00	7.30	1.30	3.00

తారాబలము చూచుకునే క్రమము

జన్మనక్షత్రము లగాయతు నిత్యనక్షత్రమువరకు లెక్కపెట్టి 9 చే భాగించగా మిగిలిన శేషం 1 జన్మతార 2 సంపత్తార 3 విపత్తార 4 క్షేమతార 5 ప్రత్యక్తార 6 సాధనతార 7 నైధనతార 8 మిత్రతార 9 పరమమిత్రతార అగుచున్నవి. ఈ తారలలో 2—4—6—8—9తారలు మంచివి. 1—3—5—7 తారలు దుష్టములు అగును. కృష్ణపక్షంలోను స్త్రీలకు తారాబలం ముఖ్యము. 7 తార మిక్కిలిదుష్టం.

చంద్రబలము చూచుకునే క్రమము

తమజన్మరాశిలగాయతుచంద్రుడున్నరాశి వరకు గణనచేయగ 1—3—6—7—10—11 రాసులయందుచంద్రుడుండగా శుభమునుచేయును. మిగతారాసులయందు మంచిదికాదు విశేషమేమనగా శుక్లపక్షమున 2—5—9రాసులయందు కృష్ణపక్షమున 4—8—12 రాసులయందు చంద్రుడుండగా తల్లి కుమారుని రక్షించినట్లు చంద్రుడు మనలను రక్షించును. శుక్లపక్షములోను పురుషులకు చంద్ర బలము ముఖ్యము.

నవగ్రహములు ద్వాదశ స్థానములందు నుండునప్పుడిచ్చెడి గోచార ఫలములు

	రవి	చంద్రుడు	కుజుడు	బుధుడు	గురుడు	శుక్రుడు	శని	రాహువు	కేతువు
౧	స్థాన చలనం	సౌఖ్యం	ఖేదం	బంధం	గమనం	ఆరోగ్యం	ఆపత్	భయం	భయం
౨	భయం	వ్యయం	వ్యయం	లాభం	ధనలాభం	భాగ్యం	హాని	కలహం	విరోధం
౩	సంపద	లాభము	లాభము	వ్యయము	ఆపద	సౌఖ్యము	సంపద	సుఖం	సుఖం
౪	మానభంగం	రోగము	శత్రుపీడ	శత్రుభయం	నాశనము	సుఖము	కుక్షి రోగం	మానహాని	మానహాని
౫	భయం	కార్య నాశనం	రిపుభయం	దారిద్ర్యం	సంపద	పుత్రలాభం	పీడ	ధనవ్యయం	ధనవ్యయం
౬	శత్రుక్షయం	ధనం	ధనలాభం	భూషణం	క్లేశము	మానహాని	ఐశ్వర్యం	సుఖము	సుఖము
౭	దేహ పీడ	లాభం	కలహం	వ్యసనం	ఆరోగ్యం	క్లేశము	రాజదండం	భయము	భయము
౮	వ్యాధి	వ్యయము	భయము	సంతోషము	హాని	భయము	దుఃఖం	మృత్యువు	హాని
౯	భయము	వ్యాకులత	వ్యయం	దుఃఖము	ధనప్రాప్తి	ధనలాభం	వ్యాధి	సంతాపం	కలహము
౧౦	లాభం	లాభం	చలనం	శుభం	హాని	హాని	జాడ్యం	కలహం	కలహం
౧౧	ఆరోగ్యం	సుఖం	లాభం	శుభం	సంతోషం	సౌఖ్యము	లాభము	లాభము	ధనలాభము
౧౨	వ్యయం	దుఃఖము	వ్యాధి	వ్యయము	పీడ	లాభం	క్లేశం	హాని	హాని

శుభకర్మలయందు విడువదగిన మహా దోషములు : దుష్టతిథి వార నక్షత్ర యోగ కరణములు (విష్కం, అతిగం, శూల, గండ, వ్యా, వజ్ర, వ్యతీ, పరి, వైధృ. దుష్టయోగములు. విష్టి, శకుని, చతు, నాగ, కింస్తు దుష్టకరములు. సంక్రాంతి, ఆయన దినములు, పాపాక్రాంత పాప దృష్టలగ్నములు, అష్టమ కుజుడు, షష్టశుక్రుడు, పాపగ్రహకర్తరి, జన్మలగ్న చంద్ర లగ్నములకు అష్టమ లగ్నము. షష్టాష్ట ద్వాదశముల చంద్రుడు. వగ్రహచంద్రుడు. వేధ క్రాంతలు. గ్రహణతిథి నక్షత్రము. వర్జ్య దుర్ముహూర్తములు. తిథి నక్షత్ర లగ్న సంధులు, మహాపాతలు — ఇవి విడువదగినవి.

అమృతాది యోగములు

	అశ్వి	భ	కృ	రో	మృ	ఆర్ద్ర	పున	పు	ఆశ్లే	మ	పుబ్బ	ఉత్త	హ	చి
ఆది	సి	ప్రబ	అసి	సి	సి	సి	సి	సి	సి	మ	సి	అ	అసి	సి
సోమ	సి	సి	మ	అ	అసి	సి	సి	అ	సి	మ	సి	సి	సి	ప్రబ
మంగళ	అసి	సి	సి	అ	సి	మ	సి	సి	సి	సి	సి	అ	సి	సి
బుధ	మ	సి	అ	సి	సి	సి	సి	సి	సి	సి	అ	అ	మ	సి
గురు	అ	సి	మ	అ	మ	మ	అ	అసి	సి	అ	సి	మ	సి	సి
శుక్ర	అ	సి	సి	సి	సి	మ	సి	సి	మ	మ	సి	సి	అ	సి
శని	సి	సి	అ	అ	సి	సి	సి	సి	మ	అ	సి	అ	మ	మ

	స్వా	విశా	అనూ	జ్యే	మూ	పూషా	ఉషా	శ్ర	ధ	శత	పూభా	ఉభా	రే
ఆది	సి	ఉ	మ	మ	అ	సి	అ	అ	మ	సి	సి	అ	అ
సోమ	అ	మ	సి	సి	సి	అ	మ	అ	సి	సి	మ	సి	సి
మంగళ	సి	మ	అసి	అ	అ	సి	ప్రబ	అ	సి	మ	మ	అ	సి
బుధ	సి	సి	అసి	సి	మ	అ	అ	సి	ప్రబ	అసి	అ	సి	అ
గురు	అ	సి	సి	ప్రబ	సి	సి	సి	సి	సి	మ	సి	సి	సి
శుక్ర	సి	సి	సి	మ	అ	ప్రబ	సి	మ	సి	సి	సి	సి	ఉ
శని	అ	సి	సి	సి	సి	సి	సి	సి	సి	అ	మ	మ	ప్రబ

అ—అమృతయోగము, సి—సిద్ధ యోగము, అసి—అమృతసిద్ధయోగము, ఉ—ఉత్పాతయోగము, మ—మరణయోగము, ప్రబ—ప్రబలారిష్టయోగము.

బల్లిపాటునకు ఫలములు

శిరస్సు — కలహము, ముఖము — బంధుదర్శనము, కనుబొమ్మల నడుమ — రాజానుగ్రహము, పై పెదవి — ధనవ్యయము, క్రిందిపెదవి — ధనలాభము, ముక్కు చివర - రోగము, కుడిచెవి — దీర్ఘాయువు, ఎడమ చెవి — వర్తక లాభము, నేత్రము —బంధు, గడ్డము — రాజదండనము, నోరు— భయము, కంఠము — శత్రుహాని, కుడిభుజము — ఆరోగ్యము, ఎడమ భుజము — స్త్రీ సంగమము, కుడిముంజేయి — కీర్తి, ఎడమ ముంజేయి — రోగము, స్తనయుగ్మము — దోషము, ఉదరము — ధాన్య లాభము. రొమ్ము, నాభి — ధన లాభము, ప్రక్కలు — సుఖము, పాదము — ప్రయాణము, వీపు — శుభము, గోళ్లు — ధన వ్యయము, లింగము — దారిద్ర్యము, జుట్టు కొన — మృత్యువు. ఈ ప్రదేశములయందు తొండ ప్రాకినను ఫలమిట్లేయని తెలియునది.

కాకి శకునము

ఒక కాకి తిర్గినయెడల మంచిది. రెండు కాకులు తిర్గిన శుభ ఫలము, మూడు కాకుల తిర్గిన రాజ్యలాభము, తిర్గికట్టిన యెడల కష్టము. తిర్గక కట్టినయెడల వైష్యము కలుగును. పలుమారులు కట్టిన, తిర్గిన కార్యసిద్ధి యగును. దూరము నుండి తిర్గినని అల్పముగా కార్యసిద్ధి యగును. సమీపము నుండి తిర్గినని మేలు గలుగును. ఊరిముందుగాని, ఇంటిముందుగాని బయలు వెడలునపుడు కాకి తిర్గినని మేలు గలుగును. ఊరి ముందరగాని ఇంటి ముందరగాని ప్రవేశించునపుడు కట్టినని మేలు గలుగును. కాకి శకునము గూర్చి మార్గమధ్యమందు విచారింప నక్కర లేదు. ఊరి ముందరను ఇంటి ముందరను మాత్రమే కాకి శకునము గూర్చి పరీక్షించవలయును. కాకుల మైధునము చేయునపుడు దృష్టిని పడి యెత్రగా చూడినయెడల ౧౦ మాసములలో మరణము గలుగును. తద్దోష పరిహారార్థము శాంతి చేసికొనవలయును.

స్త్రీకి మడివలన కలుగు శుభాశుభము

పెదురుమీద మడియుండిన పర గృహమున చాకిరి చేయును. కంఠమునందు మడియుండిన పుణ్యంతురాలు, ముఖమునందు మడియుండిన పతివంతు నగును. గడ్డమునందు — మీసమునందును, భుజములయందును, చెవుల యందును వెంట్రుకలు లేకుండిన స్త్రీ సర్వసౌఖ్యములనుభవించును.

అధోముఖ నక్షత్రములు	తిర్యఙ్ముఖ నక్షత్రములు	ఊర్ధ్వముఖ నక్షత్రములు
భరణి—కృత్తిక —మఘ - విశాఖ - పూర్వాత్రయము. ఆశ్లేష —మూల —వాపీకూపతటాకాదులకు శుభము.	అశ్విని—పునర్వసు—హస్త— చిత్ర —స్వాతి— అనూరాధ — జ్యేష్ఠ— రేవతులు వ్రంథప్రతిష్ఠాదులకు శుభము.	రోహిణి —ఆర్ద్ర – పుష్యమి — ఉత్తరాత్రయం శ్రవణం — ధనిష్ఠ, శతతారలు — వృక్ష లతా స్థాపనాదులకు శుభము.

3. యోనికూటము

అశ్వని శతతార లశ్వములు. భరణి రేవతులు గజములు. కృత్తికా పుష్యలు మేకలు. రోహిణి మృగశిర్షలు సర్పములు. ఆర్ద్రా మూలాలు శునకములు. పునర్వసూ ఆశ్లేషలు మార్జాలములు. మఘ పుబ్బ లెలుకలు. ఉత్తర ఉత్తరాభాద్రలు గోవులు. హస్త స్వాతు లెనుబోతులు. చిత్రా విశాఖలు పెద్దపులులు. అనూ జ్యేష్ఠలు లేళ్ళు. పూషా శ్రవణములు కోతులు. ధనిష్ఠా పూర్వాభాద్రలు సింహములు ఉత్తరాషాఢ ముంగిసలు. ఇట్లు యోచించి విరోధిజంతు నక్షత్రములు లేని స్త్రీ పురుషులకు వివాహము చేయవలయును. విరోధ జంతువులు : కుక్కలు లేళ్ళు, పాములు ముంగిసలు, సింహ గజములు, గుర్రము లెనుబోతులు, గోవ్యాఘ్రములు, పిల్లి లెలుకలు విరోధ జంతువులు.

ఇందు వధూవరుల నక్షత్రములు రెండును ఒకే గణమందున్నచో అత్యంతానురక్తులై యుందురు. ఒకటి దేవగణములోనిది, రెండవది మనుష్యగణములోనిది అయిన ఎడల సామాన్యమైన అనురాగముగల వారగుదురు. ఒకటి రాక్షసగణము లోనిదై, రెండవది మనుష్య గణములోనిదైనను, దేవగణములోనిదైనను అశుభకరము.

ఉపయుక్త విషయములు

1. రజస్వల విషయమై దుష్ట తిథి వారి నక్షత్రములు

